# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, నవంబరు 22, 2002

11వ శా. స. **IX** స. వాల్యూం -- IX నంబరు -- 4

శక సంవత్సరము - 1924, ఆగ్రాయణ్ - 1

## FRIDAY, THE 22nd NOVEMBER , 2002

**11 L.A. IX S. VOL-- IX No. - 4**

1- AGRAHAYAN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్ధిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( తొమ్మిదవ సమావేశము : పదవరోజు )**
**శుక్రవారము, నవంబరు 22, 2002**
**సభ ఉ. గం. 8.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. ప్రకటనలు
    1. నక్షత్రపు గుర్తుగల , నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వాటి సమాధానములు (జాబితాలో చేర్చబడనివి) సభాసమక్షంలో ఉంచుట గురించి

2. శాసన సభ్యులు శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్ అరెస్ట్ మరియు విడుదల గురించి

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. ప్రభుత్వ బిల్లు

2002, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, అజీవికలు, ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు

8. హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

రాంగారెడ్డి జిల్లాలోని దిల్‌సుక్‌నగర్‌లో 21-11-2002న జరిగిన బంబు విస్ఫోటం గురించి

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

కృష్ణా నది జలాల పంపిణీ విషయంలో ట్రిబ్యునల్ ఏర్పాటు గురించి

--------

## సభా కార్యక్రమము

(సభాపతి అధ్యక్ష స్థానం వహించగానే ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలలో లేచి నిల్చుని తమ తమ వాయిదా తీర్మానాలపై మాట్లాడ ప్రయత్నించారు)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఐ.ఎస్.ఐ. ఏజంట్స్ మళ్లీ విజృంభించారు, వారు బాంబులు పెట్టి అమాయక ప్రజలను చంపుతున్నారు.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ వచ్చాయని అంటున్నారు. అయినా దేవాలయానికి వెళ్లి పూజలు చేసుకోడానికి కూడా సామాన్య మానవుడికి అవకాశం వుండడం లేదు. సామాన్య మానవునికి రక్షణ ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఎందుకు ?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః మేడమ్, సామాన్య ప్రజలను బలిగొనే ఐ.ఎస్.ఐ. ఏజంట్లు మళ్లీ పాగా వేసారు. వారు అమాయకులను చంపుతున్నారు. దీనిపైన వెంటనే చర్చ జరగాలి. ఐ.ఎస్.ఐ. ఏజంట్లను పూర్తిగా ఏరివేయాలని మేము అనేక సందర్భాలలో చెప్పాము. హిందూ దేవాలయాలకు రక్షణ లేదు. హిందూ భక్తులకు రక్షణ లేదు. దేవాలయాలను వారు టార్గెట్స్‌గా చేసుకుంటున్నారు. కాబట్టి దీని మీద చర్చ జరగాలి. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రికల్)ః మేడమ్, శాంతి భద్రతలు అణగారిపోతున్నాయి, దళితుల మీద అనేక దాడులు జరుగుతున్నాయి. హైదరాబాదు నడిబొడ్డునే ఒక బాంబు పేలింది.

శ్రీ డి.నాగేందర్ ః ఈ రోజు బిజినెస్‌ను అంతా ప్రక్కన పెట్టండి, దీని మీద చర్చకు అనుమతించండి. ఇక్కడ హిందూ, ముస్లిమ్ అనే తేడా లేకుండా, కమ్యూనల్ ఫీలింగ్స్‌కు తావు లేకుండా దీనిని అలా చేయండి. ఇంటెలిజెన్స్ టోటల్‌గా ఫెయిల్ అయింది. దీని మీద చర్చ జరగాలి.

SRI K. R. SURESH REDDY(Balakonda): Let us save the people and let us not communalise.

SRI ASADUDDIN OWAISI(Charminar): Let them give a statement.

MADAM SPEAKER: The notice of adjournment motion given by Dr. Y. S. Rajasekhar Reddy and others regarding killing of woman and injuring seriously several others in a powerful bomb explosion on the evening of Thursday the 21st November, 2002 near Sai Baba temple, Dilsukhnagar, Hyderabad has been disallowed.

The second notice of adjournment motion given by Sri N. Indrasena Reddy and others regarding bomb blast near Sai Baba temple, Dilsukhnagar, Hyderabad city on 21-11-2002 leading to the death of a person and injuries to several people has been disallowed.

The third notice of adjournment motion given by Sri Asaduddin Owaisi and others regarding bomb blast at Dilsukhnagar and merciless killing of innocent people has been disallowed.

The notice of adjournment motion given by Sri N. Narasimhaiah and others regarding failure of Government to arrest criminal activities, particularly bomb blast at Hyderabad and atrocities on scheduled castes and others by police has also been disallowed.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారూ, తమరు అనుమతిస్తే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది, మేము అందుకు సిద్ధంగా వున్నాము. We have already prepared a statement and if you permit me I will give the same.

MADAM SPEAKER: Please give the statement after completion of the zero hour.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకసిర)ః మేడమ్, కాకినాడ పోర్ట్‌కు సంబంధించిన 304 ఏమైంది ?

మేడమ్ స్పీకర్ ః మేము పోస్ట్ చేసాము. అయితే 3 304లు వున్నాయి కాబట్టి మీరు సహకరించాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మేడమ్, నిన్న ఎయిడ్స్ గురించి 3, 4 గంటల సేపు చర్చ జరిగింది. ఈ రోజు ఎజండా పూర్తయ్యే వరకు సభ జరగాలి. గత వారం రోజుల నుంచీ మేము దాని కోసం ఎదురు చూస్తున్నాము.

( కాంగ్రెస్ సభ్యులు 'ఎజండా పూర్తయ్యేవరకు సభ జరపాలి', రు.500 కోట్ల కాకినాడ పోర్ట్ కుంభకోణంపై చర్చ జరగాలి' అని వ్రాసి వున్న ప్లే కార్డ్‌లను ప్రదర్శించారు )

మేడమ్ స్పీకర్ ః మీరందరూ సహకరించండి, అన్నీ పూర్తవుతాయి.

(ఈ దశలో శ్రీ పై.రామకృష్ణుడు మాట్లాడేందుకు లేచి నిలుచున్నారు)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః మేడమ్ మీరు మినిస్టర్లకు మాత్రం వెంటనే మైక్ ఇస్తారు, మాకైతే ఇవ్వరు.

MADAM SPEAKER: Please listen -- Minister for Legislative Affairs wants to say some thing. Please resume your seat.

( డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి మాట్లాడేందుకు లేచి నిలుచున్నారు )

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డి గారూ మీరు దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః నాకు మైక్ ఇవ్వరా ? మీరు ఇవ్వనంటే మేము మాత్రం ఏమి చేస్తాము, మీ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వున్నాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః మా లీడర్ అడిగినప్పుడైనా మీరు అవకాశం ఇవ్వాలి కదా. మేడమ్, రు.500 కోట్ల కుంభకోణానికి సంబంధించిన ఈ ఇస్యూ మీద చర్చ జరగాలి.

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డి గారూ, ఈవాళ మూడు 304లు వున్నాయి. ఇంకా రెండు 74లు కూడా వున్నాయి. సభ్యులు సహకరించినట్లయితే బాగుంటుంది. ఒక పార్టీ వారు ఇచ్చిన 304 పై సిగ్నేటరీలు ఒక్కొక్కరు10 నుంచి 15 నిమిషాలు మాట్లాడిన తరువాత మినిస్టర్ రిప్లయ్ వుంటుంది. అది అయిన తరువాత క్లారిఫికేషన్స్‌కు సంబంధించి ఒక్కొక్క పార్టీ నుంచి ఒక్కొక్కరు మాట్లాడినట్లయితే అన్నీ పూర్తవుతాయి. మీరందరూ దయచేసి సహకరించండి, అన్నీ కంప్లీట్ చేసుకుందాము.
ఉ.8.40

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ప్రతి రోజూ, 304 నిబంధన క్రింద చర్చించే అంశాలు ఒకటి రెండు గంటల్లో పూర్తి కావన్న విషయం తేట తెల్లంగా, సభని చూసే వారికి, ప్రపంచానికి పూర్తిగా అర్థమౌతుంది. There is nothing new about

what you are saying and what is happening. అధ్యక్షా, నిన్న ప్రభుత్వ బిజినెస్ కోసం రాత్రి గం.10.30 ని.ల వరకు కూర్చొన్నాము. నిన్న మధ్యాహ్నం 'ఎయిడ్స్'పై చర్చకు మధ్యాహ్నం మూడున్నర వరకు కూర్చొన్నాము. మాకు కూడా ఎజండా పూర్తి కావాలనే ఉంది. మేము మొన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పడు శుక్రవారం పోస్ట్ చేస్తానని మీరు హామీ ఇవ్వడం జరిగింది.

మేడమ్ స్పీకర్ :- పోస్టు చేస్తానని చెప్పి చేశాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- మేము పూర్తిగా సహకరిస్తున్నాము. సమయం సమస్య కాకూడదు. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల వరకైనా కూర్చొందామంటే కూర్చొందాము. సమావేశాలు నేడు ముగుస్తున్నందున, ఈ కాకినాడ పోర్టు అంశం రానీయకుండా ప్రభుత్వం చేస్తోందని దేశ ప్రజలు, పత్రికలు అనుమాన పడుతున్నారు. కాకినాడ పోర్టు అంశం రాకుండా ప్రభుత్వం చేస్తోందన్న అపప్రదిని ప్రభుత్వం పోగొట్టుకోడానికి నేడు సభని అర్ధరాత్రి 12 గంటల వరకు జరిపినా ఫర్వాలేదు. మేము కూర్చొంటాము. దీంట్లో తేడాలు ఉండకూడదు. ఇక్కడ మనం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి పనిచేసి, ట్రాన్స్‌పరెన్సీని రుజువు చేయడానికి ప్రయత్నం చేయాలి. పత్రికలు కోడై కూస్తున్నాయి. నాలుగు వందల కోట్ల రూపాయలు ఈ అంశంలో దుర్వినియోగం అయినట్లు పుంఖాను పుంఖాలుగా వ్రాస్తున్నారు. ఇది అతి పెద్ద స్కామ్. ఇండియా సిమెంట్స్ స్కామ్ కంటే రెండింతల పెద్ద స్కామ్ ఇది. నేడు తప్పనిసరిగా ఈ అంశంపై చర్చకు చేపట్టాలని కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, కాకినాడ పోర్టుకి సంబంధించిన అంశం, గత రెండు, మూడు సమావేశాల్లో కూడా చర్చకు వచ్చింది. మళ్లీ మళ్లీ డిస్కస్ చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. మనం, నేడు ఎజండా ప్రకారంగా చర్చ చేసినట్లయితే పావు గంట సమయం వృధా అయ్యేది కాదు. ఎజండా ప్రకారంగా సభ ఉ.8.30ని.లకు ప్రారంభమై మధ్యాహ్నం 1.30ని.లకు పూర్తి చేయాలన్నది మన సిస్టమ్. ఆ సమయంలో ఎంత ఎజండానైనా కంప్లీట్ చేయవచ్చు. అన్ని చేయండి. కాకినాడ పోర్టు అంశం చర్చిస్తామంటే మాకు అభ్యంతరం లేదు. రేపు మాకు వేరే కార్యక్రమాలు ఉన్నాయి. సభ్యులు తాము ట్రెయిన్స్‌కి వెళ్లాలని స్పెషల్‌గా మమ్మల్ని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఇది కొత్త సబ్జెక్టేమీ కాదు. ఇది బురదచల్లే కార్యక్రమం. కృష్ణా జలాలకు సంబంధించింది తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. ఇదిప్రజలందరికి ఇంపార్టెంటైన అంశం. మీరు ప్రకటించిన ఎజండా ప్రకారం ఉ.8.30 ని. ల నుండి 1.30ని.ల లోపు పూర్తి చేయండి. We have no objection and we are ready to answer.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :-అధ్యక్షా, మంత్రి గారు ఎవర్ని తప్పు పట్టడానికి ఈ విధంగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రజలను తప్పు పట్టించడానికి ఆయన చేస్తున్న ప్రయత్నం తేటతెల్లమౌతోంది. ఈ అంశాన్ని గతంలో రెండు మూడు పర్యాయాలు చర్చించాము. నేను కాదనడం లేదు. ఆనాడు చర్చించినప్పుడు ఒరిజినల్ కన్సెషన్స్ అగ్రిమెంట్‌కి మార్పులు తెస్తున్నారని చెపితే, మంత్రి గారు చాలా క్యాటగారికల్‌గా సమాధానం ఆనాడు చెప్పారు.

మేడమ్ స్పీకర్ :- సబ్జక్టులోకి ఎందుకు వెళుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- నేను వెళ్లడం లేదు. మంత్రి గారు చెప్పిన విషయానికి జవాబు చెపుతున్నాను. కాకినాడ పోర్టుకి సంబంధించిన విషయాన్ని గత సమావేశాల్లో డిస్కస్ చేశామన్నారు. నేను అదే చెపుతున్నాను. పోయిన సంవత్సరం డిస్కస్ చేసినా రూ. 500 కోట్లు కన్సెషన్ క్రింద చెల్లించారు. దాని గురించి డిస్కషన్ పెట్టుకొందామని అంటున్నాము. ప్రజలందరికి అవసరమైన కృష్ణా జలాల గురించి డిస్కషన్ చేయాలా వద్దా అన్నారు. నేను చర్చచేయవద్దనడం లేదు. మొదట

ఉన్న 304 అంశం అదే. అది కాకుండా కాకినాడ పోర్టు అంశాన్ని తీసుకోమని నేను చెప్పలేదే. మా ఛాన్స్‌ని వదిలేసి కృష్ణా జలాల గురించి డిస్కషన్‌కి తీసుకోమన్నాము. Actually that was our chance. Did we not cooperate? మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. రూ.500 కోట్లు కాకినాడ పోర్టు విషయంలో దుర్వినియోగం జరిగిందంటే, దీనికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తామంటే మధ్యాహ్నం 1.30ని.ల వరకే హౌజ్‌ని జరుపుతామని అంటే, వారి దుర్బుద్ధి, దుర్మార్గం అర్ధం కావడం లేదా. ఇలా వ్యవహరించడ మన్నది మంచి పద్ధతేనా? ఈ రోజు మా గొంతుని నూయించడానికి మీరు చేసే ఏ ప్రయత్నమైనా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఏదీ దాచిపెట్టలేరు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- ఇప్పటికే 20 ని.ల సమయం వృధా అయిపోయింది. ఈ 20 నిమిషాల సమయాన్ని కవర్ చేయాలంటే అవుతుందా? నేడు ఉదయం గం. 10.30ని. వరకు క్వశ్చన్ అవర్ అవుతుంది. ఇంకా ఏమి అజండా వస్తుంది.

( అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- ప్రతి అంశం పైనా పావు గంటో, ఇరవై నిమిషాలో వేస్ట్ చేసుకొంటూ వెళుతూ, సాయంత్రం వరకు సభని నడుపుకోవాలని అనుకోవడం మంచి పద్ధతి కాదు. ఫస్ట్ టైమ్ బి.ఏ.సి. జరిగినప్పుడు క్యాటగారికల్‌గా చెప్పాను. సమావేశాల చివరి రోజు మ.1.30 ని.లకు ఎజండా పూర్తి చేస్తామని చెప్పాము. దానికి అందరూ సరే అన్నారు. ఇక్కడ సబ్జక్టులోకి వెళ్లలేదని అంటూనే రూ.500 కోట్లు నష్టం జరిగిందని చెపుతున్నారు. దీంట్లో ఒక్క పైసా కూడా నష్టము జరగలేదు. మీరు ఆవేశ పడాల్సిన అవసరం లేదు. సమయం ఉంటే పూర్తిగా చర్చిద్దాము. మీరు రూల్ 304కి, 74కి సమయం ఫిక్స్ చేయండి. మ.1.30ని.లలోపు సభ ఈ ఎజండాని పూర్తి చేస్తే మాకు అభ్యంతరం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తోందో చూడండి. ట్రైన్స్‌కి వెళ్లాలని మధ్యాహ్నం గం. 1.30ని.లకు వెళ్లిపోతామని ఎంత దుర్మార్గంగా మాట్లాడుతున్నారు. ట్రైన్స్ మ.1.30ని.లకు వెళుతాయా? రాత్రి 10.30ని.ల వరకు ట్రైన్స్ లేవా? రాత్రి 12 గంటల వరకు ట్రైన్స్ ఉన్నాయి. ఇదెక్కడి న్యాయం. సభా సమయాన్ని వారే వృధా చేస్తున్నారు. మేము కానే కాదని మనవి చేస్తున్నాను. నేడు ఎజండా తప్పక పూర్తి కావాలి. ఎజండా పూర్తి కాకపోయినా, కనీసం కాకినాడ పోర్టు అంశం వరకు ఎజండాను పూర్తి చేస్తామని చెప్పి మీరు హామీ ఇవ్వాలి. ఆ విధంగా మీరు ముందుకు వెళ్లాలని సవినయంగా కోరుతున్నాను. You must come to our rescue.
ఉ.8.50

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, తమరు పోస్ట్ చేసినటువంటి దానిని చర్చకు పెట్టండి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉంది. We are prepared for that.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర్ రెడ్డి గారూ వారు చెప్పింది కరెక్ట్‌గా ఉంది. మీరు చెప్పింది కరెక్ట్‌గా ఉంది. సభ్యులు ఈ విధంగా సహకరించకపోతే ఎజెండా పూర్తి అవడం కష్టం . ఎజెండా పూర్తి కావాలంటే సభ్యులు అందరూ సహకరించాలి. సభ్యులు

ఎవరి 304 ఉంటే వారు 10 నిమిషాలు మాట్లాడాలి, మినిష్టరు గారు రిప్లై ఇచ్చిన తర్వాత క్లారిఫికేషన్స్‌కు 5 నిమిషాలు తీసుకున్నట్లైతే ఎజెండా కంప్లీట్ అవుతుంది. లేకపోతే పూర్తి కాదు. ఆ విధంగా మీరు సహకరించినట్లైతే మనం ఇవన్నీ కూడా పూర్తి చేసుకోవడం జరుగుతుంది. లేకపోతే ఎవరిని అన్నా లాభం ఉండదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, హౌస్‌ను నడపవలసిన బాధ్యత స్పీకరు గారిది. ఏదో విధంగా ఎజెండాను కంప్లీట్ చేయవలసిన బాధ్యత మీది. మీరు మా తరఫు నుంచి తప్పు అయితే మమ్మల్ని బయటకు పంపండి, వాళ్ల నుంచి తప్పు ఉంటే వాళ్లను బైటకు పంపండి. ఆ పని చేస్తే మాకు అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా ప్రజలు చూస్తున్నారు. ప్రభుత్వం ఏ విధమైన జవాబులు చెబుతున్నది, మేము ఏ విధంగా వ్యవహరిస్తున్నాము, వారు ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అన్న విషయాలను ప్రజలు చూస్తున్నారు. ఏది ఏమైనా ఇప్పుడు మంత్రి గారు చెప్పారు. కాబట్టి ఎంత ఆలస్యమైనా ఎజెండా పూర్తి అయ్యేంత వరకూ మేము ఉంటాము. అది ఒకటిన్నర గంటల లోపు ఎజెండా మీరు పూర్తి చేయండి మాకు అభ్యంతరం లేదు. లేదా సాయంత్రం నాలుగున్నర గంటల వరకు చేయండి , లేదా అర్థ రాత్రి వరకు పూర్తి చేయండి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. మేము ఎంత సేపు కూర్చోమన్నా కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నాము. ఎజెండా ఎంత తొందరగా పూర్తి చేస్తారన్నది మీ మీద ఆధారపడి ఉంటుంది. ఒంటిగంటన్నర అని గీత గీసుకుని మీరు గానీ, ప్రభుత్వం గానీ వ్యవహరించవద్దు అని మరొకసారి మీ ముందుకు తీసుకు వస్తున్నాను.

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర్ రెడ్డి గారూ, స్పీకరు పైన మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయవద్దని మళ్లీ నేను చెబుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- మేడమ్ స్పీకర్, ఈ సెషన్‌లో ఏమిటో గానీ ప్రత్యేకంగా స్పీకరు గారిపైన రిఫ్లెక్షన్స్ on the impartiality, on the working of this august House. The Opposition is threatening and black-mailing.

(INTERRUPTIONS)

This august House is very much functioning in accordance with all the norms and all the canons of parliamentary democracy. But, I don't understand the behaviour of certain members. Has ever the Leader of the Opposition agreed for anything? According to the strength of each political party, they should be given time. But, when did they follow the time, Madam Speaker? I request the Hon'ble Speaker to kindly make an analysis as to how much time was consumed by each political party in the House during this session. It will clearly show beyond an iota of doubt. The Leader of the Opposition is always encouraging filibustering in this House. I also request the Chair to kindly suo motu refer all these irresponsible things to the Committee on Privileges for a thorough enquiry and report the same to the august House.

(అంతరాయం )

శ్రీ. డి. నాగేందర్ :- బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు, త్రెటెన్ చేస్తున్నారు అన్న మాటలను వారు విత్ డ్రా చేసుకోవాలి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- అమ్మా , మేము మీతో అభిమానంగా ఉంటాము. వారు సభను ఎంత ప్రక్కకు నడిపిస్తున్నారు.

మేడమ్ స్పీకర్ :- ఈ సభను నడపవలసిన బాధ్యత స్పీకరుది. ప్రొవైడెడ్, సభ్యులందరు సహకరించినట్లైతే నడిపించగలుగుతాను. నేను అందుకనే పదే పదే చెబుతున్నాను. ఎజెండా పూర్తి చేసుకొనడానికి మీరు సహకరించాలి.

ఇప్పటికి 25 నిమిషాల సమయం ఐపోయింది. ఇంతవరకూ ఒక్క క్వశ్చన్ కూడా టేకప్ చేయలేదు. 10 క్వశ్చన్స్, 10 షార్ట్ నోటీస్ క్వశ్చన్స్, జీరో అవర్, మెంబర్స్ బిజినెస్ ఉంది. తర్వాత 304, 74 ఉన్నాయి. అందువల్ల కనీసం ఇప్పటికైనా రెగ్యులర్ ఎజెండాలోకి వెళదామని నేను చెబుతున్నాను. నేను చెప్పే విధంగా చేస్తే తప్పకుండా ఎజెండా పూర్తి అవుతుంది, ఆ విధంగా చేయడానికి మీరు సహకరించండి. మేము చెప్పేది చెబుతాము , మీరు నడిపించండి అంటే కష్టం . అందువల్ల మీరు అందరూ సహకరిస్తే ఎజెండా పూర్తి అవుతుంది. మీరు అనుకున్నట్లే డిస్కషన్ చేయడం జరుగుతుంది, ఎజెండా పూర్తి చేయగలుగుతాము.

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజ శేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు స్పీకర్ ఛైర్‌ను అగౌరవ పరచామన్న విధంగా మాట్లాడితే మాకు ఎంత బాధగా ఉంటుంది? స్పీకరును బ్లాక్‌మెయిల్ చేస్తున్నాము, త్రెటెన్ చేస్తున్నారు అంటున్నారు. అలా ఎవరైనా చేశారా? దాన్ని మీరు అంగీకరిస్తున్నారా? మేము కోరుతున్నదల్లా , మేము మీరు ఏ విధంగా కోపరేట్ చేయమంటే ఆ విధంగా చేస్తాము. ఎంత సమయం, ఎంత ఆలస్యం అయినా , ఎంత సేపైనా ఈ రోజు ఎజెండా పూర్తి చేసే కార్యక్రమాన్ని పూర్తి చేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## అనంతపురం జిల్లాలోని నాపరాయి కర్మాగారాలకు సహాయం

ప్రశ్న నెం. 81(5897)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన భారీ పరిశ్రమలశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సరళీకృత పారిశ్రామిక విధానం, చిన్న తరహా పరిశ్రమలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదన్న మాట నిజమేనా?
ఆ) కర్నూలు జిల్లాలోని ఐదు మండలాల్లో సుమారుగా 1000 శ్లాబ్ స్టోన్ ఫ్యాక్టరీలు, అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో సుమారుగా 2000 శ్లాబ్ స్టోన్ ఫ్యాక్టరీలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఇ) సదరు పరిశ్రమలకు సహాయాన్ని అందించడానికై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ఐతే , అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ కె. విద్యాధర రావు ):-**

అ) లేదండీ, 2000 సంవత్సరం జనవరిలో ప్రకటించిన పారిశ్రామిక విధానం క్రింద చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడ మవుతున్నది.

ఆ) లభించిన సమాచారం ప్రకారం, ఈ ప్రాంతాలలో 762 యూనిట్లు పనిచేస్తున్నాయి. పరిశ్రమ, పోటీ మార్కెటు పరిస్థితి కింద కార్యకలాపాలను సాగిస్తున్నది.
ఇ) ప్రభుత్వం ఆయా సమయాల్లో చిన్న తరహా పరిశ్రమల స్థితిగతులను సమీక్షిస్తుంది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి :- స్పీకర్ మేడమ్, మంత్రి గారు 3 ప్రశ్నలకు అస్పష్టంగా సమాధానాలను చెప్పారు. నేననుకుంటున్నాను, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన మినిష్టరు గారు సమాధానం ఇచ్చే విధంగా బహుశా మేజర్ ఇండస్ట్రీస్ మినిష్టరు గారు సమాధానం ఇచ్చారు. అందువల్ల ఇలాంటి సమాధానం వచ్చి ఉంటుంది. చిన్న పరిశ్రమల విషయమ్మై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సరళీకృత పారిశ్రామిక విధానం అన్నది కేవలం పరిశ్రమలకు లైసెన్సులు సమకూర్చి చేతులు దులుపుకోవడం మాత్రమే. అది వాస్తవమా కాదా అని అడుగుతున్నాను . ముఖ్యంగా నాపరాయి ఫ్యాక్టరీలకు విద్యుత్ పరంగా , వాణిజ్య పరంగా గానీ ఎలాంటి పన్ను రాయితీలు, సబ్సిడీలు కల్పించక పోవడమే కాకుండా
ఉ. 9.00

నిన్న, మొన్నటివరకు ట్యాక్స్ హాలిడే ప్రకటించినటువంటి ప్రభుత్వం ఈరోజు అవి అన్నీ రద్దు చేసి చాలా కఠినంగా సేల్సు టాక్సును నిక్కచ్చిగా వసూలు చేస్తున్న విషయాన్ని వాస్తవం కాదా, మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గనుల శాఖ పరంగా కూడా మితిమీరిన వేదింపులు పెరిగాయి. అలాగే రాయితీలు చెల్లించి రవాణ అవుతున్న పాలీష్‌రాయి మొత్తం పరిశీలించి ఎదో ఒకసాకుతో ఒక్కొక్క లారీ లోడుకు 10 వేల రూపాయలుకు తక్కువ లేకుండా అపరాధ రుసుము వసూలు చేస్తున్నారు. నీటికి తోడుగా గోరుచుట్టుపైన రోకలిపోటు అన్నట్టు ఆకస్మిక తనిఖీల పేరుతో విద్యుత్ విజిలెన్సు అధికారులు అర్ధరాత్రిపూట, తెల్లవారిజామున దాడి చేస్తున్నారు. ఈ నాపరాయి ఫ్యాక్టరీల యజమానులకు కంటికి నిద్ర లేకుండా కూడా చేస్తున్నారు. అట్లాగే విజిలెన్సు దాడుల్లో లక్షల రూపాయలు జరిమానా విధించడమే కాకుండా కేసులు బనాయించడం, సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిరిగి ఎన్నో బాధలు పడుతున్నారు. ఇది ప్రభుత్వానికి ఏమైనా సంతోషమా అని అడుగుతున్నాను. విపరీతంగా పెరిగిన విద్యుత్ బిల్లులు కట్టలేక ఎన్నో బాధలు పడేటటువంటి వారిపైన విజిలెన్సు దాడులు , కోర్టు కేసులు పెట్టడం ఇది ఏ మాత్రం సమంజసం అని మంత్రిగారిని అడుగుతున్నాను. గనుల నుంచి తెచ్చుకొన్నటువంటి రఫ్ స్టోన్స్ ధరలు యూనిట్‌కి 200 రూపాయలు పెరిగితే ఈ పాలిష్ అయిన అటువంటి అమ్మకానికి సిద్ధంగా ఉన్న రాళ్లను మార్కెటింగ్ సదుపాయం లేక మార్బుల్, గ్రైనేట్ పోటికి తట్టుకోలేక ధరలు బాగా పడిపోవడం మూలంగా గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న నాపరాళ్ల పరిశ్రమ సగానికి సగం మూతపడిన మాట వాస్తవమా కాదా? ఈ రంగం పతనావస్థ అవుతుంటే ప్రభుత్వం ఈ దాడులు కొనసాగిస్తునే వుంటుందా, ప్రజల తరుపున మీయొక్క అనుమతితో మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. కర్నూలు జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలో బేతంచెర్ల, బనగానపల్లి మండలాలల్లో కోయలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో అవుకు, కొలిమాల మండలాల్లో, అనంతపురం జిల్లాలో తాడిపత్రి ఎరియాల్లో దరిదాపుగా మూడు వేల నాపరాతి గనులు ఉన్నాయి. మంత్రిగారు 700 యూనిట్స్ ఉన్నాయని సమాధానంలో చెప్పారు. నేను మాత్రం సభకు యధార్ధాన్ని తెలియచేస్తున్నాను. ఈ రోజు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరి కొన్ని మూతపడిపోయి, అసలు ఈ రంగమే మూతపడిపోయే పరిస్థితి ఏర్పడుతుందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ప్రభుత్వానికి మాత్రం సివరేజ్ రాయితీ, రిజిస్ట్రేషన్, లీజులు, విద్యుత్ చార్జీల మూలంగా ఒక కర్నూలు జిల్లాలోనే నాపరాయి పాలీష్ ఫ్యాక్టరీస్ నుండి సాలీనా 50కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుంది, తాడిపత్రి టౌన్ చుట్టుప్రక్కలనే పాలీష్ ఫ్యాక్టరీస్ దరిదాపు రెండు వేల వరకు ఉన్నాయి, ఇంకా రెట్టింపుగా ట్యాక్సీ వసూలు చేస్తున్నారా లేదా అడుగుతున్నాను. ప్రభుత్వం ఐ.టి. రంగానికి మాత్రమే విశేషమైన ప్రాధాన్యతను ఇస్తూ ఇతర పరిశ్రమల వైపు కన్నెత్తి చూడడం లేదని నేను మాత్రం ఆరోపించను కాని అదే నిజమేమో అనిపిస్తావుంది దీనిని బట్టి చూస్తే నేను చెప్పిన విషయాలు మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ పాలీష్ ఫ్యాక్టరిలకు అధిక భారమైనటువంటి పవర్ టారిఫ్‌లో రాయితీ కల్పించడానికి ప్రభుత్వం ఏమైన ఆలోచిస్తుందా? అలాగే ఇండస్ట్రీస్ ఇన్‌వెస్టుమెంటు

సబ్సిడిని 50 శాతానికి పెంచి ఈరంగంలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తారా? ఒకవెలుగు వెలిగినటువంటి నాపరాయి ఫ్యాక్టరీలు పరిస్థితి విపరీత నష్టాలకు గురిఅవుతున్న కారణంగా రాయితీ చెల్లింపులో కాని రవాణా అమ్మకం పన్నులలో ఏమైనా రాయితీలు కల్పిస్తారా? డైరక్టుగా, ఇన్‌డైరక్టుగా దరిదాపు మూడు లక్షల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఈ నాపరాయి పరిశ్రమ పతనం కాకముందే ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సహకాలను ఇస్తుందో మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, నేను 762 యూనిట్సే పనిచేస్తున్నాయని చెప్పింది వారు చెప్పిన కర్నూలు జిల్లాలో 5 మండలాలు, తాడిపత్రితో కలిపి 762 యూనిట్సే అన్నాను. రాష్ట్రంలో 1427 యూనిట్సు కర్నూలు, అనంతపురం, కడప, రంగారెడ్డి, నల్గొండ, గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నాయి. ఇందులో 395 యూనిట్సే మూత పడ్డాయి, 1032 యూనిట్సు పనిచేస్తున్నాయి. ఇవే కాకుండా నష్టపోయిన యూనిట్సు వాస్తవం కాదా మన గౌరవ సభ్యులు చెప్పారు. I have answered to the questions raised by the Hon'ble Member. Now, I will give total figure.మనం చూసినట్లయితే 1999-2000 సంవత్సరంలో 73 లక్షల 87 వేల స్క్వేర్ మీటర్సు ఆఫ్ నాపరాయి ప్రొడక్షన్, 2000-01లో 99 లక్షల స్క్వేర్ మీటర్సుకు పెరిగింది. 2001-02లో 133 లక్షల 67 వేల స్క్వేర్ మీటర్సుకు పెరిగింది. production has gone up. Income and royalty has also gone up. It clearly shows that there is a considerable raise in the activity of the slab stone.
ఉ.9.10

గౌరవసభ్యులు చెప్పినట్లు రాజస్థాన్ మార్బుల్‌వల్లగాని, గ్రానైట్‌వల్లగాని ముంబాయి మార్కెట్‌లో ఈ నాపరాయికి ఇంపార్టెన్స్ తగ్గిన మాట వాస్తవమే, బిల్డింగ్ మెటీరియల్స్‌లోదీని వాడకం తగ్గిన మాట వాస్తవమే. దీనిని అన్‌పాలిష్డ్ స్టోన్ క్రింద అమ్మటం జరుగుతోంది. ఆరకంగా చేయటం జరుగుతోంది.

ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీగురించి అడిగారు. నేను రాజకీయాలు చేయాలని కాదు, గౌరవనీయులైన నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1991లో ఈ పాలిష్ స్టోన్స్ ఇండస్ట్రీని ఇన్‌ఎలిజిబుల్ లిస్ట్‌లో పెట్టారు. ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీనుండి 1991లో దీనిని ప్రక్కకు తప్పించారు. దివాకరరెడ్డిగారు లేచి మా అనంతపురం, తాడిపత్రిలలో ఈ ఇండస్ట్రీ ఉందంటున్నారు. అదేవిధంగా రాయల్టీ, సేల్స్‌టాక్స్ రిడక్షన్ గురించి అడిగారు. మూడు సంవత్సరాలకు ఒకసారి మన రాష్ట్రంలో రివిజన్ జరుగుతోంది. It is there. ఈనాడు వారు చెప్పినట్లుగా ఈ ఇండస్ట్రీలో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే. ముఖ్యమంత్రిగారు నియోజకవర్గాలవారీగా శాసనసభ్యులతో సమావేశమైనప్పుడు పాణ్యం శాసనసభ్యులు ఈ విషయాన్ని దృష్టికి తీసుకురావటం జరిగింది. ఇంతేకాకుండా బేతంచెర్ల స్లాబ్‌స్టోన్, పాలిష్‌స్టోన్ అసోసియేషన్‌వారు కూడా రిప్రజెంట్ చేయటం జరిగింది. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు కర్నూలులో రెవ్యూ మీటింగ్ పెట్టటం జరిగింది. దాంట్లో కూడా స్పష్టంగా డెసిషన్ తీసుకోవటం జరిగింది. ఒకవేళ లారీలు ఏవైనా సీజ్ చేసినట్లయితే టాక్స్ పే చేసిన వెంటనే, రాయల్టీ కట్టిన వెంటనే పోలీస్‌స్టేషన్‌కు ఇమ్మీడియెట్‌గా ఇన్ఫర్మేషన్ ఇచ్చి విడుదల చేయాలని చెప్పటం జరిగింది. ట్రాన్సిట్ పర్మిట్ ఇచ్చే విషయంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. మూడు నెలలకు ఒకసారి ఈ పర్మిట్ రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. వారు రిజిస్ట్రేషన్ చేయకుండా, మైనింగ్ లీజ్ ఇవ్వకుండా చేస్తూ ఉంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు దాడులు చేసిన మాట వాస్తవం. 2000-01 సంవత్సరంలో 260 కేసులు ఒక్క కర్నూలు జిల్లాలోనే పట్టుకోవటం జరిగింది. అదే సంవత్సరం అనంతపురం జిల్లాలో 139 కేసులు రిజిస్టర్ చేయటం జరిగింది. 2001-02లో కర్నూలు జిల్లా 260 నుండి 620 కేసులకు పెరిగింది, ఆనంతపురం 81కి తగ్గింది. Without registration, they are doing illicit mining there. అందుకనే కర్నూలులో సమావేశం ఏర్పాటుచేసి వారం దరినీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఆవిధంగా చేసుకోవటం మంచిదని చెప్పటం జరిగింది. ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడి విషయం గౌరవసభ్యులు ప్రస్తావించారు. ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం క్రొత్త పరిశ్రమలను

ఆకర్షించటానికి మాత్రమే ఇది ఇవ్వటం జరుగుతోంది. అందుకొరకే ఈనాడు ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీ పెట్టాము. But since the Hon'ble Member and the House is seized of the matter, I will definitely bring it to the notice of the Chief Minister and also in the next State Investment Promotion Meeting. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సమావేశం ఎజెండాలో దీనిని పొందుపరచి దీని గురించి చర్చించటం జరుగుతుంది. రాయలసీమ, తెలంగాణా జిల్లాలవంటి వెనుకబడినటువంటి పనిదొరకని ప్రాంతాలలో పని కల్పించే విధంగా ఈ పరిశ్రమ ఉంది కాబట్టి తప్పకుండా దీనిని పరిశీలిస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇండస్ట్రియల్ పాలసీ ఒక్క ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మాత్రమే ఉపయోగపడుతోందని చెప్పారు. This is not correct. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీద్వారా ఈనాడు పారిశ్రామిక విధానంలో మార్పు తీసుకువచ్చాము. దీనిగురించి చెప్పాలంటే అరగంట చెప్పగలను. Old economy, new economy and how the new economy has developed because of the Information Technology. మొదలైన విషయాలు చెప్పగలను.

ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలవల్ల 22వ స్థానంనుండి 3, 4 స్థానాలకు వచ్చాము. గతంలో వ్యవసాయం ఉత్పత్తులపైనే చర్చ జరిగేదిగాని రాష్ట్రానికి ఎన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని పరిశ్రమలు వచ్చాయనే విషయాలపై చర్చ జరిగేది కాదు. కాని ఈనాడు ప్రతిసారి ప్రతిఒక్కరూ లేచి ఎన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని పరిశ్రమలు వచ్చాయని అడుగుతున్నారు. చిన్నతరహా పరిశ్రమలకు ఈ పారిశ్రామిక విధానం ఏరకంగానూ ఉపయోగపడటంలేదని చెబుతున్నారు. I have got all the figures with me. 1998-99లో 29,900 యూనిట్లు వస్తే 2001-02 సంవత్సరంలో 37,252 యూనిట్లుకు పెరిగింది. చిన్నతరహా పరిశ్రమలవల్ల రూ.537 కోట్లనుండి రూ.854 కోట్లవరకు పెరిగింది. ఈవిధంగా పెరిగింది కాబట్టి చిన్నతరహా పరిశ్రమల పరిస్థితి బాగుందని అనటానికి నేను సిద్ధంగాలేను. 28% చిన్నతరహా పరిశ్రమలు ఖాయిలాపడిన మాట వాస్తవం. వీటిని రివైవ్ చేయటానికి ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు చిన్నతరహా పరిశ్రమలను నాన్-బి.ఐ.ఎఫ్.ఆర్. కేసెస్‌క్రింద పరిశీలించి రివైవ్ చేయటానికి, ఎకానమి స్టెబిలైజ్ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం 359 రివైవల్ ఆఫ్ సిక్ ఇండస్ట్రీస్ కొరకు ఒక ప్యాకేజ్ కూడా ఇవ్వటం జరిగింది. సంబంధిత ఇన్సెంటివ్స్ కూడా ఇవ్వటం జరుగుతోందని తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. Regarding Sales tax and power tariff , నాకు సంబంధించిన సబ్జక్ట్ కాదు. But, still I keep that in mind. When we discuss the issue of slab stones, these issues will be discused అని తమరిద్వారా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): 30 సంవత్సరాల క్రితం ఇది ధనవంతుల ఇండస్ట్రీగా ఉండేది. గత 20 సంవత్సరాలుగా దీనిని చాలా బీదవారి, కూలీపని చేసుకునేవారి పరిశ్రమగా ప్రభుత్వమే అభివృద్ధిపరచింది. దళితులకు, వెనుకబడిన వర్గాలవారికి ఒక్కొక్కరికి ఒక్కొక్క యూనిట్ ఇచ్చి మనం ప్రారంభించాము. ఈనాడు దురదృష్టకరం ఏమంటే సేల్స్‌టాక్స్, రాయల్టీ, కరెంట్ ఛార్జెస్ పెరిగాయి. ఈ కారణంచేత ఈనాడు ఆ పరిశ్రమ అభివృద్ధి చెందలేకపోతోంది, చాలా యూనిట్లు మూతపడిపోతున్నాయి. వారు చెప్పిన ఫిగర్స్ పాతవి. నిజానికి గత ఆరు మాసాలుగా అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో 75% ఇవి క్లోజ్ అయ్యాయని మీదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయాలు ఇంకా అధికారుల దృష్టికి కూడా రాకపోయి ఉండవచ్చు. ఈనాడు ఉన్న పరిస్థితుల్లో అవి 75% క్లోజ్ అయ్యాయి. ఇది కేవలం ఒకే ఒక్క డిపార్ట్‌మెంట్ సాల్వ్ చేసే సమస్య కాదు. వివిధ డిపార్ట్‌మెంట్‌లు కూర్చొని ఈ సమస్య సాల్వ్ చేయాలి. చిన్న వర్గాలవారు ఇందులో ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క పాలిష్ యూనిట్ పెట్టు కుని బ్రతికేవారు చాలామంది ఇందులో ఉన్నారు. కరెంట్ ఛార్జీలమీద సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. సేల్స్‌టాక్స్, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లవారు కూడా కన్‌సిడర్‌చేయాలి. ఈనాడు ఈ పరిశ్రమను ముఖ్యంగా ఎందుకు క్లోజ్ చేస్తున్నారో గమనించాలి. ఈ స్టోన్స్ మహరాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పోతున్నాయి. అనుమతించిన దానికంటే లారీలలో ఎక్కువ వేసుకుంటే ఒక్కొక్క టన్నుకు రూ.5000 నుండి రూ.10000 వరకు ఫైన్‌వేసి ఆ లారీలను అక్కడికక్కడే నిలబెడుతున్నారు. ఫైన్ రూపేణాకాకుండా టాక్స్ రూపేణా ఆ ఓనర్‌కు వేసి అది కలెక్ట్ చేస్తే కొంతవరకు సుగమం అవుతుంది, కొంతవరకు వ్యాపారం అభివృద్ధి అవ్వటానికి

అవకాశం ఉంటుంది. వెంటనే సమాధానం చెప్పలేకపోతే వారం రోజుల్లోనైనా ట్రాన్స్‌పోర్ట్, మైనింగ్ వారిని కూర్చోబెట్టి లారీలు ఓవర్‌లోడ్ చేస్తే టాక్స్ రూపంలో వసూలుచేసేట్లు చేయండి. ఉదాహరణకు 17 టన్నులకు పర్మిషన్ ఉంటే 30 టన్నులు వేస్తే అదనంగా ఉన్నది కాలిక్యులేట్‌చేసి ఆ మేరకు టాక్స్ కట్టిస్తే మంచిది. ఫైన్ అనటంవల్ల ఎక్కడికక్కడ లారీలు రోడ్లమీదే నిలబడిపోతున్నాయి. ఎక్కడైనా 1, 2 టన్నులు ఒక్కొక్కమారు తెలిసో, తెలియకో ఎక్కువ పడుతుంది. ప్రతిఒక్కరూ వేబ్రిడ్జ్‌కు వెళ్లాలంటే సాధ్యంకాదు. ఆర్.టి.ఓ. ఆఫీసువారు ఎక్కడపడితే అక్కడ లారీలు సీజ్‌చేసి నడిరోడ్డుమీద నిలబెడితే వారు మరలా ఊరుకు వచ్చి డబ్బు తీసుకెళ్లి అక్కడ పేచేసే పరిస్థితి ఉంది. దయచేసి తమరు మంత్రిగారికి డైరెక్షన్స్ ఇవ్వాలని, వారం రోజుల్లో దీన్ని చేసేట్లు చేస్తే మంచిదని తెలియచేస్తున్నాను.

ఉ. 9.20

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం)ః అధ్యక్షా, ఈ సమస్యకు సంబంధించి మా మిత్రులు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆ జిల్లాలలో ఇది ఒక కుటీర పరిశ్రమగా వెలుగొందుతూ ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకుచెందిన నిరుద్యోగులకు ఉపాధికల్పిస్తున్నది. ఈరోజున దీనికి సంబంధించి రాయల్టీ, సేల్స్‌ట్యాక్స్, ట్రాన్స్‌పోర్ట్ మొదలైన వాటి వల్ల వారిపై భారం పడి ఇతర రాష్ట్రాలకు చెందిన మార్బుల్ ఇండస్ట్రీతో పోటీ పడలేక చతికిల పడిపోతున్నది.దానితో వేలాది మంది తమ ఉపాధిని కోల్పోయి నిరాశ్రయులవుతున్నారు. కాబట్టి వీటన్నిటిని తగ్గించి ఆయా కుటుంబాల వారిని ఆదుకోవలసిన అవసరముంది. అందుచేత ఆవిషయంలో సంబంధింత డిపార్ట్‌మెంట్లతో ముఖ్యమంత్రి గారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకుంటే ఈ ఈ కరువు పీడిత ప్రాంతంలో ఖాయిలా పడిన ఈ పరిశ్రమలు మూతపడే ప్రమాదం నుండి తప్పించుకొని మళ్లీ మూడు పువ్వులూ ఆరు కాయలుగా వర్ధిల్లే అవకాశముంది.

శ్రీ కె.విద్యాధర రావుః అధ్యక్షా, వారడిగిన వాటన్నింటికీ నేను ఇంతకుముందే స్పష్టంగా సమాధానం చెప్పాను. వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమలలోని ఈ యూనిట్లు మూతపడకుండా వుండడం కోసం స్టేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డ్ కింద సహాయం అందించే అంశాన్ని తప్పకుండా పరిశీలన చేస్తామని చెప్పడం జరిగింది. మా మంత్రులు కె.ఇ.ప్రభాకర్ గారయితే ట్రాన్స్‌పోర్ట్ అంశం గురించి చెప్పారు. గోపాలకృష్ణారెడ్డి గారయితే నా ప్రశ్నకు మీరు సమాధానం చెప్పడమేమిటని అన్నారు. మీరుఈ ప్రశ్నను నాకు పోస్ట్ చేశారు కాబట్టి నేను సమాధానం చెబుతున్నాను. ఆల్ ఇండియా మోటార్ వెహికల్ ట్యాక్స్ వున్న విషయం దివాకర రెడ్డి గారికి తెలియనిది కాదు. దీనికి సంబంధించి ఆల్‌ఇండియా మోటార్ వెహికల్ యాక్ట్‌ను సవరించవలసి వుంది. అది మన రాష్ట్ర పరిధిలో లేని సంగతి కూడా వారికి తెలియనిది కాదు. అయినా పేద ప్రజలకు అవసరమైన చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం .అందుకు కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అయినా గౌ.సభ్యులు దివాకర రెడ్డి గారు, మైసూరా రెడ్డి గారు దీనికి సంబంధించి 1991లో ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీ పరిధి నుండి తీసివేసినప్పుడు వారు మంత్రులుగా వున్నారు. మరి అప్పుడే వారు దీనిగురించి ఎందుకు ఆలోచించలేదో నాకు తెలియడం లేదు. ఇప్పుడు దీనిగురించి అడుగుతున్నారు.1991లో తీసివేసిన తరువాత దానిని మళ్లీ ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడీ పరిధిలోకి తీసుకురావాలని స్థానిక శాసనసభ్యుని కోరిక మేరకు మేము దానిని కన్సిడర్ చేస్తున్నాము.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః స్పీకర్ సర్, దీనికి సంబందించిన సమస్య ఇంతవరకు మా దృష్టికి రాలేదు. మంత్రి గారన్నట్లు అప్పుడే మా దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా చేసే వాళ్లము. ఇప్పుడు మా దృష్టికి వచ్చింది కాబట్టి మేము మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాము.

## అంగన్‌వాడి వర్కర్లు, సూపర్‌వైజర్లకు ఓరియంటేషన్ శిక్షణ

ప్రశ్న నెం.82(5208-ఎస్)

శ్రీమతి కె. పుష్పలీల (ఇబ్రహీంపట్నం)- గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మహిళా సంక్షేమ శాఖలోని అంగన్‌వాడీ వర్కర్లకు, సూపర్‌వైజర్లకు పునశ్చరణ శిక్షణా తరగతులను నిర్వహించడానికి కేటాయించిన నిధులను ఖర్చు చేయలేదన్న మాట నిజమేనా?

ఆ) అయితే అందుకోసం కేటాయించిన నిధుల మొత్తం ఎంత?

ఇ) ఖర్చు చేయకుండా వుండిపోయిన నిధుల వివరాలేమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి( శ్రీమతి ఎస్. సరస్వతి):**

అ) లేదండీ

ఆ) వంద కొత్త ప్రాజెక్టులలోని 16135 మంది అంగన్ వాడీ వర్కర్లకు పునశ్చరణ శిక్షణ కోర్సును నిర్వహించడం కోసం రూ. 67.67 లక్షలను విడుదల చేయడం జరిగింది. వంద కొత్త ప్రాజక్టులలోని 769 మంది సూపర్‌వైజర్లకు పునశ్చరణ శిక్షణా కోర్సును నిర్వహించడం కోసం రూ. 5.12 లక్షలను విడుదల చేయడమైంది.

ఇ) ఈరోజు వరకు రూ. 4.93 లక్షల పైకాన్ని ఖర్చు చేయలేదు. ఈ మొత్తాన్ని వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా వినియోగించడం అవుతుంది.

శ్రీమతి కె. పుష్పలీలః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ఎ ప్రశ్నకు లేదండీ అన్నారు. సి ప్రశ్నకు ఈరోజు వరకు రూ. 4.93 లక్షలు ఖర్చు చేయలేదని ఈ మొత్తాన్ని వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా వినియోగించడం జరుగుతుందని చెప్పారు. మీరు ఎందుకు వినియోగించలేదు? దీనికి సంబంధించి ఎక్కడెక్కడ ఎంత మొత్తాలు మిగిలియున్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, ఈ ప్రశ్నకు మంత్రిగారు సవివరమైన సమాధానం ఇవ్వలేదు. ఖర్చు చేయని మాట నిజమేనా అంటే లేదన్నారు. కాని వీరు ఖర్చు చేసింది కేవలంరూ. 19వేలు మాత్రమే. రూ 67.67 లక్షలు మంజూరు చేస్తే అందులో కేవలం రూ. 5.12 లక్షలు మాత్రమే విడుదల చేశారు. దానిలో ఇంకా రూ. 4.93 లక్షలు మిగిలి పోయాయి. దాని వల్ల మాకు అర్థం అయిందేమంటే ఈ అంగన్ వాడీ టీచర్స్ మీద ప్రభుత్వానికి ఏమేరకు బాధ్యత వుంది, వారితో ఎంత పని చేయించుకుంటున్నారో తెలుస్తుంది. పేరుకు మాత్రమే వీరు పార్ట్‌టైము వర్కర్స్. కాని రోజంతా కష్టపడి పని చేస్తున్న వీరికి వేతనాలు పెంచాలన్న వారి డిమాండును ఏమి చేశారు? కనీస వేతనాలు, సామాజిక రక్షణకు వీరు కూడా అర్హులేనని సెకండ్

లేబర్ కమీషన్ ఇచ్చిన సిఫారసులను మీరు పరిగణలోకి తీసుకున్నారా? లేదా? మహిళా సాధికారత అంటూ మనం పెద్ద ఎత్తున చెబుతున్నాం . కాని ఆ మహిళా సాధికారత కోసం ఏమి చేస్తున్నాం? ఈ ఐసిడిఎస్ లు చాలా బాగా పని చేస్తున్నాయి. వాటి వల్ల బాగా ఉపయోగం వుంది. కాని వారితో వెట్టి చాకిరీ చేయించుకునే పరిస్థితి వుంది . అంగన్ వాడీ కేంద్రాలలో ఆట బొమ్మల కోసం గ్రాంట్స్ రిలీజ్ అయ్యాయి. వాటిని ఎంతవరకు సప్లై చేశారు? అవి ఎక్కడా కనబడని పరిస్థితి వుంది. అంగన్‌వాడీ టీచర్ల సమస్యను పరిష్కరించడంలోనూ, వారికి శిక్షణా తరగతులు నిర్వహించి ఆ డబ్బు ఖర్చుపెట్టడంలోనూ మీ నిర్లక్ష్య వైఖరికి కారణమేమిటి? ఈ శిక్షణలో ప్రభుత్వం వారు వారికి లాఠీఛార్జ్ నుంచి ఏవిధంగా తప్పించుకోవాలో అది కూడాశిక్షణ ఇస్తారా? ఈ అంగన్‌వాడీ వర్కర్సుకు సంబంధించిన శిక్షణా కోర్సులు కల్పించే పరిస్థితి గాని, మందులు, ఆట వస్తువులు కొనే పరిస్థితికాని వుందా? కొనుగోలు చేసి వుంటే వాటిని ఎప్పటిలోగా సప్లై చేస్తారు?

శ్రీమతి ఎస్. సరస్వతిః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ అంగన్‌వాడీ వర్కర్లకు సంబంధించిన ట్రెయినింగ్ కోర్సుల గురించి, కొత్త ప్రాజెక్టుల గురించి అడిగారు. ఈ కొత్త ప్రాజెక్టులు 16 వ జన్మభూమిలోనే శాంక్షన్ చేయడం జరిగింది . అయితే వాటిని ప్రాసెస్ చేయడంలో కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. ముఖ్యంగా ఈ కోర్సులకు సంబంధించి అంగన్‌వాడీ వర్కర్లకు వారు విధులలో చేరిన వెంటనే ఆరు రోజుల ఇండక్షన్ ట్రెయినింగ్ కోర్సు ఇవ్వడం జరుగుతుంది. ఆ తర్వాత మూడు మాసాలు జాబ్ కోర్సు ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుంది. సూపర్‌వైజర్స్ కు సంబంధించిన శిక్షణా కోర్సుల నిధులు ఖర్చు చేయలేదు. అవి ఖర్చు చేయాలంటే వారి ఎపాయింట్‌మెంట్సు జరగాలి, అవి జరగలేదు కాబట్టి వాటిని ఖర్చు చేయలేకపోయాం . ఎపాయింట్‌మెంట్స్ జరిగిన వెంటనే వారికి ట్రెయినింగ్ ఇచ్చి ఈ డబ్బును ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డిగారు ఎన్ని అంగన్‌వాడీ సెంటర్లున్నాయని అడిగారు. రాష్ట్రం మొత్తం మీద 54133 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. కొత్త ప్రాజెక్టులలో ఆట బొమ్మల సప్లై కి సంబంధించి టెండర్లను పిలిచి వాటిని ఫైనలైజ్ చేయవలసి వుంది. ఫైనలైజ్ అయిన వెంటనే వాటిని సప్లై చేయడం జరుగుతుంది. అంగన్‌వాడీ వర్కర్లకు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచాలని కేంద్ర ప్రభుత్వం జీ.ఓ. జారీ చేసింది. దాని ప్రకారం వారికి రూ. 1200 ల వరకు గౌరవ వేతనం పెంచడం జరుగుతుంది.

ఉ. 9.30

MADAM SPEAKER: It is 9.30 a.m. From now onwards, single supplementaries.

## బాలికాసంరక్షణ పథకం అమలు

ప్రశ్న నెం.**83(5370)**

**శ్రీమతి ఎస్. అరుణ(గుంటూరు-2)**-గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం, రాష్ట్రంలో 'బాలికా సంరక్షణ పథకాన్ని' అమలు చేస్తున్నదా?
ఆ) ఆ పథకం వివరాలు ఏమిటి? ఆ పథకాన్ని ఏ సంవత్సరం నుండి అమలు చేస్తున్నారు?
ఇ) ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు ఎంత మంది బాలికలు ప్రయోజనం పొందారు?
ఈ) సదరు పథకాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుక్కోవాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా? అయితే, ఆ వివరాలు ఏమిటి?

**శ్రీమతి ఎస్. సరస్వతిః-**

అ) అవునండీ.
ఆ) బాలికలపై వివక్షను తొలగించడం, ప్రాథమిక పాఠశాలల్లో బాలికలు చేరి, ఉన్నత పాఠశాల వరకు విద్యను కొనసాగించే విధంగా వారిని ప్రోత్సహించడం, 18 సంవత్సరాల వయస్సు తరువాత మాత్రమే వివాహం చేసుకునేటట్లుగా బాలికలను చైతన్యవంతం చేయడం మొదలైనవి ఈ పథకం లక్ష్యాలు. ఈ పథకాన్ని 1996-97 నుండి అమలు చేయడం జరుగుతున్నది.
ఇ) ఈ పథకం వలన ఇప్పటి వరకు 2,80,929 మంది బాలికలు ప్రయోజనం పొందారు.
ఈ) అవునండీ. లభ్యంగా వున్న వనరులతో ఈ పథకాన్ని మరింత ఎక్కువ మంది బాలికలకు వర్తింపజేసే విధంగా కొన్ని మార్పులు చేసే విషయం పరిశీలనలో వున్నది.

శ్రీమతి ఎస్. అరుణ:- అధ్యక్షా, మహిళలను సాధికారత చేసే విషయంలో పుట్టినప్పటి నుంచి బాలికలను ఆదుకోవడంకోసం ఆంధ్ర రాష్ట్రంలో ఈ చర్య తీసుకోవడం హర్షదాయకమైన విషయం. పురిటిలో చని పోయే ఆడపిల్లలే ఎక్కువ. విధి విషయంలో మహిళలము వెనుకబడ్డాము. ఆర్థికంగా కూడా వెనుకబడ్డాము. ఉద్యోగాల విషయంలో కూడా మేము వెనుకబడి వున్నాము. పాలసీ మీటింగ్‌లలో మేము వెనుక వున్నాము. వృద్ధాప్యంలో కూడా ఇబ్బందులన్నీ మావే. వాటిని దృష్టిలోపెట్టుకుని నారా చంద్రబాబునాయుడుగారు మహిళా సాధికారత కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం మా అందరికి చాలా హర్షదాయకం. కానీ దీనిలో ఏమైందంటే ఆర్థికంగా రూ. 12,000ల ఆదాయం వున్న వాళ్లకే ఇస్తామని చెబుతున్నారు. ఈ రోజు రూ. 12,000ల ఆదాయం ఆఖరుకు ప్రతి కూలి వాడికి కూడా వస్తున్నది. పట్టణాలలో ఇబ్బందిగా వున్నది గనుక ఈ నిబంధనలను కొంచెము సవరించవలసిన అవసరం దీనిలో వున్నది. అది పరిశీలించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో 60 మంది పిల్లలకు బాక్‌లాగ్‌లో వున్నది. వారికి ఎప్పటిలోగా ఇస్తారు? అలాగే జపనీస్ ఎన్‌సెఫులైటిస్ వచ్చినప్పుడు ఆ ఆడపిల్లలందరికి కూడా 'బాలికా సంరక్షణ పథకం' క్రింద తీసుకువస్తామన్నారు. నా నియోజక వర్గంలో ఒక అమ్మాయికి వచ్చింది. రెండు, మూడు జన్మభూమి కార్యక్రమాలలో మేము పంపిస్తూ వున్నాము. మరి ఆ అమ్మాయికి ఇవ్వనందువలన రాష్ట్రంలో ఇలాంటి జపనీస్ ఎన్‌సెపాలైటిస్ వచ్చిన ఎంత మంది పిల్లలకు ఇచ్చారు? ఇంకా ఎంత మంది పెండింగ్‌లో వున్నారు? 'బాలికా సంరక్షణ పథకం' క్రింద అందరికి ఇప్పించే విధంగా చూడాలని కోరుతున్నాను. బాక్‌లాగ్ ఎన్ని వున్నాయో డిస్ట్రిక్ట్ వారీగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి:- అధ్యక్షా,ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,80,929 మంది బాలికలకు ఈ పథకాన్ని వర్తింప చేశాము. జన్మభూమి కార్యక్రమంలోను, గ్రామ సభలలోను గ్రామ నోడల్ అధికారి, ఎం.ఆర్.ఓ., ఎం.డి.ఓ., ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ వీళందరు కలిసి లబ్దిదారులను ఎంపిక చేయడజరుగుతుంది. శ్రీమతి అరుణగారు అడిగినట్లుగా

ముఖ్యంగా మెదడు వాపు వ్యాధి సోకిన చిన్నారులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నాము. మా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క కేసు విషయంలో కూడా ఈ పథకాన్ని వర్తింప చేయడం జరిగింది.

MADAM SPEAKER: Question No.5398, Member has asked for postponement. But today being the last day, the question is deemed to have been answered.

## హుస్సేన్ సాగర్ సరస్సు కాలుష్యం

ప్రశ్న నెం.84(5398)

Sri D.Nagender, Sri T.Jeevan Reddy(Jagityala) and Dr.M.V.Mysura Reddy - Will the Minister for Forests and Environment be pleased to state:

a) Whether it is a fact that the Hussain Sagar Lake which was once used to supply drinking water to the city, is getting polluted at an alarming rate; and
b) whether it is also a fact that the public, who consumes the fish from this lake are getting diseases; and
c) if so, the action taken in this regard?

MINISTER FOR FORESTS, SCIENCE & TECHNOLOGY,(SRI CH.AYYANNA PATRUDU):

a) No Sir. Hussain Sagar was a drinking water source upto year 1930. After that, it could not cater to the city requirement, hence, it was stopped. It got polluted due to discharge of effluents fom Kukatpally nala, Picket nala, Banjara nala and Balkpur channel etc. which carry sewage and industrial effluents into the lake. The flow of effluents into the lake has been stopped since 1996. It is gradually recovering from pollution due to various steps taken by Government from 1997 onwards. It is now serving for recreational purpose.

b) No Sir. Now fishing is banned in the lake.
c) Does not arise.

## జిల్లాలన్నింటలోను యువజన వసతి గృహాల నిర్మాణం

ప్రశ్న నెం. **85(5280 )**

**శ్రీ ఆర్. రాజశేఖరరెడ్డి (పుత్తూరు)**- గౌరవనీయులైన యువజన సేవల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ యువజన హాస్టళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) హాస్టలు కోసం స్థలం లభ్యత, నిర్మాణం ఖర్చులపై ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా సంబంధిత జిల్లా కలెక్టర్లను కోరిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో వున్నది?

ఈ) వాటిని ఎప్పుడు నిర్మిస్తారు?

యువజన సేవల శాఖ మంత్రి (శ్రీ పి. రాములు)

అ) అవునండీ

ఆ) వాస్తవమే

ఇ) అన్ని జిల్లా కేంద్రాలకు జిల్లా స్థాయిలో యువజన హాస్టళ్ల నిర్మాణానికి గాను స్థలాలని సేకరించవలసిందిగా వారిని కోరడం జరిగింది.

ఈ) కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు మంజూరైన తరువాత నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఆర్. రాజశేఖరరెడ్డి:-అధ్యక్షా, ఫేజ్డ్ మ్యానర్‌గా యువజన హాస్టళ్లను 5 సంవత్సరాలలో అన్ని జిల్లాలలో పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడిగే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుందా? ఇప్పటికి ఎన్ని పట్టణాలలో పూర్తి చేశారు? ఎంత కాలంలో పూర్తి అవుతాయి?

శ్రీ పి. రాములు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో సికింద్రాబాద్‌లో ఒక యువజన హాస్టల్ నిర్మాణం జరిగింది. అదే విధంగా తిరుపతిలో రూ. 60,00,000లతోను, విజయవాడలో 56,60,000లతోను, విశాఖపట్టణంలో రూ. 75,77,955లతోను, నాగార్జునసాగర్‌లో రూ. 91,65,300లతోను, వరంగల్‌లో రూ. 99,43,136లతోను, రాష్ట్రంలోని ఆరు జిల్లా కేంద్రాలలో యువజన హాస్టల్ భవనాల నిర్మాణం జరిగింది. మిగతా చోట్ల స్థలాలను ఎంపిక చేయడం కొరకు జిల్లా కలెక్టర్లకు లేఖలు వ్రాయడం జరిగింది. ఆ ప్రతిపాదనలు వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి పంపి ఈ రాష్ట్రంలో వున్న అన్ని జిల్లా కేంద్రాలలో యువజన హాస్టల్స్ నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది.

## షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి పట్టాల పంపిణీ

ప్రశ్న నెం.86 (5207- కె)

SRI N.INDRASENA REDDY - Will the Minister for Revenue be pleased to state

(a) whether there is any proposal with the Government to issue pattas to the poor people belonging to S.C. and S.T. communities for the Government banjar and surplus lands being cultivated by those communities since many years in the State; and

(b) if so, when they will be issued?

**MINISTER FOR REVENUE(SRI P.ASHOK GAJAPATHI RAJU):**

(a) Yes, Madam.

(b) Assignment of Government land is a continuous programme. The landless poor who are in possession and enjoyment of Government land/surplus land will be given priority over other landless poor.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఇవన్నీ వాస్తవాలని చెప్పారు. ఈ రోజు గవర్నమెంట్ భూములు, సర్‌ప్లస్ భూములు గత 30 లేదా 40 సంవత్సరాల నుంచి అనుభవిస్తున్న వాళ్లు వున్నారు. వారు అనుభవిస్తున్న వందల వేల ఎకరాల భూములను రెగ్యులరైజ్ చేసి పట్టా సర్టిఫికేట్స్ ఇస్తామని అన్నారు కానీ ఇంతవరకు ఇవ్వలేదు. పట్టా సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడం వలన వాళ్లు

బావులు త్రవ్వుకోలేక, మోటార్లు పెట్టుకోలేక, డెవలప్‌మెంట్ చేసుకోలేక పోతున్నారు. వాళ్లకు లోన్స్ కూడా రావడం లేదు. అందుచేత పట్టాలు ఇవ్వమని అంటే మీరు అనుభవిస్తున్నారు కాబట్టి మీకు ఏమి తొందర అనే పద్ధతిలో అధికారులు మాట్లాడుతున్నారు. దీని కొరకు ప్రత్యేకమైన సెల్ వేస్తారా? ఎందుకంటే సర్వేయర్స్ లేరని రకరకాల కారణాలు చెబుతున్నారు. అదే రకంగా ఈ రోజు ప్రభుత్వం కొన్ని చోట్ల పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చింది. భూములు మాత్రం అప్పగించలేదు. ఈ రకమైన కేసులు మన దగ్గర వున్నాయి. నా నియోజక వర్గంలో కనీసం మూడు, నాలుగు వేల మందికి పట్టాలు ఇచ్చారు కానీ పొసెషన్ ఇవ్వలేదు. గత అసెంబ్లీ సమావేశాలలో మా హరిబాబుగారు లేవదీస్తే వెంటనే ఆల్టర్నేట్ అరేంజ్‌మెంట్స్ చేస్తామని అన్నారు కానీ చేయలేదు. పట్టాలు ఇచ్చిన వాళ్లకు ఇన్ని రోజులలో మేము పొసెషన్ ఇస్తామని, అదే రకంగా పొసెషన్‌లో వున్న వాళ్లకు వెంటనే పట్టాలు ఇస్తామని ప్రభుత్వం దగ్గర ఏమైనా పద్ధతి వున్నదా? వుంటే ఎప్పటి వరకు ఇస్తారు? అదే రకంగా ఫ్యామిలీ ప్లానింగ్ చేసుకున్న వాళ్లకు పట్టాలు ఇస్తామని అంటే వాళ్లు ఆపరేషన్స్ కూడా చేయించుకున్నారు కానీ పట్టాలు మాత్రం ఇవ్వలేదు. ఎప్పటి వరకు ఇస్తారు? సర్వేయర్స్‌ను వేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రత్యేకమైన ప్లానింగ్ వున్నదా? 10 లక్షల ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. పొసెషన్ ఇచ్చిన వాళ్లకు పట్టాలు ఇవ్వడం లేదు. పట్టాలు ఇచ్చిన వాళ్లకు పొసెషన్ ఇవ్వడం లేదు. ఎసైన్ మెంట్ కమిటీలు కూడా సమావేశం కావడం లేదు. ఛైర్మన్ ఎవరో చెప్పాలి.

ఉ. 9.40

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, ప్రభుత్వ భూములు చూస్తే 1.11.1969 నుంచి 31.10.2002 వరకు ఎస్.సి. లకు 5,44,659 బెనిఫిషరీస్‌కు 9,52,581.3 ఎకరాలు అట్లాగే ఎస్.టి. లకు......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మీరు చాలా సీనియర్ మంత్రులు, అనుభవం వున్న మంత్రులు, నేను అడిగిన ప్రశ్న మీకు అర్థమైంది, దానికి మీరు సమాధానం చెప్పండి. నేను స్టాటిస్టిక్స్ అడగలేదు, ఏ సంవత్సరంలో ఎంతమందికి ఇచ్చారని అడగలేదు. అలాంటప్పుడు మీరు 1969 నుంచి ఇప్పటివరకూ లెక్కలు చెపితే ఎట్లా?....

SRI P.ASHOK GAJAPATHI RAJU: Am I allowed to formulate my answers or not? Please direct.

MADAM SPEAKER: I allowed you to speak. Please give your answer.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : ఎస్.టి.లు 6,84,459 మందికి 11,08,930.44 ఎకరాలు, వెనుకబడిన జాతులకు 4,91,922 మందికి 8,66,895.13 ఎకరాలు, ఇతరులు 7,28,450 మందికి 11,96,303.45 ఎకరాలు ప్రభుత్వ భూములను ఎసైన్ చేయడమైంది. Andhra Pradesh is the best as far as assignment of Government lands is concerned. If we come to the assignment of ceiling surplus lands, ఎస్.సి. లు 2,20,999 మందికి 2,25,391.3 ఎకరాలు, ఎస్.టి.లు 77,00,015 మందికి 1,17,315.44 ఎకరాలు, బి.సి. లు మరియు ఇతరులు 2,25,236 మందికి 2,36,9871.48 పెంచడం జరిగింది. ఎసైన్‌మెంట్ అనేది ల్యాండ్స్ ఎవలెబిలిటీని బట్టి జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగింది ల్యాండ్ ఎసైన్‌మెంట్ కమిటీల గురించి. ఎసైన్‌మెంట్ కమిటీస్ ఉన్నాయి. శాసన సభా నియోజకవర్గం కమిటీకి ఎం .ఎల్.ఎ. గారు చైర్మన్, ఆర్.డి.ఓ. గాని, సబ్–కలక్టర్‌గాని, అసిస్టెంట్ కలక్టర్‌గాని మెంబర్, three social workers of the mandal as follows. One from SC, ST, one from B.C. or minorities and one from other categories. Respective Mandal Presidents, ZPTC Member or Municipal Chairman, they will be invited if the lands in that Municipality are involved. One representative each from a recognised political party who contested in the last general elections in that Constituency and who have secured not less than 10% of the votes polled. Mandal Revenue Officer, whose jurisdiction comprises the area including the Constituency for their respective areas of assignment of lands will be the Member Secretary. The Chairman, District Development and Review Committee will nominate three Members. This is the Committee that is constituted. Whenever lands are available in those areas, the Committee is convened and assignments are taking place. It is a continuous process and it is very difficult to fix up upper time limit. అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(INTERRUPTIONS)

SRI K.R.SURESH REDDY: Can you arrange to circulate a copy of the G.O. to the Members?

SRI P.ASHOK GAJAPATHI RAJU: G.O.Ms.No.146 was issued in the year 1996. If any Member wants a copy, I can reach out the copy to them. It is not a secret document. It is a public document. There is no problem with that.

It is very difficult to fix up upper time limit because as and when lands are available, they will be continued to be distributed. The Government is at it. But the lands are unelastic. When it is exhausted,

it is exhausted. But the Government is interested in the distribution of lands to the poor people and whenever lands are available, we are distributing అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః అధ్యక్షా, మమ్ములను కొఆపరేట్ చేయమన్నారు. అయితే నేను అడిగిన ప్రశ్న ఒకటైతే వారు సమాధానం చెప్పింది మరొకటి. అనేక సంవత్సరాలుగా భూములను అనుభవిస్తున్నవారు ఎవరైతే వున్నారో వారు ఆ భూములను డెవలప్ చేసుకొనడానికిగాని, మోటారు పెట్టుకొనడానికిగాని, బావి త్రవ్వుకొనడానికి గాని అవకాశం లేదు, పట్టా సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు అన్నాను. ఇప్పుడు వారు ఏమన్నారంటే ల్యాండ్ వుంటే ఇస్తామన్నారు. ల్యాండ్ ఉంది, అనుభవిస్తున్నారని చెపుతున్నాం . కాని దానిగురించి సమాధానం చెప్పలేదు. కొంత మందికి పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చారు, ల్యాండ్ ఉంటేనే కదా పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చేది? పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చారు, ల్యాండ్ ఉంది, దానిని ప్లాటింగ్ చేసి పొసెషన్ ఇవ్వాలి. పొసెషన్ ఇవ్వడంలేదు. సర్వేయర్ లేరని చెప్పి పట్టా సర్టిఫికేట్స్ ఇచ్చినా పొసెషన్ ఇవ్వలేదని చెప్పాను. దానికి సమాధాం చెప్పకుండా నా ఆన్సర్‌ను ఫార్ములేట్ చేసుకోవాలి అని సీనియర్ మంత్రిగారు చెపితే ఎట్లా? దానికి సమాధానం చెప్పనివ్వండి, మేము కొఆపరేట్ చేస్తాము.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)ః సీనియర్ మంత్రి ఆరకంగా సమాధానం చెపితే మేము ఏంచేస్తాం?......

SRI P.ASHOK GAJAPATHI RAJU: If I am not entitled to formulate my answer, I have nothing to say. Sri Indrasena Reddy can write an answer and I will read it. I won't even bother to read it. Madam Speaker, what is the question?

(a) whether there is any proposal with the Government to issue pattas to the poor people belonging to S.C. and S.T. communities for the Government banjar and surplus lands being cultivated by those communities since many years in the State;

My answer to 'a' was Yes. There is a proposal and for the second question

(b) if so, when they will be issued?

my answer was that assignment of Government land is a continuous programme. The landless poor who are in possession and enjoyment of Government land/surplus land will be given priority over other landless poor.
ఉ.9.50

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః– ఎప్పటివరకు ఇస్తారు? టైమ్ బౌండు ఏమి లేదా? దానిని సర్వేయర్స్ లేరని సర్వే చేయలేదు . ప్రాబ్లమ్‌గా వుంది . కొన్ని చోట్ల పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు . తరువాత వాటికి పొసెషన్ ఇవ్వలేదు . పట్టాలు ఎందుకు ఇచ్చారు? ఫ్యామిలి ప్లానింగు చేసుకున్న వారికి ఇచ్చారు .

శ్రీ పి . అశోకగజపతిరాజు ః– గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఫలానా యని , ఫలానా వ్యక్తులు, ఫలానా మండలం, గ్రామంలో ఇవ్వలేదని చెప్పితే, I will get the matter enquired.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః– కర్మన్‌ఘాట్‌లో, విశాఖపట్నంలో ఇంకా ఇతర చోట్ల పట్టాలు ఇచ్చారు . ఈ హౌసులో ఇంతకు ముందు ప్రామిస్ చేశారు .

మేడమ్ స్పీకరు – వ్రాసి ఇవ్వండి.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి :- మాకు ఇచ్చే సమయం తక్కువ . మా క్వశ్చన్స్ తక్కువ వస్తున్నాయి . మంత్రిగారు సమాధానం ప్రాపర్‌గా ఇవ్వకపోతే ఎట్లా? ఇర్రెలవెంటు అనుకుంటె, మాట్లాడకుండా కూర్చుంటాము . మంత్రిగారు ఆరకంగా చెప్పడం ఎందుకు? పట్టా సర్టిఫికెట్సు ఇచ్చారు . ఇవ్వలేమని చెప్పండి . వేల సంఖ్యలో వున్నాయి . ఒకటి, రెండు వుంటె వారి దృష్టికి రాలేదు అనుకోవచ్చు .

SRI P. ASHOK GAJAPATHI RAJU: If there is some thing wrong, it is my responsibility to correct it. But I cannot give reply to the slide remarks. వ్రాసి ఇవ్వమనిండి?

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – పట్టాలు వేల సంఖ్యలో ఇచ్చారండి . ఇవ్వలేదు అని కాదు . ఇచ్చి నాలుగు, ఐదు సంవత్సరాలు అయింది . పొసెషన్ ఇవ్వాలని అంటున్నాము .

మేడమ్ స్పీకర్ – వ్రాసి ఇవ్వండి.

MADAM SPEAKER: Question No.87(5666) is deemed to have been answered.

## దూర విద్య ద్వారా చదువులు

ప్రశ్న నెం . 87(5666 )

DR. D. SIVARAM(Kandukur) AND SRI K.REVATHI PATHI (Tekkali)- Will the Minister for Higher Education be pleased to state:

a) Whether it is a fact that 30% of the students in Degree level are completing their studies through distance education;
b) Whether it is a fact that the Government has announced that efforts are being made to increase such students to 70% in the coming years; and
c) If so, when the percentage of such students will be increased?

**MINISTER FOR HIGHER EDUCATION ( SRI N.Md. FAROOQ):**

a) No, sir. It is only between 15-20% in Degree level.

b) There is no such announcement made by the Government

c) Does not arise.

## అత్యంత అరుదైన ఆభరణ సంపదను హైదరాబాదులో ఉంచుట

ప్రశ్న . నెం. 88( 5202)

శ్రీ మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ)– గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ప్రపంచంలోని అరుదైన ఆభరణ సంపదగా వున్న నిజాం ఆభరణాలను శాశ్వతంగా హైదరాబాదులో వుంచేలా చూడడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్) :–**

అ) అవునండి .

ఆ) ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో చర్చించడం జరుగుతన్నది .

శ్రీ మండలి బుద్ధప్రసాద్ – అధ్యక్షా, తరతరాల చరిత్రకు ప్రఖ్యాతి గాంచిన ఆంధ్ర ప్రదేశ్ కీర్తిప్రతిష్టలకు అపురూపమైన నిజాం ఆభరణాలు హైదరాబాదులోని సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రదర్శించిన సందర్భంలో ముఖ్యమంత్రిగారు అవి ఇక్కడ శాశ్వతంగా వుండేటట్లు ప్రయత్నం చేస్తానన్న మాట వాస్తవమా? మంత్రిగారిని అడుగుతున్నాను . ప్రధాన మంత్రిగారితో నగలను హైదరాబాదులో వుంచడానికి సంప్రదించినట్లు ముఖ్యమంత్రిగారు ప్రకటించిన మాట వాస్తవమా? వాటిని తిరిగి బాంబేకు తీసుకుపోవడానికి కారణాలు ఏమిటి? సాలార్‌జంగ్ మ్యూజియం భవనం ప్రక్కన ఖాళీ స్థలంలో నిజాం ఆభరణాలకోసం భవనం కడితే, నిజాం నగలను ఉంచడానికి సిద్ధంగా వున్నామని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జగ్‌మోహన్‌గారు లెటర వ్రాసిన మాట వాస్తవమా? నిజాం నగలను తిరిగి హైదరాబాదుకు తీసుకురావడానికి తీసుకున్న చర్యలు వివరించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :– అధ్యక్షా, స్వర్గీయ 7వ నిజామ్‌కు సంబంధించిన అరుదైన, అతి విలువైన ఆభరణాలను భారతప్రభుత్వం అధీనంలో వున్న విషయం మనకు తెలుసు . చాలాకాలంగా కోర్టు వివాదం తరువాత 1995లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 218 కోట్లు నిజామ్ ఆభరణాలు ట్రస్టుకు జమ చేసి భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది . ప్రత్యేకించి ఇవి హైదరాబాదు జంటనగరాలలో వుండేవిధంగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని , ఒక మ్యూజియంను శాశ్వతంగా నిజాం ఆభరణాలు వుంచే విదాంగా తగిన ఆదేశాలు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరడం జరిగింది . వివిధ సంప్రదింపుల ఫలితంగా నిజామ్ నగలను హైదరాబాదులో ప్రదర్శించడానికి ది . 24.11.2001 నుంచి 14.3.2002 వరకు కేంద్రప్రభుత్వం అనుమతించడం జరిగింది . గౌరవసభ్యులు చెప్పినవిధంగా, హైదరాబాదులోనే శాశ్వతంగా వుండేవిధంగా ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారితో మాట్లాడడం జరిగింది . ముఖ్యమంత్రిగారు మొదట ప్రిన్స్ మొఖరంజా బహద్దూర్‌తో సం ప్రదించిన ఫలితంగా, చినాల్ ప్యాలేస్‌లో ఆభరణాలను ప్రదర్శించడానికి అంగీకరించడం జరిగింది . భద్రత కారణాల దృష్ట్యా ఆ ప్యాలేస్‌లో ప్రదర్శనకు భారత ప్రభుత్వం అంగీకరించలేదు . దీనికి ప్రత్యామ్నాయంగా డైరెక్టరు, సాలార్‌జంగ్ మ్యూజియం వారు మ్యూజియం ప్రక్కన గల సుమారు 3,450 గజాల ఖాళీ స్థలాన్ని నిజామ్ నగలు వుంచడానికి గాలరిని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది . టూరిజం డైరెక్టరుగారు పరిశీలించి అది అనుకూలంగా లేదని చెప్పారు . ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ జాయింటు సెక్రటరిగారు సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టరు గారు ఇచ్చిన ప్రతిపాదన ఈ విధంగా వుంది. ఇదే మ్యూజియం ప్రక్కన వున్న సుమారు 6,670 చ.గ . బయట స్థలం, నెం . పి . ఎస్‌డబ్లు 5, బ్లాకు సి . వార్డు నెం . 215 ప్రతిపాదించడం జరిగింది . సబ్ రిజిస్ట్రారు ప్రకారం మార్కెట్ విలువ చదరపు గజానికి రు . 7 వేలు వుంటుంది . 2 కోట్ల 41 లక్షల 92 వేలు కాంపెన్‌సేషన్ ఇవ్వవలసి

వుంది . రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం, దాని నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు చేయవలసి వుంటుంది . ది . 25-11-2001నుంచి మార్చి 12 తేదీ వరకు హైదరాబాదు, జంటనగరాలలో ప్రదర్శించడం జరిగింది . గౌరవసభ్యులు ఇది హైదరాబాదులో శాశ్వతంగా వుండేవిధంగా ఏమి చర్యలు తీసుకున్నారు అనే విషయాన్ని అడిగారు . ఆల్‌రెడీ ప్రధాన మంత్రిగారితో మాట్లాడడం జరిగింది . శాశ్వతంగా హైదరాబాదు సిటిలో వుండడానికి అనువైన ప్రదేశాన్ని మీరు పరిశీలన చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది . ది . 15 -7-2002న కేంద్ర ప్రభుత్వం ఒక డి.వొ . లెటర్‌వ్రాయడం జరిగింది . భవన నిర్మాణానికి అనువైన సెక్యూరిటి ఆమోదము తెలుపవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది . కేవలం గ్యాలరి నిర్మాణానికి సుమారు రు.5 .42 కోట్లు ఖర్చు అవుతుంది . భద్రతా ఖర్చుకు అదనంగా అవుతుందనే విషయాన్ని కేంద్రప్రభుత్వానికి తెలుపడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను పరిశీలించిన మీదట స్థలసేకరణకు అయ్యే ఖర్చు ఇస్తున్నారు . రు . 2.42 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడానికి సిద్ధంగా వుంది . మిగతా గాలరి నిర్మాణం, సెక్యూరిటి ఖర్చును కేంద్ర ప్రభుత్వాన్ని భరించాలని ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి ఒక డి .వొ . లెటర్ వ్రాశారు . దానికి సంబంధించి సంప్రదింపులు జరిగిన తరువాత తప్పకుండా హైదరాబాదు జంటనగరాలలోనే శాశ్వతంగా నిజాం నగలను ఉంచడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

## తాండూరులోని కోట్‌పల్లి ప్రాజెక్టు కాలువల మరమ్మతు, ఆధునీకరణ

ప్రశ్న నెం .89( 5206-క్యు .)

శ్రీ పి . మహెందర్ రెడ్డి (తాండూరు)- గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) తాండూరు నియాజకవర్గంలోని పెద్దేముల మండలంలో కోట్‌పల్లి ప్రాజెక్టు కాలువలకు మరమ్మతులు చేయడానికి, ఆధునీకరించడానికి ఆర్ఐడిఎఫ్.. 8వ దిశ క్రింద ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందా?

ఆ) ఆ పనికోసం ఏవేని ఇతర నిధులను మంజూరు చేయడం జరిగిందా?

ఇ) అయితే, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో వుంది ?

**భారీ,మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి ) -**

(అ) లేదండి. కోట్‌పల్లి ప్రాజెక్టుకు డిస్ట్రిబ్యూటరిలతో కలుపుకొని కాలువల ఆధునీకరణ పనిని రూ . 189.00 లక్షల మొత్తంతో ఆర్.ఐడిఎఫ్ - 2, కార్యక్రమం క్రింద ఇప్పటికే చేపట్టడమయింది . పనులను 2001 డిసెంబరులో పూర్తి చేయడమయింది .

ఆ) లేదండి .

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పి. మహేందర్ రెడ్డి - కోటి పల్లి ప్రాజెక్టు కింద 9 వేల ఎకరాలు వుంది . అందులో 5 వేల ఎకరాలు సాగులో వుంది . ఇంకా నాలుగు వేల ఎకరాలు సాగులోకి తీసుకురావలసిన అవసరం వుంది . గతంలో కాలువల మరమ్మతులకు కోటి 80 లక్షలు ఖర్చు చేశారు . కాలువల మరమ్మతులు ఇంకా చేయవలసి వుంది . ఎందుకంటె కోటి పల్లి ప్రాజెక్టులో వాటర్

చాలా వుంది . అయితే, కాలువలకు మరమ్మతులు చేయనందువల్ల నేరు ప్రక్కకు పోతున్నది . రెండు మండలాలకు సంబంధించింది – 20 గ్రామాలున్నాయి . దానికి నిధులు ఇచ్చినట్లయితే అక్కడ రైతులు సాగుచేసుకోవడానికి అవకాశం వుంటుంది . కాబట్టి నిధులు ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, ఆర్ఐడిఎఫ్–2 లో కోటి 89 లక్షలతో మాడర్నయిజేషన్ వర్క్స్ టేకప్ చేశాము . 5 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతున్నది .4 వేల ఎకరాలకు మాడర్నయిజేషన్ చేస్తే వాటర్ వస్తుందని గౌరవసభ్యులు చెప్పారు . కాబట్టి, తప్పకుండా పరిశీలించి పనులు చేపడతామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

ఉ. 10.00

## గన్నవరంలోని ఊటికుంట చెరువుకు సాగునీటి ప్రయోజనాలకై ఎత్తిపోతల ద్వారా నీటిని సరఫరా చేయుట

ప్రశ్న నెం. 90(5854 )

సర్వశ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), నోముల నర్సింహయ్య– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజక వర్గంలోని చర్ల మండలంలో తలిపేరు ప్రాజెక్టు కుడి కాలువపై గన్నవరం వద్ద ఊటికుంట చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సరఫరా చేసినట్లయితే, 15 గిరిజన గ్రామాలకు సాగు నీరును సరఫరా చేయవచ్చుననే విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఆ) అయితే, ఏదేని సర్వేను నిర్వహించడమయిందా? ఏవేని నిధులను కేటాయించడం జరిగిందా?
ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**శ్రీ కడియం శ్రీహరిః–**

అ) ప్రభుత్వం వద్ద ఎత్తిపోతల పథకానికి అట్టి ప్రతిపాదలు ఏవీ లేవు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య:– అధ్యక్షా, ప్రత్యక్షంగా తలిపేరు ప్రాజెక్టు కుడి కాలువపై గన్నవరం వద్ద ఊటికుంట చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సరఫరా చేయడానికి ఏమైనా ప్రతిపాదన వున్నదా అని అడిగితే ఎలాంటి అంచనాలు లేవని

మంత్రిగారు నిర్ద్వందంగా చెప్పడం మాకు బాధగా వున్నది. అ నీరంతా వృధాగా గోదావరిలో కలుస్తున్నది. గన్నవరం గ్రామం వద్ద ఊటికుంట చెరువుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపితే 5 వేల ఎకరాల భూమి వున్న 15 గిరిజన గ్రామాలు బాగు పడతాయి. మాది పూర్తిగా గిరిజన ప్రాంతం. గిరిజన శాసన సభ్యుడిగా గిరిజన ప్రాంతంలోని రైతులకు ఉపయోగ పడాలనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాము. దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపడతారా, లేదా? మంత్రిగారు స్పష్టమైన వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, తలిపేరు ప్రాజెక్టు టోటల్‌గా గిరిజన ఏరియాలో నిర్మాణం చేయడం జరిగింది. చెర్లాం, దుమ్ముగూడెం రెండు మండలాలు కూడా తలిపేరు ప్రాజెక్టు ద్వారా లబ్ది పొందుతున్నాయి. దాదాపు 24,700 ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతోనే ఈ ప్రాజెక్టును టేకప్ చేశాము. ఇప్పటి వరకు దాదాపు 23 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నాము. అక్కడున్న హైడ్రాలజీ వాటర్ అవేలబులిటీ ఆ ప్రాజెక్టు క్రింద వున్న కమాండ్ ఏరియాకు ప్రస్తుతానికి సరిపోతున్నది. ఎక్సెస్ వాటర్ మనకు లభ్యం కావడం లేదు. ఎందుకంటే మనం ప్రతిపాదిస్తున్న ఈ లిఫ్ట్ రైట్ కెనాల్ పైన 9 కిలోమీటర్లు ప్రయాణం చేసిన తరువాత 30 క్యూసెక్స్ వాటర్ డిస్‌ఛార్జ్ అవుతుంది. ఆ పాయింట్ నుంచి వాటర్ లిఫ్ట్ చేసి ట్యాంక్స్‌కు ఇవ్వాలంటే కొంత ఇబ్బందికరంగా వుంటుందని అ రకమైన చర్యలు తీసుకోవడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తలిపేరు ప్రాజెక్టు క్రింద ప్రస్తుతం వున్న గిరిజన రైతులు ఈ ప్రాజెక్టు క్రింద టేకప్ చేస్తే నష్టపోయే ప్రమాదం వున్నది కాబట్టి అవన్నీ స్టడీ చేసిన తరువాతనే ఇది సాధ్యం కాదని నిర్ణయించడం జరిగింది.

శ్రీ సున్నం రాజయ్య:- ఇది గిరిజన నిధులతో నిర్మించిన ప్రాజెక్టు. ఏ ఉద్దేశ్యంతో అయితే గిరిజన నిధులతో ఆ ప్రాజెక్టును నిర్మించారో ఆ గిరిజనుల అవసరాలు కొండెక్కే పరిస్థితి వున్నది. 24,700 ఆయకట్టులో కేవలం ఆ మండలాల్లో 5 లేదా 6 వేల ఎకరాల గిరిజన భూములు మాత్రమే సాగవుతున్నాయి. మేజర్‌గా మిగతా పెద్ద, ద్ద వాళ్లకు వెడుతుంది కాబట్టి 9 కిలో మీటర్లు గాకుండా మూడు కిలో మీటర్లని టార్గెట్ పెడితే నేరుగా గన్నవరం వద్ద ఊటికుంట చెరువుకు నీరు చేరే అవకాశం వున్నది. 15 గ్రామాలు సింగవరం, గన్నవరం, సుందరయ్య కాలనీ, సి-కత్తిగూడెం, గుముకులబోయిపల్లి, మొగలపల్లి, ఆంజనేయపురం మొదలైన గిరిజన గ్రామాలు ఈ సంవత్సరం పంటలు ఎండిపోయి ఎడారిగా మారి అన్నమో రామచంద్రా అని వారు మొర పెట్టుకుంటున్నారు. నీరు ఎక్కువైతే గోదావరికి వదిలే పరిస్థితి అక్కడి అధికారుల నిర్లక్ష్యం వలన జరుగుతున్నది. అలా జరగకపోతే ఇంకా 10, 15 వేల ఎకరాలకు నీరు సరిపోయే శక్తి వున్నది. మంచి వాటర్‌ఫాల్స్ వున్న గిరిజన ప్రాంతాలవి. పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నవి. 9 కిలో మీటర్లు గాకుండా 3 కిలో మీటర్లు టార్గెట్ పెడితే 15 గ్రామల గిరిజన రైతులు బాగు పడతారు.

శ్రీ కడియం శ్రీహరి:-అధ్యక్షా,రు . 52, 82 ,00,000 లతో ఈ ప్రపాజెక్టును 1997 98 లో పూర్తిచేయడం జరిగింది . ఈ ప్రాజెక్టు క్రింద కంటెమ్ప్లేటెడ్ ఆయకట్టు 24,700 ఎకరాలు అయితే, ప్రస్తుతం 23 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వగలుగుతున్నాము . అయితే , గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మిగతా గ్రామాలు కూడా గిరిజన గ్రామాలే . వారికి కూడా నీరు అందించే అవకాశం ఉంటే చూడమని అన్నారు . ఇపుడు లోకలైజ్ ఆయకట్టుకు నష్టం కలగకుండా ఎడిషనల్‌గా మనకు వాటర్ ఎవైలబిలిటీ ఉన్నట్లయితే, ఇచ్చే అవకాశాలు ఉంటే మరొకసారి పరిశీస్తాము .

## తూర్పు గోదావరి జిల్లాలోని మామిడికుదురులో టి.టి.డి. కళ్యాణ మండప నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 90– ఎ( 5906 –డి )

సర్వ శ్రీ అయ్యాజీ వేమ, మనేపల్లి(నగరం), ఎన్ ఇంద్రసేనా రెడ్డి, కె . హరిబాబు(విశాఖపట్నం), కె సత్యనారాయణ(సంగారెడ్డి), కె లక్ష్మణ్, ఆర్ రవీంద్రనాథ రెడ్డి(అలంపూర్), బి సత్యారావు(చోడవరం) – గౌరవ నీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) తూర్పు గోదావరి జిల్లాలోని మామిడికుదురు వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే కల్యాణమండం నిర్మించడానికి ఏదేని ప్రతిపాదన ఉందా ?

ఆ ) అయితే, ఎప్పుడు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుంది ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి శివ రామ రాజు):-**

అ) అవునండీ

ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వ మండలి 3/4 .8.2002 లేదీనాటి నెం . 278 తీర్మానంలో కల్యాణమండపాల నిర్మాణానికి నిర్వహణలకు సంబంధించి వివిధ అంశాలను సమీక్షించడానికి టిటిడి బోర్డు సభ్యులతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేసింది . ఈ విషయానికి సంబంధించి నివేదిక అందాల్సింది . నివేదిక అందిన తరువాత పనిని చేపట్టడానికి పై ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవడం అవుతుంది .

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి : అధ్యక్షా, మావిడికుదురు నియోజకవర్గం మండల హెడ్‌క్వార్టర్లు జాతీయ రహదారి 214 ప్రక్కన ఉన్నది . అక్కడ టైం బౌండ్ కార్యక్రమం క్రింద రు . 33 లక్షలతో తిరుమల తిరులపతి దేవస్థానం వారు కల్యాణమంటపం నిర్మాణం కోసం 19 . 7 . 1989 సం . లో అప్పటి టి . టి . డి ఛైర్మన్‌గారు ఫౌండేషన్ వేయడం జరిగింది . నిర్మాణం కోసం ప్రజల నుండి కూడా రు . 57 వేలు కంట్రిబ్యూషన్ పెట్టడం జరిగింది . ఈ మధ్యకాలంలో దీనికి సంబంధించిన టెక్నికల్ ఒపీనియన్‌లో తేడా రావడం వలన ఆగిపోయింది . గత రెండు సంవత్సరాల క్రితం ఈ సభలో ప్రస్తావించిన తరువాత పబ్లిక్ కంట్రిబ్యూషన్‌కు రు 6, 10,000 లు కట్టమని 24 . 11 . 2001న టిటిడి అధికారులు కోరిన వెంటనే డిసెంబరు, 2001 న రు 6,10,000 ఉరస డి . డి పంపడం జరిగింది . కట్టిన తరువాత కూడా ఇంతవరకు కూడా కల్యాణమంటపం నిర్మాణం విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు . కమిటీ వేసిన తరువాత మొదటి ప్రయారిటీ ఇచ్చి ఈ కల్యాణమంటపం నిర్మాణ విషయంలో చర్యలు తీసుకుంటారా ?

ఈ కల్యాణ మంటపం నిర్మాణం కోసం మా గ్రామపెద్దలు శ్రీ ఈలి రంగయ్యగారు ఒక ఎకరం భూమి ఉచితంగా దానం చేశారు . ఈ రకంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ధర్మం చేసే పెద్దలకు నిరాశ కలిగే అవకాశం ఉన్నది . అందుచేత

ప్రభుత్వం ఈ కల్యాణ మంటపం నిర్మాణం విషయంలో సరైన నిర్ణయం తీసుకుని ప్రోత్సహించితే మంచిదని కోరుతున్నాను . ఇది స్థానికంగా ఉన్న ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి పై ఉన్న భక్తితో ఈ కల్యాణ మంటపంలో వివాహాలు చేసుకోవాలని ఆశించడం సహజం . వారి ఆశల మేరకు ఈ కల్యాణమంటపం నిర్మాణం చేయాలని కోరుతున్నాను . అదేవిధంగా మా జిల్లాలో జగ్గంపేటలో కూడా కల్యాణమంటపం నిర్మాణం మొదలై ఆగిపోయింది . ఈ రెండు కల్యాణ మంటపాల విషయంలో ప్రభుత్వం ఇమీడియట్‌గా రియాక్టయి కమిటీ ఉత్తర్వు అయిన వెంటనే మొట్టమొదటి దశగా తీసుకుంటారా ?

శ్రీ డి శివరామ రాజు : అధ్యక్షా, గౌరవసభ్యులు వేమ గారు ఈ విషయం గత శాసనసభ సమావేశాలలో ప్రస్తావించారు . అప్పుడు నేను అధికారులు పరిశీలన చేస్తే ఆ స్థలం పొడవుగా ఉండి , నిర్మాణానికి అనుకూలంగా లేదని అధికారులు చెప్పిన విషయం నేను చెప్పడం జరిగింది . దానిపై సభ్యులు ప్రతిస్పందించుతూ, వీటన్నింటినీ సరిచేస్తామనీ, తప్పకుండా కన్సిడర్ చేయాలని కోరారు . ఇవన్నీ పూర్తిచేస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తానని నేను ఆ రోజు సమాధానం చెప్పాను . దానిపై అప్పుడు మొత్తం డబ్బులు కట్టివేశారు . స్థలం కరక్టుగా ఉంది . మా టిటిడి మాజీ ఛైర్మన్‌గారు శంకుస్థాపన చేశారని వారు శెలవిచ్చారు . అది నిజమయితే, తప్పకుండా కల్యాణమంటపం సబ్ కమిటీ అక్కడ వున్న వర్క్సను పరిశీలించడానికి వేశాము . కానీ, ఈ కల్యాణమంటపం విషయంలో, లోగడ చర్చ జరిగింది కాబట్టి దీనికి టేకప్ చేస్తామని ఎస్యూరెన్స్ ఇచ్చాము కాబట్టి , మీరు పూర్తిచేస్తారా అని సభముందుకు ఈ ఇష్యూ తెచ్చారు కాబట్టి తప్పకుండా ఈ కల్యాణ మంటపాలను టేకప్ చేస్తాము .
ఉ.10.10

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు దాని మీద క్లారిఫికేషన్ అడిగినప్పుడు కట్టిస్తాము అని ఖచ్చితంగా హామీ ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇచ్చారు. మంత్రి గారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్ స్పీకర్, మంత్రిగారిని ఏదైనా ప్రశ్న అడగాలంటే ముందే భయపడుతున్నాను. ఎందుకంటే ప్రశ్న అడిగితే ఎక్కడికో వెళ్లిపోతారు. నేను గౌరవ మంత్రి గారిని కోరేది ఇక్కడ ఇచ్చిన కళ్యాణ మంటపం విషయంలో ఒక రిజల్యూషన్ 278/4.8.02 లో పాస్ చేశారు. ఈ కళ్యాణ మంటపం విషయంలో , ఈ రాష్ట్రంలో వేరే జిల్లాల్లో ఎక్కడెక్కడ వీటి ప్రపోజల్స్ పెట్టారు? ఇప్పటి వరకు నాకు తెలిసి నా నియోజక వర్గంలో విజయనగర్ కాలనీలో గత 3, 4 సంవత్సరాల క్రితం ఒక కళ్యాణ మంటపం కేటాయిస్తామని స్పాట్ ఐడెంటిఫై చేశారు. స్థలం కూడా చూశారు. కాని ప్రాక్టికల్‌గా అక్కడ వర్క్ కాలేదు. అదే రకంగా బషీర్‌బాగ్‌లో గన్‌ఫౌండ్రీ దగ్గర కట్టిస్తామని చెప్పడం జరిగింది. ఆ ప్రపోజల్ ఉన్నదా లేకపోతే విత్‌డ్రా చేసుకున్నారా? చెప్పమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ రాజు:- ఈ కళ్యాణ మంటపాలు చాలా చోట్ల నిర్మిస్తున్నాము. ఆ కళ్యాణ మంటపాలలో కొన్ని మంటపాలు కట్టి పూర్తి అయ్యి మూడు సంవత్సరాలు అయిన తరువాత కూడా ఎక్కడా ఒక్క కళ్యాణం కూడా జరగలేదు. ఇటువంటి కళ్యాణ మంటపాలు మా జిల్లాలో పోడూరులో కట్టినవి ఇంతవరకు ఒక్క కళ్యాణం జరగలేదు. చిత్తూరులో ఒక కళ్యాణ మంటపం కట్టి 4 సంవత్సరాలయింది. ఒక్క కళ్యాణం మాత్రమే జరిగింది. అందుకోసం టిటిడి యాజమాన్యం ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ అందరూ ఆలోచించి ఒక కమిటీ వేసి క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కడ అవసరమో, ఎక్కడ అవసరం లేదో ఏది సెంటర్ పాయింట్ ఉన్నదో ఒక రిపోర్టు సబ్మిట్ చేయమని టిటిడి బోర్డు కమిటీ వేసి పర్యవేక్షిస్తున్నది. అల్లరి గౌరవ సభ్యులు ఉన్నారు. నన్ను ఏదో అంటున్నారు. అసలు ఎత్తి వేశారు అంటున్నారు. ఎత్తి వేయలేదు. అలాంటి పరిస్థితి లేదు. అవసరమైన చోట తప్పకుండా ఆలోచిస్తాము. అవసరం లేని చోట అన్యాయం, అక్రమం. అక్కడ కడితే టిటిడి వారి సొమ్ము అన్యాయం కాకూడదు. మన అందరికీ అభిమానం ఉంది. కాబట్టి అవసరమైన చోట తప్పనిసరిగా కేటాయిస్తాము. ఈ కమిటీ పరిశీలిస్తున్నది. మీరు చెప్పిన రెండు ప్రదేశాలు కూడా కమిటీ వారి ద్వారా విజిట్ చేయించి దాని రిపోర్టు కూడా తెప్పించుకుంటాము.

## మహబూబ్ నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలంలోని శ్రీకురుమూర్తి వెంకటేశ్వర దేవస్థానానికి స్పెషల్ ఆఫీసర్‌ను నియమించుట, పరిస్థితులను మెరుగుపరచుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 90-బి(5906-జడ్ )

శ్రీ కె. దయాకర రెడ్డి (అమరచింత)- గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మహబూబ్‌నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలంలో ఉన్న శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర దేవస్థానానికి సంవత్సరానికి రు.20.00 లక్షలకంటే ఎక్కువగా రాబడి వస్తున్న విషయం, ప్రస్తుతం ఆ దేవస్థానం డిపాజిటుగా సుమారు రు.70.00 లక్షలు కలిగివున్న విషయం వాస్తవమేనా?

ఆ) దేవాదాయశాఖ, యాత్రికులకు త్రాగునీరు, కాటేజీలు వంటి కనీస సౌకర్యాలను సమకూర్చని విషయం, కోనేరుకు మరమత్తులు చేయని విషయం వాస్తవమేనా?

ఇ) సి.జి.ఎఫ్ నుండి సుమారు రు.40.00 లక్షలను విడుదలచేసినప్పటికి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ పనులను చేపట్టని విషయం వాస్తవమేనా?

ఈ) స్థితిగతులను మెరుగుపరచి, యాత్రికులకు కనీస సౌకర్యాలను సమకూర్చే నిమిత్తం ఒక ప్రత్యేక అధికారిని నియమించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఉ) అయితే ఆ ప్రత్యేక అధికారిని ఎప్పటిలోగా నియమిస్తారు?

**శ్రీ డి. శివరామరాజు:-**

అ) అవునండీ. అయితే, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టిన పెట్టుబడి రు.36,00,000 లు మాత్రమే.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. దయాకర రెడ్డి:- అధ్యక్షా, కురుమూర్తి దేవాలయం జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఉండే ప్రసస్తమైన 5, 6 దేవాలయాలతో సమానంగా ఈ రోజు భక్తుల రద్దీ కాని ఆదాయం కాని పెరుగుతున్న మాట వాస్తవం. గత సంవత్సరం మంత్రి గారు వచ్చారు. అప్పుడు అక్కడ ఉన్న కోనేరు పరిస్థితి చూశారు. శిధిలావస్థలో ఉన్న సత్రాలు చూశారు. ఎండోమెంట్స్ కమిషనర్‌ను పలుమారులు కలసి విజ్ఞప్తి చేశాము. 1994 వరకు మైనస్ లక్ష రూపాయలు ఉన్న గ్రాంట్‌ను ఈ రోజు కోటి రూపాయల ఆదాయానికి 7 సంవత్సరాలలో పెంచగలిగారు. 40 సంవత్సరాలుగా మైనస్ ఎందుకు ఉందో కాని ఏ కారణాలో కాని ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ వారు చెప్పరు. సంబంధిత మంత్రి గారు చెప్పరు. 8 సంవత్సరాలలో కోటి రూపాయల వరకు భక్తుల సహాయంతో, అక్కడున్న ఆఫీసర్ల సహకారంతో ఆదాయాన్ని పెంచగలిగాము. ఆ డబ్బు నిల్వలు అలాగే ఉన్నాయి. సిజిఎఫ్ నుంచి కొంత ఎమౌంట్ రిలీజ్ అయింది. ఆ ఎమౌంటును కూడా వాడుకోలేని పరిస్థితి ఉంది. అక్కడ కోనేరులో స్నానాలు చేసే పరిస్థితి

లేదు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జాతర జరుగుతుంది. కావాలంటే మీరు కూడా పంపించి చూపించవచ్చు. అక్కడ జరిగే జాతరకు బీదాబిక్కీ చాలా మంది వస్తారు. దీపావళికి 7 రోజులు ఉత్సవం జరుగుతుంది. దాదాపు 3 నుంచి 4 లక్షల మంది ప్రజలు వస్తారు. వారికి కనీసం మంచినీటి సౌకర్యం లేదు. కోనేటిలో మునిగితే మళ్లీ బయటకు వస్తామో రామో తెలియని పరిస్థితి ఉంది. వచ్చే వారిలో 60 శాతం మహిళలు ఉంటారు. బీద కుటుంబానికి చెందిన ఆడవారు వస్తుంటారు. తలదాచుకోవడానికి సౌకర్యం లేదు. అక్కడ కుటుంబంలో ప్రతి పెళ్లికి ముందు దాసంగాలు పెడతారు. అక్కడ దాసంగాలు పెట్టుకోవడానికి సత్రం లేదు. కనీసం క్యాంటీన్ లేదు. ఈ విషయం ఎన్నోసార్లు సభ ద్వారా మంత్రి గారి దృష్టికి, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చాము. ముఖ్యమంత్రి గారు ఒక సందర్భంలో అక్కడకు వచ్చారు. వచ్చినప్పుడు చెప్పారు. కాని ఇప్పటివరకు ఏ చర్యా లేదు. ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకు ఎందుకో ఆ దేవాలయం అంటే నిర్లక్ష్యం. ఒక శాసన సభ్యుడిగా 8 సంవత్సరాలలో కోటి రూపాయలు ఆదాయం చూపించాను. 40 సంవత్సరాలలో ఎప్పుడూ రాలేదు. ఎండోమెంట్స్ డబ్బు ఎక్కడికి పోయింది? చూపించిన డబ్బు ఖర్చు చేసుకోవడానికి పాలక వర్గాన్ని పిలిచినా, డెప్యూటీని పిలిచినా, జాయింట్ కమిషనర్‌ను పిలిచినా, వినతి పత్రాలు సమర్పించినా, ఎండోమెంట్స్ మినిస్టర్ గారితో ఎన్నిసార్లు చెప్పించినా ఏ ఒక్కరు కూడా అక్కడకు రాలేదు. ఎందుకు రారో అర్థం కాదు. అక్కడ సౌకర్యాలు ఏమీ లేవు. ఈ పరిస్థితులు ఎందుకు ఉన్నాయి అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. దాని డెవలప్‌మెంట్ కోసం స్పెషల్ ఆఫీసర్‌ని వేయండి. స్పెషల్ ఆఫీసర్‌కు ప్రభుత్వ డబ్బు అక్కరలేదు. ఆ జీతం అక్కడి భక్తులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కోటి రూపాయలే కాకుండా భక్తులు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రెండు కోట్లు అయినా జమ చేయడానికి సిద్ధపడతారు. అక్కడ స్పెషల్ ఆఫీసర్‌ను టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్‌తో నియమిస్తారా? లేకపోతే ఆ అధారిటీ మాకే ఇవ్వండి. ఛాలెంజ్‌గా మూడు సంవత్సరాలలో మీరు ఇచ్చే డెవలప్‌మెంట్స్ అన్నీ మేమే చేసి చూపిస్తాము. డబ్బు కూడా అడగము. ఈ పరిస్థితులలో ఉన్నదానిని డెవలప్ చేయకుండా ఎందుకు ఉన్నారో చెప్పండి.

శ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి):- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో కురుమూర్తి దేవస్థానం చాలా ప్రఖ్యాతి చెందింది. రెండవ తిరుపతిగా పేరు తెచ్చుకుంది. గతంలో ఈ దేవాలయానికి చాలా రాబడి వచ్చినా కూడా అభివృద్ధికి నోచుకోలేదు. ఈ మధ్య కాలంలో 10 సంవత్సరాల నుంచి అక్కడ కమిటీని సక్రమంగా నియమించి పర్యవేక్షణ అక్కడ గౌరవ శాసన సభ్యులు చేస్తున్నందువల్ల అక్కడ చాలా ఇన్‌కమ్ కూడా పెరిగింది. సుమారు ఇప్పుడు రు.70.00 లక్షల వరకు దేవస్థానం ఫండ్ బ్యాంకులో జమ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి ఆ దేవాలయం సందర్శించారు. ఆదేవాలయానికి కావలసిన సౌకర్యాలను చేయడానికి కూడా వారు ప్రకటించడం జరిగింది. కాని లక్షలాది భక్తులు ప్రస్తుతం ప్రతి సంవత్సరం కూడా దేవస్థానం సందర్శిస్తున్నారు. వసతులు, సౌకర్యాలు చేయవలసిన బాధ్యత ఉంది. ఆ విధంగా సిజిఎఫ్ ఫండ్ నుంచి రు.40.00 లక్షలు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చినప్పటికి కూడా ఆ డబ్బును ఉపయోగించక ఈ రోజు భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కాబట్టి ఆ దేవాలయంలో కావలసిన సౌకర్యాలు చేయడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ని నియమించినట్లయితే తప్పకుండా వచ్చిన నిధులు కాని అక్కడ జమ అయిన నిధులు కాని భక్తులు ఇచ్చిన కానుకలు కాని సక్రమంగా ఉపయోగపడి ఆ దేవాలయం దినదినప్రవర్ధమానమై అది ఇంకా వృద్ధి చెందడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ దేవాలయంతోబాటు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ముఖ్యమైన దేవాలయం మైసమ్మ దేవాలయం మైసగండి. కోట్ల రూపాయలు వస్తుంది. దానికి కూడా స్పెషల్ ఆఫీసర్ లేరు. దానికి కూడా స్పెషల్ ఆపీసర్‌ను వేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ రాజు:- ఇది స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్ వారు చెప్పిన విషయం. వీరు చెప్పిన దానికి సమాధానం " The temple authorities have dug three bore wells and constructed water tanks for supply of drinking water to the pilgrims. Special tankers are also engaged during Jatara period to cater to the needs of the pilgrims. The temple authorities have already completed the dormitory hall, seven room chowltry, pilgrims sat beside Kalyana Katta. Action has already been initiated to get the koneru repaired early. An amount of Rs.8.82,400 has been sanctioned for the year 1997 with the matching contribution of Rs.2,20,600 and the following works have been taken and completed.

1. Reconstruction of Kurumurthy Swamy Temple - Rs.4.65 lakhs.
2. Reconstruction of Mukha Mandapam - Rs.5.03 lakhs.
3. Reconstruction of Dwaja and Garuda Alayam - Rs.1.35 lakhs.

Madam Speaker, this is the report given by our Special Chief Secretary.

ఉ. 10.20

ఇది కాకుండా, అక్కడ ఉండే లోయర్ లెవెల్ థర్డ్ గ్రేడ్ ఇ.వొ స్థాయి సరిపోదని అంటే అతనిని తీసేసి, అసిస్టెంట్ కమీషనర్ కేడర్ ఆఫీసర్‌ను పెట్టాము. గౌరవ సభ్యులు అసిస్టెంట్ కమీషనర్ హోదా సరిపోదు అంటే, డైరెక్ట్‌గా వెయ్యడానికి అవకాశం లేదు.ఫైనాన్స్ ఒప్పుకుని, స్పెషల్ ఆఫీసర్‌ని వెయ్యడానికి అంగీకరిస్తే అది ఆలోచిస్తాము. ఈ లోగా గ్రేడ్-1 ఇ.వొను ఇన్‌ఛార్జిగా తప్పించి, ఫుల్‌టైంగా ఈ దేవాలయానికి వేసి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వారు అనుకున్నట్లుగా జరగడానికి మేము ఏర్పాటు చేస్తామని, వారిని చక్కగా పని చేయనివ్వాలని మనవి చేస్తున్నాను. అక్కడికి ముగ్గురినో, నలుగురినో వేసినా వెళ్లము అని అంటున్నారు. అటువంటి పరిస్థితి రాకుండా, ప్రత్యేకంగా ఒక మంచి ఆఫీసర్‌ను వేసి, అక్కడి వారి మనోగతానికి,దేవాలయ పవిత్రతకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. దయాకర రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు అసిస్టెంట్ కమీషనర్ గ్రేడ్ అధికారిని పోస్ట్‌చేశామంటున్నారు. పోస్ట్ చెయ్యలేదు. జిల్లాకు ఉన్న ఎ.సినే ఇన్‌ఛార్జిగా పెట్టారు. ఈ రోజుకు జాతర మొదలయి 18 రోజులయింది. నేను అసెంబ్లీ కాగానే రోజూ అక్కడకు వెళ్లి, అయిదారు గంటలు ఉండి, రాత్రంతా ఉండి మానిటర్ చేస్తున్నాను. అసిస్టెంట్ కమీషనర్ కూడా లేరు. ఇ.వొ 5 రోజులుగా అక్కడ లేరు. మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. జూరాల ప్రాజెక్ట్, చంద్రగఢ్ పోర్ట్, షిర్డిసాయి మందిరం, కురుమూర్తి దేవాలయం ఈ నాలుగూ నాలుగయిదు కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఎందుకు అలక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. డిపార్ట్‌మెంట్ ఎందుకు తొక్కిపెడుతోంది? మంత్రిగారికి తప్పుడు సమాచారం ఇచ్చారు. ప్రతి రోజూ నేను అయిదారు గంటలు మానిటర్ చేస్తున్నాను. అసిస్టెంట్ కమీషనర్ లేరు, లేరు, లేరు. ఇ.వొ 5 రోజులుగా లేరు. ఆరోగ్యం సరిగ్గా లేదని మొన్న వచ్చారు. ఏం చెప్పాలి? ఇంత తప్పుడు సమాచారం శాసన సభకు వస్తే ఏమనాలి? పబ్లిక్ ద్వారా ఎంక్వయిరీ చేయించండి. న్యూస్ ద్వారా చేసుకోవచ్చు. అధికారిని ఎవరినయినా పంపి ఎంక్వయిరీ చేయించండి. తెలుసుకోవచ్చు.

శ్రీ డి. శివరామరాజుః చాలా సంతోషం. గౌరవ సభ్యులు ఎంతో శ్రమ పడి, దానిని అభివృద్ధి చెయ్యడానికి వారు చేసిన కృషికి ధన్యవాదాలు. అభినందనలు. ఇంకా ఇంకా కావాలంటే చెబుతాను. కోడెల శివప్రసాద రావుగారు కోటప్పకొండకు రు. 3 కోట్ల నుండి రు. 4 కోట్ల వరకూ వెచ్చించి, దానిని దివ్య క్షేత్రంగా చేశారు. శాసన సభ్యులు ఈ విధంగా ఒక్కరొక్కరు మొదలు పెడితే, వారికి నా పూర్తి సహకారం ఉంటుందని తెలియచేస్తూ, లోగడ ఒకసారి నేను వెళ్లి చూశాను, అవసరమయితే మరొక సారి వెళ్లడానికి నాకు అభ్యంతరం లేదు. దానికి ప్రత్యేకంగా గ్రేడ్-1 అధికారిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఫుల్ టైం అక్కడే ఉండేట్లుగా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. దయాకర రెడ్డిః మేడమ్, ఒక్క నిమిషం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

MADAM SPEAKER : I have to make some announcements.

## ప్రకటనలు

## 1. నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వాటి సమాధానములు (జాబితాలో చేర్చబడనివి) సభాసమక్షంలో ఉంచుట గురించి

MADAM SPEAKER : I am to announce to the House that as per the proviso to Rule-41 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, answer to 38 Starred Questions and for Unstarred Questions, not included in the list till 22nd of November, 2002, are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House. **

I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answers will be treated as ordinary Unstarred Questions and the Ministers concerned will be requested to furnish the replies direct to the Members in respect of notices under Rule-74 and Rule-304 which were admitted and not included in the agenda.

## 2. శాసనసభ్యులు శ్రీ ఎమ్. బుద్ధప్రసాద్ అరెస్ట్ మరియు విడుదల గురించి

MADAM SPEAKER : I am to announce to the House that Sri M. Budda Prasad was arrested at 1-30 PM on 21-11-02 by Saifabad Police Station in front of New Gate of Secretariat under Crime N.6779/02, under Section-151 CrPC, while he along with some others staged a Dharna, causing traffic obstruction in protest against the writing of letters in English, at Main Gate of Secretariat, instead of Telugu. Later he was released.

## జీరో అవర్

శ్రీ ఎం. శివున్నాయుడు(పార్వతీపురం)ః అధ్యక్షా, పురపాలక శాఖకు సంబంధించిన విషయం. పార్వతీపురంలో 1959లో మునిసిపాలిటీ ఏర్పాటయింది. అప్పటి జనాభ 25 వేలను దృష్టిలో పెట్టుకుని 1964లో రు. 16 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించారు. ఈ నాడు 50 వేల జనాభా అయినా, అప్పటి పథకం కిందనే నీరు సప్లయ్ అవుతోంది. పార్వతీపురం పట్టణానికి వస్తే, ఫేజ్ –3 రు. 3 కోట్ల 80 లక్షలతో హుడాలో వాటర్ వర్క్సుకు శాంక్షన్ అయిందని ఆర్భాటంగా అప్పటి మంత్రిగారయిన బండారు సత్యనారాయణ మూర్తి గారు 25.5.99లో శంఖుస్థాపన కార్యక్రమం చేశారు. దానికి రెవెన్యూ మంత్రిగారయిన అశోక్ గజపతి రాజు గారు కూడా వచ్చారు. అప్పటి మంత్రి పడాల అరుణ గారు కూడా వచ్చారు. కానీ ఇంత వరకూ ఏ విధమైన పనులు చేపట్టలేదు. నేను కోంది, వారి చేతులతో ప్రారంభించిన కార్యక్రమాన్ని, పార్వతీపురం ప్రజల దాహాన్ని తీర్చడానికి గాను సత్వరమే ప్రారంభించాలని కోరుతున్నాను. ఒక వాస్తవ విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 లీటర్ల నీటిని ఒక రోజుకు ఒక మనిషికి ఇవ్వాలంటే, మునిసిపల్ వారు 40 లీటర్లు మాత్రమే ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారు. డి.డి.ఆర్.సిలోను, జిల్లా పరిషత్ లోను ఎన్నో విజ్ఞప్తులు చేస్తున్నాము. పార్వతీపురం ప్రజల దాహం తీర్చడానికి గాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని, మా దాహం తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహన్ రెడ్డిః నోట్ చేసుకున్నాను. అధికారులతో చర్చించి, దాని మీద తగిన చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

** Printed as Vol.No.IX, Book - 4A

శ్రీ ఎం. ధర్మారావు(హన్మకొండ): మేడమ్ స్పీకర్, ఈ విషయం ప్రాథమిక పాఠశాల విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించినది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నారు. ఈ పాఠశాలల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది.ఒక వంక పాఠశాల భవనాలు కూలిపోతున్నాయి. రెండో వైపు చదువుతో పాటు ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ – స్పోర్ట్స్, సైన్స్ ఫెయిర్, కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించాలంటే చాలా ఇబ్బందిగా ఉంది.
ఉ.10.30

వాస్తవానికి ప్రాథమిక పాఠశాల కాని, మిడిల్ స్కూల్స్‌కాని, హైస్కూల్స్ కాని ఈ కార్యక్రమాలను ప్రైవేట్ పాఠశాలతో పోటీపడి నిర్వహించలేకపోతున్నాయి. లోకల్‌గా ఉన్న పెద్దలు ఆర్థికంగా వారు ఆదుకుంటున్నారు. వారి దయాదాక్షిణ్యాల మీద పేదప్రజలు చదువుకునే అవకాశం ఏర్పడుతున్నది. పేద విద్యార్థులకు అన్ని రంగాలలో విద్యతోబాటు మిగతా సాంస్కృతిక విషయాలు సైన్స్ ఫెయిర్స్, కల్చరల్ యాక్టివిటీస్ కాని ప్రైవేట్ స్కూల్స్‌తో సమానంగా పోటీలో పాల్గొనడానికి అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. 100 కి 99.9 శాతం రు.3,500 కోట్లు ప్రాథమిక విద్యాశాఖకు కేటాయిస్తున్నాము. ఇంత పరిపాలించే ఈ ప్రభుత్వం ఈ రంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దురదృష్టకరం. క్రీడా ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్స్ కండక్ట్ చేసే టీచర్స్ కాని లేరు. ఊరిలో ఉన్న పెద్దల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి డబ్బులు అడుక్కుని, బిచ్చం అడుక్కుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్స్, స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసినప్పుడు తప్పని సరిగా విధిగా జడ్‌పి నుంచి డివిజన్ స్థాయిలో రు.20 వేలు, జిల్లా స్థాయిలో రు.2.00 లక్షలు కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వం ఈ రకమైన ప్రోత్సాహకాలు చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల యొక్క విద్యార్థులతో పరిపాటిగా వారితో పోటీలో పాల్గొనడానికి అవకాశం ఏర్పడుతుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. తప్పని సరిగా రాబోయే బడ్జెట్‌లో కేటాయింపులు చేసే విధంగా మంత్రిగారు ఆలోచించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:– గౌరవ సభ్యులు ధర్మారావు గారు చెప్పినట్లు స్కూల్ ఎడ్యుకేషన్‌లో సైన్స్ ఫెయిర్స్‌కు, గేమ్స్‌కు ప్రొవిజన్ చేయాలనే సూచనను పరిశీలన చేసి ఆ విధంగా చేస్తాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Minister for School Education. This is in relation to the Social Studies of Class X book, which is printed by the Government of Andhra Pradesh. At page 99 there is a subject on rise of Islam. They have committed a grave error and mistake over here.

It is a known fact that Islam has only five pillars viz., (1) Every Muslim proclaim that God is one and he is Mohmmed Prophet (2) Every Muslim has to perform five times prayer in a day (3) Every Muslim has to observe fasting in the month of Ramzaan (4) Every Muslim has to extend financial help to the poor people that is known as Zakath and (5) Every Muslim should go on pilgrimage once in his life time that is called Haj. In the text book they have also mentioned about sixth piller ie., (6) Every Muslim has to wage Jihad, which is not there in practice.

These are all wrong publications and sending wrong message and may brand every Muslim as Jihadee and every Muslim like a fundamentalist and extremist. This is a very big mistake. The Government should have looked into it before publishing the same. There are only five pillars of Islam. If this is not rectified, my good friend Indrasena Reddy will tell me that I am a Jihadee. This has to be corrected. I request the Government to immediately withdraw this subject or correct it. Why do you say all this? This is unnecessarily sending wrong message and creating wrong understanding of Islam. I request the Government to immediately call for an official meeting and ensure that this particular chapter is corrected. Let the Government also consult the religious scholars and write about all the religions.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:- గౌరవ సభ్యులు చెప్పిన టెక్స్ట్ బుక్స్‌లో ఇటువంటి విషయాలు అన్నీ కరక్టు చేయాలని ఆల్‌రెడీ తీసుకున్నాము. ఈ సంవత్సరం ఆల్‌రెడీ ప్రాసెస్ పెట్టుకుని కమిటీ వేస్తున్నాము. మీరు చెప్పినది కూడా పంపించండి. ఫర్దర్‌గా ఇటువంటివి జరగకుండా రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇక్కడ చెప్పిన తరువాత పంపించడం ఏమిటి?

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు:- వారు చదివారు. అవన్నీ, ఇంకా ఏమైనా ఉన్నా కూడా అన్నిటిని కరక్టు చేయడం జరుగుతుంది. ఒక కమిటీ వేస్తున్నాము. ఆల్‌రెడీ ప్రాసెస్‌లో ఉంది. మీరు చెప్పినట్లు ఉర్దు లాంగ్వేజ్‌లో కూడ తప్పకుండా తీసుకుని మీరు చెప్పిన ఛాప్టర్, మిగతావి కూడా కరక్టు చేయడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను ప్రస్తావించే సమస్య వృత్తి దారులకు సంబంధించినది. బిసి వెల్ఫేర్ మినిస్టర్ గారు సభలో ఉన్నారు. నేత కార్మికులు, గీత కార్మికులు, గొర్రెలను కాసుకునే వారు, వడ్రంగి వారు, కుమ్మరి, వడ్డెర వారు వీరంతా 2.50 కోట్లకు పైన ఉన్నారు. వారంతా ఈ రోజు కరవు దెబ్బకు తాళలేక వృత్తులను వదిలి వేసి గ్రామాలను విడిచి వలస పోతున్నారు. వారిని ఆదుకోవడాకి ప్రభుత్వం తగిన విధంగా రెస్పాండ్ కావలసిన అవసరం ఉంది. ప్రత్యేకించి వారి వృత్తులను గుర్తించే గుర్తింపు కార్డులను ఇచ్చి కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా , పరపతి సంఘాల ద్వారా వారికి రుణ సౌకర్యం ఏర్పాటు చేయండి. లేకపోతే వారు ఏ రకంగాను నిలబడడానికి వీలు లేకుండా ఉంది. ప్రత్యేకంగా కరవు క్రింద మట్టి పని చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. వడ్డెర వారు ఆ పనిలో ఉంటూ వృత్తి చేసుకునే వారు. వారికి నామినేషన్ బేసిస్ మీద ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. వారిని దగ్గరకు కూడా రానివ్వడం లేదు. నేత కార్మికులకు సంబంధించి ఒక టాక్స్ ఉంది. ఆ టాక్స్ కొన్న తరువాత వేస్తున్నారు. అది పెద్ద చోట్లకు పోతున్నది. అదే రకంగా గీత కార్మికులకు సంబంధించి కొంత రాయితీలు ఇచ్చారు కాని ఎక్స్ గ్రేషియా రైతులకు ఇప్పించండి. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో పాడి పరిశ్రమను ఆదుకోవాలి. మంచినీళ్లు రు.12 లు అమ్ముతున్నాయి. పాలు మాత్రం రు.10 లు అమ్ముతున్నాయి. దానిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ రకంగాను ఆలోచించడం లేదు. గొర్రె కాపరుల గురించి ప్రభుత్వం ఇచ్చిన జీఓలు అమలు చేయడం లేదు. వారు ఇబ్బందులకు గురవుతున్నారు. క్షౌర వృత్తి చేసుకునే వారి పరిస్థితి దయనీయంగా ఉంది. కనీసం వారికి పని దొరకడం లేదు. నెలలో 5 రోజులు లేకపోతే వారం రోజులు మాత్రమే పని దొరుకుతుంది. ఈ వృత్తిదారుల కుటుంబాలకు కనీసం 15, 20 కిలోల బియ్యం వరకు ఇవ్వండి ఈ కరవు కాలంలో ఆదుకోండి. ఆ రకంగా వారిని ఆదుకోవడానికి చూడడం లేదు. వీరు ఎన్నికలప్పుడు మాత్రం బాగా ఉపయోగపడుతున్నారు. ప్రత్యేకంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ఎన్నికల ముందు పెడుతుంది. ఎన్నికలైన తరువాత కరివేపాకు కంటే హీనంగా తీసి వేస్తున్నాము. ప్రభుత్వాన్ని ఒక నిర్దుష్టమైన ప్రతిపాదనతో ముందుకు రావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఇతర మంత్రులతో కూడా సంప్రదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. సి. వెంకట్రాముడు(హిందూపూర్):- అధ్యక్షా, మునిసిపల్ పరిపాలనా శాఖామాత్యులకు, పంచాయతీరాజ్ శాఖామాత్యులకు, అదే విధంగా హెవీ ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి సంబంధించిన అంశం. హిందూపూర్‌లో లేపాక్షి పట్టణం కాని, పరిగి హిందూపూర్ మండలంలో తాగునీటి సమస్య ఆలా అధ్వాన్నంగా తయారయింది. దాదాపు హిందూపూర్ పట్టణంలో 120 ప్రైవేట్ ట్యాంకర్లు ఉన్నాయి. బిందెడు నీళ్లు మూడు రూపాయలు పెట్టి కొనుక్కుంటున్నారు. ఒక సామాన్య కుటుంబీకుడు బిందె నీళ్లకు మూడు రూపాయలు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. మొన్ననే మునిసిపల్ శాఖా మాత్యులు వచ్చి పరిశీలించారు. మునిసిపల్

ట్యాంకర్స్ వస్తాయని చెప్పారు. అయినప్పటికీ రావడం లేదు. హిందూపూర్ నైసర్గికంగా చిత్రావతి నదికి దగ్గరగా ఉంది. పెన్నానది, కుందుర్తి కూడా పోతున్నది. కాని కుందుర్తి కి నీరు పారడం లేదు. కర్నాటక వారు డిండీ ప్రాజెక్టు కడుతున్నారు. దానికి అడ్డుకట్ట వేశారు. అందుచేత ఇక్కడ నీళ్లు రావడం లేదు. చిత్రావతి నదిపై పరగోడు కట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి నీరు వచ్చే అవకాశం లేదు. కాబట్టి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి. ముఖ్యంగా చిత్రావది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కాని పిఏబిఆర్ అటు పబ్లిక్ హెల్త్ వారు రెండిటికీ ఎస్టిమేషన్ వేశారు. దయచేసి వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఈ ప్రభుత్వం తప్ప ఈ ముఖ్యమంత్రి గారు తప్ప ఇంకెవరూ ఇంత బృహత్తర కార్యక్రమం చేసే అవకాశం లేదు. కాబట్టి ఇటువంటి కార్యక్రమం చేపట్టి మమ్ములను ఆదుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.10.40

అదే విధంగా ముఖ్యమంత్రిగారు కూడ అనంతపురం జిల్లా రైతులను ఆదుకొనేందుకు గాను రెండున్నర కోట్ల రూపాయాలు ఇచ్చారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు, తమరు కూడ పుట్టపర్తికి వెళ్లుతున్నారు. కాబట్టి, హిందూపురం ప్రజల దాహార్తిని తీర్చేందుకు కావలసిన నిధుల గురించి సత్యసాయిబాబాగారి దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కార్యక్రమం చేపట్టలసిందిగా మిమ్మల్ని, ప్రభుత్వాన్ని కోరుకుంటూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారితో నేను చర్చించి, తప్పకుండా తగిన చర్య తీసుకొంటాను.

శ్రీమతి పి. సాయి కల్పన (గిద్దలూరు): అధ్యక్షా, నా ప్రశ్న విద్యుత్ శాఖకు సంబంధించినది. నా నియోజకవర్గంలోని రాచలూరు మండల పరిధిలోని రిమోట్ విలేజ్‌స్‌కు అందించే విద్యుత్ సరఫరాలో అనేక లోపాలుంటున్నాయి. లో ఓల్టేజ్ సమస్య చాల తీవ్రంగా ఉంది. ప్రజలు చాల ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇప్పుడు ఉన్న సబ్ స్టేషన్ రాచలూరుకు దగ్గరగా ఉంది. కాబట్టి ఇంకొక 33/11 కె.వి. సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు ప్రపోజల్స్ పంపడం జరిగింది. వెంటనే ఈసారి అయినా దానికి ఆమోదం తెలిపి సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ మరో సబ్ స్టేషన్ గురించి అడగటం జరిగింది. దాని కొరకు తగు చర్యలు తీసుకొంటామని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల): అధ్యక్షా, నేను మాట్లాడే అంశం ఆర్ అండ్ బి మరియు ట్రాన్స్‌పోర్టు మినిస్టర్స్‌కు సంబంధించినది. ఈనాడు ప్రతి రోజు నేషనల్ హైవేస్ మీద వందలాది మంది యాక్సిడెంట్‌ల్లో చనిపోతున్నారు. పేపర్లో ప్రతి రోజు చూస్తున్నాం . గతంలో కూడ నేను ఇదే అంశం విషయమై ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయడం జరిగింది. అప్పుడు గౌ. మంత్రి విజయరామారావుగారు నోట్ చేసుకొన్నారు. కాని వాటిని ఇంతవరకు అమలుచేయలేదు. ముఖ్యంగా ఆర్ అండ్ బి కి సంబంధించిన విషయాల్లోకి వస్తే, రోడ్ సేఫ్టీలో సెంట్రల్ లైనింగ్ కలర్ ఏర్పాటు చేయాలి. టర్నింగ్ పాయింట్స్ వద్ద చెట్ల పొదలను కొట్టివేయడం వల్ల ఎదురుగా వచ్చే వెహికల్స్ కనపడతాయి. అదే విధంగా క్రాస్ రోడ్స్ దగ్గర జీబ్రా స్టిక్కర్స్ ఏర్పాటు చేయడం, అదే విధంగా చెడిపోయిన వెహికల్స్‌ను వెంటనే తొలగించడానికి ప్రతి రోడ్డులో ఒక క్రేన్ వెంటనే ఏర్పాటు చేయాలి. ఎందుకంటే ఎదురుగా వచ్చే వెహికల్స్‌కు ఈ చెడిపోయిన వెహికల్స్ కనపడక, యాక్సిడెంట్లకు ఆస్కారం కల్గుతున్నది. అట్లాగే దాబాల దగ్గర ప్రక్కగా పార్కింగ్ బే లు ఏర్పాటు చేస్తే యాక్సిడెంట్లను పూర్తిగే నివారించే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో ఇద్దరు మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . దామోదర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాలను సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకొని వెళ్తాను.

## అర్జీల సమర్పణ

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ పిటీషన్ సాంకేతిక శాఖ మంత్రికి సంబంధించినది. రాష్ట్రంలో ....

మేడమ్ స్పీకర్ : పంపించండి.......

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ; మెన్షన్ చేయనీయండమ్మా. గతంలో అలా చెప్పే సాంప్రదాయం ఉండేది.

(శ్రీ జి. చిన్నారెడ్డి, శ్రీమతి జి. కుతూహలమ్మ మరియు శ్రీ ఆర్. శ్రీనివాస్‌లు పిటీషన్లను గౌ. సభాపతికి సమర్పించారు )

## స్పెషల్ మెన్షన్

డా. ఎం .వి. మైసూరారెడ్డి : మేడమ్ స్పీకర్, ఈ సమస్య ఎండోమెంట్స్ మినిస్టర్‌గారికి సంబంధించిన స్పెషల్ మెన్షన్......

శ్రీ డి. నాగేందర్ ''గోవిందా గోవిందా ''

(సభలో నవ్వులు )

డా. ఎం .వి. మైసూరారెడ్డి :మేడమ్, ప్రభుత్వం తమిళనాడులోని రంగనాథ పెరుమాళ్ దేవాలయం జీర్ణోద్ధరణ కొరకు, సిజిఎఫ్. నిధుల విషయమై బ్యాన్ ఉన్నప్పటికీ, దానిని రిలాక్స్ చేస్తూ, నిధులు ఇవ్వడం జరిగింది. ఈ విషయం వారు ఇచ్చిన ఆర్డర్‌లోనే ఉంది " subject to ratification by the C.G.F. Committee in its next meeting, duly relaxing ban orders on C.G.F. guidelines. " అని జి.ఓ. ఇచ్చారు ఎటువంటి అప్లికేషన్ లేకుండా కేవలం ముఖ్యమంత్రిగారి పేషీ నుండి వచ్చిన లెటర్ ఆధారంగా చేసుకొని ఆ దేవాలయానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ ఆర్డర్ కాపీని హైకోర్టు ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారికి కూడ పంపించడం జరిగింది శాంక్షన్ చేసినట్లుగా . నేను అంటున్నాను, 50 లక్షల రూపాయాల ఆదాయం గల దేవాలయాల నిధుల నుండే ఇతర దేవాలయాల జీర్ణోద్ధారణకు, రిపేర్లకు నిధులను గ్రాంట్ చేస్తారు. మన ఆంధ్రప్రదేశ్‌లో కూడ టి.టి.డి., సింహాచలం దేవస్థానాల నుండి ఎక్కువ ఆదాయం వస్తుంది. ఇతర రాష్ట్రాల్లో కూడ వస్తుంది కాదనను. అయితే మన రాష్ట్రంలోని దేవాలయాల నిధుల నుండి ఏర్పాటు చేసిన సి.జి.ఎఫ్. నిధులను మన రాష్ట్రంలోని దేవాలయాల జీర్ణోద్ధారణకే కేటాయిస్తే బాగుంటుంది. నేను కూడ మా జిల్లాలోని పందిల్లపల్లె, కలముల్ల, రిబిరాపురంల్లోని మూడు దేవాలయల జీర్ణోద్ధారణకు అప్లికేషన్స్ ఇచ్చాను. మంత్రిగారు ఇంతవరకు వాటిని మంజూరు చేయలేదు. కాని మన సి.జి.ఎఫ్. నిధుల్లో నుండి పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రంలోని రంగనాథ పెరుమాళ్ దేవాలయానికి ప్రయార్టీ ఇచ్చి గ్రాంటు ఇచ్చారు. మన రాష్ట్రంలోని దేవాలయాలకు ఇవ్వకపోవడం విచారకరం .

శ్రీ డి. శివరామరాజు : మేడమ్ స్పీకర్, ఇంతకు ముందే దీనికి సంబంధించి మైసూరారెడ్డిగారు క్వశ్చన్ వేశారు. అప్పుడు ఇది చర్చకు రాకుండా పాస్ ఆన్ చేశారు. వారు కూడ అంగీకరించారు. అయితే దాని మీదే ఇప్పుడు స్పెషల్ మెన్షన్ క్రింద ప్రస్థావించారు. వారు చెప్పింది వాస్తవమే. కాని బాధతో చెపుతున్నాను. చాల బాధతో . తమిళనాడులోని రంగనాథ పెరుమాళ్ దేవాలయానికి సంబందించి వారు మెన్షన్ చేశారమ్మా . The C.G.F. Committee consists of Hon'ble Chief Minister, Minister for Endowments, Secretary to Government, Revenue Department, Commissioner for Endowments and E.O., T.T.D. ఈ కమిటీ శాంక్షన్ చేయాలి. ఏదైన స్పెషల్ కేసెస్ ఉంటే, స్పెషల్‌గా శాంక్షన్ చేయడం జరుగుతున్నది. ఇది అనేక సంవత్సరాల నుండి నడస్తున్నది. దీనిని తప్పు అని అనడం లేదు. గతంలో అనేక మంది మన రాష్ట్ర ముఖ్యమంత్రులు శాంక్షన్ చేశారు. కీర్తిశేషులు చెన్నారెడ్డిగారు అనేక రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్నారు. వారు ఎప్పుడైనా ఆయా రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శించినపుడు, అక్కడ ఎవరైనా రిక్వెస్టు చేస్తే, సి.జి.ఎఫ్. నుండి నిధులు ఇచ్చిన సందర్భాలున్నాయి. ఒకప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఇప్పటి ఉత్తరాంచల్‌లో ఉన్న సుప్రసిద్ధ దేవాలయాలకు 1978 లో 5 లక్షల రూ.లు ఇచ్చారు. అట్లాగే 1980 లో 4 లక్షలు, కేరళలో 1980లో 20 వేల రూపాయాలు, మరొకసారి 5 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు 1,00,832 లు అయిదు పర్యాయాలు ఇచ్చారు. అది తప్పు అనడం లేదు. కాని ఈనాడు వారి పేర్లను మరల ఇక్కడ తీసుకొనిరావడం చాల బాధగా ఉంది. అట్లాగే కీర్తిశేషులు టి. అంజయ్య తమిళనాడులోని శ్రీ రంగనాధస్వామి గుడికి 1981 లో 2 లక్షల రూపాయలు, అట్లాగే కాంచీపురానికి 1981 లో 25 వేల రూపాయాలు ఇచ్చారు. అట్లాగే భవనం వెంకట్రామ్ గారు కూడ ఇచ్చారు. వారంతా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వాళ్లే . ఈనాడు లేరు. వారు శ్రీ రంగనాథ స్వామి గుడికి 1982 లో ఒకసారి 3 లక్షలు, మందిర కు రూ. 3.92 లక్షలు ఇచ్చారు. వారే కాదు, కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు కూడ శ్రీ రంగనాథ స్వామి గుడికి 1983లో 3,73,000, మరల 1983 లోనే కర్ణాటకకు ఒక లక్ష రూపాయాలు ఇచ్చిన సందర్భాలు కూడ ఉన్నాయి. అదే ప్రకారం ఇప్పటి గౌ.ముఖ్యమంత్రిగారు కూడ ఆ టెంపుల్‌ను విజిట్ చేసినపుడు, అక్కడ ఉండే వేగప్పన్ అనే మేనేజింగ్ ట్రస్టీ రిక్వెస్టు చేస్తే గ్రాంటు చేయడం అయింది. వేగప్పన్‌గారికి, జడ్జిగారికి ఎటువంటి సంబంధం లేదు. తమిళనాడులోని రంగనాథ పెరుమాళ్ దేవాలయానికి సి.జి.ఎఫ్. నుండి నాలుగు లక్షల రూపాయాలు శాంక్షన్ చేయడం జరిగింది. శాంక్షన్ చేసిన తెల్లారే వేగప్పన్ నాకు ఫోన్ చేసి అడిగారు ఎప్పుడు నిధులిస్తారని. నేను చెప్పాను ఇప్పుడే ఇవ్వడానికి వీల్లేదు, మా దగ్గరే 30 కోట్ల రూపాయాల బకాయిలు ఉన్నాయి, కాబట్టి ప్రయార్టీ ప్రకారం ఇవ్వడం జరుగుతుంది, ఆ విధంగా మీకు వచ్చేసరికి మూడు నాలుగేళ్లు పడుతుందని చెప్పాను.

ఉ.10.50

మూడు నాలుగేళ్లు అయితే మాకెందుకు, క్యాన్సిల్ చేయమన్నారు వారు. అందువల్ల క్యాన్సిల్ చేయడం జరిగింది. గౌరవ మైసూరారెడ్డి గారు సి.జె.ఎఫ్. గురించి అడిగేరు. For want of money అది డిఫర్ చేశాము. ఇప్పుడు రివైజ్ చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు దయతో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి మాకు రావలసిన రూ.20 కోట్లు నిమిత్తం జీఓ ఇచ్చారు. ఆ రూ.20 కోట్లు irrespective of anything ప్రయారిటీ తీసుకుని తప్పకుండా రెవ్యూ చేస్తామని గౌరవ మైసూరారెడ్డి గారికి ఎష్యూరెన్సు ఇస్తూ ఇది కూడా రివైజ్ చేస్తామని వారికి తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా అతి త్వరలో పాస్ చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్, నేను మంత్రి గారిని కేటగారికల్‌గా ఎషూరెన్సు అడగలేదు. సి.జి.ఎఫ్. మంజూరు ఏఏ దేవాలయాలకున్నాయో ఆ సీనియారిటీ ప్రకారం రాజకీయ వివక్షత లేకుండా ఇస్తారా? రాజకీయ వివక్షత పెడతారా?

శ్రీ డి. శివరామరాజు :– నేను చెప్పాను కదా. ఆ రూ.20 కోట్ల ను ప్రయారిటీ ప్రకారం చేయడం జరుగుతుంది. ఇది దైవకార్యం. దీనికి ఎక్కువ రాజకీయం లేకుండా తప్పనిసరిగా చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చాలా మంది ట్రస్టీ లను పొలిటికల్‌గా ఎపాయింట్ చేస్తున్నారన్న వాదన ఉంది. రినోవేషన్‌కు ఇచ్చే ఈ సి.జి.ఎఫ్. ఫండుకు భక్తులతో ఒక కన్‌స్ట్రక్షన్ కమిటీని సెపరేట్‌గా వేస్తున్నాం. ఎవరైతే చందాలు ఇచ్చారో వారి సమక్షంలో ప్రతి రూపాయీ ట్రస్టీలకు సంబంధం లేకుండా మీరి అజమాయిషీలో ఖర్చు చేయడానికి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. మొన్ననే ఇచ్చాము. ఆ ప్రకారంగా సి.జె.ఎఫ్. ఫండు ఎవరికీ ఇబ్బంది లేకుండా కేవలం చందాలిచ్చిన భక్తులతో, పునర్నిర్మాణం చేయిస్తామని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):– అధ్యక్షా, ఇది ఇరిగేషను మినిస్టరు గారికి సంబంధించింది. విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి రెగ్యులేటరును రిజర్వాయరుగా మార్చే అంశం. అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది 11వ శాసనసభ. 11వ మాసంలో 11వ తేదీన ప్రారంభమైన 11వ సమావేశంలో 11వ సారి ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రంలో ఇది అతి కారుచౌకగా అయ్యే ప్రాజెక్టు. ఈ రెగ్యులేటరును 1908లో నిర్మించారు. ఇది అవసాన దశలో పడిపోయేలా ఉంది. ఎట్లాగూ రెగ్యులేటరు కట్టాల్సి వస్తుంది కాబట్టి దీనిని రిజర్వాయరుగా మార్చాలని విజయనగరం, శ్రీకాకుళం ప్రజలు కోరుతున్నారు. విజయనగరం జిల్లాలో 10 మండలాలు, 5 నియోజకవర్గాలలో 150 గ్రామాలలో 62,540 ఎకరాలకు సాగునీరు, త్రాగు నీరు మరియు శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాలలో 4 నియోజకవర్గాలలో 132 గ్రామాలలో 57,945 గ్రామాలకు సాగు నీరు అందుతుంది. దీనికి సి.డబ్ల్యు.సి. వారు 15 క్లారిఫికేషన్సు అడిగితే, మనవాళ్లు క్లియర్ చేశామన్నారు. ఒకటి రెండున్నాయన్నారు. ఎన్ని ఉన్నాయి? సి.డబ్ల్యు.సి. క్లియరెన్సు ఎప్పుడు తెస్తారు? ఎప్పుడు దీనిని ప్రారంభిస్తారు? ఈ వెనుకబడిన జిల్లాకు ఇది తప్ప మరొక ఆధారం లేదు. ఎచ్చెర్లలో కూడా 33 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. మా రెండు జిల్లాలకు ఆశాజనకంగా ఉన్న ప్రాజెక్టిది. దీనిని గురించి ప్రతి అసెంబ్లీలో ప్రస్తావించడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు కింద ఉన్న నారాయణపూర్ ఛానల్‌కు దీని వల్ల ఏ ఇబ్బంది లేకుండా వెంటనే చేపట్టాలని, ఎష్యూరెన్సు ఇవ్వాలని గౌ.మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :– అధ్యక్షా, తోటపల్లి బ్యారేజీకి సంబంధించిన ప్రస్తావన గౌరవ సభ్యులు తెచ్చారు. తోటపల్లి రిజర్వాయరును చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాజెక్టుకు సంబంధించి డీటెయిల్డు రిపోర్టు కూడా వచ్చింది. కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం పంపించాము. త్వరగా అనుమతి తెచ్చి, ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది.

## ప్రభుత్వ బిల్లు

## 2002, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, అజీవికలు, ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు

SRI K. VIJAYARAMA RAO : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Taxes on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002"

MADAM SPEAKER: Motion moved: The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Taxes on Professions, Trades, Callings & Employments (Amendment), Bill, 2002"

(PAUSE)

Motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER:Now tea break for ten minutes.

(The House then adjourned for tea break at 10.57 a.m.)

**(The House re-assembled at 11.12 a.m. after the tea break)**

**( Hon.ble Dy.Speaker in the Chair)**

MR.DEPUTY SPEAKER: Statement by the Minister for Home on the incident of bomb blast on 21-11-2002 at Dilsukhnagar.

## హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

## రంగారెడ్డి జిల్లాలోని దిల్‌సుక్‌నగర్‌లో 21.11.2002న జరిగిన బాంబు విస్ఫోటం గురించి

SRI T.DEVENDER GOUD: On 21-11-2002 evening, large number of devotees gathered near Sai Baba Temple at Dilsukhnagar Rangareddy District for offering prayers. The temple is located nearby Saroornagar Police Station. At about 8.14 p.m., a blast took place from a Bajaj Chetak scooter, which was parked in front of a jewellery shop adjacent to Sai baba temple, causing injuries to 21 persons who were outside the temple. The bajaj chetak scooter was also blown into pieces due to the blasting. On hearing the blasting sound, the police rushed to the spot and found devotees injured, and the injured were shifted to Yashoda hospital, Malakpet. Out of the 21 injured, Smt.Padmamma, 52 years., R/0 Dilsukhnagar died while being shifted to OGH. 14 injured persons are undergoing treatment as inpatients while 6 were treated as out patients. The injured include 6 women, 2 male children and 1 female child.

In this connection, a case in crime No.835/2002 under Section 302, 307 IPC, sections 3,4 & 5 of Explosive Substance Act was registered at Saroornagar Police Station of Rangareddy District and case is under investigation. Dog squad, Clues team, Explosive experts, BD teams were rushed to the spot and pressed into service to assist the investigation.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నిన్న దిల్‌సుక్‌నగరులో జరిగిన బాంబు ప్రేలుడు ఇన్సిడెంట్‌లో నిజానికి దీనిని ఆలయంలోపల పెట్టాలని ప్రయత్నం చేసి, లోపల వీలు కాకపోతే భారీ ఎత్తున ప్రాణనష్టం కలగానే ఉద్దేశంతో ఈ రంజాన్ సమయంలో మత కలహాలు రేపాలనే ఉద్దేశంతో రెచ్చగొట్టడానికి ప్రయత్నం జరిగింది. ఎక్కడ భజన జరిగినా, రెలిజియస్ కాంగ్రెగేషన్ జరిగినా పీస్‌ఫుల్ సొసైటీలో డిస్టర్బు చేయాలనే ఉద్దేశం తప్ప ఇంకొకటి కనిపించడం లేదు. ఈరోజు పుట్టపర్తి సాయిబాబా గారి పుట్టిన రోజు. వివిఐపిలు అక్కడకు వస్తారు. కనీసం 4 లక్షల మం ఈరోజు అక్కడ సమావేశమయ్యే సందర్భంలో ఇక్కడ ఈ ఇన్సిడెంట్ జరగడం నిజంగా శోచనీయం. ఇది నా దృష్టిలో కేవలం ఒక ఎక్స్‌పెరిమెంట్ మాత్రమే. 1992-93 లో బొంబాయిలో జరిగిన ప్రేలుళ్లు గాని, గోద్రా రైలు సంఘటన గాని ప్రొవొకేటివ్‌గా చేసి, ప్రజలను రెచ్చగొట్టి, ఈ ఇన్సిడెంట్సు ద్వారా లబ్ధి పొందాలని, అరాచకాలు సృష్టించాలనే ఉద్దేశం తప్ప ఇంకొకటి కనిపించడం లేదు. హైదరాబాదు నగరంలో ఐ.ఎస్.ఐ. కార్యకలాపాలు జరుగుతున్నాయి. నిజామాబాదులో ఐ.ఎస్.ఐ. కదలికలను మనం చూస్తున్నాం. అజాంగోరీ చనిపోయాక వారి శిష్యులు జైలులో ఉండి, అక్కడే ప్లాను చేసుకుని బయటకు వచ్చేక చేస్తున్నవి అనేక సందర్భాలలో చూస్తున్నాం. ఈయొక్క మత ఛాందసవాదులు లష్కరేతోయిబా, ఇక్బాల్ ముస్లిమీన్, జెకెఎల్ఎఫ్, వాటికి సంబంధించిన వాళ్లు ఈ హైదరాబాదును ఒక సెంటరుగా చేసుకుని, దీనిని ఒక డెన్‌గా చేస్తున్నారు. దీన్‌దార్ అంజుమన్, అల్‌ఉమా లకు చెందిన ఉగ్రవాదులు పాకిస్తాన్ జాతీయుడు, ఐ.ఎస్.ఐ. ఏజెంట్ ఇష్తియార్ అనుచరులిద్దరి వద్ద ఆర్‌డీఎక్స్ కనుగొన్నారు.

అధ్యక్షా, ఇది మొదటిసారి కాదు. ఇంతకు ముందు నందరాజ్‌గౌడ్, పాపయ్యగౌడ్, దేవేందర్, సత్తయ్య, ఎసిపి కృష్ణప్రసాద్ వంటి వారిని చంపినపుడు వాటిని డైవర్టు చేయడానికి పర్సనల్ గ్రెడ్జెస్ ఉన్నాయని చెప్పారు. నిన్న జరిగిన దానిలో దేవాలయ కమిటీలో భేదాభిప్రాయాలున్నాయని, దానిని డైవర్టు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ విధంగా డైవర్టు చేయవద్దని మనవి చేస్తున్నాను.

ఈరోజు పుట్టపర్తి, తిరుపతి వంటి దేవాల యాలకు బెదిరింపు లేఖలు వస్తున్నాయి. ఈ విధంగా అరాచక శక్తులు కావాలని ప్రయత్నం చేస్తున్నాయి. సెక్యూరిటీ విషయంలో ప్రజలకు డౌట్సు వస్తున్నాయి. మనం ఈ సెక్యూరిటీ విషయంలో ఒక ఇంప్రొవైజ్డ్ ఇంటెలిజెన్స్ సిస్టంను పెట్టాలని చెబుతూ వస్తున్నాము. దానిపైన తగు చర్య తీసుకోవాలని ఇంతకు ముందు అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వద్ద ఏదైనా కాంక్రీట్ ప్లాను ఈ విషయంలో ఉందా? ప్రభుత్వం తీసుకున్న చర్యలేటి? ఇది మొదటిసారి కాదు. కాబట్టి దీనికి ఒక ప్రత్యేకమైన సెల్ వేయాలని, నక్సలైట్స్ విషయంలో గ్రేహౌండ్సును ఎలాగ పెట్టారో అదే విధంగా ఒక సెపరేట్ ఫోర్సును దీనికి పెట్టాలని చెప్పడం జరిగింది.

డిసెంబరు 6 వ తేదీ దగ్గర పడుతోంది. ఆ తేదీ దగ్గరవుతున్నపుడు ఇటువంటి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీ ఇంటెలిజెన్స్ ఏం చేస్తోందని అడుగుతున్నాను. అసలు దేశంలో జరుగుతున్న విషయాలను అవగాహన చేసుకుని దానికి తగినట్లు మనం సంసిద్ధంగా ఉన్నామా అని డౌట్ వస్తోంది. కాబట్టి దీనిని ఎందుకు ఊహించలేకపోయాం? ఐ.ఎస్.ఐ. కి మన రాష్ట్రంలోని హైదరాబాదుకి ఉన్న కనెక్షన్సు విషయంలో పోలీసులకు అవగాహన ఉందా లేదా అని డౌటు వస్తోంది. ఎప్పుడు ఏ ఇన్సిడెంటు జరిగినా ఆ కేసు బైటకు రాకుండా, ఐ.ఎస్.ఐ. అనుకుని, పాకిస్తాన్‌కు చెందినది ఇదేదో అనుకుని, మత కల్లోలాలు చెలరేగిపోతాయని, ఆ కేసులను సప్రెస్ చేయడానికి, పైకి రాకుండా చేయడానికి చేస్తున్నామని నాకు అనుమానం వస్తోంది.

ఉ 11 . 20

ఈ ఐఎస్ ఐ కార్యకర్తలను హుషష్ చేసే ప్రయత్నం చేయకుండా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి . ఉదాహరణకు మార్చి 15 న అయోధ్యలో ఏదో జరుగుతుంది అని విహెచ్ పి పై విరుచుకు పడ్డారు . కర్నూలు, ఇంకా ఇతర చోట్ల వారిని నానా హెరాస్‌మెంట్ చేశారు . ఈ సంఘటనపై పోలీసులు, వాళ్లను ఎందుకు పట్టించుకోవడంలేదు .

తీవ్రవాదులు విషయంలో సరైన దృక్పథం లేదని అనడానికి మొన్న జరిగిన దీన్‌దార్ అంజుమన్ వాళ్లు చర్చిలలో అనేక బాంబులు పెట్టి రాష్ట్రంలో భయాన్ని సృష్టించితే, బెంగుళూరులో దొరికిన వారిని పట్టుకున్న తరువాత వారిని జైలు నుండి కోర్టుకు తీసుకుని వెళ్లేప్పుడు గానీ కోర్టు నుండి జైలుకు తీసుకుని వచ్చేప్పుడు గానీ ఏదైతే చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు సక్రమంగా తీసుకున్నారా లేదా అనడానికి విజయవాడలో జరిగిన ఇన్సిడెంట్ స్పష్టంగా మన కళ్ల ముందు ఉంది . అదృష్టవశాత్తు అక్కడవున్న వాళ్లు చూడడం వలన వెంటనే దొరికారు గానీ మన వద్ద నుండి తప్పించుకుని వారు ఎన్ని అరాచకాలు, బాంబులు పెట్టి ప్రార్థనాస్థలాల్లో ఏ రకంగా డిస్టర్బ్ చేసేవారో వూహించవచ్చు . ఉగ్రవాదుల విషయంలో పోలీసుల విధానం సక్రమంగా లేదని సరైన పద్ధతిలో లేదని నేను మనవిచేస్తున్నాను . ఈ ఐఎస్ ఐ గానీ అల్‌ఖైదా జహాదీల విషయంలో ఆలోచన చేసినప్పుడు ఇంతకుముందు 1993 నుండి ఈ రాష్ట్రంలో హైదరాబాదు సిటీ, నిజామాబాదు, నల్గొండ సెంటర్లుగా చేసుకున్నారు . తమిళనాడులో జరిగిన ఇన్సిడెంట్‌లో ఇన్‌వాల్వ్ అయిన వాళ్లు రాజమండ్రి షెల్టరుగా చేసుకున్నారు . రాను రాను కొన్ని స్థలాలు షెల్టరు, కొన్ని స్థలాలు ఆపరేషన్ జోన్లుగా ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు సిటీ ఒక డెన్‌గా తయారు అవుతున్నది . మన రాష్ట్రంలో ఉన్న పోలీసువారి నిఘా దీనిపై ఎలా ఉంది ? ఏదన్నా ఇన్సిడెంట్ జరిగితే ఉలికిపడి లేవడం తప్ప మిగతా టైంలో ఆలోచించినట్లు కనిపించలేదస . దీన్‌దార్ అంజుమన్ విషయంలో గానీ డిజిఐస్ విషయంలో గానీ ఈ ప్రభుత్వం చేసిన చర్యలు ఏమిటి ? తీసుకున్న జాగ్రత్తలు ఏమిటి అని మీద్వారా అడుగుతున్నాను . ఇంతకుముందు చాలాసార్లు ఈ విషయం అసెంబ్లీలో రెయిజ్ చేశాను . పాకిస్థాన్ నుండి వీసా తీసుకుని వస్తున్నారు , టైం అయినా ఇక్కడే వుంటున్నారు . వారిని తిరిగి పంపడానికి వారిని అరెస్ట్ చేయడానికి , వారికి షెల్టర్ ఇస్తున్న వారి విషయంలో ఈ ప్రభుత్వం ఏమిచర్యలు చేపడుతుంది . అంతేకాదు ఇక్కడ వున్నవాళ్లు దొంగ వీసాలు ఇప్పిస్తున్నారు . దొంగపాస్‌పోర్టులు ఇప్పిస్తున్నారు . మనవాళ్లు ఇక్కడ వున్నవారిని ఎంకరేజ్ చేస్తున్నారు . దొంగనోట్లు ఐఎస్ ఐ చెలామణి చేస్తున్నారు . డిసెంబరు 6 ను సాకుగా తీసుకుని ఐ ఎస్ ఐ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించే అవకాశం ఉంది . అందుకనే ఈ సంఘటనలు చిన్న సంఘటనలుగా, లేక ఎక్కువ ప్రాణనష్టం జరగలేదనే ఉద్దేశ్యంతో ఆలోచన చేయకుండా దీనిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉందని కోరుతున్నాను . హైదరాబాదులో ఐ ఎస్ ఐ ఏజెంట్లు, ఆంధ్రప్రదేశ్ పాకిస్తాన్ ఉగ్రవాదులకు డెన్‌గా తయారు కాకుండా చూడాలని తెలియజేస్తూ, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా , ప్రజల ప్రాణాలు పోకుండా ఈ ప్రభుత్వం ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ, అసలు ఉగ్రవాదులను ఎదుర్కోడానికి మీ వద్ద యాక్షన్ ప్లాన్ ఉందా అని అడుగుతున్నాను . ఇప్పటివరకు ఏమి చేశారు అని అడుగుతున్నాను . దీనిపై మీరు చెప్పేచర్యలు సంతృప్తికరంగా లేవనీ, ఐ ఎస్ ఐ జిహాదీల గ్రూపును కంట్రోల్ చేయడానికి ప్రత్యేకమైన వ్యవస్థ వేయాలని అనేక సందర్భాలలో అడిగాము . దీని విషయంలో ప్రభుత్వం ఏమిచర్యలు చేపట్టింది . ఈ మధ్య యురేనియం దొంగతనం జరిగిందని చెబుతున్నారు . దీని విషయంలో మిస్ యూజ్ చేయకుండా కాపాడవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తూ ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నాగేందర్ గారూ, మాట్లాడండి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : డిమాండ్ చెప్పనివ్వండి .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నేను చెప్పేది వినండి . స్టేట్‌మెంట్ తరువాత క్లారిఫికేషన్ ఉండదు . మీ కానిస్టిట్యుయెన్సీ కాబట్టి సమయం ఇస్తే మీరు కంప్లీట్‌గా స్పీచ్‌గా తీసుకుంటే ఎట్లా ? ఎజెండా చాలా వుంది . మీరు కోపరేట్ చేయాలి .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : డిమాండ్ చెబుతాను అధ్యక్షా, ఐపోయింది . కాబట్టి నేను ఈ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉండే ఐ ఎస్ ఐ ను సపోర్ట్ చేస్తున్న సంస్థలు ఏదయితే వున్నా యో, ఆ సంస్థలను కంట్రోల్ చేయడానికి కాంక్రీట్‌గా ప్రత్యేకమైన సెల్ ఏర్పాటుచేయాలని అనేక సందర్భాలలో చెప్పాము . ఏర్పాటు చేశారా ? అది యాక్టివిటీ చేస్తుందా ? దానికి బడ్జెట్

కేటాయించారా ? ఈ రకమైన ఫెయిల్యూర్స్ జరగకుండా ప్రభుత్వం ప్రత్యేచర్యలు చేపట్టాలని మేము డిమాండ్ చేస్తూ, ఈ రకమైన ఇన్సిడెంట్స్ జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టారోకో చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభ్యులు కోపరేట్ చేయకపోతే ఇంకా 3, 304లు వున్నాయి . మీకు అవకాశం రాదు . అందుకనే సూక్ష్మంగా చెప్పండి . మొత్తం స్టేట్‌మెంట్ చదవకండి .

శ్రీ డి నాగేందర్ : అధ్యక్షా, నిన్న జరిగిన ఇన్సిడెంట్ చాలా దురదృష్టకరమైన సంఘటన . ఇలాంటి ఇన్సిడెంట్స్ ఎప్పుడయితే జరుగుతాయో, అలాంటప్పుడు ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది . ఈ బాంబు బ్లాస్ట్ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన ప్రకారం చూస్తే సుమారు రాత్రి 8 . 14 ని .లకు జరిగింది . అంతకంటే ముందే పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌కాల్ వచ్చింది మా సమాచారం ప్రకారం మేము రాత్రి అక్కడకు వెళ్లేప్పటికీ హోంమినిస్టరుగారు ఇక్కడకు వచ్చారు . అరగంట ముందే ఫోన్‌కాల్ వచ్చింది . టెంపుల్‌ముందు స్కూటర్లో బాంబు పెట్టడం జరిగింది అనే సమాచారం వచ్చిన మాట వాస్తవమా ? వస్తే, పోలీసులు ఆ సమాచారం వచ్చిన తరువాత ఎలర్ట్‌గా వ్యవహరించలేదనేది ఆలోచించవలసిన విషయం . తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను . ఇప్పటికే చాలా సంఘటనలు ఎదుర్కున్నాము . నిన్న, మొన్న, రోజూ పత్రికలలో చూస్తే ఎక్కడో ఒకచోట బాంబ్‌బ్లాస్ట్ . అమాయకులైన ప్రజలకు ప్రాణనష్టం కలిగిస్తున్నారు . ఇటువంటి సంఘటనలు జరిగితే, ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకుంటున్నది ? ఇందులో యాక్టివిటీస్‌కు సంబంధించి డిపార్ట్‌మెంట్‌లో సమర్థులైన వారిని మేన్‌లైన్ లోకి తెచ్చి ఇలాంటి సస్పిషియస్ పర్సన్స్ ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పినట్లు హైదరాబాదు సిటీలో కొంతమంది వున్నారు . అలాంటి వాతావరణంలో ఉన్న వ్యక్తులు ఎంతమంది ఉన్నారు? ఇరెస్పెక్టివ్ ఆఫ్ కమ్యూనిటీ టెంపుల్ దగ్గర జరగవచ్చు, ఇంకొకచోట జరగవచ్చు . దానికి వేరే రకమైన కలర్ వేస్తు, సామాన్యప్రజలు ఇబ్బందిపడే అవకాశం ఉంది . టెంపుల్ దగ్గర జరుగుతుంది, లేకపోతే మాస్క్ దగ్గర జరుగుతుందనే క్రిటిరియా కాదు . సామాన్యప్రజలు బలైనప్పుడు ప్రజా ప్రతినిధులెన్ల మన మీద గురుతరమైన బాధ్యత ఉంది కాబట్టి ఇలాంటి సంఘటనలు చాలాసార్లు జరిగాయి . స్కూటరు నిజామాబాద్ రిజిస్ట్రేషన్ స్కూటర్ అని చెప్పడం జరిగింది . దీనికి సంబంధించిన వివరాలు సేకరించారా ? అది ఎవరిదో చెప్పాల్సిన అవసరం ఉంది . ఇది రంజాన్ నెల కాబట్టి ఇలాంటి సంఘటనలు ఇతర స్థలాల్లో కూడా జరిగే అవకాశం ఉంది . ఏది జరిగినా వేరే కమ్యూనల్ కలర్ తెచ్చే ప్రమాదం ఉంది కాబట్టి రాబోయే రోజులలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారు ?
ఉ.11.30

భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా, అందుకు బాధ్యులైన వారు ఏ కమ్యూనిటీ వారు అయినప్పటికీ కూడా వారితో కఠినంగా వ్యవహరించవలసిన గురుతర బాధ్యత ప్రభుత్వం మీద, హోం మంత్రి గారి మీద వుంది. మేము ప్రజాప్రతినిధులము. Irrespective of any party we are going to support you in this aspect. ఆ విధంగా కఠినంగా వ్యవహరించకపోతే ఇటువంటి సంఘటన ఇప్పుడు ఇక్కడ జరిగింది, రేపు ఇంకొకొక చోట జరగవచ్చు. అల్టిమేట్‌గా ప్రభుత్వం మీదనే బ్యాడ్ రిమార్క్ వస్తుంది కాబట్టి దయచేసి ఇటువంటి ఇన్‌సిడెంట్స్ జరిగిన చోట్ల కఠినంగా వ్యవహరించండి. ఇందుకు బాధ్యులైన అనుమానిత వ్యక్తులను పోలీసులు లిస్టవుట్ చేసారని మాకు ఇంతకు ముందే సమాచారం వుంది. అటువంటి వారు ఎంత మంది వున్నారు, అందులో ఎంత మంది అరెస్ట్ చేయబడ్డారు, ఎంత మందికి బెయిల్ ఇచ్చారు అనేది మంత్రిగారు చెప్పాలని కూడా కోరుతున్నాను.

అలాగే మీరు ఇందులో బుక్ చేసిన డిఫరెంట్ సెక్షన్స్ చూస్తే, క్రైమ్ నెం. 835/2002, సెక్షన్స్ 302, 307, ఐ.పి.సి. క్రింద, సెక్షన్స్ 3,4,5 ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ క్రింద బుక్ చేసారు. ఇవి సఫీషియంటా కాదా అనేది కూడా ఆలోచించాలి. ఒకవేళ

సఫీషియంట్ కాకపోతే ఇందుకు బాధ్యులైన వ్యక్తులను మీరు రేపు అరెస్ట్ చేసినా వారు ఈజీగా బెయిల్ తీసుకుని బయటకు వెళ్లి మళ్లీ క్రైమ్ చేసే అవకాశం వుంటుంది.

అందువల్ల మీరు పెట్టే సెక్షన్స్ గురించి ముందుగానే ఆలోచించి, ఎటువంటి లొసుగులు లేకుండా వారి మీద కఠినమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ప్రమాదం జరిగే అవకాశం వుంది కాబట్టి సెక్షన్స్ విషయంలో మీరు పునరాలోచించండి. అలాగే అక్కడ ఉపయోగించిన స్కూటర్ నిజామాబాద్ రిజిస్ట్రేషన్‌దని అంటున్నారు. మీరు అక్కడ ఆర్.టి.ఒ. ఆఫీస్ నుంచి దీనికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకున్నారా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, I strongly condemn yesterday's bomb blast in which an innocent lady has lost her life and more than twenty people are injured and out of them four are quite seriously injured. Sir, through you, I request the Government that whoever is responsible and whoever is behind such heinous crime they should be brought to book and the Government should be more vigilant in dealing with such acts. I would also request the Government that we should also be vigilant in these matters and that we should not jump to conclusions. These people are not human beings. They have no love for society. They are here to create carnage and to create law and order problem in our State. I hope that the Government would be successful in apprehending such anti-social elements who are helbent upon creating communal divide in our State. They strike at a place where people go for religious worship. They have targetted that place because they knew that on Thursday in that particular temple there going to be a lot of people. Innocent people have been made target. Whoever is responsible I request the Home Minister and this Government to take stringent action against such people. In connection with what has happened not only yesterday but there is need for all of us to be more vigilant because December is coming. As far as our party is concerned we would like to assure through you the Government and the august House that we will try our utmost to maintain peace and ensure that people can go to their religious places and pray peacefully. Thank you.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం చూస్తే, క్రైమ్ నెం. 835/2002, సెక్షన్స్ 302, 307, ఐ.పి.సి. క్రింద, సెక్షన్స్ 3,4,5 ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ క్రింద కేసును బుక్ చేసారు. అయితే ఈ సెక్షన్స్ ఈ కేసుకు సఫీషియంట్ కావు. There is 100 per cent conspiracy.. దేనికో దానికోసం చేసారు. ఎందుకని అనేది పోలీసులు, ఇన్‌వెస్టిగేటింగ్ ఆఫీసర్స్ చూడవలసిన అవసరం వుంది. ఒకవైపున సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ వుంది, మరొక వైపున సాయిబాబా గుడి వుంది. అది ఒక ప్రధానమైన కూడలి. కనీసం ఆ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఎవరు ఏమి తెచ్చిపెడుతున్నారో చూడకపోతే అది బాధాకరమే కదా.

ఇదేదో హోమ్ మినిస్టర్ గారి ఫెయిల్యూర్ అని అనను కాని, పోలీసులు అంత నిర్లక్ష్యంగా వుండబట్టే కదా, వారు ఎలర్ట్‌గా లేకపోవడం వల్లే కదా ఈ విధంగా జరిగింది. మంత్రిగారు చెప్పేది చెప్పుకుంటూనే వున్నారు, వారు చేసుకుపోయేవి చేసుకుపోతూనే వున్నారు. పోలీసు స్టేషన్ ప్రక్కనే ఇది జరిగిన తరువాత దీనిని పోలీసుల ఫెయిల్యూర్ అనక ఇంకేమనాలి ? ఈ రకమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఖచ్చితమైన, కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్ధిపేట)ః అధ్యక్షా, నిన్న సాయిబాబా టెంపుల్ దగ్గర జరిగిన సంఘటనను నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. డెఫినెట్‌గా రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలకు ఒక నిదర్శనంగా దీనిని చెప్పక తప్పదు. ఇటువంటివి జరుగుతూనే వున్నాయి, మీ ప్రకటనలు వస్తూనే వున్నాయి, ఇది ఒక రొటీన్ అయిపోతోంది. నేను లాస్ట్ టైమ్ కూడా చాలా స్పష్టంగా, స్పెసిఫిక్‌గా చెప్పాను. Dealing with sporadic violence and dealing with organized violence have to be differentiated. మనకు దేశంలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు వస్తున్నాయి. డెఫినెట్‌గా ఈ కంట్రీలో ఆర్గనైజ్డ్ వయొలెన్స్

వుంది, అది ఇప్పుడు మన రాష్ట్రంలోకి కూడా వస్తోంది. To contain organized violence the Government and the Police are expected to work in an organized way. అప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది కాని, దీనిని ఒక రొటీన్ బిజినెస్‌లాగ ట్రీట్ చేస్తే,ఇటువంటి విపత్కర ముప్పులు తప్పవు. అందుచేత ఆ విధంగా ఎలర్ట్‌గా, కఠినంగా వ్యవహరించవలసి వుంది.

అదే విధంగా జంటనగరాల పరిసర ప్రాంతాలలో మాఫియా గ్యాంగ్‌లు శర పరంపరగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్న విషయాన్ని, నగర శివారు ప్రాంతాలలో భూ వివాదాలకు సంబంధించి ఏ విధమైన సంఘటనలు జరుగుతున్నాయో మనం చూస్తూనే వున్నాము. అటువంటి వాటిని మనం రూపుమాపాలి. One more point. Hyderabad, as we all know, is a sensitive City. దీనిని ఒక ప్రత్యేకమైన పద్ధతిలో హేండిల్ చేయడాటనికి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ఒక వ్యూహం పెట్టి, ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లుగా ఒక ప్రత్యేకమైన స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి, ప్రత్యేకమైన నిఘాను పెడితే తప్ప రొటీన్ పద్ధతులలో పోలీసులు హేండిల్ చేస్తే సాధ్యమయ్యేది కాదు.

ఇంద్రసేనా రెడ్డి గారు ఇంకొక మాట చెప్పారు. ఇంటెలిజెన్స్ ఏమి చేస్తోందని ఆయన చాలా అమాయకంగా అడిగారు. మన ఇంటెలిజెన్స్‌లో ఎక్కువ భాగాన్ని రాజకీయపరమైన రిపోర్ట్స్ తయారు చేయడానికి, అందుకు అవసరమైన సమాచారం సేకరించడానికి ఉపయోగిస్తున్నారు. అన్‌కాన్‌స్టిట్యూషనల్ మెథడ్స్‌లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటెలిజెన్స్ వింగ్‌ను వాడుకుంటోంది. దానిని తగ్గిస్తే చాలా మంచిది. ప్రభుత్వం వున్న ఇంటెలిజెన్స్‌ను సమర్ధవంతంగా వాడుకోగలిగితే, వారు చాలా సమర్ధంగా పని చేయగలుగుతారు,అప్పుడు ఇటువంటి సంఘటనలు కూడా తగ్గుతాయి. అందువల్ల ఈ కేసును మామూలుగా ఒక రొటీన్ కేస్‌లాగ చూడకుండా లోతుపాతులను పరిశీలించి ముందు ముందు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రికాషనరీ యాక్షన్స్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.కృష్ణయాదవ్ ః అధ్యక్షా, నిన్న దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా టెంపుల్ దగ్గర జరిగిన సంఘటనను నేను చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. నేను కూడా, ముఖ్యమంత్రిగారితో, హోం మంత్రిగారితో ఆ ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. రాత్రి 8.15 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరింగిందని పత్రికలలో కూడా చూసాము.

అధ్యక్షా, సంఘటనా సమయానికి ఒక అరగంట ముందరే ఎవరో ఒక వ్యక్తి పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసినట్లుగా తెలిసింది. పోలీసు స్టేషన్ అక్కడకు దగ్గరలోనే వుంది. అటు పోలీసు స్టేషన్‌కు, ఇటు టెంపుల్‌కు మధ్యలో ఒక రోడ్ మాత్రమే వుంది. దానిని డిటెక్ట్ చేయడంలో ఎందుకు పోలీసులు వైఫల్యం చెందారనేది ప్రధానంగా పరిశీలించాలి. ఎందుకంటే ప్రశాంతమైన ప్రదేశంలో వున్న ఆ గుడికి అనేక మంది సందర్శకులు వచ్చిపోతూ వుంటారు. వారు అక్కడ హారతి, ఊరేగింపు కూడా ప్రారంభించారు. అయితే ఇది ఒక చోటనే కాదు, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో కూడా రంగారెడ్డి జిల్లాలో కాని, హైదరాబాదు నగరంలో కాని, ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.
ఉ.11.40

ఆ ప్రాంతంలో రాత్రి చాలామంది భయభ్రాంతులతో ఉన్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వీటిని మనందరం రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవలసిన అవసరం ఉన్నది. అధికారులకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఏ కన్‌క్లూజన్‌కు రాలేదు. ఏ సంస్థ ఈ సంఘటనకు పాల్పడింది, ఎవరు ఈ చర్య చేశారనే కన్‌క్లూజన్‌కు ఇప్పుడే రాలేము. అధికారులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి విచారణ చేయించవలసిన అవసరం ఉన్నది. విచారణలో దోషులు ఎవరన్నది తేలినప్పుడు వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలి. ఎవరెవరి పేర్లో ఈనాడు రావటం జరుగుతోంది, పుకార్లు

కూడా వస్తున్నాయి. అటువంటి పుకార్లు నమ్మవద్దని హోంమంత్రిగారు పిలుపునివ్వాలి. ఎట్టి పరిస్థితిల్లో ఎంత పెద్దవారైనా అరెస్ట్ చేస్తామని, కఠినాతి కఠినంగా శిక్షిస్తామని, ఇకముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా చూస్తామని చెప్పాలి. ఇతర రాష్ట్రాలనుండి, ఇతర జిల్లాలనుండి మన నగరానికి వచ్చిపోయేవారు ఉంటారు. వారు ఏమిచేస్తున్నారో మనకు తెలియకపోవటం జరుగుతోంది. సెక్షన్స్ విషయంలో నోముల నరసింహయ్యగారు చెప్పినట్లు కాన్స్పిరసీ సెక్షన్ 123 క్రింద కూడా బుక్‌చేయాలి. కుట్రదారులు ఎవరనేది గుర్తించాలి, పూర్తి విచారణ చేయించాలి. జంటనగరాలలో ఒక వర్గంవారిని ఈవిధంగా చేస్తున్నారనే మెసేజ్ ఇవ్వాలి. ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుని విచారణ జరిపించాలి. చనిపోయినవారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ఇన్‌జ్యూరీస్ అయి హాస్పటల్‌లో ఉన్నవారందరికీ తగు చికిత్స చేయించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఒకరు చనిపోయారు, చాలామంది ఇంకా హాస్పటల్స్‌లో ఉన్నారు. హాస్పటల్‌లో ఉన్నవారికి హాస్పటల్ ఎక్స్‌పెన్సెస్, చనిపోయినవారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. పేలని బాంబు ఉన్నది. దాని విషయం స్టేట్‌మెంట్‌లో ఇవ్వలేదు. దాని విషయం కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: నిన్న సాయంకాలం, హౌస్ జరుగుతున్న సందర్భంలో, ఒక ఫంక్షన్‌కు వెళుతుంటే దిల్‌షుక్‌నగర్‌లో బాంబ్ బ్లాస్ట్ అయినదని సడన్‌గా ఇన్ఫర్మేషన్ వచ్చింది. వెంటనే ముఖ్యమంత్రిగారు, మేము ఇమ్మీడియెట్‌గా అక్కడకు వెళ్లాము. అప్పటికే అక్కడ పోలీసులు ఇన్‌వెస్టిగేషన్ మొదలుపెట్టారు. సాయిబాబా టెంపుల్ చాలా ఫేమస్ టెంపుల్. లోకల్‌గా చాలామంది జనం ఆ టెంపుల్‌కు పూజకు వస్తారు. అక్కడి పరిస్థితులు, అక్కడికి తెచ్చిన మెటీరియల్ అంతా చూసిన తరువాత ఖచ్చితంగా ఆ ప్రాంతంలో ఒక భయానక వాతావరణం సృష్టించి పెద్దయెత్తున నష్టం కలుగచేయాలనే దురుద్దేశ్యంతో ఈ బాంబు పెట్టినట్లుగా చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ఇమ్మీడియెట్‌గా ఇన్‌వెస్టిగేషన్ మొదలుపెట్టటం జరిగింది. ఫోరెన్సిక్ లాబొరేటరీనుండి టీమ్స్ రావటం, సి.ఐ.డి. అధికారులు, ఉన్నతాధికారులందరూ ఆ ప్రాంతానికి రష్‌కావటం జరిగింది. టోటల్‌గా this is the background. అక్కడకు తెచ్చిన స్కూటర్ ఎవరిది, నిజామాబాద్ పర్సన్ ఎవరనేది ట్రేస్ చేయటం జరుగుతోంది. వీటన్నింటినీ చూస్తే ఖచ్చితంగా ఏదో ఒకరకమైన సంఘటన క్రియేట్‌చేసి హైదరాబాద్ నగరంలో సమస్యలు సృష్టించాలనే దురుద్దేశ్యంతో చేసిన సంఘటనగా చాలా స్పష్టంగా కన్పిస్తోంది. ఈనాడు హైదరాబాద్ పట్టణవాసులేకాకుండా యావత్ రాష్ట్ర ం అంతా ఎటువంటి అపోహలకు పోకుండా, అనవసరమైన విషయాల జోలికిపోకుండా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లో దీనికి సంబంధించినటువంటి వ్యక్తులను పట్టుకోవటం జరుగుతుందని, వారిపై కఠినమైన చర్యలుతీసుకోవటం జరుగుతుందని నేను ఈ హౌస్‌కు ప్రామిస్ చేస్తున్నాను, ఈ హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇస్తున్నాను. You will see the result అని చెబుతున్నాను.

గౌరవసభ్యులు మాట్లాడుతూ ఇంటలిజెన్స్‌కు సంబంధించిన విషయాలు, మిగతా విషయాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. గౌరవనీయులు నరసింహయ్యగారు, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ సెక్షన్స్ పెట్టే విషయం చెప్పారు. అవసరమైతే పోటో, మిగిలినవి ఇందులో వాడటం జరుగుతుంది. ప్రిలిమినరీగా, ఇమ్మీడియెట్ ఈ సెక్షన్స్ ఇందులో వాడటం జరిగింది. మిగిలిన ఇన్‌వెస్టిగేషన్ టీమ్‌ల పర్మిషన్ తీసుకుని పోటోవంటి చట్టాలను వాడటం జరుగుతుంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏదో హడావుడి చేస్తున్నామని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఇటువంటి సంఘటనలు హ్యాండిల్ చేయటానికి, దీని కోసం కౌంటర్ ఇంటలిజెన్స్ ఏజెన్సీస్‌ను పెట్టాము. మోస్ట్ మోడ్రన్ టీమ్స్ వారికి ఇచ్చాము. మోడ్రనైజేషన్‌లో భాగంగా మోడ్రన్ ఎక్విప్‌మెంట్ కూడా వారికి ఇవ్వటం జరిగింది. చాలా విషయాలు మీదృష్టికి రావు, ఇక్కడ వరకు రావు, కొన్ని విషయాలు రాకుండా ఉంటాయి. But, I am telling with proud, మనకు ఉన్నటువంటి చరిత్రను మీరు చూస్తూనే ఉన్నారు. హైదరాబాద్ నగరంలో చిన్నదేదైనా జరిగితే ఇమ్మీడియెట్‌గా వదంతులు వ్యాపిస్తాయి. పెద్దయెత్తున ఇబ్బందయ్యేది. కర్ఫ్యూ పెట్టుకోవటం వంటివి చేయాల్సి వచ్చేది. We must thank the people of Hyderabad and our State. నేడు వారు

ఎటువంటి వదంతులకు స్థానం ఇవ్వకుండా విషయ పరిజ్ఞానంతో ఆలోచన చేసుకుని అందరూ కలిసిమెలిసి ఉంటున్నారు. ఏదైనా చిన్న సంఘటన జరిగితే వారికి వారే కంట్రోల్ చేసుకుంటూ వస్తున్నారు. I proudly say that our people many a time ఎన్నో సంఘటనలను వారు ప్రివెంట్ చేయగలిగారు. పకడ్బందీగా యాక్ట్ చేశారు.

ఖచ్చితంగా ఈ విషయంలో ప్రభుత్వం యాక్ట్ చేసి తీరుతుంది. నేరస్తులు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వారిని ఖచ్చితంగా కఠినంగా శిక్షిస్తాము. Whoever may be, we don't allow them to do this kind of activity. ఎవరైనా సరే, వారిమీద ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవటం జరుగుతుంది. ఇక ఫర్‌దర్‌గా దీనిపై పెద్దగా డిస్కషన్ పెట్టుకోకుంటే ఇన్‌వెస్టిగేషన్ ఫాస్ట్‌గా జరుగుతుందని రిక్వెస్ట్ చేసున్నాను. రిజల్ట్స్ ఉంటాయి, ఖచ్చితంగా వారిమీద యాక్షన్ తీసుకుంటాము. ఇమ్మీడియెట్‌గా నేను హాస్పటల్‌కు వెళ్లాను. వారంతా మామూలుగా సాధారణ కుటుంబాలకు చెందినవారు. పాపం వారేదో చిన్న ట్రక్ తెచ్చుకుని పూజ చేసుకుంటుంటే ఈ సంఘటన జరిగింది. ఎక్స్‌పెన్సెస్ ఎంతైనా మేము పెడతామని హాస్పటల్‌వారికి చెప్పాము. కలెక్టర్‌గారిని కూడా పంపించాము. చనిపోయినవారికి ఇమ్మీడియెట్‌గా ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. ఎక్స్‌గ్రేషియా ఎంత ఇవ్వాలనే విషయంలో standards are there. అదేవిధంగా ఇన్‌జ్యూర్డ్ పర్సన్స్‌ను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అన్‌ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్ కొంత ఉండిపోయింది, అది సీజ్ చేశారు.

శ్రీ డి. నాగేందర్: గతంలో హైదరాబాద్‌లోకాకుండా వేరేచోట్ల ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు హోంమినిస్టర్‌గారు ఒక సిస్టమ్‌ను ఎడాప్ట్ చేసినట్లు మాకు సమాచారం ఉన్నది. ఇటువంటి అఫెన్సెస్ ఎక్కడైనా జరిగితే దానిని మనం వీడియో కెమెరాలోగాని, టెలివిజన్‌లోగాని తీసి ఇమ్మీడియెట్‌గా అఫెన్స్ చేసి పారిపోతున్నవారిని క్యాచ్ చేయవచ్చని అన్నారు. అది హైదరాబాద్ జిల్లాల్లో పెట్టటానికి ఇంకొంత సమయం పడుతుందా? నేను మీ ఆఫీసులో ఈ సిస్టమ్ చూడటం జరిగింది. కమిషనర్‌గారి ఆఫీసుకు వెళ్లినప్పుడు వారు కూడా చూపించారు. కొన్ని ప్లేసెస్‌లో అటువంటి కెమేరాస్ పెట్టినట్లుగా ఉంది. హైదరాబాద్ సిటీలో ఇటువంటి ఇన్సిడెంట్స్ జరగకుండా ఎప్పటిలోగా వీటిని పెట్టే కార్యక్రమం కంప్లీట్ అవుతుంది? వీటివల్ల ఇటువంటి అఫెన్సెస్ చేసే దుర్మార్గులను ఇమ్మీడియెట్‌గా అరెస్ట్ చేసే అవకాశం ఉంది కాబట్టి ఎప్పటిలోగా ఈ కార్యక్రమం పూర్తిచేస్తారని హోంమినిస్టర్‌గారిని అడుగుతున్నాను.
ఉ.11.50

డా.కె.లక్ష్మణ్ ః- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ యాక్షన్ తీసుకుంటాము, ఎట్టి పరిస్థితులలోనూ వదిలే ప్రసక్తి లేదని అంటున్నారు. నేను మీ ద్వారా సూటిగా వారిని అడుగుతున్నాను. గతంలో ఇదే ప్రాంతంలో, సైదాబాద్ ప్రాంతంలో అంటే ఈ రోజు ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి దగ్గరలో డే లైట్ లో అంటే సాయంత్రం పూట రివాల్వర్‌తో దేవేందర్ అనే వ్యక్తిని మర్డర్ చేశారు. అది కూడా ఆర్గనైజ్డ్ క్రైమ్. ఆ వ్యక్తి మర్డర్ జరిగి కొన్ని సంవత్సరాలు కావస్తున్నది. ఇంతవరకూ ఎలాంటి చర్య తీసుకోలేదు. అదే విధంగా ఇది కంటిన్యూషన్. నందరాజ్ గౌడ్, పాపయ్యగౌడ్, బాలరాజ్ యాదవ్, దేవేందర్ ఇవన్నీ కూడా ఒక పథకం ప్రకారం కుట్ర పన్ని , జాతీయ విధానంలో హతమారుస్తూ, ఈ నగరంలో ఏదో ఒక విధంగా మతకల్లోలాను , అరాచకాలను సృష్టించాలన్న ఉద్దేశ్యంతో , జాతి వ్యతిరేక శక్తులు హైదరాబాదును ఆసరాగా తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్ వంటి ప్రాంతాలకు తీసుకు వెళ్లి, పాకిస్తానుకు పంపించి శిక్షణ ఇప్పించి ఈ హైదరాబాదులో కార్యకలాపాలను సాగిస్తూ ఉంటే ప్రభుత్వం దీని మీద తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఇదిలా కొనసాగుతూ ఉంటే ఇంతవరకూ వారిని అరెస్టు చేయలేదు. చేసిన వారిని జైలులో పెడితే అక్కడ కూడా వారు ప్లాన్ చేసి, పోలీసులను టోకరా కొట్టించి చంచల్ గూడా జైలు నుంచి పరారీ అయిన సంఘటనలు ఉన్నాయి. మీరు పకడ్బందీ చర్యలు, కఠిన చర్యలు ఏ రకంగా తీసుకుంటున్నారు? అరెస్టు చేయబడిన క్రిమినల్స్‌ను కోర్టుకు తీసుకు వెళుతూ వుంటే , బందీలు పోలీసులకు టోకరా ఇచ్చి పరారీ అయిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటువంటి నేరస్తులపై చాలా ఉదాసీనంగా ఉన్నట్లుగా ఉంది. హైదరాబాదులోని ప్రజలు ఇప్పుడు

జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకుని నగరం మరో బాంబేగానో లేక కోయంబత్తూరుగానో మారుతుందేమోనన్న భయాందోళనలతో ఉన్నారు. ఆ విధంగా భయపడుతూ జీవిస్తున్నారు. పోలీసుల తరపునుంచి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారన్న దాఖలాలు కనపడటం లేదు. గతంలో కూడా ఇలాంటి వాటిపై చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. ఇప్పుడు కూడా ఇందులో ఎవరు కారకులన్నది తేల్చలేదు. కనీసం ఎవరినీ అరెస్టు కూడా చేయలేదు. ప్రభుత్వం వెంటనే దీనిపై తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పాలి.

ఇంద్ర సేనా రెడ్డి గారు చెప్పినట్లు దీనికి ప్రత్యేకంగా ఈ ఆర్గనైజ్డ్ క్రైమ్‌ను , హైదరాబాదులో జరిగిన సంఘటనలను ఎదుర్కొనడానికి పోలీసుల వైపు నుంచి ప్రత్యేకంగా ఒక సెల్‌ను ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నాగేందర్ గారు చెప్పినట్లు total traffic as well as surveillance కోసం ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయిపోయింది. దానికి కావలసిన టెండర్స్ పబ్లిష్ చేశాము. తొందరలోనే దానిని ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా the most modern system హైదరాబాద్ సిటీకి తొందరలో కావలసిన బడ్జెటరీ ప్రొవిజను అంతా కూడా ఇవ్వడం జరుగుతున్నది . ఆ విధంగా తొందరలో యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా లక్ష్మణ్ గారు మాట్లాడిన విషయంలో దేవేందర్ అండ్ అదర్స్ కేసులలో 8 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. మెయిన్ అక్యూస్డ్ అజర్ గోరీ అనే అతను పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం దరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ఒకటి చాలా ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నది. I cannot explain all these things in the House. It is very effectively functioning. మోడర్నయిజేషన్ గ్రాంట్స్ చాలా ఇస్తున్నాము. ఆ విధంగా ఎటువంటి సమాచారమైనా సరే వాళ్లకు వస్తున్నది. అలా అందిన చాలా సమాచారాన్ని బట్టి ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తున్నారు. ఈ కేసులకు సంబంధించిన వ్యక్తులను ఎట్టి పరిస్థితులలోనూ పట్టుకోవడం, శిక్షించడం జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, నిన్న జరిగినటువంటి సంఘటనలో వారికి నష్టపరిహారం ఇస్తున్నామని అన్నారు. మొన్న వరంగల్‌లో చనిపోయిన వారికి చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఎక్స్‌గ్రేషియా రూ. 3 లక్షలు ఇచ్చారు. అలాగే ఇక్కడ వారికి కూడా ఆ విధంగానే ఇచ్చి , హాస్పటల్స్‌లో ఉన్న వారికి, ఆ హాస్పటల్ ఎక్స్‌పెన్సెస్ మాత్రమే కాకుండా, తీవ్రమైన గాయాలపాలైన వారికి అదే పద్ధతిలో ఇక్కడ కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. దానిని మీరు కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు :- అధ్యక్షా, హోం మంత్రి గారు మాట్లాడుతూ కౌంటర్ ఇంటెలిజెన్స్ చాలా అద్భుతంగా పని చేస్తున్నది, I cannot explain the details to this House అన్నారు. అది బయట ఎక్కడైనా మాట్లాడితే మాట్లాడాలి. మంత్రి గారు సభా గౌరవాన్ని కించపరచే విధంగా మాట్లాడారు. అది కౌంటర్ ఇంటలిజెన్స్ అయినా, ఇంకోటైనా nothing is above this House. శాసన సభను అలా కించపరచడం మంచిది కాదు. I advise him to withdraw that remark.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో మా వద్ద స్టాండర్డ్ జిఓ రూల్స్ ఉన్నాయి. సభ్యులు చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ ఎబౌ హౌస్ అని అన్నారు. నా ఉద్దేశ్యం అది కానే కాదు. I don't want to go into the technicalities. టెక్నికాలిటీస్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. దానిని గురించి చాలా ఇన్ఫర్మేషన్ , వాళ్లు చేసే యాక్టివిటీస్ వాళ్లు.... if you want, I cannot tell. I cannot tell all the facts. అది మన సేఫ్టీ కోసం, మన సెక్యూరిటీకి సంబంధించిన

సమాచారం ఉంది which we cannot share with all of you. సమయం వచ్చినపుడు we are leaving it to the organisation itself. That is my intention.

( ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభా సమయం చూడాలి. మీకు ఇబ్బంది కలుగుతుంది. మంత్రి గారిని రానీయండి. వారిటట కాల్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- అధ్యక్షా, స్పీకరు గారు నాకు అవకాశం ఇస్తామని మాట ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రఘు వీరా రెడ్డి గారూ, మీరు ఇప్పుడు సమయం తీసుకుంటే మీకే ఇబ్బంది కలుగుతుంది. 304 లు రావు. 304 కోసం ఒక రోజంతా ఇబ్బంది పెట్టారు. ఇబ్బంది పడ్డారు. పిటిషన్ పంపండి.

( అంతరాయం )

## స్పెషల్‌మెన్షన్

(కొనసాగింపు)

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- అధ్యక్షా, కర్ణాటక లో గౌరీ బీర్నూరు దగ్గర చిత్రావతి నది మీద పరగోడు నది వద్ద ఒక డ్యాము నిర్మాణం ప్రారంభిస్తున్నారు. ఇది 1892 –1933 మైసూరు, మద్రాసు రాష్ట్రాలకు భిన్నంగా కర్ణాటక వాళ్లు అక్కడ ప్రాజెక్ట్ కడుతున్నారు. దీని ద్వారా దాదాపు 15,500 ఎకరాలు బీడుగా మారే ప్రమాదం ఉంది. హిందూపూర్, గోరంట్ల, పెనుగొండ, ధర్మవరం, తాడిపత్రి, కదిరి, అనంతపురం జిల్లాలో, పులివెందులలో కూడా మొత్తం బీడుగా మారే ప్రమాదం ఉంది. 64 చెరువులు, ఊట కాల్వలు గానీ ఈ రోజు డ్రై అయ్యే ప్రమాదం ఉంది. కర్ణాటకలో ఇది వరకే చిత్రావతి నది మీద ప్రక్కన గల పరీవాహక నదులపై 14 స్ట్రక్చర్స్ కట్టారు. ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ పట్టనట్లు ఉండటం మంచిది కాదు.

మంత్రి గారు ఈ విషయంలో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే వేయవలసిన అవసరం ఉంది. మా జిల్లా ముందుగానే ఎడారిగా మారిన జిల్లా. దానిని రక్షించ వలసిన అవసరం ఉంది. కనుక స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వేసి ఈ రోజు అనంతపురం జిల్లాకు సంబంధించిన ఎమ్ఎల్ఏలను పిలిపించి , మీ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, పరగోడు ప్రాజెక్టుకి సంబంధించిన సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి అందింది. మనం ఆల్ రెడీ దీని పైన కర్ణాటక ప్రభుత్వానికి లాడ్జ్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు సూచించినట్లు ఈ రోజు అనంతపురం జిల్లా మంత్రి గారు ఈ సమస్యను మా దృష్టికి తేవడం జరిగింది. అనంతపురం జిల్లాకు సంబంధించిన మంత్రులతో, శాసన సభ్యులతో నేను సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పరంగా తదుపరి చర్యలు ఏ విధంగా తీసుకోవాలో ఆ విధంగా తప్పకుండా తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఒక విజ్ఞప్తి .

మ.12.00

ఈ రోజు 304లో "Constitution of Tribunal for sharing of Krishna river waters" అని ప్రధానంగా కృష్ణా జలాలకు సంబంధించిన వివాదం మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ, వినియోగం ఏ రకంగా ఉండాలనేది ఈ చర్చ. అయితే గౌరవ సభ్యులకు అందరికి చేసే విజ్ఞప్తి ఏమంటే మన వివాదం కర్నాటకతోటి, మహారాష్ట్రతోటి వుంది. కాబట్టి చర్చల సరళి మన చర్చలు అవతల వారికి ఉపయోగపడే విధంగా ఉండవద్దు. రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్చలు వుంటే బాగుంటుంది, సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికి విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

శ్రీ సి.కృష్ణ యాదవ్: అధ్యక్షా, ఉస్మానియా అసుపత్రిలో నిన్న ఒక డాక్టరు, ఇద్దర నర్సుల నిర్లక్ష్యంవల్ల ఇద్దరి ప్రాణాలు పోయాయి. నా నియోజకవర్గానికి చెందిన మురళి మోహన్ అనే ఒక పేషెంటు ఉస్మానియా ఆసుపత్రిలో జాయిన్ అయినారు. మురళిమోహన్ ఒక దళిత కుటుంబానికి సంబంధించిన వ్యక్తి . వయస్సు 27 సంవత్సరాలు. ఉస్మానియా ఆసుపత్రిలో జాయిన్ అయిన తరువాత డాక్టర్ ఒక ప్రిస్క్రిప్షన్ రాశి ఇచ్చారు. భారత్ మెడికల్ హాల్‌కు వెళ్లి ప్రిస్క్రిప్షన్ తెచ్చుకున్న తరువాత, ఆ ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చిన మందు ఇవ్వలేదు, నర్సులు, డాక్టర్‌యొక్క నిర్లక్ష్యంవల్ల వీళ్లు ఇద్దరు చనిపోయారు. ఈరోజు ప్రధానమైన అన్ని పేపర్లోరావడం జరిగింది. ఈ మురళీ మోహన్ ప్రక్కనే ఉన్న లక్ష్మయ్య అనే పేషంటు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన వ్యక్తి. మురళిమోహన్ ప్రయివేటు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దీనిపైన పూర్తిగా విచారణ జరిపించాలి. మురళిమోహన్, లక్ష్మయ్యకు , ఇద్దరికి నష్టపరిహారం ఇచ్చి, డాక్టరు, నర్సుల మీద చర్యలు తీసుకోవాలి, అదే విధంగా దళిత కుంటుబాలకు చెందిన వారిని ఆదుకోవాలని చెప్పి ముఖ్యమంత్రిగారిని వేడుకుంటున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, సంబందిత మంత్రిగారి దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళతాను. గవర్నమెంటు విల్ టేక్ యాక్షన్.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉన్నారు, డాక్టరు, ఇద్దరు నర్సుల నిర్లక్ష్యంవల్ల ఇద్దరు ప్రాణాలు పోయాయి. ప్రాణాలు పోయిన కుటుంబ సభ్యుల రోదన వింటే ఎంతో బాధ కల్గుతావుంది . ముఖ్యమంత్రిగారికి తెలుసు. అక్కడ ఉన్నటువంటి డాక్టరు, నర్సుల మీద చర్య తీసుకోండి. దళిత పేద కుటుంబాల నుంచి వచ్చారు. వేరే ఆసుపత్రిలో ట్రీట్‌మెంటు బాగా జరగనందున ఇక్కడికి వస్తే సిరంజిస్ ఏమి తెచ్చారో వెరిఫై చేసుకోకుండా ఇంజక్షన్సు ఇచ్చారు. వారు ఆ రకంగాప్రాణాలు కోల్పోయినారు. కాబట్టి వారి ఇద్దరికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని చెప్పి తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, తమరికి ఇందాకనే మనవిచేశాను. సమస్య తీవ్రతను సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళతాను. గవర్నమెంటు విల్ టేక్ యాక్షన్.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, ఉస్మానియా ఆసుపత్రిలో జరిగిన ఇన్సిడెంటుపైన ఎంక్వైరీ చేయించి ఎవరైతే బాధ్యులో వాళ్లపైన ఖఠిన చర్యలు తీసుకుంటాము. వీకర్ సెక్షన్సుకు సంబంధించిన ఇద్దరు చనిపోయిన వాళ్లకి ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. కాంపెన్‌జేషన్ కాదు కాంపెన్‌జేషన్ అంటే లేనిపోని సమస్యలు వస్తాయి. ఈ పేద కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఎంత ఇవ్వాలని నేను డిసైడ్ చేస్తాను తప్పకుండా ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వాళ్లను ఆదుకుంటామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు:అధ్యక్షా, కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలంలోని కిన్నరసాని ప్రాజెక్టు నుంచి 10 వేల ఎకరాలకు గిరిజన రైతులకు వ్యవసాయానికి నీరు అందిస్తామని శాసన సభలో ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. దాని తరువాత 23 మంది ఎంఎల్ఏలం దీని కోసం థర్మల్ పవర్ స్టేషన్ దగ్గరకు వెళ్లి ధార్నా ,ఆంధోళన చేశాము. వెంటనే ప్రభుత్వం కూడా స్పందించి తప్పకుండా వెంటనే నీరు ఇచ్చే కార్యక్రమం కూడా చేస్తామని, కాల్వల నిర్మాణం చేస్తామని, పవర్ హౌస్ ప్రాజెక్టుని స్ట్రెంథన్ చేయిస్తామని 23 మంది ఎంఎల్ఏల సమక్షంలో చీఫ్ ఇంజనీర్ హామీ ఇవ్వడం జరిగింది.
మ.12.10

ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, అఖిలపక్ష సమావేశంలో దీనిగురించి ప్రస్తావించినప్పటికీ దీనికి కాలువల నిర్మాణం జరగలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఇదే శాసనసభలో మంత్రిగారు హామీ ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యా జరగలేదు. ఎంత అన్యాయం? కిన్నెరసాని ప్రాజెక్ట్‌లో నీరు ఉన్నాయి. ఎప్పుడు కాలువల నిర్మాణం చేస్తారు, ఎప్పుడు నీరందిస్తారో గౌరవమంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ కడియం శ్రీహరి: ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నది. త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పనులన్నీ చేపడతాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఇది కోఆపరేటివ్ మంత్రిగారికి సంబంధించినది. ముఖ్యమంత్రిగారు కూడా వినాలి. కోఆపరేటివ్ మంత్రిగారు సమాధానం చెప్పలేరు కాబట్టి మీరు వినాలి. గత శాసనసభలో మంత్రిగారు చాలా స్పష్టంగా సభకు హామీ ఇచ్చారు, కోఆపరేటవ్ ఎలక్షన్స్ జరుపుతామని హామీ ఇచ్చారు. అయిదు సంవత్సరాల కాలపరిమితి దాటిపోయి ఇప్పటికే రెండున్నర సంవత్సరాలైనది. పి.ఐ.సి.లను పెట్టారు. పి.ఐ.సి.లను పెట్టినందువల్ల వారిలో ఉత్సాహం లేదు, నిరుత్సాహం ఏర్పడింది. దానివల్ల ఋణాలు కూడా సరిగా రావటంలేదు. ఎపెక్స్ బ్యాంక్‌పై భారం పడింది. దయచేసి ఎలక్షన్స్ ఎప్పుడు పెడతారో చెప్పాలి.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మంత్రిగారు లాస్ట్ టైమ్ సభకు హామీ ఇచ్చారు, డిసెంబర్ లోపల ఎలక్షన్స్ పెడతామని అన్నారు. మీ హామీ ఏమైనది?

మిష్టర్ డెప్యూటి స్పీకర్: నోట్ చేసుకున్నారు, now 304, Narasimhaiahgaru.

శ్రీ నోముల నరసింహయ్య: కృష్ణా జలాల విడుదలకు సంబంధించి .......................

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: ప్రతిదానికీ అడ్డుపడుతూ ఎట్లా? నరసింహయ్యగారూ, మాట్లాడండి.

శ్రీ నోముల నరసింహయ్య: కృష్ణాజలాలకు సంబంధించిన ఒక ప్రాముఖ్యత కలిగిన అంశాన్ని ఈనాడు మనం ఈ సభద్వారా చర్చించవలసిన అవసరం ఉన్నది. ప్రత్యేకించి........................

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఆయన సభకు హామీ ఇచ్చారు, డిసెంబ ర్ లోపల ఎలక్షన్స్ పెడతామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు దీనిపై సమాధానం చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ సభకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీగురించి దివాకరరెడ్డిగారు అడిగారు. రాష్ట్రంలో కోఆపరేటివ్ ఎలక్షన్స్ గడచిన 5 సంవత్సరాలుగా ఏదో ఒక మిషతో వాయిదాపడుతున్నాయి. మొట్టమొదట మూడు సంవత్సరాలనుండి అయిదు సంవత్సరాలకు చేశారు. తరువాత అయిదు సంవత్సరాలనుండి మరొక రెండు సంవత్సరాలకు ఎక్స్‌టెండ్ చేశారు. సంవత్సరం సంవత్సరం ఈవిధంగా ఎక్స్‌టెండ్ చేసుకుంటూ పోతున్నారు. ఏడెనిమిది సంవత్సరాల క్రితం ఎన్నికకాబడ్డ ప్రతినిధులు ఇంకా కొనసాగబడటం ఎంతవరకు న్యాయం అని అడుగుతున్నాము. గడచిన రెండు, మూడు సంవత్సరాల్లో అనేక పర్యాయాలు మూడు నెలల్లో పెడతాము, ఆరు నెలల్లో పెడతామని ఈ హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఎన్నికలు ఎందుకు జరపరు? ఎన్నికలు జరపటానికి ఏదైనా ఇబ్బంది ఉంటే కనీసం అఫిషియల్ పర్సనల్ ఇన్‌ఛార్జ్‌లను ఎందుకు వేయరు? అఫిషియల్ పర్సనల్ ఇన్‌ఛార్జ్‌లను వేయవచ్చు కదా? ఇదెక్కడి న్యాయం? ఇది ప్రజాస్వామ్యాన్ని అన్యాయం చేయడమే కదా?

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, I am on a point of order. మనం బిజినెస్ ఆర్డర్ పేపర్ ప్రకారం ఫాలో అవుతున్నామా? ఎవరైనా మెంబర్ ఏదైనా గొడవ చేస్తే మనం డైవర్ట్ అయిపోయి హౌస్ అంతా హైజాక్ అయిపోవటం ఈనాడు మనం చూస్తున్నాము. We have to follow the order paper. ప్రతిపక్ష నాయకులు ఎప్పుడు లేచినా హౌస్ హైజాక్ అయిపోతుంది. What is this? We are all Members. We have all equal rights.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నరసన్నపేట): వారు చెప్పలేరండీ, ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: వారు చెప్పలేరని మీరెట్లా చెబుతారండీ? మంత్రిగారు కూడా చెప్పలేరంటే ఎట్లా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: గౌరవ ప్రతిపక్ష సభ్యులు దివాకరరెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. గత అసెంబ్లీలో ఎస్యూరెన్స్ ఇచ్చిన మాట వాస్తవమే. ప్రభుత్వం ఎలక్షన్స్ పెట్టాలనే ఆలోచనలోనే ఉన్నది, త్వరలో పెడతాము, తప్పకుండా పెడతాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఎప్పటిలోగా పెడతారు? What is the date?

శ్రీ చిక్కాల రామచంద్రరావు: త్వరలోనే తప్పకుండా ఎలక్షన్స్ పెడతాము. ప్రభుత్వం ఎలక్షన్స్ జరపటానికి సిద్ధంగా ఉన్నది, అందులో అనుమానం లేదు.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ట్రిబ్యునల్ ఏర్పాటు గురించి

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, కృష్ణా నదీ జలాలలకు సంబంధించినది ఒక ప్రముఖమైన అంశం. ఈ అంశాన్ని అనేక రకాలుగా పరిశీలించి, తర్కించి ఒక నిర్ణయాన్ని తీసుకోవలసిన అవసరం ఉన్నది. కేంద్రప్రభుత్వం 1956లో అంతర్జాతీయ నదీజలాల పరిష్కార చట్టం తీసుకువచ్చిన తరువాత మహారాష్ట్ర , కర్ణాటక, మన ఆంధ్రదేశానికి సంబంధించి వస్తున్న నీటి వివాదాలకు సంబంధించి నీటి పంపిణీ విషయంలో జస్టిస్ ఆర్.ఎమ్. బచావత్ ఛైర్మన్‌గా, షంషూర్ బహదూర్, డి.ఎమ్. బండారీగార్లను సభ్యులుగా వేసిన తరువాత ఏప్రెల్ 10, 1969వ తేదీన ఈ ట్రిబ్యునల్ ఏర్పడి 1976లో స్పష్టమైన తీర్పు ఇచ్చి ఈ తీర్పు మే, 2000 సంవత్సరం వరకు ఉంటుందని, దాని తరువాత రెవ్యూచేసుకునే వీలుంటుందని తేటతెల్లంగా తీర్పు ఇవ్వటం జరిగింది. ఈ తీర్పుకు ముందు దేశంలో ఉన్న పరిస్థితులు, ఈనాడు దేశంలో ఉన్న పరిస్థితులు మరియు ఈ తీర్పుకు ముందు ఏ రాష్ట్రం ఎంతెంత నీరు వినియోగించుకుంటుంది, ఈ తీర్పు తరువాత ఏరకంగా వినియోగించుకుంటున్నారనే విషయాలను మనం పరిశీలించుకోవలసిన అవసరం ఉన్నది. కృష్ణానదిపై అప్పుడు ఉన్నటువంటి ప్రాజెక్ట్‌లేకాకుండా మిగిలిన నీటిని వాడుకోవటం కోసం ఏర్పాటుచేసిన అనేక సోర్సెస్ కూడా ఉన్నాయి. ఈ ట్రిబ్యునల్ ఏర్పడకముందు ఉన్నటువంటి నీటి వాడకాన్ని, ట్రిబ్యునల్ ఏర్పడిన తరువాత నీటివాడకాన్ని పరిశీలిస్తే మహారాష్ట్ర ట్రిబ్యునల్ ఏర్పడకముందు 439.65 టి.ఎం.సి.ల నీరు వాడుకునేవారు, ట్రిబ్యునల్ ఏర్పడిన తరువాత ఆ రాష్ట్రానికి ఎలొకేట్ చేసిన వాటర్ 585 టి.ఎం.సి.లు. అదేవిధంగా కర్ణాటక ట్రిబ్యునల్ ఏర్పడకముందు 504.55 టి.ఎం.సి.ల నీరు వాడుకునేవారు, ట్రిబ్యునల్ ఏర్పడిన తరువాత ఆ రాష్ట్రానికి ఎలొకేట్ చేసిన వాటర్ 734 టి.ఎం.సి.లు. మనకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పడకముందు 749.16 టి.ఎం.సి.ల నీరు వాడుకునేవారము, ట్రిబ్యునల్ ఏర్పడిన తరువాత మన రాష్ట్రానికి ఎలొకేట్ చేసిన వాటర్ 811 టి.ఎం.సి.లు. బచావత్ అవార్డ్‌కు ముందు టోటల్‌గా 1699 టి.ఎం.సి.ల నీటిని వాడుకునేవారు బచావత్ అవార్డ్ తరువాత 2130 టి.ఎం.సి.లకు వాడకం పెరిగింది. ఇప్పుడు పరిస్థితి ఆలోచిస్తే బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ అయిపోయినది. అందుకు అనుగుణంగా ఇప్పుడు ఉన్న పరిస్థితులను పరిశీలించాలి.
మ.12.20

ప్రత్యేకించి ఇప్పుడున్న పరిస్థితుల్లో కృష్ణా జలాంల వినియోగానికి సంబంధించి కొన్ని ప్రాథమిక అంశాలనుమనం పరిగణనలోకి తీసుకొని ఆ నీటిని పంపిణీ చేయవలసిన అవసరముంది. ఈ అవార్డు జారీకాకముందు నికర జలాలను వాడుకొనే కొన్ని ప్రాజెక్టులున్నాయి. అదనపు జలాలు వాడుకునే కొన్ని ప్రాజెక్టులున్నాయి. అదనపు జలాలు వాడుకునే ప్రాజక్టులు, అదేవిధంగా నికర జలాలు వాడుకునే ప్రాజెక్టులు ఆనాడు పూర్తి కానివి ఈనాడు కొన్ని పూర్తయినవి వున్నాయి. కాబట్టి నీటి విషయంలో కూడా మనం ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో మనం ఏవిధమైన భేషజాలకు పోవలసిన అవసరం లేదు. మన దగ్గర క్లియర్‌కట్‌గా ఒక లెక్క వుంది. మన రాష్ట్రంలోని కెనాల్స్ దారా జరుగుతున్న నీటిపారుదల విషయానికి వస్తే కృష్ణా జిల్లాలో 49.26 శాతం, గుంటూరు జిల్లాలో 47.87 శాతం, తూర్పు గోదావరి జిల్లాలో 41.3 శాతం, పశ్చిమ గోదావరి జిల్లాలో 43.64 శాతం, నెల్లూరు జిల్లాలో 22.66 శాతం, శ్రీకాకుళం 28శాతం, ఖమ్మం 14శాతం, నిజామాబాదు 14శాతం, విశాఖపట్నం 13 శాతం, నల్గొండ 12 శాతం, విజయనగరం 11 శాతం, ప్రకాశం 11 శాతం, కర్నూలు 8శాతం, మహబూబ్‌నగర్ జిల్లా 1.95శాతం మాత్రమే, మెదక్ 0.64 శాతం, వరంగల్ 0.37శాతం చొప్పున నీటిపారుదల వున్నది. ఆయా జిల్లాలలోని క్షామ పరిస్థితులను, కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మనం నికర జలాలు ఇంకా 810 టిఎంసిలు వాడు కునే వీలుంది. కాని మంత్రిగారు ఇచ్చిన నోటులో బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కర్ణాటకలో 517 టిఎంసిల నికర జలాలున్నాయని తెలియజేయడం జరిగింది. మన రాష్ట్రంలో నికర జలాలను వాడుకునే కొన్ని ప్రాజెక్టులున్నాయి, అదే విధంగా మిగులు జలాలను వాడుకునే కొన్ని

ప్రాజెక్టులున్నాయి . ఈ రెండింటికి సంబంధించి కొన్ని అసంపూర్తి ప్రాజెక్టులున్నాయి. ఈ అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి గాను మనం అదనపు జలాలను కూడా వినియోగించుకోవలసిన అవసరం వున్నది. వాటిని వినియోగించుకోవడంలో నికర జలాలను, మిగులు జలాలను గాని సరైన నిష్పత్తిలో వినియోగించుకోవలసిన అవసరం వుంది. దీని కోసం మంత్రిగారు అందరినీ ఒప్పించవలసిన అవసరం వుంది. 517 టిఎంసిలపైన మొత్తం మూడు రాష్ట్రాలకు పంపిణీ జరగవలసి వుందని చెబుతున్నారు.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, 517 టిఎంసిల మిగులు జలాలున్నాయని రాష్ట్ర ప్రభుత్వపరంగా ఎక్కడా యాక్సెప్ట్ చేయలేదు. నికర జలాలకు మిగులు జలాలకు తేడా వుంది. గౌరవ సభ్యులుఆ విషయాన్ని గమనించవలసి వుంది. 517 టిఎంసిలుమిగులు జలాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా నిర్ధారించలేదు. అది కర్ణాటక ప్రభుత్వం వారు ఇచ్చిన ప్రకటన తప్ప మనమెక్కడా కమిట్ కాలేదు. గౌరవ సభ్యులు దయచేసి దీనిని దృష్టిలో పెట్టుకోవలెను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మనకు అదనంగా నికర జలాలు రాబోతున్నాయని there is a signal. ఇప్పుడు ఈ నికర జలాల ద్వారా కాలువల ద్వారా అతి తక్కువ నీటి పారుదల వున్న ప్రాంతాలలో ఈ నీటిని వినియోగించుకోవడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. నికర జలాలలో మన రాష్ట్రం వాడుకుంటున్న పరిస్థితి చూస్తే చిన్న తరహా ప్రాజెక్టులకు సంబంధించి 111 టిఎంసిలను వాడుకుంటున్నాం . శ్రీశైలం పైభాగంలో 183 టిఎంసి, తుంగభద్ర 132 టిఎంసిలు, జూరాల 17 టిఎంసి, శ్రీశైలం లో ఆవిరి నష్టాలక్రింద 33 టిఎంసి ల క్రింద పోయినా నాగార్జునసాగర్ 281 టిఎంసిలు, కృష్ణా డెల్టా 181 టిఎంసిలు, మధ్య తరహా ప్రాజెక్టులకు 38 టిఎంసిలు ఈ విధంగా మొత్తం 800 టిఎంసిలుంది. శ్రీశైలం కుడి గట్టు కాలువ ద్వారా 19 టిఎంసిల అదనపు జలాలను వాడుకుంటున్నాం . శ్రీశైలంఎడమ గట్టు కాలువకు 30 టిఎంసిలు, తెలుగుగంగకు29 టిఎంసిలు, మద్రాసుకు 5 టిఎంసిలు, అనంతపురం తుంగభద్ర ప్రాజెక్టుకు 10 టిఎంసిలు, హైదరాబాదుకు 16.5 టిఎంసిలు ఈవిధంగా మొత్తం 109.5టిఎంసిలు అదనపు జలాలను వాడుకుంటున్నాం . దీనికి సంబంధించి నేను చెప్పేదేమంటే అప్పుడు అవి నికర జలాలు . అప్పుడు ఇవి లేవు. కాబట్టి నికర జలాలు ఎంత నిష్పత్తిలో వాడుకుంటున్నామో అంతే నిష్పత్తిలో మిగులు జలాలను కూడా వాడుకోవడం వల్ల సమన్యాయం జరుగుతుందనేదే నా పాయింట్. దాన్ని వేరే రకంగా ఆలోచించవలసిన అవసరం లేదు. ఇంకొక వైపుప్రధానంగా ఈరోజున్న అదనపుజలాల వినియోగానికి సంబంధించి పెండింగు ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయవలసిన అవసరంవుంది. ఆ రకంగా జూరాల, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, అదే విధంగా మహబూబ్‌నగర్‌కు సంబంధించి అతి తక్కువ కెనాల్ నీటి పారుదల వుంది కాబట్టి ఆ జిల్లాలోని భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసినట్లయితే ఈ అదనపు జలాలను కూడా వినియోగించుకోవడంవల్ల అన్ని ప్రాంతాల మధ్య ఏరకమైన తారతమ్యాలుగాని, అసమానతలు గాని వుండే పరిస్థితి లేదు. కృష్ణా నది దగ్గర ఎంటర్ అయిన చోట కృష్ణాడెల్టా దగ్గర వున్న పెండింగు ప్రాజెక్టులను కూడా పూర్తి చేయవలసిన అవసరముంది. అంటే పులిచింతలప్రాజెక్టును కూడా పూర్తి చేస్తే 45 టిఎంసిలనీటిని వాడుకోవడానికి అవకాశం వుంటుంది. కృష్ణా డెల్టాకు నీరందిస్తే, 20 టిఎంసిల నీటిని వాడుకోవడానికి, గోదావరికి సంబంధించిన నీరును డైవర్ట్ చేసుకోవడానికి 45 టిఎంసిలు, ఈవిధంగా మొత్తం 110 టిఎంసిల నీరు కృష్ణా డెల్టా కోసం ఉపయోగించుకుంటే ప్రయోజనం కలుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి 510 లెవెల్ మెయిన్‌టెయిన్ చేస్తేనే కుడి, ఎడమ కాలువలకు నీరు వాడుకోవడానికి వీలుంటుంది. అంతకంటె తక్కువ అయితే విద్యుత్పుత్తికి ఆటంకం ఏర్పడుతుంది. కాబట్టి అక్కడ 500 కంటె తక్కువ వుండకుండా చూడవలసిన అవసరం వుంది.

మ 12.30

అది తీసిన తర్వాత జరుగుతున్నదేమంటే, అది తీయడం వల్ల బాగా నష్టం ఏర్పడుతోంది. ఎందుకంటే ఆనీటిని ఏదో ఒక విధంగా డెల్టాకు పంపిస్తున్నారని, డెల్టా క్రింద సాగు అవుతోందని, నాగార్జునసాగర్ పైన వున్న ప్రాంతాలకు నీరు పారడం

లేదనే పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి ఈ అంశాన్ని ప్రత్యేకంగా చూడవలసిన అవసరం వుంది. నిన్న నేను చాలా స్పష్టంగా చెప్పాను. హైదరాబాదుకు 490 లెవెల్ నుంచి, మనం అనుకున్న సుంకిశాల డెడ్ లెవెల్ నుంచి కూడా నీరు ఇవ్వడానికి వీలుంది. డెల్టాకు ఇవ్వడానికి ముందు కూడా వీలుంది. 500 లెవెల్ క్రింద డెల్టాకు నీరు వదలే పరిస్థితి ఏదైతే వుందో, దాని కంటె తక్కువ 490 లెవెల్ నుంచి నీరు తీసుకోవడానికి వీలవుతుంది. హైదరాబాదుకు గ్యారంటీగా 360 రోజులూ నీరు రావడానికి అవకాశం వుంది. నీటి పంపిణీకి విషయంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు సంబంధించి సమయం ముగిసినప్పటికీ, మనకు 500 టిఎంసిలు వస్తాయా? ఎంత వస్తాయంటే ఎంతో కొంత వస్తుంది. అంతకు ముందు 1600 టిఎంసిలను వాడుకున్నాం . ట్రిబ్యునల్ అవార్డు లో ఎలోకేషన్ అయిన తర్వాత రెండు వేల టిఎంసిల వరకు వెళ్లాం . ఎక్కడెక్కడ ఏ రకంగా ఎలోకేట్ చేసుకోవాలో చేసుకుంటున్నాం . అయితే సైమల్‌టేనియస్‌గా ఒక ట్రిబ్యునల్‌ను వేయండి. ఆ ట్రిబ్యునల్ ద్వారా మాకు రావలసిన నీటిని ఇవ్వండని అడుగుదాం . ఆవిధంగా అడగడంలో నష్టమేమీ లేదు. ఈ విషయంలో ప్రభుత్వం పట్టుదలకు పోవలసిన అవసరం లేదని నాకున్నటువంటి అభిప్రాయం . ఇప్పుడున్న పరిస్థితులు, వివిధ ప్రాజెక్టుల క్రింద వున్న కరువు పరిస్థితికి సంబంధించి వున్న అంశాలను పరిశీలించి ఇంతకుముందు మనవి చేసినటువంటి వాటిని పరిగణలోకి తీసుకుంటే పూర్తిగా ఉపయోగం వుంటుంది. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. ఈ కృష్ణా నది జలాల పంపిణీ విషయాన్ని అఖిలపక్షాలతో చర్చిస్తున్నారు. ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించండి. అదే విధంగా టైమ్‌బౌండ్ ప్రోగ్రాం పెట్టండి. ఆవిధంగా టైమ్‌బౌండ్ పెడితే ప్రయోజనం కలగడానికి వీలవుతుంది. టైమ్‌బౌండ్ లేకపోతే అది ఎప్పుడు జరుగుతుంది? మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఏవిధమైన ఇబ్బందులు జరుగుతున్నాయో ఇంతకు ముందే చెప్పాను. ఎక్కడి నుంచైనా డైవర్ట్ చేయండి, ఏ త్యాగాలకైనా సిద్ధంగా వుండండని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చెప్పండి. టైమ్‌బౌండ్ పెట్టి, డబ్బును ఎలోకేట్ చేసి పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. గతంలో రాష్ట్రంలో వున్నటువంటి వాటర్ ఎలోకేషన్ చూస్తే కొంత ఇబ్బందికరమైన పరిస్థితి వున్న మాట వాస్తవం . ఎవ్వరూ ఏ రకంగానో ఆలోచించి ఇది తప్పు వుందని అనుకోవడానికి వీలు లేదు. అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక చిన్న కథ చెబుతాను. ఒక మంచి తెలివైన వాడు, మామూలు తెలివైనవాడు ఇద్దరు కలిసినపుడు, మంచి తెలివైనవాడు ఏమన్నాడంటే నేను తౌడు తీసుకొస్తాను, నీవు నూకలు తీసుకురా అని చెప్పాడు. ఆ రెండింటినీ కలిపి ఊదితే తినడానికి ఏమి మిగులుతుంది? నూకలే మిగులుతాయి. అందుకనే రాష్ట్రంలో నికర జలాలు గాని, మిగులు జలాలు గాని నీటి పంపిణీ విషయంలో ఒక కన్‌క్లూజన్‌కు వచ్చి ట్రిబ్యునల్ విషయం గురించి ఆలోచించవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని ఒక విషయం స్పష్టంగా అడగదలుచుకున్నాను. కావేరీ నదీ జలాల విషయంలో కర్ణాటక చేసినటువంటి కొన్ని తప్పిదాల వల్ల మాకు రావలసిన వాటా మాకు రావడం లేదు, మా వాట మాకివ్వండని తమిళనాడు రాష్ట్రం అంతా ఏకమై పోరాడి తమ వాటాను దక్కించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత సుప్రీం కోర్టుకు, ప్రధాన మంత్రికి ఆ విషయం గురించి పదేపదే చెప్పింది. కాని మన ముఖ్యమంత్రిగారు ఆ పద్ధతిలో ఆందోళన చేయలేదు. ఎల్‌డిఎఫ్ లో గాని ఎన్‌డిఏ లోగాని వారిదే ప్రధాన పాత్ర. ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రిగారు ఆందోళన చేపట్టైనా, వారిని ఆలోచింప చేసే విధంగానైనా, కన్‌విన్స్ చేసైనా ఆలమట్టి నుంచి మనకు వాటర్‌ను తీసుకరావడానికి ప్రయత్నం చేయాలి. కృష్ణా నది జలాల విషయంలో మాకు అన్యాయం జరిగింది, తక్కువ నీటిని ఇస్తున్నారు, ఆపత్కాలంలో ఇబ్బందులు వస్తున్నాయి, మాకు నీళ్లు ఇవ్వండని మన ముఖ్యమంత్రిగారు ఆందోళనకు దిగలేదనే మాట వాస్తవం . వాళ్ల హక్కులు వాళ్లకు వుంటాయి, అది మనకు హక్కు గల వాటర్ కాకపోవచ్చు కాని ఇక్కడ మనం చచ్చి పోతున్నాం కాబట్టి ఆందోళన చేపట్ట వలసిన అవసరం వుంది. We are all citizens of India. ప్రకృతి సిద్ధంగా, సహజ సిద్ధంగా వచ్చిన సంపద ఇదంతా. దీన్ని అడగడానికి వెనక్కి పోవలసిన అవసరం లేదు, ఆవిధంగా అడగకపోవడం, ఆందోళన చేయకపోవడం చాలా బాధాకరమని పేపర్లలో వచ్చింది. ముఖ్యమంత్రి గారిని ఇప్పటికీ కోరేదేమంటే ఈ విషయంలో ఏ రకమైన రాజకీయాలకు పోవలసిన అవసరం లేదు. కృష్ణా జలాలకు సంబంధించి నికరమైన, నిర్దిష్టమైన ఆలోచనలతో, ఏ రకమైన ఇబ్బందులకు పోకుండా, ఏ ప్రాంతానికి కూడా అన్యాయం జరగకుండా ముందుకు పోవాలి. ఈరోజు 49శాతం కెనాల్ వాటర్‌తో ఒక జిల్లా, 40 శాతం తో మరొక జిల్లా, కేవలం 0.36 శాతం తో ఇంకొక జిల్లా వుంది. ఇవన్నీ కూడా ఆంధ్ర ప్రదేశ్‌లోని జిల్లాలే కదా. వీటన్నింటిని సమ తూకంలో చూడవలసిన అవసరం

వుందని, వెనకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు నదీ జలాల గురించి అనేక విషయాలు ప్రభుత్వానికి తెలియజేశాం . అధ్యక్షా, నిన్న పార్లమెంటులో చర్చ సందర్భంగా వాళ్లు చెప్పేదేమంటే, ఖచ్చితంగా ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య ఈ నదీ జలాలను లింకప్ చేయడం ద్వారా కరువు, విపత్కర పరిస్థితులనుంచి ప్రజలను ఆదుకోవడానికి వీలుంటుందని చెప్పారు. ఒకవైపు వాళ్లు కూడా ఆవిధంగా అంటున్నారు కాబట్టి ఈ కృష్ణా జలాలకు సంబంధించి నేను ఇప్పుడు తమరి ద్వారా ప్రభుత్వం ముందు పెట్టిన ప్రతిపాదనలపై ఆలోచించి ఖచ్చితంగా వాటిని పరిగణలోకి తీసుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో గోదావరిలో మాత్రమే సర్‌ప్లస్ వాటర్ వుంది. ఈ వాటర్‌ను కృష్ణాకు డైవర్ట్ చేసుకోవడానికి అవకాశం వుంది. సరైన అవగాహన గల రిపోర్టులు మన ముందున్నాయి, వాటిపై నిర్దిష్టమైన ఆలోచనలు చేయండి. ఎన్.టి.ఆర్ ట్రస్టు భవనంలో ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక స్టేట్‌మెంటు ఇచ్చినట్లు చూశాను. ఇప్పటికైనా మనం పెండింగు ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసుకోవాలి, దానికి ఎంతో ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం వుందని చెప్పారు. కాబట్టి మీరు ఇచ్చిన స్టేటుమెంటు మీద బేస్ అయి, దానికోసం ప్రయత్నం చేసి, గోదావరి జలాలను డైవర్ట్ చేసుకుని కృష్ణా జలాల పంపిణీ చేస్తే ప్రయోజనం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో రోజు ఇబ్బందులు పడుతున్న మాలాంటి వాళ్లకు కొద్దోగొప్పో ప్రయోజనం చేకూరుతుంది. అధ్యక్షా, నేను నిన్న ఒక విషయాన్ని చెప్పాను, ముఖ్యమంత్రిగారు అప్పుడు సభలో లేరు. 490 లెవెల్ నుంచే హైదరాబాదుకు 360 రోజులూ వాటర్ వస్తుంది. కేంద్ర ప్రభుత్వం అప్రూవ్ చేసింది, వరల్డ్ బ్యాంకు వాళ్లు నిధులు ఇస్తామన్నారు కాబట్టి మనం అనుకున్నటువంటి అక్కంపల్లి నుంచి కాకుండా ఖచ్చితంగా సుంకేశుల నుంచి తీసుకోవడానికి వీలుంది. అలా అయితేనే న్యాయం జరుగుతుంది , లేకపోతే వెనకబడిన జిల్లాలకు అన్యాయం జరిగే అవకాశం వుంది, హైదరాబాదుకు 360 రోజులు నీరు రాని ప్రమాదం వుందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, కృష్ణా వాటర్‌కు సంబంధించి 304 ను పెట్టుకున్నాం, constitution of Tribunal గురించి, ఆ కాంప్లెయింట్ కు సంబంధించిన నోటును కూడా సర్క్యులేట్ చేశాం . ఆ కాంప్లెయింట్ మీద ఏదైనా సలహాలు నోముల నరసింహయ్యగారు ఇస్తారేమోనని వెయిట్ చేశాం కాని వారు జనరల్‌గా మాట్లాడారు. ఏదైతే టెక్స్ట్ వుందో దాని మీద మాట్లాడలేదు. గౌరవ సభ్యులు ఆ టెక్స్ట్ గురించి చెబితే బాగుంటుందని నా అభిప్రాయం .

మ. 12.40

శ్రీ కె. చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి బచావత్ ట్రిబ్యునల్ గడువు ముగిసిపోయినగ తరువాత కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా ఫిర్యాదు చేయడం, ట్రిబ్యునల్‌ను వేయమని కోరవలసిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఎందుకంటే చట్ట ప్రకారం నదీ జలాలను వాడుకొనే ఏ ఒక్క రాష్ట్రం కంప్లెయింట్ ఇచ్చినా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక సంవత్సరం లోపల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి కాబట్టి, కృష్ణా జలాలను వాడుతున్న రాష్ట్రాలలో మనం కూడా ఉన్నాం కాబట్టి డిఫినెట్‌గా మనం కూడా పోవలసిన అవసరం వచ్చింది. ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ పోయి తీరాలి. ఇది కృష్ణా జలాలకు సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య కాబట్టి , శాసన సభ జరుగుతున్నది కాబట్టి అసలు ఈ విషయంలో ఏం జరుగుతున్నది, ప్రభుత్వం ఏమి చే యబోతున్నది మొదలైన వివరాలతో ప్రభుత్వమే సుమోటోగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి శాసన సభలో చెపుతారని ఆశించాం . కాని వారు ముందుకు రాలేదు, దాని ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలి. అన్ని పార్టీలవాళ్లం స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేస్తే చివరకు ఈ అంశం ఈ వేళ వచ్చింది. శాసన సభ ప్రారంభమైన దగ్గరనుంచి ఈరోజువరకు స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేస్తే వారు దయదలిస్తే ఈరోజు వచ్చింది తప్ప ప్రభుత్వం మాత్రం ముందుకు రాలేదు. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. ఈనాడు రూల్ 304 క్రింద ఈ అంశం వచ్చింది. ప్రభుత్వం తానంత తాను స్టేట్‌మెంట్‌తో ముందుకు రాలేదు కదా. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే భేషజం ఎందుకు? ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం పెడితే మేము అడగలేమా అధ్యక్షా? మేము ప్రభుత్వాన్ని ఒక డిమాండ్ చేసాం, అదేమిటంటే

రాష్ట్రానికి ఆల్‌రెడీ ఎలాట్ అయిన నికర జలాలు 811 టిఎంసిలు అయితే దానిని విత్ ఇన్ ది స్టేట్ రీఎలొకేట్ చేసుకొనడానికి పోయిన బచావత్ ట్రిబ్యునల్ వెసులుబాటు కల్పించింది. ఆరకంగా మనం చేసుకోవడంతోపాటు రీజనరేషన్‌లో వచ్చిందని ఎస్.ఆర్.బి.సి.కి తీసుకొన్నాం, భీమా ప్రాజెక్టుకు తీసుకొన్నాం, అనేక సందర్భాలలో ఈ రకంగా చేసుకొన్నాం . అయితే ఇప్పుడు మేమేదో రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడుతున్నామనే మాటలు కూడా కొంతవరకు చెప్పడానికి బయట ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానిని మేము ఖండిస్తున్నాం. రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మేము మాట్లాడే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వాటా విషయంలో ప్రభుత్వం చేసిన 9ప్రతిపాదనలు ఏవైతే ఉన్నాయో డెఫినెట్‌గా ఈ విషయాలలో మనందరం యూనానిమస్‌గా పని చేయవలసిన అవసరం వుంది. మన వాటాను మనం సాధించుకోవలసిన అవసరం ఉంది. ఖచ్చితంగా మన హక్కును మనం సాధించుకోవలసిన అవసరం ఉంది. అయితే ఆంధ్ర ప్రదేశ్‌కు నీరు వచ్చిన తరువాత ఇక్కడ పంపిణీ ఏవిధంగా వుండాలనేది రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞతకు సంబంధించిన అంశం కాబట్టి , గతంలో మనకు అనుభవాలు ఉన్నాయి కాబట్టి ప్రాజెక్ట్‌వారీగా ఇప్పుడే పునఃపంపిణీ చేసుకొని, పునః పంపిణీ చేసుకొన్న ఆ ప్రతిపాదనలతో కొత్త ట్రిబ్యునల్ ముందుకు పోవాలి. ఏవైతే వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో అక్కడి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ రకంగా ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ఇక్కడ శాసన సభలోగాని, బయటగాని చెప్పారు. వారు చెప్పిన మాటకు కట్టుబడి వుండి , వారు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వారి చిత్తశుద్ధిని నిరూపించుకొని వెనుకబడిన ప్రాంతాలకోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోందని నిరూపణ చేసుకోవాలంటే ఖచ్చితంగా ఇప్పుడే పునఃపంపిణీ చేసి , పునఃపంపిణీ చేసిన ఆ ప్రతిపాదనలతో ట్రిబ్యునల్ ముందుకు వెళ్లి వాటికి చట్టబద్ధత కూడా తీసుకురావాలి, ట్రిబ్యునల్ చేత ఆమోదం పొందాలి. అధ్యక్షా, ఇది ఎందుకు చెపుతున్నానంటే ఒక ప్రాజెక్టుకు ఫండింగ్ రావాలంటే , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వాలన్నా, నాబార్డ్ ఇవ్వాలన్నా, వరల్డ్ బ్యాంక్ ఇవ్వాలన్నా ప్రాజెక్టుకు prime need is allocation of waters. వాటర్ ఎలోకేషన్ లేకుంటే ఏ ప్రాజెక్టుకు కూడా ఫండింగ్ రాదు. ఈవేళ మనం చాలా అవస్థలు పడుతున్నాం, మన జలాల మీద కట్టే ప్రాజెక్టుల కేవలం మన డబ్బులే ఖర్చు పెడుతున్నాం తప్ప బయటనుంచి డబ్బులు తేలేకపోతున్నాం . ఇబ్బంది అవుతున్నది. బయటనుంచి డబ్బు తేవాలంటే మరొక ప్రాజెక్టును టైంఅప్ చేసి, లింకప్ చేసి తీసుకువస్తున్నాం కాని డైరెక్ట్‌గా ఆ ప్రాజెక్టుకు మాత్రం రావు. అందువల్ల వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాలో 47 సంవత్సరాలుగా వాటర్ రాలేదు. ఇంతకుముందు నర్సింహయ్యగారు చెప్పారు, మహబూబ్‌నగర్ కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఉన్న జిల్లా, దాదాపు 280 కిలోమీటర్ల మేరకు కృష్ణా నది ప్రవహించే జిల్లా . కాని ఆ జిల్లా పరిస్థితిని గురించి నేను చెప్పవలసిన పని లేదు. అనేక పర్యాయాలు ఆ జిల్లా శాసన సభ్యులుగాని, మనందరం చర్చించి ఉన్నాం . 1902 లోనే ఆనాటి బ్రిటిష్ గవర్నమెంట్ దీనిని కరవు జిల్లాగా గుర్తించింది. వాస్తవంగా ఈ జిల్లా తీవ్ర దుర్భిక్షానికి గురై ఈనాడు లక్షలాది మంది వలసపోయారు. ఇవన్నీ మనం కాదనలేము. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్, ఏదో చర్చల కోసం మాట్లాడేది కాదు, వాస్తవంగా జరుగుతున్నటువంటిది. ఈ జిల్లా ఈరోజున ముఖ్యమంత్రిగారి దత్తతలో ఉంది. గత 7 సంవత్సరాలనుంచి వారు దత్తత తీసుకొన్నారు. వారు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు ఉన్నాయి. వాటికైనా నీరు కేటాయించమని కోరుతున్నాం తప్ప వేరే ఏమీ కోరడం లేదు. వారు శిలా ఫలకాలు వేసిన వాటికి, వారు వాగ్దానం చేసిన వాటికి మాత్రం నీరు కేటాయించమని అంటున్నాం తప్ప అందుకు భిన్నంగా కాదు. ఈ వెనుకబడిన ప్రాంతానికి, నెర్రెలు పారిన ఈ నేలలకు, ఎండుతున్న ఈ గొంతులకు నీళ్లు ఇవ్వమంటే అది రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నం ఎట్లా అవుతుంది అధ్యక్షా? మహబూబ్‌నగర్ జిల్లా ప్రయోజనం రాష్ట్ర ప్రయోజనం కాదా? మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో లేదా? రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మేము మాట్లాడుతున్నామని ఎలా చెపుతారు? ఇప్పుడు నర్సింహయ్యగారు చెప్పారు, మహబూబ్‌నగర్ జిల్లాలో కెనాల్ పారకం ఎంత వుందంటే రెండు పర్సెంట్ కూడా లేదు. ఈరోజున మేము ఏదైనా మాట్లాడితే ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారు, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారు అని అంటున్నారు. నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, మీరు అనేక పర్యాయాలు ఇదే సభలో చెప్పారు. వెనుకబడిన ప్రాంతాలకు మేము టాప్ ప్రయారిటీ ఇస్తాం, తప్పక డెవలప్ చేస్తామని చెప్పారు. అది కనపడుతున్నది. ఒక ప్రాంతం మీద మాకు ద్వేశం లేదు, ఒక ప్రాంతం రైతులకు నీళ్లు ఇవ్వవద్దని మేము ఆపడం లేదు, ఎట్ ది సేమ్ టైం ఇంకో ప్రాంతాన్ని డిప్రైవ్ చేయకూడదు, ఎట్ ది కాస్ట్ ఆఫ్ వన్ ఏరియా ఇంకో ఏరియాను రూల్ చేయకూడదు – that is what we

are demanding, we are right in our demand. మాకు ప్రాంతీయతత్వం ఉందంటున్నారు, మాట్లాడితే ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నామని మాట్లాడతారు. ఈరోజు తెలుగుదేశం ఎంఎల్ఏలు అమెరికాకు పోయి అమెరికాలోని ప్రవాసాంధ్రులతో పులిచింతల ప్రాజెక్టుకు పెట్టుబడుల కోసం ప్రయత్నం చేస్తే వారిని మంత్రులు, ముఖ్యమంత్రి పొగడటం రోజూ పత్రికలలో చూస్తున్నాం . నేను ఒక మాట అడుగుతున్నాను, అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులకు నిజంగా ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలన్న భావన ఉంటే, వారికి ప్రాంతీయతత్వం లేకపోతే కరవుతో ఎండి మండిపోయే కల్వకుర్తి పథకానికి నిధులు ఇస్తారా లేకుంటే ఆల్‌రెడీ 14 లక్షల ఎకరాలకు నీరు పారేటటువంటి కృష్ణా డెల్టా కోసం ఇస్తారా? ఎవరిది అధ్యక్షా ప్రాంతీయతత్వం? ప్రాంతీయతత్వం, ప్రాంతీయతత్వం అని మమ్ములను రెచ్చగొడుతున్నారు. మా ప్రాంతానికి జరిగే అన్యాయాన్ని గురించి మాట్లాడితే ప్రాంతీయతత్వం, మేము నీళ్ల అడిగితే ప్రాంతీయతత్వం, వాటా అడిగితే ప్రాంతీయతత్వం, ఈ రకమైన పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. ఇది చరిత్ర, ఎవరం కాదనలేము. మేము పునఃపంపిణీ చేయమని ఎందుకు కోరుతున్నామంటే కారణం ఉంది. ఈరోజు రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌కు ఆయకట్టు తగ్గిన మాట వాస్తవం, దానిని ఎవరూ కాదనలేరు. నాగార్జునసాగర్‌నుంచి 132 టిఎంసిల నీటిని తెలంగాణాకు ఇస్తామన్నారు. అయితే కేవలం 60 టిఎంసిలు, 70 టిఎంసిలు, మహా అయితే 80 టిఎంసిలు దాటడం లేదు. అదిప కూడా ఎవరూ కాదనలేని సత్యం . డ్రాప్ ఏరియా ఎంత ఉన్నది, ఎంత పారుతున్నది తెలుసుకోవాలంటే నీటి తీరువా వసూళ్లు ఉన్నాయి, అనేక దాఖలాలు ఉన్నాయి. ఇది రాజకీయాల కోసమో లేక ప్లాట్‌ఫాం ఉపన్యాసాల కోసమో చెప్పేది కాదు. అక్కడ 70 టిఎంసిలు దాటడం లేదు. మైనర్ ఇరిగేషన్ క్రింద 90 టిఎంసిలు వాడుతున్నట్టు రికార్డ్స్ ఉన్నాయి, మంత్రిగారు ఇచ్చారు. అయితే 90 టిఎంసిలు వాడుతున్నామా అధ్యక్షా? మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ చూస్తే మొత్తం అన్నీ కలిపి 14, 15 టిఎంసిలు కూడా పారకం లేదు.

మ. 12.50

మొత్తం మైనర్ యిరిగేషన్ సిస్టం కొలాప్స్ అయింది. గవర్నమెంట్ "నీరు – మీరు" ప్రోగ్రామ్ పెడుతోంది. నీరు వుండే పరిస్థితి లేదు. ఇది అందరికి తెలిసిన సత్యం . మేము అడిగేది ఒకటే. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, యివి శిలాఫలకాలకు, కాగితాలకు పరిమితం చేయకండి. ఇవి శాంక్షన్ అయి వున్నాయి. వాటికి మోక్షం లేదు. ఎక్కడా తట్టెడు మన్ను జల్లిన పాపాన పోలేదు. ఇది వాస్తవం . అక్కడ శిలాఫలకాలే వున్నాయి. వాటిచుట్టూ మొక్కలు నాటేవారు నాటుతున్నారు. మొసలి కన్నీరు కార్చేవారు కార్చుతున్నారు. కానీ మహబూబ్‌నగర్ జిల్లా వాసులు కన్నీరు కారుస్తున్నారు. నల్గొండ జిల్లాలో యస్‌యల్‌బిసి ద్వారా వాటర్ యిస్తారా అంటే , దాన్ని తుంగలో తొక్కారు. మేము అడిగినప్పుడల్లా గవర్నమెంట్ " మేము క్లోజ్ చేయలేదు. ఇట్ ఈజ్ అండర్ యాక్టివ్ కన్సిడరేషన్ ఆఫ్ ది గవర్నమెంట్" అంటారు. ఎన్ని రోజులండీ? నాకు అర్థం కావడంలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా టన్నల్స్ లేవా? టన్నల్స్ తీయరాదా? ఎందుకు తెలంగాణాకు నీరు కావాలని అడిగినప్పుడల్లా లిఫ్ట్‌ల చుట్టు తిప్పుతారు? నల్గొండ జిల్లాలోని పుట్టంగడి దగ్గర మీరు లిఫ్టులు పెడతామని అంటారు. అక్కంపల్లి రిజర్వాయర్ నుండి హైదరాబాదు నగరానికి నీరు యిస్తామని అంటారు. అది మరొక సింగూర్ ప్రాజెక్ట్ కాదా? హైదరాబాదుకు, యస్‌యల్‌బిసి కాల్వలకు ఎయంఆర్ ప్రాజెక్ట్ ద్వారా నీరు యివ్వడం వాస్తవంగా సాధ్యమయ్యే పనేనా? పుట్టంగడి కాడ లెవెల్ పెడితే నీటికి దిక్కులేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఎట్లా వస్తుంది వాటర్? యస్‌యల్‌బిసి నుండి బ్రహ్మాండంగా నీరు యిచ్చే అవకాశం వుండగా పుట్టంగడి నుండి రావాలని ఎందుకు పెడతారు? వాటర్ వచ్చే విధానం వుండగా ఎందుకు లిఫ్ట్‌ల చుట్టు తిప్పుతారు? శ్రీశైలం దగ్గర టన్నల్ తవ్వి తెప్పించలేరా? దానికి ప్రత్యామ్నాయం చేశామని, కాల్వలు తవ్వామని, బ్రహ్మాండంగా లిఫ్ట్‌ల ద్వారా నీరు పంపి కృష్ణమ్మను పరుగులు పెట్టిస్తామని అంటున్నారు. వాస్తవంగా సమస్య పరిష్కారం అవుతుందా? మీ మనసుకు తెలియదా? ఎందుకు మభ్యపెడతారు? ప్రజలు కోపానికి వస్తే, జల ఉద్యమం చేస్తే , అగ్గిమీద నీరు చల్లడానికి చూస్తారు. కాంక్రీట్ బేస్డ్‌గా మీరు చేయలేదు. ఎన్ని తీర్పులు చెప్పినా, ఏమి చెప్పినాఒకటి మాత్రం అక్షర సత్యం . మిగులు జలాలు కానివ్వండి, నికర జలాలు కానివ్వండి, నా పరిజ్ఞానం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు కృష్ణా నదీ జలాల వినియోగం 900 టియంసి వరకు వుంది. అందులో తెలంగాణా ప్రాంతంలో వాస్తవ నీటి వినియోగం – కాగితాల మీద , స్టేట్‌మెంట్స్ ప్రకారం కాకుండా – 100 టియంసిలకు మించి

లేదు. ఇది వాస్తవం . ఎక్కడికైనా పోదాము, ఏ జిల్లాకైనా పోదాము. ఏ సర్వే అయినా చేద్దాము. 100 టియంసిలకు మించి అక్కడ నీటి వాడకం లేదు. పేపర్స్ మీద , కాగితాల మీద వున్నాయి. కల్వకుర్తికి 23 టియంసి, నెట్టెంపాడుకు 20 టియంసి, భీమాకు 25 టియంసి, ఈవిధంగా కాగితాల మీద వున్నా, వాస్తవ వినియోగం మటుకు 100 టియంసి మించి లేదు. ఇది తప్పకుండా యింబ్యాలెన్స్, అన్‌డెనియబుల్ యింబ్యాలెన్స్. దీన్ని సరిచేసే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి వుంటే, ఈ ప్రాంతాలను అభివృద్ధిచేయాలనుకుంటే, నిజమైన సమైక్య వన ప్రదర్శించాలనుకుంటే , తెలంగాణాకు న్యాయం చేయాలి. ఏమవుతుందిరాష్ట్ర ప్రయోజనాలకు? రాష్ట్ర ప్రయోజనాలకు ఎందుకు భంగం కలుగుతుంది? నీటిని పునఃపంపిణీ చేయాలి. ట్రిబ్యునల్ వద్దంటారా? ఏమి ప్రమాదం ముంచుకొస్తుంది? రాష్ట్ర ప్రయోజనాల ముసుగులో మరలా తెలంగాణా గొంతు పిసికే ప్రయత్నం, తెలంగాణా ప్రాజెక్టులను ఎండబెట్టే ప్రయత్నం తప్ప , ఏమి ప్రమాదం వుంది? పునఃపరిశీలన చేయండి. కేంద్రప్రభుత్వం ట్రిబ్యునల్ వద్దంటుందా మీరు ట్రిబ్యునల్ కావాలని అడిగితే? This is well within our jurisdiction. This is well within our hands. There is nothing wrong in it. అందువల్ల పునఃపంపిణీ చేసిన తరువాత, ప్రజలను విశ్వాసంలోకి తీసుకున్న తరువాత చేయండి. గత చేదు అనుభవాల దృష్ట్యా , ఈరోజు వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా మేము డిమాండ్ చేస్తున్నాము. మాకు దురుద్దేశం లేదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలోకి పోను. నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. కర్నాటకలో వున్న ప్రాజెక్ట్ ఆల్‌మట్టి . అదేమీ కొత్త ప్రాజెక్టు కాదు. హైదరాబాద్ స్టేట్‌లో వున్న అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ అది. అదే ప్రాజెక్ట్ నుండి 100 టియంసి నీటిని గ్రావిటీ కాల్వల ద్వారా తెలంగాణా స్వతంత్ర రాష్ట్రంగా వున్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రికార్డులు వున్నాయి. అదే ప్రాజెక్ట్ నుండి నీరు తీసుకురావచ్చు. మనకు అవకాశం వుంది. మహబూబ్‌నగర్ బార్డర్‌లో 34 కిలోమీటర్ల వరకు కాల్వలు వస్తాయి. మనకు యిబ్బంది లేదు. నిజంగా ఈ విధంగా యివ్వాలనుకుంటే లిఫ్టులు ఎందుకు? ఆల్‌మట్టి ఎత్తు 519 మీటర్స్. మహబూబ్‌నగర్ జిల్లాలో షాద్‌నగర్ పరిసర ప్రాంతాలను మినహాయిస్తే మిగతా ప్రాంతాలు 350, 400 మీటర్స్ హైట్‌లో వుంటాయి. మేమేమీ డైరెక్ట్‌గా మాట్లాడడం లేదు. మా ఇంజనీర్స్‌తో, నిపుణులతో చర్చించి, మ్యాప్స్ చూసి, కాంటూర్స్ చూసి మాట్లాడుతున్నాము. కృష్ణానది మన దగ్గరకు ప్రవహించి వస్తోంది. అదే పద్ధతిలో తేవాలనుకుంటే మహబూబ్‌నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా నీరు తేవడానికి అవకాశం వుంది. అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులు వున్నాయి. నైలు నదిని 11 దేశాలవారు పంచుకుంటున్నారు. సట్లెజ్ నదీ జలాలను మనం, పాకిస్థాన్ షేర్ చేసుకుంటున్నాము. ఫరక్కా బ్యారేజ్ మనకు, బంగ్లాదేశ్‌కు పొత్తులో వుంది. ఆంధ్ర , కర్నాటక పొత్తులో తుంగభద్ర డ్యామ్ లేదా? మనకు నీరు దొరకడం లేదా? నీరు యివ్వడంలేదని చెబుతున్నారు. యిచ్చే గ్యారంటీ లేదని చెప్పారు. మేము స్పష్టంగా చెప్పాము. ఆల్‌మట్టి ప్రాజెక్టులో ఎంత వాటా చెల్లించాలో చెల్లించి, కృష్ణా రివర్ వ్యాలీ అథారిటీని ఏర్పాటు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌కు ఏమి ఎక్స్‌పీరియన్స్ వుంది? వారు నీరు యింపౌండ్ చేశారు. ఈ గండాలు తప్పించుకోవాలనుకుంటే కృష్ణా రివర్ వ్యాలీ అథారిటీకోసం ప్రయత్నం చేయాలి. దానికి స్టాట్యుటరీ పవర్స్ కావాలని కోరాలి. ఏప్రాజెక్టులో అయినా స్కేర్‌సిటీ వున్నప్పుడు కాకాపోయినా, సర్‌ప్లస్ వున్నప్పుడు రిలీజెస్ ఎట్లా అనే పద్ధతుల్లో డెవలప్ చేసి, ప్రజలను , పంటలను కాపాడే ప్రయత్నం చేయాలి. రాష్ట్ర ప్రయోజనాల ముసుగు ఎందుకు? భీమా ఎందుకు? కల్వకుర్తి ఎందుకు? నెట్టెంపాడు ఎందుకు? మీరు పునఃపరిశీలన చేయండి. కర్నాటక గవర్నమెంట్‌కు ప్రతిపాదన పెట్టండి. వారు సిద్ధంగా వున్నారు. వాళ్లకు 100 టియంసి వాటర్ అదనంగా యింపౌండ్ అవుతుంది. 524 లెవెల్ పర్మిట్ చేస్తే వారు 100 టియంసి వాటర్‌తో పవర్ జనరేట్ చేస్తారు. అది నారాయణ్ పూర్ డ్యాం ద్వారా మహబూబ్‌నగర్ కు యివ్వడానికి సిద్ధంగా వున్నారా? ఈ ప్రతిపాదనకు సంబంధించి సర్వే చేయించండి. ఎందుకు చేయించరు? వచ్చే అవకాశం వుంటే ఎందుకు తీసుకోరు? నికర జలాల నుండి ఎందుకు తీసుకోలేదు? బచావత్ గారు – జడ్జ్ గారు – చెప్పిన కామెంట్ చెబుతున్నాను. నేను చెప్పింది కాదు. బచావత్ ట్రిబ్యునల్‌లోని పేజ్ నం . 288, పేరాగ్రాఫ్ 2లో '' తెలంగాణా స్వతంత్ర రాష్ట్రంగా వుండి వుంటే మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ఛాన్స్ వుండేదని తమ జడ్జ్‌మెంట్‌లో చెప్పారు. గవర్నమెంట్ యొక్క స్టేట్ రిఆర్గనైజేషన్‌కు సంబంధించిన సెక్షన్ 107, 108 ప్రకారం ఆనాడు కాంటెంప్లేట్ చేసిన, ఎన్విసేజ్ చేసిన ప్రకారం కూడా ఈ ప్రాంతానికి అన్యాయం జరిగినట్లుగా తెలుస్తోంది. తెలంగాణా ప్రాంతానికి

న్యాయం చేయండని అడుగుతున్నాను. ఇతర ప్రాంతాల మీద మాకు ద్వేషం లేదు. ఈ ప్రాంతాన్ని కాపాడండని కోరుతున్నాము. న్యాయంగా మాకు రావలసిన నదీ జలాల వాటా యివ్వండని కోరుతున్నాము. వేరే దురుద్దేశం ఏమీ లేదు.

( బెల్)

అధ్యక్షా , మేము కోరుకునేది ఒక్కటే. కృష్ణా నికర జలాలకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా పునఃపరిశీలన చేసి , తెలంగాణా ప్రాజెక్టులకు నీటి కేటాయింపు చేసి, అట్టి ప్రతిపాదనలతో కొత్త ట్రిబ్యునల్‌కు వెళ్లి , ఆ ప్రతిపాదనలకు చట్టబద్ధమైన ఆమోదం కల్పించండి. అప్పుడే మా ప్రాజెక్టులకు గ్యారంటీగా యింత నీరని కేటాయింపు వస్తుంది. మేము అందుకోసం డిమాండ్ చేస్తున్నాము. ఆల్మట్టి ఎత్తుకు సంబంధించి భేషజానికి పోకుండా , మహబూబ్‌నగర్ జిల్లాకు గ్రావిటీ ద్వారా నీరు యివ్వడానికి ప్రయత్నం చేయండి. ఆల్మట్టి ఎత్తు పెంచడానికి మనం అంగీకరించి, అక్కడి నుండి 100 టియంసి నీరు తీసుకోవడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అందులో యిబ్బంది ఏమీ లేదు. మేము ఆల్మట్టి ఎత్తు పెంచడం ద్వారా నీరు కర్నాటకకు యివ్వండని చెప్పడం లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచడం ద్వారా వచ్చే నీటిని మహబూబ్‌నగర్‌కు యివ్వండని మాత్రమే అంటున్నాను.

( ఇంటరప్షన్స్)

యస్‌యల్‌బిసి సొరంగం పనులు .....

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం): ఏమి మాట్లాడుతున్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచకూడదని చేసిన రిజొల్యూషన్‌పై వారు కూడా సంతకం చేశారు. ఇప్పుడిలా మాట్లాండుతున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు: వెంకట్రావుగారూ, తరువాత టైమ్ తీసుకొని మాట్లాడుతే నాకు అభ్యంతరం లేదు. నేను అన్‌పార్లమెంటరీగా ఏమీ మాట్లాడలేదు. నేను కంక్లూడ్ చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఇంకా మూడు 304లు వున్నాయి. త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, కంక్లూడ్ చేస్తున్నాను.

శ్రీ కాగిత వెంకట్రావు: ఇది చాలాబాధాకరమైన విషయం . అందరూ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి.

SRI K. CHANDRASHEKHARA RAO: It is very clearly mentioned in the Page 282, paragraph 2 of Batchawat's Report "The state of Andhra Pradesh no doubt has been allocated enough water for various historical reasons, but still Telangana which is part of the state of Andhra Pradesh stands in need of irrigation. The area which we are considering for irrigation, forms part of Hyderabad State and had there been no division of state, there were better chances for the people living in Mahaboobnagar district to get more irrigational facilities".
మ. 1.00

శ్రీ కాగిత వెంకట్రావుః అధ్యక్షా, మనమందరం ఆలోచించాలి. అన్ని పార్టీల వారం ఉన్నాము. ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాలను కాపాడడానికి నీటి జలాల విషయంలో అందరం ఐకమత్యంతో ఉండి, ఒకే మాట ఉండవలసిన పరిస్థితి ఉంది. ప్రాంతాల వారీగా, రీజియన్ వారీగా అన్నీ సమాన దృష్టితో చూసి మాట్లాడాలి. వ్యక్తిగతంగా, పార్టీల వారీగా, రాజకీయంగా మాట్లాడితే భవిష్యత్తులో దెబ్బతినే పరిస్థితి ఉంటుంది. ఇప్పటికే ఇబ్బందులున్నాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆలోచించి మాట్లాడాలని తమ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నట్లుగా ఉంది. ఆల్‌మట్టి డ్యామ్ విషయానికి వచ్చినప్పుడు సి.ఎల్.పి డెలిగేషన్ అక్కడకు వెళ్లాము. ''ఎత్తు పెంచుతున్నారని, ఆపడానికి ప్రయత్నించాలి, కేంద్రంలో గల ప్రభుత్వం మీ భాగస్వామ్యంతోనే ఉంది కనుక ఆపాలని'' ముఖ్యమంత్రిగారికి చెబితే ఎగతాళి చేశారు. ఇప్పుడు ఈ రకంగా మాట్లాడుతున్నారు. అప్పుడెక్కకు పోయింది తెలంగాణా, ఆంధ్రా? రాష్ట్రానికి వచ్చే ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతింటాయి, ఇరిగేషన్ పోతుందని ఇక్కడ నుంచి అరిచినా, కాంగ్రెస్ వారు రాజకీయం చేస్తున్నారని అప్పుడు ఎగతాళి చేశారు. ఇప్పుడేం చేస్తారు? అప్పుడు అన్ని సార్లు చెప్పినా మీ దృష్టికి రాలేదా?

( తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః చంద్రశేఖర రెడ్డిగారూ కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కె. చంద్రశేఖర రావుః మరొక సారి చాలా స్పష్టంగా చెబుతున్నాను. వారేదో బాంబు పెట్టినట్లు అదిరిపడనవసరం లేదు. వారికి టైం వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. I am not yielding. వారికీ టైం వస్తుంది కనుక అప్పుడు మాట్లాడమనండి. పెడబొబ్బలు ఎందుకు?

డా. కోడెల శివప్రసాద రావుః అధ్యక్షా, వారికి అవకాశం ఇచ్చారు. అభ్యంతరం లేదు. కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్రానికి రావలసిన నీటికి భిన్నంగా మాట్లాడుతున్నారు. ఆల్‌మట్టి డ్యాంకు ఫౌండేషన్ వేసింది కాంగ్రెస్ హయాంలోనే. దానిని 519 మీటర్ల వరకూ పెంచింది వారి హయాంలోనే. కేవలం తెలుగు దేశం గవర్నమెంట్‌లోనే దాని వల్ల నష్టం జరుగుతుందని గుర్తించడం జరిగింది. ఆల్‌మట్టి పేరు బయటకు వచ్చింది తెలుగుదేశం హయాంలోనే.ఆల్‌మంట్టి పేరు కూడా వారికి తెలియదు. దాని నష్టాలన్నీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయి.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

చంద్రశేఖర రావు గారు కూడా గతంలో ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచడానికి వీలు లేదని అన్నారు. ఇప్పుడు పెంచితే ఫరవాలేదని అంటున్నారు. దీని వల్ల జరిగే నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. లేకపోతే విపరీత పరిణామాలు ఉంటాయి. అది దృష్టిలో పెట్టుకోవాలి. పులిచింతల గురించి మాట్లాడుతున్నారు. అనేక సార్లు చెప్పాము. ఇది కోస్తా జిల్లాలకు సంబంధించింది మాత్రమే కాదు. రాష్ట్రానికి సంబంధించినది. కోస్తాకు ఎంత ప్రయోజనం ఉంటుందో, తెలంగాణాకు, రాయలసీమకు కూడా అంత ప్రయోజనమూ ఉంటుంది. దయచేసి గమనించాలి. పులిచింతల మూడు ప్రాంతాలకూ సంబంధించినది అనేది గమనించాలి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా, పులిచింతల మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు ఎట్లా వస్తుందో చెప్పాలి. వివరించమనండి.

డా. కోడెల శివప్రసాద రావుః దయచేసి నాకు అవకాశం ఇస్తే, ఏ విధంగా మూడు ప్రాంతాలకూ వర్తిస్తుందో వివరంగా తెలియచేస్తాను. అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వారిని కంక్లూడ్ చెయ్యనివ్వండి.

డా. కోడెల శివప్రసాద రావుః పులిచింతల ద్వారా సముద్రంలోకి వృథాగా పోయే నీరు 50 టి.ఎం.సిలు. అక్కడ నీరు నాగార్జున సాగర్‌లో వాడుకోవచ్చు. ఎడమ కాలువకు, కుడి కాలువకూ వాడుకోవచ్చు. శ్రీశైలం నుంచి తెలుగు గంగకు, గాలేరు-నగరికి, హంద్రీ-నీవా, ఎస్.ఆర్.బి.సికి వాడుకోవచ్చు. ఇది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మాత్రమే కానీ ఒక ప్రాంతానికి చెందింది కాదు.

శ్రీ కె. చంద్రశేఖర రావుః వారు జవాబులో చెప్పవచ్చు కదా?

శ్రీ కడియం శ్రీహరిః నేను చర్చ ప్రారంభానికి ముందే చెప్పాను. ఇది చాలా సున్నితమైన అంశము. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశము. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి మాట్లాడాలని నేను అప్పీల్ చేశాను. కర్నాటక ఏ అంశం మీద ట్రిబ్యునల్ కావాలని అడుగుతోందో, దానికి బలం చేకూర్చే విధంగా మనం మాట్లాడకూడదు. ఈ సంవత్సరం క్రిటికల్ వాటర్ ఇయర్‌ను మనం ఫేస్ చేస్తున్నాము. మహారాష్ట్ర లోను, కర్నాటక లోను రిజర్వాయర్స్ ఫుల్‌గా ఉన్నాయి. మన రాష్ట్రానికి వచ్చేసరికే నీరు లేదు. 519.26 మీటర్ల ఎత్తు ఉండి, 129 టి.ఎం.సి ఆల్‌మట్టి కెపాసిటీ ఉంటేనే ఈ పరిస్థితి వచ్చింది. 524.6 మీటర్లకు పెంచి, 225 టి.ఎం.సి నిలువ చేసుకునే పరిస్థితి వస్తే మన ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటనేది ఆలోచించాలి. మన రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా ఆలోచించరాదని కోరుతున్నాను. సభ్యులు ఇచ్చే సలహాలు, మన రాష్ట్ర ప్రభుత్వ వాదనకు బలం చేకూర్చే విధంగా ఉండాలి. మన వ్యతిరేకులకు బలం చేకూర్చే విధంగా ఉండరాదు. అది రాష్ట్ర శ్రేయస్సుకు ప్రయోజనం కాదని తెలియచేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సమయం వృథా చెయ్యవద్దు. చాలా ఎజెండా ఉంది.

శ్రీ కె. చంద్రశేఖర రావుః ఒక్క విషయం అధ్యక్షా. అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. గవర్నమెంట్ చాలా అపోహలో ఉంది. మంత్రి గారు రాష్ట్ర ప్రయోజనాలు అంటూ చాలా పెద్ద డైలాగ్ చెప్పారు. సంతోషం. ఈ రోజు ఆల్‌మట్టి నుండి నీరు వదలడం లేదు. మన ముఖ్యమంత్రిగారు నీరు వదలాలని కర్నాటకను అభ్యర్థిస్తూ లెటర్ వ్రాశారు. ఇది వాస్తవం. ఇక్కడెవరూ చెవిలో పూలు పెట్టుకోరాదు. ప్రస్తుతం టీమ్-బి ఆపరేషన్‌లో లేదు కనుక వదల లేదు. ఇంపౌండ్ చేసి పెట్టుకున్నారు. నీరు వదల లేదు. ఇది వాస్తవం.

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఏదయినా ఉంటే వారిని జవాబులో చెప్పమనండి. మా వాదన నేను చెబుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః వాస్తవాలు చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖర రావుః వాస్తవాలు చెప్పకపోతే మీరు మాట్లాడేటప్పుడు ఖండించండి. ఉలికిపాటు ఎందుకు?
మ.1.10

గొంతు వాల్యూం పెంచి గోల చేస్తే లాభం లేదు. పిన్‌పాయింట్‌గా సబ్జెక్ట్ వుంటే, నేను చెప్పింది తప్పవుతే ఖండించండి. ప్రజలు వింటారు కదా. అరుపులు ఎందుకండీ?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఒక్క ఆల్మట్టి విషయమో, కృష్ణా రివర్ విషయమో లేక కావేరి రివర్ విషయమో కాదు అధ్యక్షా. దేశ వ్యాప్తంగా నదీ జలాల వినియోగం, వాటియొక్క వాడకం విధానం, నీటిని గురించి మేధావి వర్గం పెద్ద ఎత్తున చర్చలు చేస్తున్నారు. Even Government of India is seized of the matter. తప్పకుండా దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరగవలసి వుంది. ఒక ప్రాంతానికో , ఒక రాష్ట్రానికో మేలు చేసి, మరొక ప్రాంతపు, మరొక రాష్ట్రపు ప్రయోజనాలను కాలరాసే పరిస్థితి వుండకూడదని చర్చ జరూగుతోంది. Now let us also rise up to the occasion. What is this?

( ఇంటరప్షన్స్)

ప్రాజెక్టులకు సంబంధించి ఒక మంచి పాజిటివ్ సజెషన్ చెబితే వినే బుద్ధి లేదా? అధ్యక్షా, నదీ జలాల వినియోగానికి సంబంధించి ఒక విషయం చెప్పదలచుకున్నాను. మనది ఆగ్రో బేస్డ్ రాష్ట్రం . వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి ప్రాజెక్టులు కట్టుకున్నాము. ఇంకా చాలా ప్రాజెక్టులు కట్టుకోబోతున్నాము. మనకు ఈ సందర్భంలో పాజెక్టులకు సంబంధించిన సమగ్రమైన అవగాహన వుండాలి. అప్పుడే రైతాంగాన్ని న కాపాడగలం . అందువల్ల కృష్ణా రివర్ వ్యాలీ అథారిటీని అటానమస్ పవర్స్‌తో , స్టాట్యుటరీ పవర్స్‌తో, ఫుల్ అథారిటీతో వేయండి. అప్పుడే మన రాష్ట్రానికి నీరు వస్తుంది. నీటి స్కేర్‌సిటీ వచ్చినప్పుడల్లా , ఈ సంవత్సరం పట్టిన గతే మున్ముందు కూడా పడుతుంది. అధ్యక్షా , మేము స్పష్టంగా చెప్పాము. కంపల్సరి వారు నీరు వదులుతారా, లేదా అనేది కాదు. కోడెల శివప్రసాదరావుగారు నా పేరు చెప్పారు. వారు చెప్పినట్లుగా ఇదే శాసనసభలో యునానిమస్‌గా మనమందరం కలిసి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన మాట వాస్తవం . అందులో నేను కూడా పార్టీ . నేను కాదనడం లేదు. ఆరోజు ఆంధ్రప్రదేశ్ యాజ్ ఎ హోల్ తీసుకొని, ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితి వచ్చినప్పుడు అందరం స్పందించి వ్యతిరేకించాము. ముఖ్యమంత్రిగారు కూడా ఫైట్ చేశారు. కోర్టులకు వెళ్లారు. ఎన్ని చేయాలో అన్నీ చేశారు. కాంగ్రెస్ పార్టీ వారు కూడా సహకరించారు. నేను చెప్పేది ఏమంటే , ఒక వేళ ఆల్మట్టి ప్రాజెక్టును అంతర్‌రాష్ట్ర ప్రాజెక్టుగా మార్చినట్లయితే , అక్కడ యింపౌండ్ అయిన వాటర్‌నుండి 100 టియంసి వాటర్‌ను మహబూబ్‌నగర్‌కు తీసుకురాండి అని చెప్పాము. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు ఎట్లా వ్యతిరేకం? రాష్ట్ర ప్రయోజనాలకు ఏవిధంగా భంగకరం ?

(ఇంటరప్షన్స్)

శ్రీ కాగిత వెంకట్రావు: రాష్ట్రం అంటే తెలంగాణా మాత్రమే కాదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు: ఈరోజు గవర్నమెంట్ రాష్ట్ర ప్రయోజనాలంటే కేవలం కోస్తా ఆంధ్ర ప్రయోజనాలే అన్న విధంగా మాట్లాడితే , అది కరెక్ట్ కాదు. అది రైట్ అప్రోచ్ కాదు. మీరు చరిత్ర ముసుగులో చారిత్రక తప్పిదం చేసిన వారవుతారు. ఇది చారిత్రక సత్యం . నేను ముగించదలచుకున్నాను అధ్యక్షా. నేను చెప్పింది రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకం కాదు. తెలంగాణా ప్రయోజనం కూడా రాష్ట్ర ప్రయోజనం అనే భావన మీకు లేకపోతే మేము చేయగలిగింది మీలేదు. తెలంగాణా ప్రయోజనం రాష్ట్ర ప్రయోజనం అనే భావన మీకు వుంటే నా డిమాండ్ రైట్ డిమాండ్. ఏనాటికైనా సరే ఇదే ఓల్డ్ అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ నుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని కాల్వలకు నీరు రావలసిందే. తెలంగాణా ప్రజలు వారి న్యాయమైన హక్కులను సాధించి తీరతారు. ఇది రాబోయే చరిత్ర. అంతేకాకుండా యస్‌యల్‌బిసి సర్వే పనులు వెంటనే ప్రారంభించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. నాగార్జునసాగర్ మీద లిఫ్ట్‌లు పెట్టి , లక్ష ఎకరాలకు నీరు యిస్తామని చెప్పి, 1968లో జీవో యిస్యూ అవుతే , ఇప్పటికి 32 సంవత్సరాలు గడిచినా యింప్లిమెంటేషన్‌కు దిక్కులేదు. నేను పోయిన సెషన్‌లో కూడా డిమాండ్ చేశాను. ఆనాడు ఉమా మాధవరెడ్డి గారు, యంపిలు, ముఖ్యమంత్రిగారు అందరూ లిఫ్ట్‌లకు రు. 2 కోట్లో, రు. 3 కోట్లో యిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు. కెనాల్ మీద పెట్టే లిఫ్ట్‌లు 30 సంవత్సరాలుగా పెండింగ్ వుంటే, వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం ఎలా జరుగుతుంది? నల్గొండ, ఖమ్మం జిల్లాలకు లిఫ్ట్‌లు పూర్తి చేసి ఎప్పటికి నీరు యిస్తారు? లక్ష ఎకరాలకు లిఫ్ట్ ద్వారా నీటి వసతి కల్పించవలసిందిగా కోరుతున్నాను. జూరాల రిజర్వాయర్ కుంభకోణాలు రు. 70 కొట్లకు సంబంధించి జరిగాయి. జూరాల ప్రాజెక్టుకు చెందిన ముంపు భూముల నష్టపరిహారం ఎంతో కాలంగా పెండింగ్‌లో వుంటోంది. '' కర్నాటక వారు రు. 30 కోట్లు అడిగారు. మేము రు. 20 కోట్లతో ప్యాకేజ్ పంపించాము'' అని ప్రభుత్వం చెప్పింది. కర్నాటక ముంపు భూముల నష్టపరిహారం ఎప్పుడు చెల్లిస్తారు? 318.5 లెవెల్‌లో నీరు ఆపి, మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు యివ్వాలని డిమాండ్ చేస్తున్నాను. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ద్వారా 15.9 టియంసి నీటితో 87,500 ఎకరాలకు నీరు రావలసి వుంది. ముఖ్యమంత్రిగారి దత్తత వల్ల నీరు తగ్గింది. టోటల్ ఆయకట్ రిస్టోర్ చేసి నీరు యివ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. జంటనగరాలకు నీటి సరఫరా గురించి 20 సంవత్సరాల క్రితం ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు యిచ్చింది. పెరుగుతున్న జంటనగరాల నీటి అవసరాలను తీర్చడానికి శ్రీశైలం డ్యాం నుండి నీరు తీసుకురావడమే శాశ్వత పరిష్కారమని వారు చెప్పారు. 30 టియంసిల నీటిని త్రూ శ్రీశైలం, జంటనగరాల వాసుల దాహార్తిని తీర్చడం కోసం తీసుకురావాలి. అక్కంపల్లి రిజర్వాయర్ ద్వారా తీసుకువస్తే నల్గొండ జిల్లాను ముంచేపరిస్థితి వస్తుంది. దీన్ని వెంటనే నిలిపివేయాలి. శ్రీశైలం రిజర్వాయర్ నుండి 30 టియంసి వాటర్ కేటాయించి, వెంటనే పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: చిన్నారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి(మున్‌గోడ్): అధ్యక్షా, ఇది మా సబ్జెక్ట్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఇది అందరి సబ్జెక్ట్. చిన్నారెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: వారు ఒకపార్ట్, నేను ఒక పార్ట్ మాట్లాడతాము.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి): కాంగ్రెస్‌లో రెండుపార్టీలు ఎప్పుడు వచ్చాయి? వారిని విడిగా కూర్చోపెట్టండి.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, మూడు రాష్ట్రాల్లో గలగలా పారుతున్న కృష్ణమ్మ నీటిని పంచుకోవడానికి గతంలోనే ఒక ట్రిబ్యునల్‌ను వేయడం జరిగింది. దానిపేరు బచావత్ ట్రిబ్యునల్. బచావత్ ట్రిబ్యునల్ నిర్ణయం ప్రకారం ఈ మూడు రాష్ట్రాల్లో కూడా కృ ష్ణ నీటిని పంచుకోవడం జరిగింది. బచావత్ ట్రిబ్యునల్ కాలపరిమితి మే, 2000 నాటికి ముగిసింది. కాలపరిమితి ముగిసి రెండు సంవత్సరాలు దాటిపోయింది. తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రెండు సంవత్సరాల్లో కొత్త ట్రిబ్యునల్ కావాలని ప్రభుత్వం ఎందుకు అడగలేదు? కర్నాటక ప్రభుత్వం కృష్ణ నీటిని పునర్విభజన చేసుకోవడానికి ట్రిబ్యునల్ కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరిన సందర్భంలో మ న రాష్ట్రం కూడా ట్రిబ్యునల్ కావాలని అడగడానికి ప్రయత్నం చేస్తున్నదా? రాష్ట్ర ప్రజల మనసుల్లో ఒక అనుమానం వుంది. కొత్త ట్రిబ్యునల్ వస్తే రాష్ట్రానికి లాభమా, నష్టమా? అది తేల్చి చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు యిచ్చిన నోట్‌లో కూడా ఎక్కడా ఈ ప్రస్థావన లేదు. ప్రభుత్వం తరఫున అడగబోతున్న ట్రిబ్యునల్‌ను ఏమి కోరబోతున్నాము? ప్రభుత్వం ఆలోచన ఏమిటనేది , ఎంత నీటి కేటాయింపు కావాలనేది ఎక్కడా చెప్పలేదు. కేవలం రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాల్లో చర్చకు వచ్చిన అంశాల్లో తొమ్మిదింటిని మాత్రం యిందులో పొందుపర్చారు. ప్రభుత్వ ఆలోచన మాత్రం ఎక్కడా చెప్పలేదు. మీ ఆలోచన ఏమిటో ముందుగా చెప్పండి. మా సలహాలు మేము యిస్తాము. మొట్టమొదటగా మీరు చెప్పవలసింది ఈ ట్రిబ్యునల్ వల్ల రాష్ట్రానికి లాభమా, నష్టమా అనేది.

( శ్రీ యం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

మ. 1.20

అదే విధంగా నా కంటే ముందు మాట్లాడిననర్సింహయ్య గారు చంద్రశేఖర్ గారు ప్రధానంగా తెలంగాణా జిల్లాలలో ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా గురించే చాలా ఎక్కువగా మాట్లాడారు. ఆ జిల్లావాసిగా నేను మనవి చేస్తున్నాను. ఆ నాడు నిజాం ప్రభుత్వం ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు ఇచ్చేందుకు మూడు ప్రాజెక్టులను ప్రతిపాదించారు. భీమా ద్వారా 101 టి.ఎం.సిలు, అప్పర్ మానేరు ద్వారా 54 టి.ఎం.సిలు, తుంగభద్ర దిగువ కాలువ ద్వారా 19 టి.ఎం.సిల నీరు ఈ జిల్లాకు ఇవ్వాలనేటటువంటి ప్రణాళికను ఆ రోజు తయారు చేశారు. దాదాపు 174 టి.ఎం.సిలు అనుకుంటే, ప్రభుత్వం ఇస్తున్న లెక్కల ప్రకారం 1 టి.ఎం.సి నీరు 10 వేల ఎకరాలకు వస్తుంది. 174 టి.ఎం.సిలు మహబూబ్‌నగర్‌కు వస్తే, 17 లక్షల 40 వేల ఎకరాలు ఈ నాటికి నీరు అందే అవకాశం ఉండేది. భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాల పునర్విభజన జరిగిన తరువాత రావలసిన భీమా ప్రాజెక్టు రాకుండా పోయింది. కర్నాటకకే పరిమితం అయింది. అదే విధంగా అప్పర్ కృష్ణా ఆల్‌మట్టిగా ఉదయించింది. కర్నాటక వరకే పరిమితం అయింది. అదే విధంగా రావలసిన తుంగభద్ర దిగువ కాలువ రాష్ట్రాల పునర్విభజన తరువాత కర్నాటక వరకే మిగిలిపోయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. ఎప్పుడు మాట్లాడినా మూడు ప్రాజెక్టుల గురించి ప్రధానంగా మాట్లాడతారు. ముఖ్యంగా భీమా ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం గురించి కానీ మాట్లాడతారు. భీమా ఎత్తిపోతల పథకానికి 20 టి.ఎం.సిల నీటి కేటాయింపు ఉంది. కానీ ఈ నాటికీ ఎటువంటి బడ్జెట్ లేక, ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టలేదు. అదే విధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకు 25 టి.ఎం.సి వాటర్ ఉందని పదే పదే చెబుతున్నారు. కానీ ఈ నాటికి 5 టి.ఎం.సిల నీరు కేటాయించే విధంగా సర్వే పూర్తయిందని ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన సమయంలో చెప్పారు. అయినా పనులు మొదలు కాలేదు. భీమాకు 20 టి.ఎం.సిల నీరు కేటాయింపు పేరుతో కేవలం

2.5టి.ఎం.సిల నీరు కేటాయించడం, భూమి పూజ చేయడంతో దానికే ఆ ప్రాంతానికి సంబంధించిన సభ్యులు సంతోషపడుతున్నారు.

ఒక అధికారపక్ష సభ్యుడుః- భూమి పూజ కాలేదు.

డా. జి. చిన్నారెడ్డిః –కోయిల్‌సాగర్‌కు 3.9 టి.ఎం.సి కేటాయించినట్లు బచావత్ ట్రిబ్యునల్‌లో ఉంది కానీ 2 టి.ఎం.సిల నీరు కూడా లేకపోవడం వల్ల, ప్రతి సంవత్సరం దాని క్రింద గల రైతులు పెద్దయెత్తున బాధపడుతున్నారు. మహబూబ్ నగర్ జిల్లా గురించి ఒకసారి ఆలోచింస్తే, మొత్తం ఇది ఇంటర్నేషనల్ బికారి జిల్లాగా ఉందనే అనుమానంగా ఉంది. బయట నుంచి ఎవరు వచ్చినా కూడా, మొన్న బ్రిటన్ ప్రధాని టోనీబ్లెయిర్ వచ్చినా, మహబూబ్‌నగర్ జిల్లాలోని స్కూలు చూపారు. బీదతనం, అమాయకత్వం, వెనుకబాటుతనాన్ని చూపి, బయట నుంచి వచ్చిన వారికి జాలి దయ కలిగేలా, డిపెప్ నుండో, డి.ఎఫ్.ఐ.డినుండో గ్రాంట్స్ పొందడానికి చూస్తారు. బిల్‌గేట్స్ వస్తే, షాద్‌నగర్ హాస్టల్‌కు తీసుకుపోయారు. వారి ఫౌండేషన్ నుండి ఎక్కువ డబ్బులు రావచ్చు. మా వెనుకబాటు తనం చూపి ఎక్కువ డబ్బు పొందవచ్చు. కానీ జిల్లాకు మాత్రం ఖర్చు చెయ్యడం లేదు. బికారులుగా వదిలిపెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు మా జిల్లాను దత్తత తీసుకున్న మాటను చెప్పారు. ఒకసారి గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. తెలంగాణా ప్రాంతంలో గల మిగతా జిల్లాలతో పోలిస్తే, కేవలం 4 శాతం పొలాలకి కూడా నీరు రాని పరిస్థితి ఉంది. క్రొత్త ట్రిబ్యునల్ కావాలంటున్నారు. ఇటువంటి జిల్లాకు ఏం న్యాయం చెయ్యబోతున్నారు, ఏ ప్రాజెక్టుకు ఎంత కేటాయింపు కావాలని అడుగుతున్నారో చెప్పకపోతే ఏమనుకోవాలి? ఇటువంటి జిల్లాను పూర్తిగా వదలేసి, రెండు పంటలు పండే జిల్లాలకు మూడవ పంటకి కూడా నీరు ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నారనేదాని గురించి తప్పకుండా ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే విధంగా దిగువ ఉండే కృష్ణ నీరు పారే నల్గొండ జిల్లా ఉంది. ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్‌కు కొత్త తరహాలో లిఫ్టులు అని పదే పదే చెబుతున్నారు. మా ప్రక్క జిల్లాల వారం వెళ్లి చూశాము. అటువంటివి పెడితే తక్కువ ఖర్చుతో ఎక్కువ సామర్థ్యం గల మోటర్స్‌తో నీరు వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కానీ ఈ రోజుకీ క్రొత్త తరహా లిఫ్టులు అని చెప్పడమే కానీ ప్రాజెక్టులో ఒక్కసారి కూడా మోటర్లను నడిపి నీరు ఇవ్వని పరిస్థితి చూస్తున్నాము. ఫ్లోరైడ్ సమస్య కూడా ఎక్కువగా ఉంది కనుక త్రాగే నీరు కాలుష్యం కావడం వల్ల చాలా ప్రాంతాల ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారనేది ఒకసారి గమనించాలని కోరుతున్నాను. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి చెబుతున్నారు. అటువంటి కెనాల్‌కి టన్నల్ ద్వారా నీరు ఇచ్చే ప్రయత్నం చెయ్యడం లేదు. లిఫ్ట్‌కే ఎందుకు పరిమితం అయ్యారు? టన్నల్ ద్వారా నీరు ఇస్తే, ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుంది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకారం నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌కు దాదాపు 160 టి.ఎం.సి నీరు కేటాయింపు ఉంది. కానీ క్రమంగా 132 టి.ఎం.సిల వరకు మాత్రమే చూపారు. కానీ లెఫ్ట్ కెనాల్ పోయే నల్గొండ, ఖమ్మంలలో 70 టి.ఎం.సిల కంటే నీరు లేని పరిస్థితి ఉంది. ఎక్కడయితే నీరు పోయే అవకాశం ఉందో, దానికి కూడా ఈ రోజున నీరు తీసుకుపోయే ప్రయత్నం చెయ్యడం లేదు. పక్షపాత వైఖరితో, ప్రాంతీయ అసమానతలు ప్రభుత్వమే సృష్టించి, ప్రాంతీయ అసమానతలు కలగడానికి కారణం అవుతున్నారు. గౌరవ సభ్యులు చెప్పారు. ఈ ప్రాంతీయ అసమానతలు పోవాలంటే సాగు నీరు వస్తేనే పోతాయన్నారు. కృష్ణా డెల్టాను చూడండి. గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను చూడండి. ఆ ప్రాంతాలకు సాగునీరు వచ్చిన తరువాత ఆ జిల్లాలు బాగుపడ్డాయి. అదే విధంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల వారు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా లేమని, ప్రత్యేకంగా పోతే అభివృద్ధి చెందుతామని బాధపడుతున్నారు. అటువంటి అసమానతలు పోయే ప్రయత్నం ప్రభుత్వం చెయ్యడం లేదు. ఆ విధంగా ప్రయత్నం చేస్తే, ఐకమత్యాన్ని కాపాడుకోగలుగుతాము లేకపోతే ఈ ప్రాంతీయ అసమానతలు ప్రభుత్వమే పెంచి పోషించినట్లు అయి, ఈ పేరుతో రాష్ట్ర విభజనకు కారణం అవుతుంది. క్రొత్త ట్రిబ్యునల్ కావాలంటున్నారు. దానిలో ప్రభుత్వం తరఫున ఏ విధంగా ఆలోచించి నీటి కేటాయింపులు కావాలని అడుగుతున్నారు? ఏ పద్ధతిలో కృష్ణా జలాల పంపిణీ చెయ్యాలనే ఆలోచన ఉందో సభలో ఉంచితే తప్పకుండా దాని మీద సూచనలు ఇచ్చి, నిర్ణయాలు తీసుకోడానికి అందరం సహకరిస్తామని తెలియచేస్తున్నాను.

మ.1.30

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, బచావత్ అవార్డ్, దానియొక్క టెర్మ్ ఎక్స్‌పైర్ అయిన తరువాత, మా పార్టీ తరఫున రెండు, మూడు సార్లు కొత్త ట్రిబ్యునల్‌ను వెంటనే కోరాలని చెప్పడం జరిగింది. తద్వారా కృష్ణా మిగులు జలాలమీద మనం హక్కు సాధించాలి. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులు ఏవయితే వున్నాయో, వాటి క్రింద యిరిగేషన్ ఫెసిలిటీ ఏదయితే వుందో, దానికి భంగం వాటిల్లకుండా, పూర్తి హక్కు కల్పిస్తూ, క్రొత్త ప్రా జెక్టలను గురించి తరువాత ఆలోచన చేయాలి. 31.5.2000 నాటికి వున్న వాటిని పరిగణనలోనికి తీసుకోవాలని వారు చెప్పడం జరిగింది. బచావత్ అవార్డ్ కాలపరిమితి ముగియగానే , మరలా ట్రిబ్యునల్ కావాలని మనం ముందుగా అడిగినట్లయితే యిబ్బంది ఏర్పడుతుందేమోనని, అవతలివారు అడిగితే బాగుంటుందని ముందు చెప్పారు. అవతలి వారు అడిగిన తరువాత, మనం పార్టిసిపేట్ చేయనట్లయితే అవతలి వారు చెప్పిన పాయింట్స్‌ను బేస్‌గా తీసుకొని టేకప్ చేస్తారేమోనని, మన పాయింట్స్ కన్సిడర్ చేయరేమోననే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కర్నాటక, తమిళనాడు మధ్య కావేరీ జలాల విషయంలో ఈ సమస్య వచ్చింది కాబట్టి మనం కూడా యింప్లీడ్ కావాలని వుద్దేశంతో మరలా చెప్పారు. మా పార్టీ తరఫున ముందు నుండి కూడా అడగాలనే చెప్పాము. రెండు సార్లు ఆల్ పార్టీ మీటింగ్స్‌కు పిలిచారు. ఆల్ పార్టీ మీటింగ్స్‌లో మా అభిప్రాయాలను స్పష్టంగా చెప్పాము. రిటెన్‌గా కూడా యివ్వడం జరిగింది. కొత్త కమిటీ ఏర్పాటు చేయాలన్నప్పుడు మనం రెండు, మూడు విషయాలను స్పష్టంగా గుర్తుంచుకో వాలని చెప్పడం జరిగింది. పైనున్న రాష్ట్రాల వారు 2000 సంవత్సరం వరకు ఎంత నీటినైతే యుటిలైజ్ చేసుకున్నారో, వారికి కేటాయించిన నీరు ఏదయితే వుందో, అది కాకుండా మిగిలిన నీటిని జనరల్ పూల్‌లోకి తెచ్చి మరలా రిడిస్ట్రిబ్యూట్ చేయాలనేది మా పార్టీ అభిప్రాయంగా చెప్పడం జరిగింది. ప్రాంతాలవారీగా కూడా మనకు యిబ్బంది లేకుండా చూడవలసిందిగా చెప్పడం జరిగింది. ఒక బేసిన్‌లోని వాటర్‌ను మరొక బేసిన్‌లోకి తరలించాలా, వద్దా అనేది చర్చకు వచ్చినప్పుడు యిక్కడ వారికి యిబ్బంది లేకుండా చూడాలనే విషయం స్పష్టంగా మేము చెప్పడం జరిగింది. ఈరోజు ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచాలనే విషయంలో , పెంచాలా వద్దా అనేది డిస్కషన్‌కు వచ్చినప్పుడు కొన్ని విషయాలను కూడా గమనించాలి. ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్‌లో తుం గభద్ర ప్రాజెక్ట్ వుంది. తుంగభద్ర నుండి మనకు రావలసిన పరిమాణంలో నీరు రావడంలేదు. దానికి సంబంధించి కూడా అథారిటీ వేశారు. రెండు వైపూ అథారిటీ లేదు. కేవలం నీటి డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి మాత్రమే అథారిటీ వేశారు. దానికి ఎగ్జిక్యూటివ్ పవర్స్ లేవు. కృష్ణానది ప్రాజెక్టులు, యిన్‌క్లూడింగ్ రాజోలిబండ, దానిమీద కూడా హక్కులు పొంది మనకు రావలసిన నీటి విషయంలో , నీటి డిస్ట్రిబ్యూషన్ విషయంలో స్పష్టత వుండాలని మా పార్టీ తరఫున మేము కోరడం జరిగింది. ఈ రోజు చెబుతున్నారు. పైన వున్న ఎత్తును పెంచి, అక్కడి నుండి నీరు తీసుకురావాలని వారు చెబుతున్నారు. ఇప్పుడు ఆల్‌రెడీ వున్న ప్రాజెక్టులకు సంబంధించి రావలసిన నీరు రావడం లేదు. మనం వారికి ఎత్తు పెంచుకునే హక్కు యిచ్చి , వారి నుండి నీరు తీసుకోవడం అనేది సరి అయిందికాదు. మన రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా, మనకు మేలు చేకూరే విధంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సర్‌ప్లస్ వాటర్ లేదా నికర జలాలు, నీటి విషయానికి వచ్చినప్పుడు , ఈ సంవత్సరం కొంత సమస్య వచ్చింది. మనం రెండు ప్రాజెక్టులు కట్టుకున్నాము. రెండు ప్రాజెక్టులలో నీరు రాలేదు. నీరు వదిలి పెట్టిన కెనాల్స్‌లో కూడా నీరు రాక క్లోజ్ చేసే పరిస్థితి వచ్చింది. మనకు సర్‌ప్లస్ వాటర్ మీద వున్న హక్కును అవతలి వారు అడుగుతున్నప్పుడు , కరువు వచ్చిన సంవత్సరాల్లో పైన వచ్చే వాటర్‌ను ప్రపోర్షనేట్‌గా రిలీజ్ చేయాలనేది మేము యిన్‌సిస్ట్ చేస్తున్నాము. దాన్ని ట్రిబ్యునల్ ముందు పెట్టి ఈ రైట్ మనకు వచ్చే విధంగా చూడాలని మా పార్టీ తరఫున మేము చెప్పాము. అదే రకంగా ఎలకేటెడ్ వాటర్ విషయంలో , రిమెయినింగ్ వాటర్ విషయంలో సర్‌ప్లస్ వాటర్‌కు సంబంధించి మన రైట్ మనకు వుండాలి. ఎందుకంటే క్రింద వుండే ప్రాజెక్టులకు , బచావత్ ట్రిబ్యునల్ తీర్పు అమలుకావాలి. ఉన్న ఎగ్జిస్టింగ్ ప్రాజెక్టులను కంప్లీట్ చేయాలి. త్వరగా పూర్తి చేయవలసిందిగా మా పార్టీ తరఫున పదేపదే చెబుతున్నాము. గవర్నమెంట్ మాత్రం వినిపించుకోవడం లేదు. వాటికి డబ్బు కేటాయించడం లేదు. కొన్ని సార్లు కేటాయించినా ఖర్చు చేయకుండా డైవర్ట్ చేయడం, కొంత మొత్తం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురి అయినాయి. మహబూబ్‌నగర్ వెనుకబడిన జిల్లా. దేశం మొత్తం మీదనే అత్యల్ప వర్షపాతం వున్న జిల్లా . కృష్ణానది అక్కడి నుండి పారుతున్నా , ఆ జిల్లాకు నీరు

రాకపోవడం శోచనీయం . ఈ జిల్లాకు నీటిని కేటాయించడంలో అన్యాయం జరిగిందనే అభిప్రాయం అందరిలో వుంది. రాబోయే కాలంలో యిటువంటి అన్యాయం జరగకుండా ఖచ్చితమైన హామీ ప్రభుత్వం నుండి రావాలని కోరుతున్నాను. హైదరాబాదు సిటీకి వాటర్ గురించి మాట్లాడుతున్నారు. హైదరాబాదు సిటీకి ఎక్కడి నుండి నీరు తేవాలనే విషయం గౌరవసభ్యులు మాట్లాడారు. సుంకేశుల పాయింట్ నుండి నీరు తేవాలనే విషయంలో ఏ రకమైన భిన్నాభిప్రాయం లేదు. అక్కడి నుండే సిటీకి నీరు తేవాలి. అక్కడి నుండి లిఫ్ట్ చేయడం వల్ల యిబ్బంది లేదనేది మా పార్టీ అభిప్రాయం . ఫస్ట్ ఫేజ్ క్రింద పులిచింతల నుండి చేయాలని కొందరు మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. నల్గొండ జిల్లా ప్రజల యొక్క యిష్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న విషయం మనవి చేస్తున్నాను. అంతకు ముందు ఆ జిల్లాలో వున్న లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ వద్దని నేను అనడంలేదు. అవి ఎందుకు నడవడం లేదంటే లింకప్ లేనందున నడవడం లేదు. హైదరాబాద్ సిటీకి లింకప్ చేసి స్కీమ్‌ను యింప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. సంవత్సరం పొడుగునా అక్కడ బోర్స్ నడుస్తున్నందున కరెంట్ బిల్స్ మెయిన్‌టెనెన్స్‌లో యిబ్బంది వుండదు. అదే రకంగా రిఛార్జ్డ్ వాటర్ తిరిగి నల్గొండకు పోతుంది. రెండు రకాలుగా నల్గొండ వాస్తవ్యులకు లాభం చేకూరుతుంది. ఈ విధానం కొరకు ఎక్స్‌ట్రా యింకొక మోటర్ అవసరం వుంది. ఇంకొక మోటర్‌ను వెంటనే కోటా క్రింద ఫిక్స్ చేయాలని వారు అంటున్నారు. సుంకిశాలనుండి ఆల్టర్‌నేటివ్ ప్రాజెక్ట్‌ను తయారు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
మ.1.40

అధ్యక్షా, ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల, రాజోలిబండ, భీమా ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి. వీటిని కనుక మనం పూర్తి చేసుకున్నట్లయితే, ప్రాంతాల వారీగా విభేదాలు ఏవయితే ఉన్నాయో, అదే రకంగా అన్యాయం జరుగుతున్నదనే ఫీలింగ్ ఏదయితే ఉందో దానిని దూరం చేసిన వాళ్లమవుతాం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీరు, త్రాగు నీరుకొరకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి, రాజకీయాలకతీతంగా మనం కృష్ణా అథారిటీ ఏర్పాటు గురించి , అదే రకంగా కృష్ణా జలాల పంపకం విషయంలో ఇంకొక ట్రిబ్యునల్ కావాలని ఏదయితే అడుగుతున్నామో దాని విషయంలో ముందుగా మన రాష్ట్రానికి కావలసిన విషయంలో మనం ఫైట్ చేయాలి. అవతలి వాళ్లకు అవకాశం లేకుండా చేయాలి. అదే సమయంలో ఇక్కడ విచక్షణ ఏదయితే ఉందో, అవకతవకలు ఉన్నాయో, జిల్లాల వారీగా డిఫరెన్సెస్ ఉన్నాయో, జిల్లాల వారీగా ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయం ప్రజల్లో ఉందో దానిని మనం తొలగించవలసిన అవసరం ఉందని చెప్పి నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేసుకొంటున్నాను. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాకు రాబోయేటటువంటి నీటి పంపణి విషయంలో ఖచ్చితంగా మనం ప్రాధాన్యతను ఇవ్వాలి. రెండవది, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించడానికి అవసరమైన డబ్బులు కేటాయించాలి, అదే విధంగా జంటనగరాలకు కృష్ణా జలాలను సుంకిశాల నుండే తీసుకొని రావాలని, దాని కొరకు వెంటనే నిధులు కేటాయించాలని, వీటికి ప్రభుత్వం ఖచ్చితమైన హామీ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I want to make a submission. The Minister for Finance day before yesterday while talking to an Opposition Member said that the report of the Secretary, Agriculture would be examined and would come back to the House with details. In this connection, I am to inform the House that the former M.D., A.P. State Seeds Development Corporation, K.V. Ramana has been suspended.

శ్రీ ఎస్. వేంకటేశ్వరరావు : అధ్యక్షా, కృష్ణా నదీ జలాల పంపకం మీద ఈ రోజు శాసనసభలో చర్చ జరుగుతున్నది. బచావత్ అవార్డు ప్రకారం మన రాష్ట్రానికి 800 టి.ఎం .సి.ల నీటిని వాడుకోవడానికి హక్కు ఉంది. ఆ అవార్డు ప్రకారమే మనం తుంగభద్ర, రాజోలి బండ, జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను మనం నిర్మించుకోవడం జరిగింది. కృష్ణా నదీ జలాల పంపకం గురించి వివిధ రాజకీయ పక్షాల వారు మాట్లాడటం జరిగింది. వాస్తవానికి ఈ రోజున మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు అన్నీ వెనుకబడిన ప్రాంతాలు. వాస్తవానికి నాగార్జునసాగర్ నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ, నల్గొండ జిల్లాలో కొంత

భాగం, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు నీరు పారుతున్నది. ఒక్క కృష్ణా జలాల గురించే కాకుండా, గోదావరి జలాల పంపిణీ విషయంలో కూడ అన్ని రాజకీయ పక్షాలు ఈ రోజున ఒక్క మాట మీద ఉండి, ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన అవసరం ఉంది. చిన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావుగారు, నరసింహయ్యగారు మాట్లాడుతూ ఆల్మట్టి గురించి మాట్లాడటం జరిగింది. ఆల్మట్టి ప్రాజెక్టును 519 అడుగుల వరకు ఎత్తు పెంచాలని, తద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు నీటిని అందించాలని అనడం జరిగింది. అయితే మహబూబ్‌నగర్ జిల్లాకు నీళ్లు ఇవ్వవలసిందేనని ఎవరూ చెప్పడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రయోజనాలను కాపాడటానికి గాను ఈ రోజున నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా దాదాపు 11 లక్షల ఎకరాలను సేద్యంలోకి తీసుకొని రావడం జరిగింది. అందులో, రెండు, మూడు లక్షల ఎకరాలు తెలంగాణాలోని నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందినవి. అంతేకాకుండా, నల్గొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ, నల్గొండ, భువనగిరి వంటి అనే నియోజకవర్గాల్లో ప్రజలు ఫోరిన్ కంటెంట్ వాటర్‌తో ఇబ్బంది పడుతున్న దృష్ట్యా 506 గ్రామాలకు మంచి నీటి సదుపాయం కల్పించడానికి, 2 లక్షల 70 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. ఆ ప్రాంత రైతాంగాం యొక్క ప్రయోజనాలను కాపాడలనే ఉద్దేశ్యంతో కూడ ఆ ప్రాజెక్టును మొదలు పెట్టడం జరిగింది. ఆనాడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావుగారు 1988లో ఈ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఇది నాగార్జునసాగర్ ప్రాజక్టులోని అంతర్భాగమే అనే ఆలోచన అప్పుడు అధికారంలో ఉన్న వారికి గుర్తుకు రాకపోగా, ఇప్పుడు ఎస్.ఎల్.బి.సి. గురించి, ఎ .ఎం .ఆర్. ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రాజెక్టు మీద 1989 నుండి 1997 వరకు 42 కోటరూ.లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రోజున నల్గొండ జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి, అదే విధంగా మంచినీరు లేక ఫ్లోరిన్ కంటెంట్‌తో బాధపడుతున్న ప్రజానీకానికి త్రాగు నీరు ఇచ్చేందుకు గాను 1995 నుండి 2002 వరకు సుమారు 570 కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టడం జరిగింది. అయితే చంద్రశేఖర్‌రావుగారు మాట్లాడుతూ, ఒక్క మోటారుతోనే పనిచేయిస్తున్నారని, ప్రజలను మభ్య పెడుతున్నారని, కేవలం ప్రచారానికే పరిమితమయ్యారని అన్నారు. అది వాస్తవం కాదు. ఈ రోజు రెండు మోటార్లు నడుపుతన్నారు. పోయిన సీజన్‌లో నకిరేకల్ నియోజకవర్గంలోని అయితపాముల వరకు నీటిని పంపి, అక్కడి రైతాంగాన్ని కూడ కాపాడటం జరిగింది. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను..........

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, he has taken my name. ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టుకు సంబంధించి కాలువల పనులు జరుగుతున్నాయన్న మాట కొంత వరకు నిజమే. కాని నేను చెప్పింది ఏమిటంటే,ఎస్.ఎల్.బి.సి.ని సొరంగం ద్వారా నీటిని తీసుకొని వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అని. దానిని వేంకటేశ్వరరావుగారు కాదాంటారా? సొరంగమార్గం వద్దంటారా చెప్పండి.

శ్రీ ఎస్. వేంకటేశ్వరరావు : అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులోని అంతర్భాగం . ఆ రోజున శ్రీశైలం దగ్గర నుండి సొరంగం మార్గం ద్వారా నల్గొండ జిల్లాలకు నీళ్లను అందించాలని ప్రణాళికలో ఉంది. కాని 1953 నుండి 1988 వరకు సొరంగ మార్గమా, లేక ఎత్తిపోతల పద్ధతా అనే మీమాంసలో ఉండటం జరిగింది. దాంతో పెండింగ్‌లో పడిపోవటం జరిగింది. అప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు దానికి శంఖుస్థాపన చేయడం జరిగింది. 1260 కోట్ల రూ.ల అంచనాలతో 2 లక్షల 70 వేల ఎకరాలను సేద్యంలోకి తీసుకొని రావడానికి, 506 గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పించడానికి పథకం రూపొందించడం జరిగింది. వాస్తవానికి దీనికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకపోయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో దానిని ప్రారంభించి, ఇప్పటి వరకు 520 కోట్ల రూపాయాలను ఖర్చు పెట్టింది వాస్తవమా కాదా చంద్రశేఖర్‌రావుగారు చెప్పాలి. ఈ రోజున ఆల్మట్టి ఎత్తును పెంచి తద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు నీటిని అందించాలని సూచిస్తున్నారు. ఈ రోజున సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ కర్ణాటక ప్రభుత్వం ఖాతరు చేయడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు ఈనాడు కృష్ణా జలాలను తెలంగాణాలో వెనుకబడిన ఖమ్మం, నల్గొండ జిల్లాలకు కూడ పంపిణీ చేయవలసి ఉంది. గతంలో చంద్రశేఖర్‌రావుగారు అనేక సందర్భాల్లో పత్రికా ప్రకటనలిచ్చారు. ఆల్మట్టి ఎత్తు పెంచాలని చెపుతూ అందుకు మహబూబ్‌నగర్ జిల్లాను సాకుగా

చూపిస్తున్నారు. కాబట్టి ప్రాంతీయతత్త్వాన్ని ఎవరు రెచ్చగొడుతున్నారో అందరూ ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది.

మ.1.50

మ.1.50

ఈరోజు ఆ రకంగా చంద్రశేఖరరావు గారు చెప్పినట్టు కాదు. ఆల్మట్టి ఎత్తు పెంచితే నల్గొండ జిల్లాకు నల్గొండ జిల్లా ప్రజలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉంది. ఈరోజు ఎడమ కాలవ నుంచి ఖమ్మం, నల్గొండ జిల్లాలలో 7–8 లక్షల ఎకరాలు సేద్యంలోకి వచ్చే అవకాశం ఉంది. అటువంటి ప్రకటనలు చేసుకుంటూ పులిచింతల గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు :– అధ్యక్షా, పాల్సు ఎలిగేషన్సు చేయకూడదు. నల్గొండ జిల్లాకు నష్టం జరుగుతుందంటే, ఎట్లా జరుగుతుందో చెప్పాలి కదా?

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :– వాస్తవంగా ఆల్మట్టి ఎత్తు పెంచితే నల్గొండ జిల్లాకు ఖచ్చితంగా నష్టం జరిగే అవకాశం ఉంది. కర్ణాటకలో అల్మట్టిలో వాళ్లు ట్రిబ్యునల్ ఒప్పందం ప్రకారం 519 అడుగుల ఎత్తులో నీళ్లు ఆపుకోవాలి. ఈ సంవత్సరం మనకు వర్షాలు లేకపోవడం వల్ల , ఆగస్టు, సెప్టెంబరులో వచ్చే తుఫానుల ద్వారా ఎడమ కాలవ కింద గాని, కుడి కాలవ కింద గాని రైతాంగాన్ని ఆదుకోడానికి సాగరులో నీళ్లు లేకపోయినప్పటికీ వదిలిపెట్టడం జరిగింది. రైతులు వ్యవసాయ పంటల నాట్లు పెట్టుకున్నారు. అవి ఎండిపోయాయి. ఈరోజు కర్ణాటకలో ఆల్మట్టిలో నీళ్లు సేద్యానికి గానీ, ఎలక్ట్రిసిటీకి గానీ వారికి అవకాశం లేదు. అలాంటిది ఈరోజు ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం కర్ణాటక ప్రభుత్వం అటు తమిళనాడుకు వదలాల్సిన నీళ్లు వదలక, ఇటు ఎత్తుకూడా పెంచిన సమయంలో ఏ రకంగా తెలంగాణా ప్రజలను, ఖమ్మం, నల్గొండ జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటారో చంద్రశేఖరరావు గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. నల్గొండ, ఖమ్మం జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. వాస్తవంగా రాజకీయాలకు అతీతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

వాస్తవంగా కృష్ణా జలాలు, గోదావరి మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. గోదావరి ప్రాంతంలో ఉన్న 40 శాతం మాత్రమే ఈరోజు శ్రీరాంసాగర్ ద్వారా రైతాంగాన్ని ఆదుకోడానికి ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా ఇవ్వడం జరుగుతోంది. 1967లో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు 20 లక్షల ఎకరాలకు ఆరుతడి పంటలకు సంబంధించినది. కాని వాస్తవంగా 1983 వరకూ వరంగల్ జిల్లాకు, వరంగల్ పట్టణానికి మంచినీటిని అందించడం, 3 లక్షల ఎకరాలను సేద్యంలోకి తీసుకురావడం జరిగింది. ప్రతిసంవత్సరం గోదావరి ఉప్పొంగడం వల్ల ఇంకా అధికంగా ఆయకట్టును సేద్యంలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కృష్ణా జలాల తో బాటు గోదావరి జలాల మీద కూడా ఖచ్చితంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దేవాదుల ప్రాజెక్టు కింద 5 లక్షల ఎకరాల ఆయకట్టును సేద్యంలోకి తీసుకురావడం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈరోజు కాంగ్రెసు పార్టీకి చెందిన నాయకులు మాట్లాడటం జరిగింది.

శ్రీ డి. నాగేందర్ :– అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్.

ఛైర్మన్ :– నో క్లారిఫికేషన్. కూర్చోండి.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :– నేను కృష్ణా, గోదావరి అనుసంధానం గురించి మాట్లాడేను. గోదావరి సబ్జెక్టు మాట్లాడటం లేదు. రెండింటి అనుసంధానం గురించి మాట్లాడేను. ఆ అవసరం ఉంది. మాట్లాడవద్దంటే ఎట్లా?

(అంతరాయం)

ఛైర్మన్ :– అవకాశం ఇవ్వడం కుదరదండీ. రూల్ తెలియదా?

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :– గోదావరి జలాలను ఈరోజు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 20 లక్షల ఎకరాలకు అందించడానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగింది. ఈ విధంగా 1983 వరకూ 3 లక్షల ఎకరాలను సేద్యంలోకి తెస్తే ఈ మధ్య 7 సంవత్సరాలలో రూ. 871 కోట్లను ఖర్చు చేసి, అదనంగా 5 లక్షల 70 వేల ఎకరాలను సేద్యంలోకి తీసుకురావడం జరిగింది. మొదటి దశ ద్వారా పూర్తిగా సేద్యంలోకి తీసుకురావడం జరిగింది. 2వ దశలో 284 కిమీ నుంచి 347 కిమీ వరకూ ప్రధాన కాలవ తవ్వడం జరుగుతోంది.

నరసింహయ్య గారు మాట్లాడుతూ, మూసీ వరకూ కృష్ణా జలాలను తీసుకువచ్చి మూసీలో కలపాలని అంటున్నారు. గోదావరి జలాలను కూడా మూసీలో కలపాలంటే, అటు కృష్ణా గోదావరి జలాలను అనుసంధానం చేసే పరిస్థితి ఉంది. దీనిని చేయాలని కోరుకుంటూ, ఈ మధ్య మంత్రి గారు తుంగతుర్తి నియోజకవర్గానికి వచ్చినపుడు శ్రీరాంసాగర్ 2వ దశ కింద గురించి చెప్పడం జరిగింది. 2004 నాటికి దానిని పూర్తి చేస్తామని మంత్రి గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ చేసిన ప్రకటనల ప్రకారం త్వరగా పూర్తి చేసి, అటు గోదావరి జలాలను, ఇటు కృష్ణా జలాలను, మూసీని కలిపి అనుసంధానం చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :– అధ్యక్షా, నేను మాట్లాడినపుడు తమరు ఛైర్‌లో లేరు. చాలా బేలన్సుడుగా అన్ని విషయాలనూ ఆలోచించి చెప్పాను. మరి మా సోదరుడు మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి గారు సభలో లేరు, ఉంటే మంత్రి పదవి వచ్చేదేమో. ఆయన నా పేరు ప్రస్తావించారు.

ఐతపాముల జాతరకు పాపం వారు క్యాన్‌లతో నీళ్లు పోశారట. మోహనరెడ్డి గారు సభలో ఉన్నారు. అగర్వాల్ గారిక్కడ లేరు. బయటకు వెళ్లారు. అసలు కాలవ తీయడానికి ఎవరు ప్రయత్నం చేశారు? రామారావు గారెట్లా మంజూరు ఇచ్చారు? తెలియకుండా మాట్లాడుతున్నారు. 1986లో ఈయన వద్దనే మొదలైంది ప్రగతినగర్‌లో. మూసీలో కలపడానికి ఏటా రూ.25 కోట్లు దానిలో పెడుతున్నారట. మన బడ్జెటులో లేనిది, ఈ సభలో మనం మంజూరు చేయనిది ఒక్క పైసా కూడా ఖర్చు చేయడానికి లేదు. అసలు 1996 నుంచి ఖర్చు చేయాల్సింది చేయలేదు. ఆయన వద్ద తౌడు లేదట, మనకు పంచదార పెడతానని చెబుతున్నాడు. కాబట్టి ఇలా మాట్లాడవద్దని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ :– అధ్యక్షా. క్లారిఫికేషన్ సార్.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :– అధ్యక్షా.

( అంతరాయం)

ఛైర్మన్ ః– మినిస్టరు గారి రిప్లయి అయినాక క్లారిఫికేషన్సు. ఒక పద్ధతి ప్రకారం 304ను అనుసరించడం జరుగుతోంది. నేను ఛేంజ్ చేయడం లేదు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి ః– నేను మాట్లాడాలి. నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ ః– మినిస్టరు గారూ మీరు మాట్లాడండి... You do not understand the procedure... Everyday we are following it.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి, తర్వాత డా.ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

ఛైర్మన్ ః– రోజూ ఒక పద్ధతా?

శ్రీ కడియం శ్రీహరి ః– శాసనసభలో ఎన్ని కాంగ్రెసు పార్టీలున్నాయి అధ్యక్షా?

( పోడియం వద్దకు వెళ్లిన గౌరవ సభ్యులిద్దరూ తిరిగి తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)
మ . 2 .00

ఛైర్మన్ ః కూర్చోండి . Don't name anybody. బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారూ మాట్లాడండి .

శ్రీ ఎస్ వెంకటేశ్వర రావుః–అధ్యక్షా.....

ఛైర్మన్ ః ఏమిటండీ మీరు మాట్లాడేది ? మాట్లాడకుండా ఇష్టం వచ్చినట్లు 10 మంది పేర్లు చదివారు . పేర్లు చెప్పాలాండీ ? పేర్లు చెప్పకుండా సబ్జక్టు మీద మాట్లాడండి . ఎందుకు పేర్లు చెబుతారు ?

శ్రీ ఎస్ వెంకటేశ్వర రావు ః 1985 లో ఎఎంఆర్ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం జరిగింది . అప్పుడు సిపి ఐ (ఎం ) పార్టీ శాసనసభ్యులు సబ్ కమిటీలో వున్నారు . అప్పుడు నల్గొండకు సేద్యపునీరు, హైదరాబాద్‌కు త్రాగునీరు అని ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు . దీనిపై ఈ రోజు కమ్యూనిస్ట్ పార్టీలు మాట్లాడుతున్నాయి . రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారు తప్ప ...... కావాలంటే ఈ ఫోటో చూడండి . పంపుతున్నాను .

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః ఒకటిన్నర టిఎంసిలకు డిజైన్ చేసినప్పటి ఫోటో అది . కనీసం అది కూడా తెలియదు .

ఛైర్మన్ ః రాజశేఖర రెడ్డిగారూ, మాట్లాడండి . 5 నిముషాలు ఇస్తున్నాను .

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు)ః 5 నిముషాలు అంటే ఎట్లా సార్, ఇప్పుడు మాట్లాడిన వారంతా తెలంగాణా ప్రాంతం వారు . కృష్ణా రివర్ వాటర్ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించింది, ఇప్పుడు మీరు చెప్పండి, ఇప్పటివరకు మాట్లాడిన 5, 6 మంది తెలంగాణా వారే . మాకు వచ్చేప్పటికి 5, 6 నిముషాలు అంటే అన్యాయం కదా సార్ ?

CHAIRMAN: Minister will have to reply. We have no time. Kindly don't exceed five minutes. I cannot give you more than five years.

బైరెడ్డి రాజశేఖర రెడ్డి ః ఇదే న్యాయం అనుకుంటే మీ ఇష్టం సార్ ..

CHAIRMAN: If you don't want any discussion, please don't speak.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయం ఈరోజు మనం చర్చించుకుంటున్నాము . మనం తీసుకునే నిర్ణయాలు ఈ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన విషయాలు . చాలా సీరియస్‌గా ఉన్న ఇష్యూకు సంబంధించిన నిర్ణయాలపై రాష్ట్రప్రజలంతా ఎదురుచూస్తున్నారు . ముఖ్యంగా ఎవరు ఎంత సేపు మాట్లాడినా, మన రాష్ట్రానికి కృష్ణా వాటర్ విషయంలో అన్యాయం జరిగింది . రాష్ట్రానికి రావలసిన నీరు రాకపోవడం వలన మనం నిర్మాణం చేసుకున్నవి, చేసుకోబోతున్నవి అన్ని కూడా ప్రమాద పరిస్థితిని ఎదుర్కునే స్థాయికి చేరుకున్నాయి . దీంట్లో ఎక్కువ ఆల్ మట్టి డ్యాం విషయం మాట్లాడుతున్నారు . ఆల్‌మట్టి ఎత్తు పెంచడమే కాదు ఇప్పుడు ఉన్న సమస్య . మనకు ఈ కృష్ణానదికి సంబంధించి జాగ్రఫికల్ నాలెడ్జి కూడా అవసరం . మహారాష్ట్రలోని మహాబలేశ్వర్ లో పుట్టి ఎక్కడయితే భారీ వర్షాలు కుండపోతగా 6 నెలల పాటు పడతాయో ఆ పుణే ఏరియాలో పుట్టిన కృష్ణానది అక్కడనుండి తుంగ, భద్ర రెండు ఉపనదులు, మరి కృష్ణా ఒకవైపు తుంగ ఒకవైపు కర్ణాటక, మహారాష్ట్రలలో పారుతూ కర్ణాటకలో ఎంటర్ అవుతున్నాయి . ఇందులో జూరాల ప్రాజెక్టు దగ్గర నుండి తుంగ డ్యామ్ వద్ద నుండి ఈ డ్యాంలలో వున్న రకరకాల కెనాల్ సిస్టం హెచ్‌సి ఎల్, ఎల్ఎల్‌సి, కెసికెనాల్, రాజోలిబండ, తుంగ, భద్ర డ్యాంలో వున్నాయి . జూరాల ప్రాజెక్టు తరువాత వచ్చిన శ్రీలం ప్రాజెక్టు నుండి తెలుగుగంగ, ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్‌బిసి, కెసికెనాల్ ఇవన్నీ ఆధారపడి వున్నాయి . నాగార్జున సాగర్ డ్యాం కుడికాలువ, ఎడమకాలువ కృష్ణా బ్యారేజి ఇవన్నీ మొత్తం రాష్ట్రంలో ఉన్న దాదాపు 10 జిలాల్లో ఉన్నాయి . ఇందులో ముఖ్యంగా మనకు జరుగుతున్న అన్యాయం వాస్తవంగా మహారాష్ట్రలోనే ప్రారంభం అవుతున్నది . అక్కడ కొయినా డ్యాం అని కట్టి ఒకవైపు పవర్ జనరేషన్ కోసం, ఇంకొకవైపు సాగునీటి కోసం ఈ డ్యాం కట్టి మనకు రావలసిన కృష్ణా నది నీటిని అడ్డుకట్ట కట్టిన విషయం తమదృష్టికి తెస్తునానను . ఆ తరువాత సమస్య ప్రారంభం అయింది . కర్ణాటకలో ఎప్పుడు కట్టినా కూడా ఆల్‌మట్టి డ్యాం గురించే కాక, కృష్ణానదిమీద ఏదయితే ట్రిబ్యునల్ గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారో ఆ బచావత్ ట్రిబ్యునల్ ఆనాడు ఏర్పడినా దానిపై ఒక ఆవార్డు పాస్‌చేసినా, వాటిని బేఖాతరు చేస్తూ, బచావత్ ఆవార్డు ఏదయితే పొందుపరచి మనముందు ఉంచారో, వాటిని లెక్కచేయకుండా కర్ణాటకలో, కృష్ణానదిపై కట్టిన ప్రాజెక్టుల లిస్ట్ మీముందు ఉంచుతున్నాను . కృష్ణాలో నీరు లేక, తుంగ, భద్రలో నీరులేక ఒకవైపు కొయినా డ్యాం కట్టిన తరువాత భీమ, హీరాహళ్లి, మార్కండేయ ప్రాజెక్టు, సింగత్తుర ప్రాజెక్టు, రాణిగిరి ప్రాజెక్టు, ఆలమట్టి, నారాయణపూర్ డ్యాం ఇవన్నీ కట్టడం జరిగింది . ఈరోజు తుంగ, భద్రం డ్యాం క్రింద వున్న రాయలసీమ జిల్లాల్లో గానీ, మహబూబ్‌నగర్ జిల్లా ఆర్ డి ఎస్ క్రింద, జూరాల, నాగార్జున సాగర్, ఏదయితే మన రాష్ట్రానికి గుండెకాయవంటిదయిన శ్రీశైలం ప్రాజెక్టు నీటి భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారయింది . కేవలం ఈ ఆల్‌మట్టి మీదనే మన దృష్టి కేంద్రీకరించకుండా మొత్తం మహారాష్ట్ర నుండి తుంగ, భద్ర, కృష్ణా మొత్తం నదుల మీద అక్రమంగా కడుతున్న ప్రాజెక్టుల మొత్తం మనం తీసుకుని అక్రమంగా కట్టినా, ఎత్తు పెంచినా కూడా మనం అరికట్టకపోతే మన

ప్రాజెక్టులన్నింటికీ త్రాగునీరుగానీ, సాగునీరు గానీ, పవర్ జనరేషన్ గానీ , ఇండస్ట్రియల్ యూజ్‌కు గాని ఎట్టి పరిస్థితిలోనూ ఉపయోగపడే పరిస్థితి ఉండదు .

ఇది చాలా ముఖ్యమైన 304 . మనం ఒక ట్రిబ్యునల్ కోసం, కర్ణాటక ఈరోజు కేంద్రప్రభుత్వానికి ట్రిబ్యునల్ ఏర్పాటుకు రాశారు . 2000 సం . తో ట్రిబ్యునల్ టైం పూర్తికావడం వలన కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుచేయించి రీ డిస్ట్రిబ్యూట్ చేయండి అని అడుగుతున్నారు . ఈ సందర్భంగా న్యాయంగా మన రాష్ట్రం యొక్క ఇంటరెస్ట్‌ను దృష్టిలో పెట్టుకని ఏమి పొందుపరచవలసి ఉంది . ఏ రకంగా ట్రిబ్యునల్ పాయింట్స్ మీద హైలైట్ చేసి తీసుకుపోతే మనకు మంచి జరుగుతుంది అనే విషయం మీద డిబేట్ చేస్తున్నాము . ఇందులో మహబూబ్ నగర్ జిల్లా గురించి ఎక్కువగా మాట్లాడారు . తెలంగాణా లో ఉన్న కొంతమంది నల్గొండ జిల్లావారు చాలా విషయాలు మాట్లాడారు . గత ట్రిబ్యునల్ ఏర్పాటయినపుడు ఏమి ఒరిగిపడింది అనేది చర్చించుకోవలసిన అవసరం ఉంది . బచావత్ ప్రకారం ట్రిబ్యునల్ ఏర్పడిన తరువాత మనకు ఏమైనా ఉపయోగం జరిగిందా ? మనం అడ్డుకోగలిగామా ? ఎవరూ చేసినా, కర్ణాటక ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, వారు చేసిన అన్యాయం మనం ఎదుర్కోగలిగామా ? దీనిద్వారా మనం సాధించింది ఏమిటి అని ఒకసారి పునరాలోచించుకోవలసిన అవసరం ఉంది . ఆ వార్డులో రెండు స్కీములు ఎ , బి వున్నాయి . స్కీము ఎ ప్రకారం నికరజలాల మీద పంపిణీ మనకు 800 టిఎంసి, 700 టిఎంసి కర్ణాటకకు, 560 టిఎంసి మహారాష్ట్రకు ఏర్పాటుకావడం జరిగింది .

మ. 2.10

మిగులు జలాలను ఆంధ్ర రాష్ట్రానికి ఆనాడు కల్పించడం కూడా జరిగింది, ఓల్డ్ రైపేరియన్ రైట్స్ ప్రకారంగా. కాని ఈ రోజు కర్ణాటక మరొక ట్రిక్ ప్లే చేస్తోంది. కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసుకుని స్కీమ్-బి ని ఇంప్లిమెంట్ చేయమంటున్నారు. అంటే బచావత్ అవార్డ్ ప్రకారం 2060 టి.ఎం.సి.ల పైన వున్న మిగులు జలాలు ఆంధ్ర రాష్ట్రానికి వున్నాయి. స్కీమ్-బి ని ఇంప్లిమెంట్ చేయండని వారు అడుగుతున్నారు. ఇది అన్యాయం. ఇది అమలైతే కనుక మనం అన్యాయానికి గురి కాక తప్పదు. ముఖ్యంగా స్కీమ్-బి అమలైతే కేవలం కొన్ని సందర్భాలలో 15% మాత్రమే మిగులు జలాలపై హక్కు కల్పించబడుతుంది, కొన్ని సందర్భాలలో 25% మాత్రమే మనకు హక్కు కలిగే ప్రమాదం వుంది.

కాబట్టి ఈ స్కీమ్-బి మీద మనం కాన్‌సన్‌ట్రేట్ చేయకుండా నికర జలాల కోసం ట్రిబ్యునల్‌లో మన వాదనను వినిపించాలి తప్ప ఈ స్కీమ్-బి మీద ఎటువంటి పరిస్థితులలో కూడా కాన్‌సన్‌ట్రేట్ చేయకూడదు. మహాబలేశ్వర్ దగ్గర భారీ వర్షాలు పడతాయి. అదే రకంగా కర్ణాటకలో షిమోగా, శృంగేరి ఏరియాలలో భారీ వర్షాలు పడతాయి. మహాబలేశ్వర్‌లో పడే వర్షాలు కుండపోతగా 6 నెలలపాటు పడతాయి. 6 నెలల పాటు ఇళ్లలోంచి ఎవరూ బయటకు రారు. అట్లా పడితేనే మనకు నీరు వస్తుంది, అది దేవుడిచ్చిన వరం. అవన్నీ మనకు లేకుండా అడ్డుకట్ట వేసి రకరకాలైన పద్ధతులలో అన్యాయం చేయడానికి తయారవుతున్నారు వారు.

నేను ఒక్కటే కోరుకుంటున్నాను. ఈ స్కీమ్-బి కాని, మరొకటి కాని, చాలా జాగ్రత్తగా ఈ విషయాలలో జోక్యం చేసుకుని మన సమస్యలను మన ట్రిబ్యునల్ ఏర్పాటు అయిన తరువాత వారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుంది. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, నికర జలాలకు సంబంధించి ఎవార్డ్ పాస్ అయినా, ఆ నికర జలాలలో కేవలం 2/3 వంతు వరకు మాత్రమే ప్రాజక్టులు కట్టడానికి మనం అనుమతిని కోరుకున్నాము తప్ప, పూర్తి స్థాయిలో కడితే ఇబ్బంది కలుగుతుంది. 2/3 వంతు మాత్రమే ప్రాజక్టులు కట్టాలనే అంశాన్ని మనం ప్రత్యేకంగా ట్రిబ్యునల్ ముందుకు తీసుకువెళ్లాలి. అదే కాకుండా ఇప్పుడు వున్న కొయినా డ్యామ్ దగ్గర జరుగుతున్నది ఏదైతే వుందో దానిని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లవలసి వుంది. అనవసరంగా నీటిని అరేబియా సముద్రంలోకి తీసుకుపోయే పరిస్థితిని తీసుకువస్తున్నారు. ఆ నీరు కర్ణాటకకు, ఆంధ్ర రాష్ట్రానికి

వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలి. కుంభవృష్టి పడినపుడు మనకు నీరు అవసరం లేదు. కాని అటువంటి పరిస్థితి లేకుండా లీన్ పీరియడ్, అంటే వేసవి కాలంలో త్రాగునీటికి, సాగునీటికి, పవర్ జనరేషన్‌కు ఇబ్బంది వున్న టైమ్‌లో ఖచ్చితంగా నీరు మన బోర్డర్‌కు చేరే విధంగా ట్రిబ్యునల్ ముందర అపీల్ చేసుకోవాలి.

ఇంకొక విషయం ఏమిటంటే, కావేరి నదీజలాల మీద జరిగిన వివాదానికి సంబంధించి, తమిళనాడు వారు సుప్రీం కోర్టులో ఫైట్ చేసారు. తమిళనాడు గవర్నమెంట్‌కూ, వారి లీగల్ అడ్వైజర్లకూ, వారు చేసినటువంటి ఫైట్‌కు మనం అభినందనలు తెలియజేయాలి. ముఖ్యంగా నేను కోరుకునేదేమిటంటే, కావేరి నదీ జలాల విషయంలో తమిళనాడు రాష్ట్రం వారు ఏ విధంగా ఫైట్ చేసారో, అదే విధంగా మనం కూడా వారిలాగే లీగల్ అడ్వైజర్స్‌తో ఒక స్ట్రాంగ్ టీమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఇంచ్ బై ఇంచ్ వారికి అవగాహన కలిగి, ఎక్కడ మనం నష్టపోతామో, ఎక్కడ మనం లబ్ధి పొందమో అనే దాని మీద వారు ఫైట్ చేసారు. అదే స్పిరిట్‌తో మనం కూడా ఫైట్ చేయవలసిన అవసరం వుంది.

అదే కాకుండా ఈ రోజు తుంగభద్ర డ్యామ్ వుంది. వాస్తవంగా అనంతపురం, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలో వున్న రైతాంగం మొత్తం తుంగభద్ర డ్యామ్ మీద ఆధారపడి వున్నారు. అక్కడ ఒక చిన్న లోపం వుంది. దానిని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుపోతున్నాము. అక్కడ ఒక బోర్డ్ వుంది. తుంగభద్ర డ్యామ్ బోర్డ్ రెండు రాష్ట్రాలకూ సంబంధించింది. ఈ బోర్డ్ ఆధ్వర్యంలో, అజమాయిషీలో కెనాల్ సిస్టమ్‌లో వాటర్ రిలీజ్ అవుతోంది. లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ ఏదైతే కర్ణాటకలో పారుతోందో, నీటిపారుదలకు సహకరిస్తుందో, ఆ కెనాల్ సిస్టమ్ ఈ బోర్డ్ పరిధిలోకి రాదు. లెఫ్ట్ బ్రాంచ్ మెయిన్ కెనాల్ కూడా బోర్డ్ పరిధిలోకి తీసుకురావాలని ఖచ్చితంగా ట్రిబ్యునల్ ముందర మనం ప్రతిపాదనలు పెట్టాలి.

నాకు టైమ్ ఎక్కువగా ఇవ్వలేదు కాబట్టి ఒక్క విషయం మనవి చేస్తాను. ఒక వైపున తుంగభద్ర డ్యామ్, ఇంకొక వైపున కృష్ణానది క్రింద నాగార్జునసాగర్, కృష్ణా బ్యారేజ్, శ్రీశైలం ప్రాజక్ట్‌ల క్రింద లక్షలాది ఎకరాలు వున్నాయి. అదే విధంగా మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గౌరవ సభ్యులు, తెలంగాణాలోని ఇతర జిల్లాలకు చెందిన సభ్యులు కూడా తెలియజేసారు. ఇదే సందర్భంలో రాయలసీమకు సంబంధించి ఒక విషయం చెప్పాలి. శ్రీశైలం ప్రాజక్ట్ ఏదైతే వుందో, దాని క్రింద స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు మహత్తరమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. తెలుగు గంగ కాని, ఎస్.ఆర్.బి.సి. కాని, గాలేరు నగరి, హంద్రి నీవా వంటి పథకాలు రాయలసీమ కరువు తీర్చడానికి ఏర్పాటు చేసిన పథకాలు.

కొన్ని పూర్తయ్యాయి, కొన్ని ఇంకా జరుగుతున్నాయి, కొన్ని ఇంకా ప్రతిపాదనల స్థాయిలోనే వున్నాయి. కాని ఒక్క విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రాయలసీమలో నీరు పారాలని స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు కలలు కన్నారు. శ్రీశైలం దగ్గర వున్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద నీటి స్థాయి 844 అడుగులు మెయిన్టెయిన్ చేస్తేనే ఆ 4 జిల్లాలకూ నీరు అందుతుందని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా ఈ ట్రిబ్యునల్ వల్ల మనకు ఏమైనా లాభం వుంటుందా, వుండదా అనేది ఆలోచించాలి. నాకైతే నమ్మకం లేదు. నేను ఒకటే కోరుతున్నాను, మనం వున్న ఈ పరిస్థితులలో ఒకటే మార్గం కనపడుతోంది. వీలైతే రాజ్యాంగపరమైన మార్పులు తీసుకురావడం ఒకటి, ఆ రాజ్యాంగపరమైన మార్పులలో అంతర్రాష్ట్ర వివాదాలు వున్న ప్రాజక్ట్‌లు ఏవైతే వున్నాయో, వాటినన్నిటినీ కూడా యూనియన్ టెరిటరీలుగా డిక్లేర్ చేస్తే తప్ప ఈ సమస్య తీరదు. ఇంతకు ముందు యూనియన్ టెరిటరీలుగా వున్న గోవా, ఢిల్లీలు ఇప్పుడు స్వయం ప్రతిపత్తి కలిగిన రాష్ట్రాలుగా వున్నాయి. ఇంకా కొన్ని యూనియన్ టెరిటరీలుగానే వున్నాయి. అవి యూనియన్ టెరిటరీల ఆధ్వర్యంలోనే వుంటాయి. ఆ విధంగా రాజ్యాంగపరమైన మార్పు తీసుకొచ్చి యూనియన్ టెరిటరీలుగా తీసుకువస్తే తప్ప ఈ అన్యాయాలను ఎదుర్కోలేము, కంట్రోల్ చేయలేము, అక్రమ

కట్టడాలను ఎదుర్కోలేని పరిస్థితి వుంటుంది. ఇంకొక విషయం ఏమిటంటే, నేను రాష్ట్ర ప్రజల తరపున, వెనుకబడిన రాయలసీమ ప్రజల తరపున నా ప్రొటెస్ట్ లాడ్జ్ చేస్తున్నాను. ఒక గౌరవ శాసన సభ్యుడు ఆల్మట్టి డ్యామ్‌ను ఒక లెవెల్ వరకూ హైట్‌ను పెంచమని అన్నారు. నేను ఒకటే కోరుతున్నాను. నేను ఒక రిపోర్ట్ పంపిస్తాను. నాగార్జునసాగర్ ప్రాజక్ట్ కమెన్స్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు లెవెల్స్ చూడమనండి. 1967-68 నుంచి వున్న లెవెల్స్ నా దగ్గర వున్నాయి. నాగార్జున సాగర్‌లో అప్పుడు రిలీజ్ అయిన వాటర్ ఎంత, ఈ రోజు ఆల్మట్టి హైట్ పెంచిన తరువాత ఎంత వుంది అనే డిటెయిల్స్ నా దగ్గర వున్నాయి, మీకు పంపిస్తాను.

ఆ లెవెల్స్ అట్లాగే వుంటే కేవలం మహబూబ్‌నగర్ జిల్లాయే కాదు, రాయలసీమలోని 4 జిల్లాలు, మహబూబ్‌నగర్, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాలలోని లక్షలాది ఎకరాలు సర్వనాశనం అయ్యే పరిస్థితులు వస్తాయి.
మ.2.20

గుంటూరు, ఖమ్మం, నల్గొండ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇవన్నీ సర్వనాశనం అయ్యే పరిస్థితికి వచ్చాయి. కృష్ణా జిల్లా మొత్తం కూడా ఎఫెక్టు అయ్యే పరిస్థితి వస్తుంది. ఈ డ్యామ్ ఎత్తు పెరిగితే చుక్క నీరు రాదు. ఒక వైపు పవర్ జనరేషన్ సర్వ నాశనమౌతోంది. సాగునీటికి అవకాశం రాకుండా ఉంది. ఈ సంవత్సరం దీని వల్ల జరిగిన నష్టమెంతో అంచనా వేయాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. సాగునీరు లేక రైతులు ఎంత బాధ పడ్డారు, పవర్ జనరేషన్ లేక రాష్ట్రం ఎన్ని వేల కోట్ల రూపాయలునష్టపోయింది, పైసా పైసా చొప్పున అంచనా వేసి సుప్రీమ్ కోర్టుకి వెళ్లైనా నష్ట పరిహారాన్ని కర్నాటక, మహారాష్ట్ర లనుండి వసూలు చేయాలని కోరుతున్నాను. ఈ అంతర్రాష్ట్రాలకు సంబంధించిన డ్యామ్స్‌ని యూనియన్ టెరిటరీలుగా డిక్లేర్ చేయించే పరిస్థితి తీసుకురావాలని కోరుతున్నాను. ఈ అకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై జవాన్, జై కిసాన్.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- అధ్యక్ష, నేను ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన, ఆల్ పార్టీ మీటింగ్‌కి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా అదృష్టవశాత్తు అటెండ్ కావడం జరిగింది. అలాగే మంత్రి గారి అధ్యక్షతన జరిగిన ఆల్ పార్టీ మీటింగ్‌కి కూడా అటెండ్ అయ్యాను. నాగార్జున సాగర్ ఆయకట్టు దారుల సమావేశానికి కూడా హాజరయ్యాను. కృష్ణా జలాలు పారడంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది. మెట్ట, కరవు ప్రాంతాలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి దానిని రీ డిస్ట్రిబ్యూట్ చేయాలి. మరో మారు బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకారం, వాటర్ అలకేషన్ చేసినటువంటి ప్రాజక్టులకు నీరు రాకుండా ఉంది. కాబట్టి, దీనిని ప్రాపర్‌గా ఎగ్జామిన్ చేసి రీ డిస్ట్రిబ్యూషన్ చేయాలి. అఖిలపక్షంలో డిస్కషన్స్ జరిగిన తరువత ట్రిబ్యూనల్‌కి వెళ్లాల్సి ఉంటుందని చాలా క్లియర్‌గా మా పార్టీ తరపున చెప్పడం జరిగింది. మంత్రి గారు సమావేశంలో చెప్పినట్లు కాకుండా, యాక్ట్ ప్రకారంగా.....

( అంతరాయం )

పార్టీ తరపున చెపుతున్నాము.

శ్రీ కడియం శ్రీహరి:-అధ్యక్షా, ఆ రోజు మైసూరారెడ్డి, గోవర్ధనరెడ్డి గార్లు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులుగా అఖిల పక్ష సమావేశానికి రావడం జరిగింది. సమావేశంలో మాట్లాడారు. తరువాత వెంటనే ప్రెస్ మీట్ పెట్టారు. ఇవే మాటలు ప్రెస్ ముందు చెప్పారు. మైసూరారెడ్డి గారు ఆరోజు ''ఇది గోవర్ధనరెడ్డి గారి వ్యక్తిగత అభిప్రాయం అని, పార్టీ అభిప్రాయం కాదని'' చెప్పారు.

ఇప్పుడు మా పార్టీ అభిప్రాయముని చెపుతున్నారు. సభలో సి.ఎల్.పి. లీడర్ ఉన్నారు. ఏది పార్టీ అభిప్రాయంగా తీసుకోవాలో, ఎవర్ని పార్టీ డెలిగేట్స్‌గా తీసుకోవాలో మాకు అర్థం కావడం లేదు. అది వారు దయచేసి చెపితే బాగుంటుంది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు దయచేసి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వ్రాసిన రెండు లేఖలను చదవాలి. తరువాత పార్టీ అభిప్రాయం ఏమిటో వారికే తెలుస్తుంది. కృష్ణానది నీరు బచావత్ అవార్డు ట్రిబ్యునల్‌లో అవార్డు చేసిన ప్రకారం ప్రాజక్టుల్లో ఏ విధంగా పారుతుంది, ఒక వేళ పారకపోతే వాటిని మెట్ట ప్రాంతాల వారికి, కరువు ప్రాంతాల వారికి లాభం జరిగేట్లు రీ డిస్ట్రిబ్యూషన్ చేయాల్సిన అవసరం ఉంటుందని, దాని తరువాత బచావత్ ట్రిబ్యూనల్‌కి మన కేసుని ప్రజంట్ చేయాల్సి ఉంటుందని చెప్పాము. మంత్రి గారు ఒక నెల రోజుల్లోపు వెంటనే బచావత్ ట్రిబ్యునల్ ముందు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందు పంపకపోతే నష్టం జరుగుతుందని ఆనాడు చెప్పారు. మంత్రిగారు దయచేసి ట్రిబ్యునల్ యాక్ట్‌ని ఒకపర్యాయం చదువుకొంటే తెలుస్తుంది. అందులో చాలా క్లియర్‌గా చెప్పారు. ఏదైనా రాష్ట్రం కంప్లయింట్ చేసిన తరువాత ఒక సంవత్సరం లోపు మిగతా రాష్ట్రాలు కేసు సబ్మిట్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. కాబట్టి, మంత్రిగారు ఎందుకని అఖిల పక్షం సమావేశాని హాజరైన కాంగ్రెస్, సి.పి.ఐ.ఎమ్. ఇతర పార్టీల వారిని తప్పుద్రోవ పట్టించడానికి ప్రయత్నం చేశారని అడుగుతున్నాను. ఆనాటి అఖిల పక్ష సమావేశంలో ఈ విషయమై క్షుణ్ణంగా చర్చించకుండా .. why he is trying to hurry the issue... అడుగుతున్నాను. మీకు ఒక సంవత్సర కాలం సమయం ఉంది. కానీ, ఆ విధంగా కాకుండా, మీరు ప్రజలను తప్పుద్రోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నష్టం కలిగిస్తోందని మాట్లాడడం ధర్మమా అని అడుగుతున్నాను. నాగార్జునసాగర్‌లో 110 టిఎమ్‌సి వాటర్ తెలంగాణా ప్రాంతానికి రావాలని అలాట్‌మెంట్ ఉంది. తెలంగాణ ప్రాంతానికి ఏ ప్రాజక్టు ద్వారా ఎంత నీరు అలాట్‌మెంట్ జరిగిందని శాసనసభలో ప్రశ్న అడగ్గా, ఎంతెంత అలాటయిందో చెప్పారు. సంతోషం. కానీ, ఆల్ పార్టీ మీటింగ్‌లో ఏ విధంగా నీరు వాడుకొన్నారో చెప్పాలని కోరాము, అదే విధంగా మా పార్టీ ప్రెసిడెంట్ గారు అడిగినా దానికి సమాధానం చెప్పలేదు. ప్రాపర్‌గా చర్చించుకొని, మెట్ట ప్రాంతాలకు అన్యాయం జరగకుండా కరువు ప్రాంతాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం పై ఉంది. ఆ ధర్మాన్ని నిర్వర్తించుకొంటూ ఈ ప్రభుత్వం హరీబరీగా వెళ్లి మేము చెప్పిందే వేదం, మీరు దానిని ఒప్పుకోవాలని అనడం ఎంతవరకు సబబో మీరే ఆలోచించండి. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం నాగార్జునసాగర్, లెండి, పైరా తదితర ప్రాజక్టులు ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్‌ది ఎంత ఉంది. దీని ప్రకారం 295 టిఎమ్‌సి నికర జలాలు తెలంగాణా ప్రాంతానికి కేటాయించినట్లు మంత్రి గారు చూపించారు. మీరిచ్చిన ప్రాజక్టువైజ్‌గా ఎంత నీరు తెలంగాణా ప్రాంతానికి వచ్చిందో ఆలోచన చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను. 155 టిఎమ్‌సిలు మైనర్ ఇరిగేషన్ కలుపుకొని తెలంగాణా ప్రాంతానికి రాలేదు. అందులో కూడా కేవలం 140 టిఎమ్‌సిల నీరు మాత్రమే తెలంగాణాకి ఉపయోగపడింది. కాబట్టి, తెలంగాణాకి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌లో 90 టిఎమ్‌సిల నీటిని తెలంగాణా ప్రాంతానికి చిన్న చెరువులు ఉపయోగించుకొంటున్నామని మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 1956వ సంవత్సంలో 11 లక్షల ఎకరాలకు చిన్న నీటి పారుదల చెరువుల క్రింద నీరు పారుతుంటే కేవలం 2లక్షల88వేల ఎకరాలకు కుదించుకుపోయింది. 1999 నాటికి అంటే 30% కంటే తక్కువ నీరు వచ్చింది. అది మైనర్ ఇరిగేషన్ క్రింద ఉపయోగపడుతోంది. నాగార్జున సాగర్‌లో 110 టిఎమ్‌సిల నీరు బచావత్ ట్రిబ్యునల్ అలాట్‌మెంట్ చేస్తే ఈ రోజు 70 టిఎమ్‌సి ల నీరు నాగార్జున సాగర్ లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కి ఉపయోగ పడడం లేదు.

మ. 2.30

కాబట్టి ఆ రోజు ఉన్నటువంటి ముఖ్యమంత్రులు, బ్రహ్మానంద రెడ్డి, వెంగళరావు, తర్వాత పి.వి. నరసింహా రావు గార్లు అందరూ కలిసి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వద్దకు రావడం, అక్కడకు రైతులు రావడం వారితో పరిస్థితులను చర్చించడం జరిగింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ ద్వారా నిర్మించాలన్న నిర్ణయం తీసుకున్నారు. తర్వాత స్వర్గీయ

ఎన్.టి.రామారావు గారు అందుకు గాను ఫౌండేషన్ వేయడం, శంకు స్థాపన చేయడం జరిగాయి. అఖిల పక్షాలు మూడు సార్లు సమావేశం జరిపితే, మూడు సార్లూ కూడా టన్నెల్స్ ద్వారా నీరు రావాలన్న నిర్ణయమే సభ్యులు తీసుకున్నారు.

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

మమ్మల్నడగడం కాదు మీరేమి చేశారో అడగవద్దా? 20 సంవత్సరాల కాలంలో 15 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. కాబట్టి ఏమి చేశారని చెప్పి మమ్మల్ని అడిగే అధికారం మీకు లేదని చెబుతున్నాను. ఎందుకంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వచ్చింది 1980 సంవత్సరం తర్వాత. కాబట్టి తర్వాత అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎవరిది? మీదే. తర్వాత 5 సంవత్సరాల కాలం ఏమి చేశారని మీరు మమ్మల్ని ఇప్పుడు అడుగుతున్నారు. మా ఇన్వాల్వమెంట్ తోనే దానికి క్లియరెన్స్ తీసుకు వచ్చాం. సర్వే చేయించాము. గ్లోబల్ టెండర్స్ పిలిచాము. ఇన్ని జరిగాయి. మరి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్లోబల్ టెండర్స్ విషయంలో చర్య తీసుకో లేదు. దానిని క్యాన్సిల్ చేశారు.

నేను ఒకటి అడుగుతున్నాను , ప్రపంచంలో ఎక్కడా కూడా ఇన్ని లిఫ్ట్ ద్వారా ఫ్లోయింగ్ చేసే అవకాశం ఉన్నటువంటి ప్రాజెక్టులను ఏదేశంలోనైనా, ఎవరైనా కట్టారా అని అడుగుతున్నాను . నిన్న ముఖ్యమంత్రి గారు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లాభం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చారు. లాభం లేదని అనుకుంటూ 3 లక్షల ఎకరాలకు చేయడానికి ప్రాజెక్టును ఏ విధంగా నిర్మిస్తున్నారని నేను అడుగుతున్నాను. తెలంగాణా ప్రాజెక్టులన్నీ లిఫ్ట్ , కోస్టల్ ఏరియా ప్రాజెక్టులన్నీ ఫ్లో ఇరిగేషన్. వాహ్, వండ్రఫుల్ అండీ. అదేమిటి అని అడిగితే ఆంధ్ర ప్రదేశ్ సమగ్రతను కాపాడాలి, కాపాడేందుకు అందరం ఒకటి కావాలి అంటారు. ఎందుకయ్యా, ఈమాటలు? ఎక్కడయ్యా మీరు సమగ్రతను కాపాడుతున్నది? తెలంగాణాను పీల్చి పిప్పి చేసి కరువు ప్రాంతం చేయడానికా? ఏమన్నా అంటే మీరు ప్రాంతీయ దృక్పథంతో మాట్లాడుతున్నారంటున్నారు. మరి ఆంధ్ర ప్రదేశ్ సమగ్రతను కాపాడటం కోసం మీరు ఏమి చేశారు? ఏమిచేశారు చెప్పండి?

(అంతరాయం )

నాగార్జున సాగర్ ప్రాజెక్టు వాటరంతా కృష్ణా డెల్టాకు, వెస్ట్ గోదావరికి పోతుంది. ఖమ్మం జిల్లా కు రావడం లేదు. మరో ఘోరమైన విషయం ఏమిటంటే ఆ ఏరియా మాత్రం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఏరియా లో ఉంది. కాని దానికి వాటర్ మాత్రం రాదు. నల్గొండ, ఖమ్మం, కృష్ణా గుంటూరు, ప్రకాశం 5 జిల్లాలకు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుంచి నీళ్లు పారాల్సి ఉంది. కానీ ఈ ప్రభుత్వం యొక్క గొప్పతనం వల్ల పవర్ ప్రొడక్షన్ పేరిట కృష్ణా డెల్టాలో 10 లక్షల ఎకరాలకు నీరు తరలించారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు మాత్రం నీరు లేదు. తర్వాత అఖిల పక్ష సమావేశం జరిగింది. రైతులు , ఎమ్ఎల్ఏలు, ఎమ్‌పి లు అందరూ ఆ సమావేశానికి వచ్చారు. అందులో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది ఇక ముందు కూడా నీళ్లు వస్తాయి. 5 లక్షల ఎకరాలకు నీళ్లు రైట్ అండ్ లెఫ్ట్ కెనాల్స్ ద్వారా వదులు తామని చెప్పడం జరిగింది.అందరూ ఆ నిర్ణయానికి ఒప్పుకున్నారు. నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ పాపం మంత్రి గారు బకరా లాగా నిర్ణయం తీసుకోవడం మాత్రం చేశారు. ఆ నిర్ణయం తీసుకున్నపుడు మేమందరం కూడా ఉన్నాము. తర్వాత వారం రోజులకు ముఖ్యమంత్రి గారు , మంత్రి గారికి అవగాహన లేదు , ఫలో, మొత్తం నీటిని బంద్ చేయాల్సిందే అని చెప్పారు. 15 రోజులు నీరు పారకం ద్వారా నాట్లు పెట్టుకున్న తర్వాత రైతులకు నీరు లేకుండాపోయింది. కెనాల్ బంద్ కావడంతో రైతులకు నీరు రాకుండా ఐపోయింది. పాపం, మీ ఎమ్ఎల్ఏలు గుండు చేయించుకున్నారు, నీళ్లు కావాలని. ఈ విధంగా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఏరియాకు మాత్రం అన్యాయం ఎప్పుడూ జరుగుతూనే ఉంది. కృష్ణా డెల్టాకు లాస్ట్ మరియు లాస్ట్ బిఫోర్ ఇయర్ కూడా నీళ్లు ఇచ్చారు. ఈ విధంగా మీ ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లు గ్రహించి ఇక ముందు నాగార్జున సాగర్ ఆయకట్ లో ప్రాజెక్టులో నీటిని బిల్డప్

చేయండి. ప్రాజెక్ట్ కింద 530 అడుగులు నీరు నిల్వ ఉంటేనే పవర్ జనరేట్ చేయాలి. 530 అడుగులకన్నా క్రిందకు నీరు ఉన్నా, 500 అడుగుల నీరు ఉన్నా కూడా మీరు పవర్ జనరేట్ చేయడం ఏమి తమాషా అండి ఇది?

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మించింది ఇరిగేషన్ కొరకు. అందుకు సరిపడా నీరు ఉంటే మీరు పవర్ జనరేట్ చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ వాటర్ పవర్ జనరేషన్ కొరకు ఏర్పాటు చేయబడ్డాయి. కానీ ఆ నీరు ఇరిగేషన్‌కు ఐపోతున్నాయి. నాగార్జున సాగర్ వాటర్ పవర్ జనరేషన్‌కు పోతున్నాయి. ఏమిటండీ ఈ తమాషా? ఆంధ్ర ప్రదేశ్‌ను కాపాడే అధికారం మీకు లేదు. మీరు తెలంగాణాను అన్యాయం చేశారు. అదే విధంగా రాయలసీమకు అన్యాయం చేస్తున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వానికి ఒక్క రోజు కూడా అధికారంలో ఉండే అర్హత లేదని తెలియజేస్తున్నాను.

పుచ్చలపల్లి సుందరయ్య గారు అంటే మన రాష్ట్ర ప్రజలందరికీ గౌరవం ఉంది. ఈ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు , అన్ని జిల్లాల ప్రజలకు కనీసం ఒక పంటకైనా నీరు రావాలని , ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ విషయమై ఆయన అసెంబ్లీలో కూడా చెప్పడం జరిగింది. ప్రస్తుతం పరిస్థితులు ఎలా ఉన్నాయంటే కడుపు నిండిన వారికే మళ్లీ నీరు కావాలి. కడుపు నిండని వారికి నీరు వద్దు అనే రీతిలో ఈ ప్రభుత్వం ఉంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్రిబ్యునల్‌కు పోయి మొట్టమొదట అన్ని ప్రాంతాలలో ఉన్న రైతులకు వరి పంటకు కాకపోయినా, కనీసం ఒక్క పంటకు అయినా నీరు ఇవ్వాలని , డ్రై ఏరియాలలో అన్ని పంటలకు నీరు ఇవ్వాలని చెప్పి ఒక ప్రణాళిక చేయాలి. పుచ్చలపల్లి సుందరయ్యగారి ప్రబోధం గురించి ఒకసారి మీరు ఆలోచన చేయండి. ఆయన చెప్పిన విషయం మీ అందరికీ తెలుసు. తెలియంది కాదు.

నేను చెప్పేది ఒకటే మెదక్‌కు నీరు లేదు. ఫ్లోరైడ్ వాటర్ త్రాగవలసి వస్తున్నది . కృష్ణా జలాల నిర్ణయం మూలంగా అక్కడ రెండు పంటలు పండుతున్నాయి. మళ్లీ 3 వ పంటకు పులిచింతల ప్రాజెక్టు కావాలని వారు అడుగుతున్నారు. ఆల్ పొలిటికల్ పార్టీలు కలసి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ అఖిల పక్ష సమావేశం లో చేయబడిన నిర్ణయాలన్నీ పెండింగ్ ప్రాజెక్టులు కంప్లీట్ అయిన తర్వాత పులిచింతల గురించి మాట్లాడాలి.

హైదరాబాదు పట్టణానికి త్రాగు నీరు లేదు. కాబట్టి సింగూరులో డ్యామ్ కట్టడం జరిగింది. ఒక వైపుతో తాత్కాలికంగా నగరానికి నీరు తీసుకుపోతాము. తర్వాత కృష్ణా నదీ జలాలు తీసుకు వస్తాము అని ఆనాడు ప్రభుత్వం అన్నది. కానీ ఈ రోజు ఆ విషయం ఏమైంది? సింగూరు ప్రాజెక్టు చేయడం మూలంగా నిజాంసాగర్‌కు నీళ్లు పోయాయి. మెదక్ జిల్లాకు నీళ్లు లేవు . అచ్చంపల్లి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టారు. దాని నుంచి హైదరాబాదు సిటీకి నీరు ఇచ్చి శాశ్వతంగా నల్గొండ జిల్లాకు నీరు లేకుండా చేస్తున్నారు. ఇదీ మీరు చేస్తున్న విధానం. ఆ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం ? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నాగార్జున సాగర్ ఆయకట్ తక్కువ అయ్యేది కాదు . దాని వల్ల శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ చేయాలని ఏ నిర్ణయం ఐతే తీసుకున్నారో , దాని ప్రకారం నికర జలాలు నాగార్జున సాగర్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు ఉన్నాయి. కాబట్టి వెంటనే టన్నెల్ నిర్మించి ఆ టన్నెల్ ద్వారా నీళ్లు తీసుకు రావాలి. నల్గొండ, తెలంగాణా ప్రజలు లిఫ్ట్‌తో సంతృప్తి పడరని మనవి చేస్తున్నాను.

కరెంట్ బిల్ ఎవరు కడతారు? కరెంటు ఎక్కడ ఉంది? వీటన్నిటినీ ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మీరు తెలంగాణా ప్రజలను మోసం చేస్తే, రాయల సీమ ప్రజలను మోసం చేస్తే ఆ రెండు ప్రాంతాల ప్రజలు, మెట్ట ప్రాంతాల రైతులు ఎవరూ కూడా మిమ్మల్ని క్షమించరన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. కరువు ప్రాంతాల, మెట్ట ప్రాంతాల రైతులకు శాశ్వతంగా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా ఫ్రీ ఎలక్ట్రిసిటీ ని ఇవ్వాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్, జై తెలంగాణా .

మ.2.40

శ్రీ కడియం శ్రీహరి:అధ్యక్షా, కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి త్వరలో ఏర్పాటు చేయబోయే ట్రిబునల్ ముందు మన వాదనలు ఏరకంగా ఉండాలనే అంశం పైన చర్చ జరుగుతోంది.

(అంతరాయం)

దానికి సంబంధించి ఈ రోజు సభలో గౌరవ సభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రభుత్వానికి అదనంగా సలహాలు, సూచనలు అందచేస్తారని భావించడం జరిగింది. మాట్లాడిన గౌరవ సభ్యులు చాలామంది కంప్లైంట్సులోఉన్న 9 అంశాల పైన , ఆ 9 అంశాలలో ఉన్న సబ్‌స్టెన్సుపైన అది మనకు ఏమేరకు ఉపయోగపడుతుందీ విషయాలపైన ఎక్కువగా స్పందించలేదు. అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడమని విజ్ఞప్తి చేసినా మనం కొన్ని కాంట్రవర్సీ ఇష్యూస్‌ను కూడా ఈ రోజు చర్చ చేయడం జరిగింది. కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్సుకు సంబంధించి కాని కావేరి వాటర్ డిస్‌ప్యూట్సుకు సంబంధించి కాని ఆయా రాష్ట్రాలలో ఉన్న అన్నీ రాజకీయ పార్టీలు ఆయా ప్రభుత్వాలకు మద్దతునిస్తూ ఒకే త్రాటిపైకి వచ్చి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తావుంటే మనయొక్క పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా వుందని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. కర్నాటకకు వ్యతిరేకంగా తమిళనాడులో ఉన్న అన్ని పార్టీలు, తమిళనాడుకు వ్యతిరేకంగా కర్నాటకలోని అన్నీ పార్టీలు, వారి రాష్ట్ర ప్రయోజనాలను వారుదృష్టిలో పెట్టుకొని ఒకే త్రాటిపైకి వచ్చి రాష్ట్ర ప్రయోజనాలను ముందుగా కాపాడుకొనేందుకు ఆలోచన చేసి పోరాటం చేస్తున్న తరుణంలో ఈ నాడు కొత్తగా ఏర్పాటు చేయబోయో ట్రిబునల్ ముందు మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోడానికి మనం ఏ రకమైన వాదన ఉండలనే విషయంలో ఏకత్రాటిపైకి రాకపోవడం చాలా విచారకరమైన విషయం అని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను. ప్రధానంగా బచావత్ అవార్డుకు సంబంధించి , బచావత్ అవార్డు ఏ రకంగా ఇచ్చింది అది రాష్ట్ర ప్రయోజనాలు ఏ రకంగా ఉపయోగపడ్డది, బచావత్ అవార్డు ముందు మన వాదనలు ఏరకంగా ఉన్నాయి అనే విషయాలలో ఇప్పుడు కనుక వెళితే చాలా మంది సభ్యులు ఆ విషయాలు మాట్లాడారు. ఆ విషయాలలోకి వెళితే అది ఇప్పుడు సబబుగా ఉండదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎందుకంటే 1976లో బచావత్ అవార్డు వచ్చింది. 1976 నుంచి ఇప్పటివరకు బచావత్ అవార్డు అమలులో వుంది. ఆ అవార్డును మనందరం కూడా గౌరవిస్తున్నాము. ఆ సందర్భంలోకి తిరిగి ఆ అవార్డు విషయాలు అన్నీ చర్చికోవడం సరైన అంశం కాదు అని చెప్పి ఈ సందర్భంగా సవినయంగా తెలియచేసుకుంటున్నాను. అవార్డు ముందే కాని అవార్డు తరువాత కాని ఏ రాజకీయ పార్టీలు ఈ రాష్ట్రంలో పాలనలో ఉన్నాయి. ఏ రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కొరకు ఏ రకంగా ప్రయత్నం చేసాయో అవార్డు ముందు కాని అవార్డు తరువాత కాని ఎవరు మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా ఉన్నారు. ఏ పార్టీ ఆ నాడు పరిపాలన చేసింది ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. కాబట్టి దాని గురించి మళ్లీ మనం ఒకసారి వెళితే రాజకీయ వివాదలకు దారి తీస్తుంది. మీరు తప్పు చేశారని నేను, నేను తప్పు చేశానని మీరు, చివరికి అసలు విషయంలోకి రాకుండా వెళ్లే ప్రమాదం ఉంటుందని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను.బచావత్ అవార్డు ప్రకారం మొత్తం కృష్ణా నదిలో 2060టిఎంసి నికర జలాలు ఉన్నాయని అంచనా వేయడం జరిగింది. దాదాపు 70 టిఎంసిలు రిటర్న్‌ఫ్లో, రిజనరేటర్ వాటర్ ఉంటుందని అంచనా వేయడం జరిగింది. బచావత్ అవార్డు ప్రకారం మహారాష్ట్రకు 585 టిఎంసిలు, కర్నాటకకు 734 టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలు ఇవ్వడం జరిగింది. ఆ నాడు బచావత్ అవార్డు ఆ ట్రిబునల్ ప్రధానంగా ఏ ఆధారంగాఇది చేశారు చర్చ చేసుకుంటున్నప్పుడు ఆ నాడు ఉన్న యుటిలైజేషన్ దృష్టిలో పెట్టుకొని యుటిలైజేషన్ ప్రొటక్టు చేయాలని ఆలోచనతో మాత్రం ఈ యొక్క అవార్డు ఆ రోజు పాస్ చేయడం జరిగింది. ఆ నాడు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 749 టిఎంసిలు యుటిలైజేషన్ సెప్టెంబరు 1960 వరకు ఉన్నట్లు అంచనా వేయడం జరిగింది. 749 టిఎంసిలు ప్రత్యేకంగా 51 టిఎంసిలు మనకు అదనంగా ఇచ్చి 800 టిఎంసిలు అవార్డు ఇచ్చారు. అదే విధంగా రిటర్న్‌ఫ్లో 70 టిఎంసిలలో 11 టిఎంసిలు ఇచ్చారు. ఆ

రకంగామనకు 811 టిఎంసిలు ఆ రోజు అందుబాటులోకి వచ్చింది. బచావత్ అవార్డు అంటే కొంచము వివరంగా చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాను. ఎందుకంటే మాట్లేడేటప్పుడు ఒక్కొకరు ఒక్కొక రకంగా మాట్లాడుతున్నారు దాని గురించి కొంచెము వివరంగాచెప్పాలని అనుకుంటున్నాను. బచావత్ అవార్డు, ఆ నాడు బచావత్ స్కీమ్ ఎ, స్కీమ్ బి అని రెండు స్కీమ్స్‌ని వాళ్లే కాంటెమ్‌ప్లేట్ చేయడం జరిగింది. అయితే స్కీమ్ బికి సంబందించి రైపేరియన్ స్టేట్సు కన్‌సెన్సుకు రాకపోవడంవల్ల కృష్ణావ్యాలీ అథారిటి ఏర్పాటు చేయాలంటే పార్లమెంటులో బిల్లు తీసుకురావలసి ఉండడంవల్ల ఆ నాడు రాష్ట్రాల మధ్యన ఈ స్కీమ్ బికి సంబంధించి కన్‌సెస్ రాకపోవడంవలన స్కీమ్ ఎ నే అప్రూవ్ చేయడం జరిగింది. స్కీమ్ ఎ మాత్రమే గజిట్‌లో పబ్లికేషన్ వచ్చింది. స్కీమ్ బి మాత్రం గజిట్ పబ్లికేషన్ రాలేదు. ఆ రకంగా అవార్డు డిక్రిలో స్కీమ్ ఎ మాత్రం పొందుపర్చడం జరిగింది. ఎప్పుడు డిక్రిలో స్కీమ్ బి లేదని విషయాన్ని దయచేసి గౌరవ సభ్యులు అందరు కూడా అర్థం చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. అయితే కర్నాటక ప్రభుత్వం ఒఎస్1/1997 ప్రకారం కాని లేదు . తరువాత సుప్రీంమ్ కోర్టుకు వెళ్లిన విషయంలో వాళ్లయొక్క ఆర్గ్యుమెంటు అంత కూడా స్కీమ్ బి కావాలని అడుగుతూవచ్చారు. ప్రధానంగా ఒఎస్1/1997 ఆ విధంగా మనం వేసిన ఒఎస్2/1997 ఆ నాడు కర్నాటక ప్రభుత్వం లేవనెత్తిన అంశాలను సుప్రీమ్ కోర్టు చాలా స్పష్టంగా ప్రక్కన పెట్టడం జరిగింది. దానికి ప్రధానమైన కారణం ఏమంటే ఆ నాడు సుప్రీమ్ కోర్టు అబ్జర్వేషన్ కూడా ఏమంటే ట్రిబునల్ స్కీమ్ బి ని గజిట్ చేయలేదు ట్రిబునల్ స్కీమ్ బిని డిక్రీలో పెట్టలేదు. కాబట్టి ఆ స్కీమ్ బి గురించి మేము తిరిగి దాని పైన జడ్జిమెంటు ఇవ్వవలసిన అవసరం లేదు. ఇది వాటర్ డిస్‌ప్యూట్సు క్రిందకు వస్తుంది కాబట్టి మీరు వాటర్ డిస్‌ప్యూట్సు తేల్చుకోదల్చుకుంటే -- you go before the Tribunal అని చెప్పి ఆ నాడు సుప్రీంమ్ కోర్టు చాలా చక్కగా అబ్జర్వ్ చేయడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. కర్నాటక యొక్క ఆర్గ్యుమెంటుకు బేసిస్ అనేది లేదని సుప్రీంమ్‌కోర్టు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మనం దురదృష్టవశాత్తు మనం మాత్రం స్కీమ్ ఎ గురించి స్కీమ్ బి గురించి ఏది డిక్రిలో వుందో ఏది డిక్రిలో లేదో, ఏది గజిట్ పబ్లికేషన్ చేసిందో, ఏది గజిట్ పబ్లికేషన్ చేయలేదో తెలుసుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడే పరిస్థితి రావడం చాలా దురదృష్టకరమైన విషయం అని చెప్పి ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ అవార్డు 31, మే, 2000 వరకు మాత్రమే అమలులో ఉంటుంది 31, మే, 2000 తరువాత ఈ యొక్క అవార్డు రెవ్యూచేయడానికి అవకాశా లు ఉన్నాయి . ఏ ఒక్క రైపేరియన్ స్టేట్ గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వెళ్లి కొత్త ట్రిబునల్ ఏర్పాటు చేయాలంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా కొత్త ట్రిబునల్ ఏర్పాటు చేయాలని కూడా ఆ రోజే చాలా స్పష్టంగా చెప్పారు. ఇంకొటి కూడా ఆ యొక్క అవార్డులో ఉంది క్లాజ్ 14లో చాలా స్పష్టంగా చెపాం. ఒకవేళ కొత్త ట్రిబునల్ వచ్చిన టోటల్ యాలికేషన్సు కాని షేరింగ్‌ను కాని రెవ్యూ చేయవలసిన పరిస్థితి కాని వచ్చిన ఆ రోజున ఉన్న యుటిలైజేషన్ ప్రొటక్టు చేయాలని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ నాడు మనం కొత్త ట్రిబునల్‌కు వెళ్లేముందు మనకు అడ్వాంటేజి ఉంటుందా, డిజ్‌అడ్వాంటేజి వుంటుందా అని జి. చిన్నారెడ్డిగారు అన్నారు.

మ.2.50

అవార్డ్‌లో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. క్రొత్త ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ చేసిన రోజున వివిధ రాష్ట్రాలన యుటిలైజేషన్‌ను ప్రొటెక్ట్ చేయాలని చాలా స్పష్టంగా పేర్కొనటం జరిగింది. కనుక మనకు ఇటువంటి సమస్య రాదని ఈ సందర్భంగా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. యుటిలైజేషన్‌కు సంబంధించినంతవరకు మనకు తప్పనిసరిగా ఆ అవార్డ్ ప్రకారం ప్రొటెక్షన్ దొరుకుతుందని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినంతవరకు ప్రాజెక్ట్‌ల విషయంలో ఆనాడు బచావత్ కమిటి విషయమై కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ ముందు మన వాదన సరిగా వినిపించలేదనే ప్రశ్న కూడా వచ్చింది. వాస్తవంగా ఆనాడు మనం 2,800 టి.ఎం.సి.లకు ప్రతిపాదన పెట్టాము. ఆ 2,800 టి.ఎం.సి.లలో ఆనాడు మనం అడిగింది అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ ఎక్స్‌టెన్షన్, సంగమేశ్వర కెనాల్, భీమా ప్రాజెక్ట్, ఎస్.ఎస్.పి. స్టేజ్-3 క్రింద 69 టి.ఎం.సి.లు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌లు అడిగాము. అవార్డ్‌లో చాలా స్పష్టంగా పేర్కొనటం జరిగింది. బచావత్ అవార్డ్ పేజ్ నంబర్లు 96, 97, 98, 99లలో వారు చాలా స్పష్టంగా డిస్కస్‌చేశారు. పేజ్ నంబర్ 96లో ఎక్స్‌టెన్షన్ ఆఫ్ తుంగభద్రా

లెఫ్ట్ బ్యాంక్ లో లెవల్ కెనాల్ టు ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా పేజ్ నంబర్ 98లో ఎక్స్‌టెన్షన్ ఆఫ్ ప్రాజెక్ట్ ఆన్ ది భీమా, అదేవిధంగా పేజ్ నంబర్ 99లో ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ టు ఆంధ్రప్రదేశ్‌ల విషయమై పేర్కొనటం జరిగింది. ఆవిధంగా ఆయా పేజీలలో ఈ ప్రాజెక్ట్‌లగురించి అవార్డ్‌లో డిస్కస్‌చేసి నీటికి నీటిని ఎలొకేట్ చేయటానికి బచావత్ కమిటీలో వారు అగ్రీ కాలేదు. ఎలొకేషన్‌కు సంబంధించి ఈ ప్రాజెక్ట్‌లను ఆనాడు నెగెటివ్ చేయటం జరిగిందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్ట్‌లను కాపాడుకునే విషయంలో ఈనాడు మనం చాలా స్పష్టమైన వైఖరి అవలంభించాలి. ఆలమట్టిడ్యామ్‌గురించి ఈనాడు మాట్లాడారు. ఆలమట్టి డ్యామ్‌యొక్క హైట్‌ను పెంచటంవలన రాష్ట్రానికి మనం ఆలమట్టినుండి నీటిని తెచ్చుకునే అవకాశం ఉంటుందని, మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు తెచ్చుకునే అవకాశం ఉంటుందని మాట్లాడటం జరిగింది. కర్ణాటక రాష్ట్రం నదీజలాల పంపిణీ విషయంలోగాని, కృష్ణా రివర్ వాటర్ కావచ్చు, కావేరి రివర్ వాటర్ కావచ్చు, లోయర్ రైపేరియన్ స్టేట్స్ అయిన ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, తమిళ నాడులతో ఏరకంగా బిహేవ్ చేస్తుందో మనం గమనిస్తున్నాము. మనకు ఉన్న అనుభవాలు మనకు ఉన్నాయి. తుంగభద్ర డ్యామ్ విషయంలోగాని, హైలెవల్ మరియు లోలెవల్ కెనాల్స్ విషయంలోగాని, కె.సి. కెనాల్ విషయంలోగాని, ఆర్.డి.ఎస్. విషయంలోగాని మనకు ఉన్న అనుభవాలు మనకు ఉన్నాయి. అదేవిధంగా కావేరి విషయంలో తమిళనాడు ఏరకంగా ఇబ్బందులకు గురవుతుందో మనం గమనిస్తూనే ఉన్నాము. వాస్తవంగా నదీజలాలలకు సంబంధించి రైపేరియన్ స్టేట్స్‌తో కర్ణాటక ఏనాడు కూడా అనుకూలమైన విధానాన్ని అవలంభించలేదు. అటు మహారాష్ట్ర , తమిళనాడులతో గొడవ పెట్టుకుంటున్నారు, ఇటు ఆంధ్రప్రదేశ్‌తో కూడా గొడవ పెట్టుకుంటున్నారు తప్ప ఏ ఒక్క రైపేరియన్ స్టేట్‌తో కూడా కర్ణాటకకు నదీజలాల వినియోగంలో సరైన అవగాహనలేదు. ఆలమట్టి హైట్‌కు సంబంధించి ఇన్ని రకాల ఆలోచనలు చేయవలసిన అవసరం లేదు. బైరెడ్డి రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పారు. బచావత్ అవార్డ్‌వారు వాటర్ ఎలొకేట్ చేసినప్పుడు మనకు నాగార్జునసాగర్‌వద్ద ఎగ్జాక్ట్ గేజింగ్ ప్రకారం వాటర్ ఎవైలబిలిటి ఎంత ఉందనే విషయం తెలుసుకోవటానికి ప్రకాశం బ్యారేజ్‌వద్ద ఎవైలబిలిటీని ఎసెస్ చేసినప్పుడు 2,060 టి.ఎం.సి.ల నీరు ఉందనే ఎసెస్‌మెంట్‌కు రావటం జరిగింది. ఈనాడు ఆలమట్టి డ్యామ్ కన్‌స్ట్రక్షన్‌లోకి వచ్చిన తరువాత గేజింగ్ ప్రకారం సాగర్‌వద్ద ఏరకంగా ఇన్‌ఫ్లోస్ పడిపోయాయో గణాంక వివరాలతో సహా చాలా స్పష్టంగా చెప్పటం జరిగింది.

2000-01లో 600 టి.ఎం.సి.లు, 2001-02లో 533 టి.ఎం.సి.లు, 2002-03 అనగా ఈ సంవత్సరం 102 టి.ఎం.సి. మాత్రమే సాగర్‌వద్ద రియలైజేషన్ వచ్చిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈనాడు ఆలమట్టి హైట్ 519.6 మీటర్స్ మాత్రమే. 129 టి.ఎం.సి.ల నీటిని వారు స్టోర్ చేసుకుంటున్నారు. ఈ హైట్‌ను 519.6 మీటర్స్ నుండి 524.2 మీటర్స్‌కు రెయిజ్ చేస్తే దాని స్టోరేజ్ కెపాసిటి 227 టి.ఎం.సి.లకు పెరిగిపోతుంది. అంటే ఆలమట్టిలో కర్ణాటక అదనంగా ఇంకొక 100 టి.ఎం.సి.ల నీటిని స్టోర్ చేసుకునే అవకాశం ఉంటుంది. 227 టి.ఎం.సి.ల వాటర్ స్టోర్ చేసుకునే పరిస్థితి ఉంటే మనకు రిలీజెస్ ఏరకంగా ఉంటాయో ఒక్కసారి ఆలోచించాలి. 129 టి.ఎం.సి.ల కెపాసిటీ ఉన్నప్పుడే మనకు పట్టుమని 100 టి.ఎం.సి.ల నీరు కూడా రావటంలేదు, 227 టి.ఎం.సి.ల స్టోరేజ్ కెపాసిటి ఉన్నప్పుడు మనకు ఆలమట్టినుండి నీరు వస్తుందో, లేదో దయచేసి గౌరవసభ్యులందరూ ఆలోచించాలి. ఆలమట్టివద్ద వారు నీరు ఏమిచేసుకుంటారు, ఎంత స్టోర్ చేసుకుంటారు, వారేమైనా త్రాగుతారా అని గౌరవసభ్యులు తెలియచేయటం జరిగింది. కర్ణాటకవారు సుప్రీంకోర్ట్‌కు సబ్‌మిట్ చేసిన డాక్యుమెంట్‌లో ఆలమట్టి ప్రాజెక్ట్‌ద్వారా 302 టి.ఎం.సి.ల నీరు ఉపయోగించుకుంటామని సబ్‌మిట్ చేయటం జరిగింది. మాకు ఉన్న సమాచారం ప్రకారం ఆలమట్టిద్వారా 400 టి.ఎం.సి.ల నీరు ఉపయోగించుకునే విధంగా వారు ఆయకట్టు డెవలప్ చేయబోతున్నారు. ప్రాజెక్ట్ కట్టారు, ఇంకా టోటల్ ఆయకట్టు డెవలప్ కాలేదు. ఇప్పుడు ఆయకట్టు డెవలప్ చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి నీరు ఏమి చేసుకుంటారనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. 227 టి.ఎం.సి.ల కెపాసిటీతో ఆలమట్టి హైట్ పెంచి స్టోరేజ్ చేసుకున్నట్లయితే 400 టి.ఎం.సి.ల నీరు కర్ణాటక ప్రభుత్వం వాడుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ 400 టి.ఎం.సి.లు కర్ణాటక ఆలమట్టిలో

నిల్వచేసుకున్నట్లయితే మన రాష్ట్రం ఏరకంగా కరువుకు గురవుతుందో, ఏరకంగా దుర్భిక్షానికి గురవుతుందో, సస్యశ్యామలంగా ఉన్న కృష్ణాబేసిన్ ఏకంగా ఒట్టిపోతుందో దయచేసి గౌరవసభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మనం ఆలోచించి ఇతర రాష్ట్రాలకు ఉపయోగపడే వాదనను మనం చేయటం సరికాదని ఈ సందర్భంగా సవినయంగా తెలియచేస్తున్నాను. కంప్లైంట్ ఫైల్‌చేయటానికి ముందు ఈ విషయాలన్నింటిపై సవివరంగా ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాను. ఇక్కడ ఇంజనీర్స్‌తో, రిటైర్డ్ సి.ఇ.లతో, సి.డబ్ల్యు.సి.లో పనిచేసినవారు, అంతకుముందు కృష్ణా రివర్ వ్యాలీలో పనిచేసినవారు, దాదాపు 12మంది ఛీఫ్ ఇంజనీర్స్‌తో ఒక సమావేశంపెట్టి 3, 4 గంటలపాటు వారితో చర్చించటం జరిగింది. ఈ ప్రశ్న ఆనాడు కూడా సి.ఇ.లు అందరినీ అడగటం జరిగింది. ఒకవేళ ఆలమట్టి హైట్ పెంచినట్లయితే మన పరిస్థితి ఏమిటన్న ప్రశ్నకు వారు చాలా స్పష్టంగా సమాధానం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగం పూర్తిగా దెబ్బతింటుందని, మన రైతులందరూ ఒక్క మహబూబ్‌నగర్ జిల్లానుండే కాక మిగిలిన అన్ని జిల్లాలనుండి కూడా వలసపోయే పరిస్థితి వస్తుందని, అటువంటి ప్రతిపాదనకు ఎట్టి పరిస్థితుల్లో మనం ఒప్పుకోవద్దని చాలా స్పష్టంగా ఇంజనీర్లు సజెషన్ ఇవ్వటం జరిగింది. ఆ ఇంజనీర్ల సజెషన్‌కు భిన్నంగా, రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా ఈనాడు సభ్యులు మాట్లాడుతున్న విషయాన్ని మీ అందరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు ఏరకంగా ఉపయోగపడుతుందో దయచేసి ఈ విషయాన్ని లేవనెత్తిన సభ్యులందరూ కూడా ఆలోచించుకోవాలని కోరుతున్నాను. ఆలమట్టి హైట్ విషయంలో మనందరకూ ఒక స్పష్టమైన వైఖరి ఉండాలి. కంప్లైంట్ విషయంలో కూడా కంప్లైంట్ ఇచ్చేముందు ఆల్ పార్టీస్‌తో మాట్లాడాను, మన కంప్లైంట్‌పైన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాను, మన కంప్లైంట్‌పైన లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాను. వారివారి అభిప్రాయాలు తీసుకున్నాము. మనం రెయిజ్ చేసిన 9 పాయింట్స్‌పై సి.పి.ఐ.(ఎం)నుండి రిటెన్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి, బి.జె.పి.నుండి రిటన్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి, టి.డి.పి. నుండి రిటన్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి, అదేవిధంగా ఈవెన్ టి.ఆర్.ఎస్. వైపునుండి కూడా వారి పాయింట్స్ వారు రెయిజ్ చేస్తూ వారివైపునుండి కూడా రిటన్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి. ఒక్క కాంగ్రెస్‌వారు మాత్రం వారి అభిప్రాయాలను ఇప్పటివరకు తెలియచేయలేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ప్రభుత్వం రెండు పర్యాయాలు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసింది. మొదటి సమావేశానికి కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు వచ్చారు, వారి అభిప్రాయాలు చెప్పారు, భిన్నమైన అభిప్రాయాలు చెప్పారు. ప్రెస్‌లోకి కూడా వెళ్లి భిన్నమైన అభిప్రాయాలు చెప్పారు, అవి ప్రెస్‌లో కవర్ అయ్యాయి. అవన్నీ ఏమైనా ఉండనీయండి. తరువాత వెంటనే కాంగ్రెస్ పార్టీకి చెందిన అధ్యక్షులు నాకు ఒక లేఖ వ్రాశారు, నా పేరుతో ఒక లేఖ వ్రాశారు. తమకు ఇంకా ఎడిషనల్ ఇన్ఫర్మేషన్ కావాలని, పంపించమని కోరారు. వాళ్లకు కావలసిన మొత్తం సమాచారాన్ని నేను కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్‌కు పర్సనల్‌గా పంపించటం జరిగింది. నవంబర్ 5వ తేదీన మరలా ఒక సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది. వారు 4వ తేదీ మరలా ఒక లేఖ సి.ఎం.గారికి వ్రాశారు. తాము ముఖ్యమంత్రిగారు సమావేశంపెడితేనే వస్తామని వ్రాశారు. అంతకుముందు సమావేశంలోగాని, నాకు లేఖ వ్రాసినప్పుడుగాని, నేను సమాచారం పంపించినప్పుడుగాని ఎన్నడూ ముఖ్యమంత్రిగారు సమావేశం పెడితేనే మేము వస్తామని వారు మాట్లాడలేదు. ఈ విషయంలో ఏమి జరిగిందో ఏమో, వారి అంతర్గత పరిస్థితులు ఏమిటో నాకు తెలియదుగాని దీనిని రాజకీయం చేయటానికి మాత్రమే వారు సమావేశానికి రాలేదుతప్ప వేరే ఉద్దేశ్యం లేదని ఈ సందర్భంగా సవినియంగా మనవిచేస్తున్నాను.

మ.3.00

ఈనాడు వివిధ ప్రాంతాల మధ్య, వివిధ జిల్లాలమధ్య కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి అభిప్రాయ భేదాలున్నాయి. ఆయా ప్రాంతాల అవసరాలు వేరుగా వున్నాయి, ఆ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా వున్నాయి కాబట్టి ఇరిగేషన్ తక్కువగా వుంది కాబట్టి ఆనాటి అఖిలపక్ష సమావేశంలో దీనికి సంబంధించిన అంశం పై కూడా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించడం జరిగింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. అయితే ఇప్పుడు మనం ట్రిబ్యునల్ ముందుకు వెళ్ల వలసిన అవసరం వుంది కాబట్టి ట్రిబ్యునల్‌లో మన టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఏమిటన్నది వివరించవలసి వున్నది కాబట్టి అందరమూ కలిసికట్టుగా ఆ టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌ను నిర్ణయించిన తర్వాత ఈ కృష్ణా జలాల వినియోగానికి సంబంధించి ఇంకొక సమావేశం ఏర్పాటు చేసుకుని నిర్ణయించుకోవచ్చని చెప్పడం జరిగింది. అయితే ఆనాటి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాలేదు, టిఆర్ఎస్ రాలేదు, సిపిఐ వచ్చింది, సిపిఎం వచ్చింది, బిజెపి వచ్చింది. ఆ సమావేశానికి హాజరైన పార్టీల వారు ప్రభుత్వ ఆలోచనను సమర్థించడం జరిగింది. ఈనాడు కాంగ్రెస్‌వారు వెనుకబడిన ప్రాంతాల గురించి, ఆ ప్రాంతాల ప్రాజక్టుల గురించి మాట్లాడుతున్నారు. వాస్తవానికి వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించవలసిన అవసరం వుంది. కర్ణాటక రాష్ట్రం వారు ఈనాడు తెలుగుగంగ పైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎస్ఆర్‌బిసి, ఎల్ఎల్‌బిసి, పులిచింతల ఈ ప్రాజెక్టుల పైన కూడా వారు అభ్యంతరం పెట్టడం జరిగింది. 1995 తర్వాత భీమా, ఎస్ఆర్‌బిసి, పులిచింతలకు సిడబ్ల్యుసి క్లియరెన్స్ వచ్చింది. ఈరోజు తెలుగుగంగ , ఎస్ఎల్‌బిసి, ఎఎంఆర్ ప్రాజెక్టులు ఎవరి వలన వచ్చాయో ఒకసారి వారు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. నల్గొండ జిల్లాకు సాగునీరు ఇస్తామని వారు ప్రకటించి టన్నెల్ ద్వారానా, లిఫ్ట్ ద్వారానా, గ్రావిటీ ద్వారానా అన్న తర్జనభర్జనలు చేసి 20, 25 సంవత్సరాలు అనవసర కాలయాపన చేసి దానికి ఒక రూపం ఇవ్వకుండా తాత్సారం చేసిన వారికి ఈ నాడు నల్గొండ జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. 1988లో ఎన్.టి.రామారావుగారు లిఫ్ట్ స్కీముకు ఫౌండేషన్ వేయడం జరిగింది. 1995 లో చంద్రబాబుగారు వచ్చిన తర్వాత జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు, సిపిఐ, సిపిఎం వారితోనూ, తెలుగుదేశం వారితోనూ, నార్ల తాతారావు వంటి ఎక్స్‌పర్ట్స్‌తోనూ ఒక కమిటి వేయడం జరిగింది. ఆ కమిటి రికమెండేషన్స్ ప్రకారం ఆనాడు తెలుగుదేశం పార్టీ నల్గొండ జిల్లాకు సాగునీరందించడంతోబాటు ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు త్రాగునీరు అందించడం కోసం ఈ ఎఎంఆర్ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది . ఈ ప్రాజెక్టుకు ఇంతవరకు రూ. 484 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రెండు మోటార్లను ట్రయల్ రన్ చేయడం జరిగింది. మూడవ మోటారును ఈనెల చివరి నాటికి, నాలుగవ మోటారును మార్చినాటికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రధాన కాలువల పనులకు సంబంధించి డిస్ట్రిబ్యూటర్స్ ఎస్కవేషన్స్‌కు టెండర్లు పిలవడం జరుగుతోంది. దాదాపు 30 టిఎంసి నాగార్జున సాగర్ నుంచి లిఫ్ట్ చేసి ఎఎంఆర్ ప్రాజెక్టు ద్వారా 270 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే గాక, 600 పైచిలుకు ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు త్రాగు నీరందించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు నాబార్డు అసిస్టెన్స్‌తో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. చంద్రశేఖర్‌రావు గారు దీనికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ లేదు కాబట్టి స్టేట్ ఫండ్స్ నుంచే చేపట్టి కంప్లీట్ చేయాలని చెప్పడం జరిగింది . ఆమేరకు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నది. ఈనాడు జూరాల ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, యాక్చువల్ ఆయకట్టు ఎంతవచ్చిందని అడుగుతున్నారు. ఈ ప్రాజెక్టును 1996-97లో ఎఐబిపి నిధులతో మహబూబ్‌నగర్ జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగు నీరందించే ఉద్దేశ్యంతో పనులు చేపట్టడం జరిగింది. దీనిని 2003 నాటికి లక్ష ఎకరాలకు సాగు నీరందించే ఉద్దేశ్యంతో వున్నాము. వారు అధికారంలో వున్నపుడు ప్రాజెక్టుల గురించి మాట్లాడరు. నిధులు వెచ్చించరు. ఈనాడు అధికారంలో లేని సమయంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణా వెనుకబడిన ప్రాంతం గురించి మాట్లాడుతున్నారు. ఈ విషయాలపై ఎవరి వైఖరి ఏమిటన్నది చాలా స్పష్టంగా ప్రజలకు తెలుసు కాబట్టే వారిని పక్కన కూర్చోబెట్టారని తెలుసుకుంటే బాగుంటుంది. ఈనాడు తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి 2003-2005 సంవత్సరాలలో పూర్తి చేసే విధంగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవడం జరిగింది. అదే విధంగా కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్టులను, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను టైఅప్ చేసుకోవడానికి, మొబిలైజ్ చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం . తెలుగుగంగ, కల్వకుర్తి, నెట్టెంపాడు, దేవాదుల, జూరాల, ఎఎంఆర్, పులిచింతల ఈ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానంగా ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. ముందు మనం గవర్నమెంటు ఆఫ్ ఇండియాను ట్రిబ్యునల్ కానిస్టిట్యూట్ చేయమని

అడుగుతున్నాం, ఆ ట్రిబ్యునల్ ముందు మన నీటి వాటా కు సంబంధించిన వాదనను బలంగా వినిపించడం కోసం టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ను ఖరారు చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు కలసి రావలసిన అవసరం వుంది. ఇటువంటిదే జలాల పంపిణీ వంటి అంశాలలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల లోని ప్రతిపక్ష పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై కలసి కట్టుగా కృషి చేసి తమ వాదనను వినిపించిన విధంగా మనం కూడా మన స్టాండ్‌ను స్పష్టంగా, గట్టిగా వినిపించినట్లయితే ఆ ట్రిబ్యునల్ తీర్పు మనకు అనుకూలంగా వచ్చే అవకాశం వుంటుందని, ఆవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః స్పీకర్ సార్, చర్చల సరళిలో మంత్రిగారు ఆశించిన అభిప్రాయాలు రాలేదన్న ఉద్దేశ్యంతో మా పార్టీ గురించి మంత్రిగారు మాట్లాడుతున్నారు. ఆరోజు అఖిలపక్ష సమావేశానికి పిలిచారు. ఆ సమావేశంలో మాకు సరైన, సమగ్రమైన సమాచారం ఇవ్వలేదు. కర్ణాటక ప్రభుత్వం వారు ఈ ట్రిబ్యునల్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి కాంప్లెయింట్ లాడ్జ్ చేశారని, మనం కూడా మన వాదనను వినిపించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అప్పటికపుడు మాపార్టీ యొక్క అభిప్రాయం చెప్పాలంటే కష్టం కాబట్టి మేము వెళ్లి అందరం కలిసి చర్చించిన అనంతరం తెలియజేస్తామని, ఇంకా కొంత సమాచారం కావలసి వుందని చెప్పడం జరిగింది. చెప్పిన విధంగానే మేమందరమూ కూర్చుని చర్చించుకున్నాం . అంతేగాని ఏదో మాలో అభిప్రాయ భేదాలున్నాయని, అందువల్ల ఏమీ చెప్పలేకపోయామని మంత్రిగారు చెప్పడం సరైనది కాదు.

మ. 3.10

అన్ని ప్రాంతాల వాళ్లం కూర్చున్నాం . కూర్చుని ఈ టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ గురించి చర్చించుకున్నాం . ఇందులో కొన్ని సమస్యలు మిళితమై వున్నాయి కాబట్టి ముఖ్యమంత్రిగారితో చర్చిస్తే బాగుంటుందని కొంతమంది పెద్దలు సలహా ఇస్తే, అందులో ఇబ్బందేముంది, ముఖ్యమంత్రిగారు పిలిస్తే పోదాం, ఇందులో ఎటువంటి భేషజాలకు పోనవసరం లేదను కున్నాం . ఆమేరకు ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ కూడా పంపాం . ముఖ్యమంత్రి గారికి ఏమి సమావేశాలున్నాయో నాకైతే తెలియదు గాని I cannot demand on behalf of the Party that he should Chair. ఇంతకు ముందు మాపార్టీ అభిప్రాయం చెప్పాం . ఈరోజు కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకరాదలిచాను. రాష్ట్రానికి సంబంధించిన సమస్యపై చర్చ జరుగుతోంది. నాకైతే పార్టీ నుంచి ఎటువంటి ఆదేశాలు లేవు గాని ఇప్పుడు నేను చెప్పే విషయాలు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభిప్రాయంగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, మైసూరారెడ్డిగారు కాంట్రడిక్టరీ స్టేట్‌మెంటు ఇచ్చారు. ఇంతకుముందు ఏమి చెప్పారంటే మాపార్టీలో వున్న ఆల్ రీజియన్స్ లీడర్స్ కూర్చుని మాట్లాడుకున్నాం, చర్చించుకున్నాం, ముఖ్యమంత్రిగారు పిలవడమే ఆలస్యం, పోయి చెప్పదలుచుకున్నామన్నారు. ఇప్పుడేదో మాట్లాడుతూ దాన్ని తన సొంత అభిప్రాయంగా తీసుకోమంటున్నారు. Their leader is there. ఆయనను మాట్లాడమని చెప్పండి. Over all Krishna Water పై అసలు మీ పార్టీ అభిప్రాయం ఏమిటి? ట్రిబ్యునల్ ముందు ఏవిధంగా ప్రాజెక్ట్ చేద్దామో చెప్పండి. Let him tell. గోవర్ధన్‌రెడ్డి గారు ఒకటి మాట్లాడతారు, మైసూరారెడ్డిగారు మరొకటి మాట్లాడతారు, చిన్నారెడ్డిగారు ఇంకొకటి మాట్లాడతారు, మీలీడరు ఏమీ మాట్లాడరు. ఇదేమి పార్టీ? ఇదేమి పాలసీ? Over all State interest ఎలా కాపాడాలో చెప్పండి. పార్టీలో వుండి ఒక్కొక్కరు ఒక రకంగా, గంటకో రకంగా మాట్లాడుతున్నారు, ఇదేమి పద్ధతండీ?

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, హోంమినిస్టర్‌గారు చాలా తొందర పడుతున్నారు. ఈ బచావత్ అవార్డు గురించి వారికి ఏమి తెలుసో నాకైతే తెలియదు.

SRI T.DEVENDER GOUD: Speaker Sir, I stand by it. కృష్ణా వాటర్ గురించి, బచావత్ అవార్డు గురించి ఎంత తెలుసో మాట్లాడుదాం. I am ready for it. చెప్పమంటే చెబుతాను. We are discussing more important issue here. Let us take it seriously. మీ పార్టీ అభిప్రాయాలు చెప్పాలి గాని ఇండివిడ్యువల్ ఒపీనియన్ చెబుతానంటే ఎలా? You are representing a political party, you must have clear cut ideas over this issue. Clarity వుండాలన్నదే నా అభిప్రాయం . బచావత్ అవార్డు గురించి హోంమినిష్టర్‌గార్కి ఏమి తెలుసంటే ఎలా? If you want to know, let us discuss. ఇద్దరం కూర్చుని మాట్లాడుదాం. బచావత్ అవార్డు ఏమిటి? అందులో ఏమి డిఫెక్ట్స్ వున్నాయి, ఏమి చేయదలుచుకున్నామో చెబుతాను, with authority I can say .

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారికి ఇంత ఆవేశం ఎందుకో నాకర్థం కావడం లేదు. చెప్పింది పూర్తిగా వినాలి. ఈ శాసనసభలో మేము శాసనసభ్యులం, పార్టీల వ్యవహారం బయట వుంటుంది. నాకంటె ముందుగా చిన్నారెడ్డిగారు మాపార్టీ అభిప్రాయం చెప్పారు. ఈ ట్రిబ్యునల్ వల్ల మేలు కలుగుతుందో లేదో చర్చించుకుని మా అభిప్రాయం చెబుతామని అన్నారు. పార్టీ తరఫున ఇనీషియేట్ చేశారు కాబట్టి నా అభిప్రాయం కూడా చెప్పదలిచాను. ఇప్పుడు నేను చెబుతున్నవి అపార్థం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు పార్టీ నుంచి ఆదేశాలు వుంటే ఖచ్చితంగా చెప్పి వుండే వాణ్ణి. ఇది ఇంటర్ స్టేట్ వ్యవహారం . ఈ వ్యవహారం పై పబ్లిక్‌గా మాట్లాడాలంటే నేను కూడా మాట్లాడతాను. రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని ఆవిధంగా మాట్లాడడం లేదు, ఒకవేళ ముఖ్యమంత్రిగారి అభీష్టం ఆవిధంగా వుంటే ఏమీ చెప్పలేను. శాసనసభ్యునిగా కొన్ని విషయాలు ఇక్కడ చెప్పదలుచుకున్నాను. పార్టీ అభిప్రాయం వుంటే తీసుకోండి. కొన్నింటిని విశ్లేషణ చేయవలసిన అవసరం వుంటుంది. మళ్లీ విశ్లేషణ చేస్తే, మీరు కర్ణాటకు, మహారాష్ట్రకు హెల్ప్ చేస్తున్నారని అంటారు కాబట్టి ముందుగానే కడు జాగ్రత్తగా నా అభిప్రాయాన్ని నేను ఇక్కడ చెప్పదలుచుకున్నాను. చెప్పిన తర్వాత నా అభిప్రాయాన్ని మీకు ఇష్టం వుంటే స్వీకరించండి, లేకపోతే వదలేయండి. ఎందుకంటే కొంత చదువుకున్నాను, ట్రిబ్యునల్ గురించి అవగాహన వుంది కాబట్టి చెప్పాలనుకుంటున్నాను. శాసనసభ్యునిగా ప్రభుత్వానికి చెబితే వినవచ్చు. ముఖ్యమంత్రిగారు సమావేశాన్ని ఛైర్ చేస్తే వచ్చి చెబుతామని మాపార్టీ అభిప్రాయం చెబుతూ ఒక స్టాండ్ తీసుకున్నారు. ఇంతకుముందు మంత్రిగారికి కూడా చెప్పాను. ఇది నాలుగు గోడల మధ్య జరిగితేనే బాగుంటుంది, పబ్లిక్‌గా రచ్చ పెడితే మీ ప్రభుత్వానికి ముందు నుయ్యి, వెనక గొయ్యి అనే పరిస్థితి ఏర్పడుతుంది, ఆలోచన చేసుకోమని చెప్పాను. కాంగ్రెస్ పార్టీ అభిప్రాయం కాంగ్రెస్‌కు వుంది. అయినా గాని ప్రభుత్వానికి ఒక శాసనసభ్యునిగా కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను, వినండి. మొట్టమొదట మంత్రిగారు చెబుతూ..................

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఇండివిడ్యువల్ ఒపీనియన్ చెబుతామంటే ఎలా? ఇదేమి పద్ధతి?

SRI K.R.SURESH REDDY: Our Member is seeking clarifications. How can you stop him?

డా. ఎం . వి. మైసూరారెడ్డిః నాకు హక్కు వుంది, స్పీకర్‌గారు పర్మిషన్ ఇచ్చారు. నా ఒఫీనియన్ సదుద్దేశ్యంతో కూడుకుని వున్నదనుకుంటే తీసుకోండి. నేనేమి దురుద్దేశ్యంతో చెప్పడం లేదు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజుః అధ్యక్షా, ఇప్పుడు 304 క్రింద ఈ ఇష్యూ మీద చర్చ జరుగుతోంది. Clarifications is no problem. The Hon'ble Member is threatening that he is going to impose his individual ideas on all of us. There are two facets to it. One is that all of us have individual opinions also. So there is a problem on one side. But the other side, we would like some clarity on party side also. How do we get clarity from their party side? We have also to keep in mind the time factor . Otherwise, it will be an exercise in futility.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, ఇక్కడ 304 క్రింద చర్చ జరుగుతోంది. ఇక్కడ పార్టీ అభిప్రాయం చెప్పడంతో బాటు శాసనసభ్యులు కూడా తమ సొంత అభిప్రాయాలను వెలిబుచ్చవచ్చు. అటువంటి హక్కు లేదని స్పీకర్‌ను రూలింగ్ ఇవ్వమనండి, అప్పుడేమి చెప్పం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇక్కడ నాకొక డౌట్ వస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇంత ముఖ్యమైన, మేజర్ ఇష్యూ మీద తమ అభిప్రాయం చెప్పడం జరిగింది. పార్టీ అభిప్రాయం చెప్పిన తర్వాత ఇండివిడ్యువల్ ఒపీనియన్ ఏమిటో నాకర్థం కావడం లేదు. దాని మీద వాళ్ల లీడర్ డిసైడ్ చేస్తే దానికి ఏవిధంగా ఇవ్వాలో గవర్నమెంటు తరపున ఆలోచన చేస్తాం . ఇండివిడ్యువల్ ఒపీనియన్ వేరు, పార్టీ ఒపీనియన్ వేరుగా వుంటాయి. దానికి రెపర్‌కషన్స్ కూడా వేరుగా వుంటాయి. ఇక్కడ అందరమూ సంబంధిత పార్టీ బ్యానర్‌తో ఎన్నికయ్యాం, కాంగ్రెస్ పార్టీ సింబల్‌తో వాళ్లు ఇక్కడికి వచ్చారు. ఒక పార్టీ డిసిప్లిన్‌తో మీరు ముందుకు పోతున్నారు. మీరు ఫ్రీగా మాట్లాడవచ్చు గాని, ఒక మేజర్ ఇష్యూ మీద, ఇంపార్టెంట్ ఇష్యూ మీద, రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మీద చర్చ జరుగుతున్నపుడు ఇండివిడ్యువల్ ఒపీనియన్ ఇస్తామని మాట్లాడడం కరెక్ట్ కాదు. ఇంకా ఏమైనా మీలో difference of opinion వుంటే అవసరమైతే నాలుగు రోజులు కూర్చుని చర్చించుకుని, ఒక ఏకాభిప్రాయాన్ని ప్రజలకు చెప్పగలిగితే ప్రజలు మిమ్ములను అప్రిషియేట్ చేస్తారు, ఒక్కొక్కరం ఒక అభిప్రాయం చెబుతామంటే ప్రజలు మిమ్ములను అప్రిషియేట్ చేయరు. ఇంత ఇంపార్టెంటు ఫోరమ్‌లో, అది కూడా ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ట్రిబ్యునల్‌కు పోయే సమయంలో బాధ్యతారహితంగా మాట్లాడడం సబబు కాదు. ఇంతకుముందు శ్రీహరిగారు చాలా స్పష్టంగా చెప్పారు. కర్ణాటక వాళ్లు ఆలమట్టి డ్యామును కట్టడం వల్ల ఈరోజు మన నాగార్జున సాగర్ క్రింద వున్న కృష్ణా డెల్టా గాని, మిగతా ప్రాంతాలు గాని నీటికి నానా అవస్థలు పడుతున్నాయి. ఈరోజు ఆలమట్టిలో నీళ్లు వున్నాయి, పైన కూడా నీళ్లున్నాయి. కాని మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. అలాంటి పరిస్థితులలో మేము వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేస్తామంటే కరెక్ట్ కాదు. ఇప్పుడు చెప్పిందంతా ఇండివిడ్యువల్ అభిప్రాయం అంటే దాన్ని ప్రజలే నిర్ణయిస్తారు, లేదు ఇది పార్టీ అభిప్రాయమంటే దానిపై మేము కూడా సీరియస్‌గా ఆలోచించి ఏదైనా చేయడానికి అవకాశం వుంటుంది . దయచేసి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అంతకుముందు చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ మాపార్టీ అభిప్రాయం ఇదీ అని చెప్పారు కాబట్టి దాన్ని మా పార్టీ అభిప్రాయంగానే వుంచుకుంటూ, నేను మెంబర్‌గా చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను అది కూడా without any prejudice to the opinion of the Party అని మైసూరారెడ్డిగారు అన్నారు. మాపార్టీ అయితే తన అభిప్రాయం చెప్పింది. మైసూరారెడ్డిగారు అడుగుతున్న దాంట్లో ఏమంత పెద్దగా ఇబ్బంది పడనవసరం లేదు. నాకైతే ఏమీ కనబడడం లేదు.
మ. 3.20

అది కూడా కాదు, ఇంకొకటి గమనించండి. మైసూరారెడ్డిగారు మాట్లాడడానికి లేచారు. వారు మాట్లాడడం పూర్తి కాకముందే మధ్యలో దేవేందర్ గౌడ్ గారు లేచి ఇంటరప్ట్ చేసారు, మళ్లీ అశోక్ గజపతిరాజుగారు లేచి ఇంటరప్ట్ చేసారు. స్పీచ్‌కంటే ఇంటరప్షన్సే పెరిగిపోతున్నాయి. బేసిగ్‌గా ఒక మెంబర్ లేచి నిలబడినప్పుడు ఆయన మాట్లాడి తన అభిప్రాయాలు చెప్పవలసిన అవసరం ఉందా లేదా? ఆయన చెప్పకముందే ఈరకంగా ఇంతమంది ఇంటరప్ట్ కావడం ఏమిటండీ? దేవేందర్ గౌడ్‌గారు ఇంటరప్ట్ చేస్తారు, అశోక్ గజపతిరాజుగారు ఇంటరప్ట్ చేస్తారు, ముఖ్యమంత్రిగారు లేచి ఇంటరప్ట్ చేస్తారు. ఇదెక్కడి న్యాయం? Please allow our Member to speak.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడేటప్పుడు గౌరవ అపొజిషన్ లీడర్ సభలో లేరు. చిన్నారెడ్డిగారు ట్రిబ్యునల్‌కు సంబంధించిన అంశం ఏమేరకు మాట్లాడారు? కంప్లెయింట్‌గురించి ఏమేరకు మాట్లాడారు? కర్నాటక ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు ఏం మాట్లాడారు? కృష్ణా జలాలగురించి ఏం మాట్లాడారో తమరు రికార్డ్ తెప్పించుకొని చూడండి. అందులో ఏమైనా సబ్‌స్టెన్స్ ఉన్నదని నిజంగానే కాంగ్రెస్ పార్టీ సాటిస్‌ఫై అవుతే , దానినే మీ పార్టీ స్టాండ్‌గా తీసుకొమ్మంటే మాకేమీ అభ్యంతరం లేదు. అదేవిధంగా గోవర్ధన్‌రెడ్డిగారు మాట్లాడారు. మైసూరారెడ్డి గారు మాట్లాడారు. ఇటీజ్ ది రెస్పాన్సిబిలిటీ ఆఫ్ ది అపొజిషన్ లీడర్, ఈరోజు అత్యంత ప్రాధాన్యత వున్న అంశంపై పార్టీ యొక్క మెసేజ్ ఏ రకంగా పోతున్నది, పార్టీ లైన్ ఏవిధంగా ఉన్నది, ఏ రకంగా గైడ్ చేయాలి, ఏ విధంగా పాయింటౌట్ చేయాలన్న బాధ్యత అపొజిషన్ లీడర్‌పై ఉన్నది. ఆయన ఇవన్నీ పక్కకు పెట్టి సభ్యులందరూ లేచి వ్యక్తిగతమైన అభిప్రాయాలు చెపుతామంటే అనుమతిస్తే ఎట్లా? వ్యక్తిగతమైన అభిప్రాయాలవల్లనే రాష్ట్రంలో ఈ పరిస్థితి ఉంది. చంద్రబాబు నాయుడిగారి నాయకత్వం క్రింద మొత్తం తెలుగుదేశం శాసనసభ్యులందరికీ ఒకే స్టాండ్ ఉంది. కృష్ణా జలాలకు సంబంధించి స్పష్టమైన అవగాహన ఉంది, స్పష్టమైన వైఖరితో వెడుతున్నాం . దురదృష్టవశాత్తూ అనేక సంవత్సరాలు రాష్ట్రంలో అధికారాన్ని వెలగబెట్టి, కేంద్రంలో అధికారాన్ని వెలగబెట్టి ప్రజలను పట్టించుకోకుండా, వెనుకబడిన ప్రాంతాలను పట్టించుకోకుండా ఈనాడు ఇంత ప్రాధాన్యత వున్న అంశంపై ఇలాంటి వైఖరిని ప్రదర్శిస్తే రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసినావారు అవుతారు. కాబట్టి దయచేసి ఇప్పటికైనా స్పష్టమైన వైఖరితో నేను రాజశేఖర్‌రెడ్డిగారికి, కాంగ్రెస్ పార్టీవారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వెలగబెట్టి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వెలగబెట్టి ఈరోజు స్పష్టమైన అభిప్రాయం లేదని సెలవిస్తున్నారు వారు. నిజమే, బాగుంది. నాగార్జునసాగర్ కట్టింది కూడా వారే, శ్రీశైలం కట్టింది కూడా వారే. మేముఏవిధంగా నడచుకోవాలో, ఏవిధంగా ఉండాలో, మా అభిప్రాయాలు ఏవిధంగా ఉండాలో ఆయన చాలా విపులంగా సెలవిచ్చారు. వారి సభ్యులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఏమి చెప్పారో గుర్తులేదా తమకు? ఇజ్ ఇట్ యువర్ పార్టీ స్టాండ్? మనం మహారాష్ట్రపైన, కర్నాటక పైన దాడి చేయాలా? అదా మీ పార్టీ స్టాండ్?....

శ్రీ కడియం శ్రీహరి : యస్, తప్పేమిటి?.....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : మీరు విన్నారో లేదో ఆయన ఇంకో మాట కూడా చెప్పారు. ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారు, ఆల్‌మట్టిగాని, ఇంకొకటిగాని, పైన చాలా ప్రాజెక్టులు కట్టి మనకు వచ్చే నీళ్లు రానివ్వకుండా చేసారు. ఈ సంవత్సరం నీళ్లు లేనందువల్ల నాగార్జునసాగర్‌లో నీళ్లు లేవు, కృష్ణా నది ఎండిపోయింది, బీడు పడిపోయింది, అందువల్ల దీనిమీద అవసరమైతే మనందరం గట్టిగా వారిమీద పోరాడాలి, రేపు రాబోయే ట్రిబ్యునల్‌లో దీనిపై గట్టిగా ఫైట్ చేయకపోతే మాకు అన్యాయం జరుగుతుంది, ఆ విధంగా ఫైట్ చేయడమే కాకుండా ఈ సంవత్సరం ఎంత నష్టం వచ్చిందో అనలైజ్ చేయాలి, వారి మీద కంపెన్సేషన్ సూట్ వేసి ఆ నష్టాన్ని వసూలు చేయాలని వారు గట్టిగా చెప్పారు. అది తప్పు కాదు, వారు చెప్పింది ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడడానికి తప్ప ఇంకోటి కాదు. మరోవైపు మైసూరారెడ్డిగారు ఏం మాట్లాడారో, గోవర్దన్‌రెడ్డిగారు ఏం మాట్లాడారో రికార్డ్ చూస్తే క్లారిటీ వస్తుంది . మైసూరారెడ్డిగారు లేచి మాట్లాడితే మేము ఆబ్జక్షన్ చెప్పలేదు. అయితే వారు మాట్లాడేటప్పుడు ఇది మా పార్టీ అభిప్రాయం కాదు, పార్టీ బయట ఉంది, ఇక్కడ ఎం .ఎల్.ఏ.లము ఉన్నాం, ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అంటే మాకు అనుమానం వచ్చింది. కాబట్టి మీరందరూ ఆలోచించుకోవాలి. ఇది పార్టీ అభిప్రాయమా లేకుంటే వ్యక్తిగత అభిప్రాయమా? కాంగ్రెస్ పార్టీ మోర్ డెమక్రటిక్ పార్టీ కాబట్టి మీకు ఏమీ ఆబ్జక్షన్స్ రావు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో రెండు పార్టీలు ఉన్నట్టు ఉన్నాయి. సి.ఎల్.పి. లో కూడా ఎన్ని పార్టీలు ఉన్నాయో నాకు తెలియదు. మీరంతా ఒక ఐకమత్యానికి వస్తే రాష్ట్రానికి మేలు, మీకు మేలు.

డా. ఎం .వి. మైసూరారెడ్డి :  అధ్యక్షా, వారికి అంత అనుమానం అక్కరలేదు, పార్టీ అభిప్రాయంగానే తీసుకొమ్మనండి. పార్టీ స్టాండ్ అన్నారు. నేను ఎందుకు చెప్పానంటే ముఖ్యమంత్రిగారు మా అభిప్రాయాలు కూడా చెప్పమన్నారు. కాబట్టి నా అభిప్రాయాలను కూడా దానిలోకి అన్వయించుకొంటే సరిపోతుంది...

(అంతరాయం)

మేము ఓపిగ్గానే మాట్లాడతాము.  మాకు ప్రాబ్లం ఏమీ లేదు....

శ్రీ ఎన్.  ఇంద్రసేనారెడ్డి : సభ ఎప్పటివరకు జరుగుతుంది? బ్రేక్ అయినా ఇచ్చి కూర్చోండి, నిన్న బ్రేక్ ఇచ్చారు కదా?....

ఛైర్మన్ :  మీరే చేస్తున్నారు, నేనేం చేయడం లేదు. బిఎసిలో ఒక డిసిషన్ తీసుకొంటున్నారు, ఇక్కడికి వచ్చి ఛేంజ్ చేస్తున్నారు. బ్రేక్ ఇస్తే ఎక్కడౌతుంది?....

డా. ఎం .వి. మైసూరారెడ్డి : మా అభిప్రాయాలు చెప్పమన్నారు.  మంత్రిగారు సెలవిస్తూ any time after 31st May, 2000, this Order may be reviewed or revised by a Competent Authority or Tribunal.  But such a review or revision shall not as far as possible disturb any utilisation.  దీనిలో ఎవరికీ ఏ అభ్యంతరం లేదు, కాని ''మే బి రెవ్యూడ్'' అన్నారు, ''మస్ట్ బి రెవ్యూడ్'' అనలేదు. 2000 సంవత్సరం తరువాత బచావత్ ట్రిబ్యునల్ మస్ట్ అండ్ షుడ్ బి రెవ్యూడ్ అనలేదు.  If there is any grievance by any party among these three states, in any course,  it may come.  మేము అడుగుతున్నది ఏమిటంటే ఇప్పుడు కర్నాటక వారు కంప్లెయింట్ ఇస్తారు, మనం కూడా కంప్లెయింట్ ఇస్తే బాగుంటుంది. ఇచ్చారని చెప్పలేదు, ఇవ్వలేదని చెప్పలేదు.  ఆ కంప్లెయింట్‌లో టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఉండాలా అని అడుగుతున్నారు.  కాని నేను ప్రభుత్వాన్ని ఒక్క మాట అడుగుతున్నాను.  ఇలాంటి సమస్యలన్నీ పార్టీ మీటింగ్‌లో చర్చిస్తే బాగుంటుందని నేను సలహా ఇచ్చాను.  కాని ఆ సలహాను ఇంకో రకంగా ఆలోచించి అపార్థాలు అంటగట్టవద్దని చెపుతున్నాను. మీరు మీటింగ్ ఎందుకు పెట్టరు? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి,  ఆల్‌పార్టీ మీటింగ్ పెడతామని చెప్పండి. ఆ మాట ఎందుకు చెపుతున్నానో అర్థం చేసుకోండి ....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :  శ్రీహరిగారు రెండుసార్లు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు,  అప్పుడు లీడర్ ఆఫ్ అపొజిషన్ ఎంత ఇన్‌ఫర్మేషన్ కావాలంటే అంత ఇన్‌ఫర్మేషన్ పంపించారు. అన్ని పార్టీలవాళ్లు వచ్చారు కాని మీరు మాత్రం రాలేదు. రెండుసార్లు మీటింగ్ పెట్టాం, ఇక ఇప్పుడు నాలుగు గంటలు చర్చించాం, మీకు ఏమైనా ఐడియాస్ వస్తే పంపించండి, అవి కూడా తీసుకొంటాం .

మ.3.30

మళ్లీ ఆల్ పార్టీ మీటింగు పెడతారా అంటున్నారు . ప్రతి రోజు హౌసును పద్ధతి ప్రకారం రన్ చేస్తాము . ఎప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ ఇవ్వాలన్నా ఇవ్వండి. తప్పకుండా స్వీకరిస్తాము .

డా . ఎం .వి . మైసూరారెడ్డి – ముఖ్యమంత్రిగారు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు . నేను అనేది ఏమిటంటె, కొన్ని సున్నితమైన అంశాలు ఉన్నాయి . వీటిని మెన్షన్ చేస్తే బాగుండదు . అందుకని నేను అడుగుతున్నాను . ఇక్కడే చెప్పమంటె చెప్పుతాను . తప్పు – ఒప్పుగాని, కాంగ్రెసు పార్టీకి గాని రాదని మనవి చేస్తున్నాను . ఎందుకంటె, మీరు ఇప్పుడు ట్రైబ్యునల్‌కు పోతున్నారు . ట్రైబ్యునల్ ప్రకారం నేను చెప్పాను . ఎగ్జిస్టింగు వాటర్ యుటిలైజేషన్ పోతే, కర్నాటక వారి కంప్లయింటు ఒకసారి చూడండి. ప్లాను చూస్తే, వారు ఏమి కోరారు తెలుస్తుంది . On sharing of surplus waters estimated by Karnataka as 517 TMC in excess of 213 TMC. That means 2060 TMC plus 60 TMC return flow in the ratio of 25:50:25 among the States of Maharastra, Karnataka and Andhra Pradesh respectively. ఇంకా వున్నాయి . ఇంటర్ రిలేటెడ్ మాటర్స్ . మిగులు జలాలలో మాకు వాటా వస్తుంది . మా అంచనా ప్రకారం 517 టిఎంసిలు వుంది . అందులో 50 శాతం రావాలి . 25– 25 శాతం రావాలని వుంది . బ్లు ప్రింటు కూడా వుంది . ఎ . స్కీమ్ వుంది . బీ . స్కీము వుంది . బి.స్కీములో may be a blue print. New Tribunal may not consider - I do not know. When you go to the Court the judge view that whatever may be బి. స్కీము బ్లు ప్రింటు తీసుకోవచ్చు . కొత్త అర్గుమెంటు చెప్పవచ్చు . మీరు సర్‌ప్లస్ వాటర్ కృష్ణా నదిలో లభ్యం అవుతుంది అంటె, వారికి – కర్నాటక వారికి షేర్ ఇవ్వాలి . ఎంత షేర్ అనేది బి . స్కీములో వుంది . బి. స్కీము బ్లు ప్రింటు కనుక చేసినట్లయితే అన్యాయం జరుగుతుంది . ఇంకేరకంగా చెప్పితే అది నాకు తెలియదు . చెప్పినప్పుడు ఏమి అవుతుంది అంటె కర్నాటకకు సర్‌ప్లస్ వాటర్ పోతుంది . మరొక్కసారి ఆలోచన చేసుకోండి. ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసుకోవాలని చెప్పుతున్నాను .

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడు – ఇప్పుడు, రాష్ట్ర ప్రయోజనాలకు ఇబ్బంధి కలిగే మాటలు మాట్లాడితే బాగుండదు . అందికని నేను శ్రీ మైసూరారెడ్డిగారిని పార్టీ ఒపినియన్ తెలుసుకోవడానికి పర్సనల్‌గా పిలుస్తాను. నాకు ఇవ్వండి. తప్పకుండా తీసుకుంటాము – అన్ని ఉపయోగించుకుంటా . మైసూరారెడ్డిగారు వారి పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కూడా ఆలోచించుకోవాల్సి వుంది . రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకోవాలి . మన బలహీనతలు బయల్పడే విధంగా ఆర్గు చేయకూడదు . నాకు పాస్ ఆన్ చేయండి. రేపు రండి– అన్ని ఐడియాలు చెప్పండి. మీ ఐడియా తీసుకుంటాము . రాష్ట్ర ప్రయోజనాలకు పనికి వస్తే తప్పకుండా ఉపయోగిస్తాను అని మైసూరారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను .

డా . ఎం . వి. మైసూరారెడ్డి– నేను మొట్టమొదటే అడిగాను – పర్సనల్‌గా చెప్పమంటారా, పార్టీ ఐడియాగా చెప్పమంటారా అంటె, పార్టీ పరంగా చెప్పమన్నారు . ఇటువంటి సున్నితమైన సమస్యలున్నాయి . కాబట్టి, మీరు పార్టీని పిలువండి, వచ్చి చెప్పుతాను – నాకు అభ్యంతరం లేదు . ఇండివిడ్యుయల్‌గా అయితే నాకు సమస్య లేదు . పార్టీ తరఫున ఇక్కడే మాట్లాడమన్నారు .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు – నాకు ఆబ్జెక్షన్ లేది . రేపు ప్రత్యేకంగా పిలుస్తాము రండి. మీ అభిప్రాయాలు తీసుకుని – విఎల్ ఫైనలైజ్ . ఆల్ పార్టీ అయిపోయింది . మీ పార్టిని మాత్రమే పిలుస్తాము .

డా . ఎం. వి . మైసూరారెడ్డి – ముఖ్యమంత్రిగారు రేపే పార్టీని పిలుస్తామన్నారు. పార్టీ అభిప్రాయం తీసుకుంటామన్నారు – నాకు అభ్యంతరం లేదు . కాబట్టి, ఇప్పుడు నేను ఎలాంటి క్లారిఫికేషన్స్ అడగడం లేదు .

( అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, నేను, అవార్డు డిక్రీని, ఒహెచ్ –1, ఒహెచ్ 2 , సుప్రీం కోర్టు ఇచ్చిన డిక్రిని, కర్నాటక ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళితే, సుప్రీం కోర్టు వారి యొక్క ఐ.ఎ . ను విత్‌డ్రా చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చింది అవన్ని కూడా వారికి పంపించడం జరిగింది . నేను ఒకే ఒక రెక్వెస్టు ఏమి చేశానంటె, టెక్నికాలిటిస్ సభలో చర్చ జరిగితే, వారికి అనుకూలంగా మారే అవకాశం వుంటుంది . అంత డీటేల్సుగా వెళితే – ఈ ఆర్గుమెంటు వారికి ఉపయోగపడుతుంది. ఎస్యూర్డు వాటర్ గురించి ఆలోచన వస్తుంది అంటె వారు ఎడ్వాంటేజ్ తీసుకునే అవకాశం వస్తుంది . కాబట్టి, ఒక్కటే కోరుతున్నాను – మనకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం – రాజకీయ ప్రయోజనాలు ప్రక్కకు పెట్టి, రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని సలహాలు ఇవ్వాలని ప్రత్యేకంగా కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు సమావేశం పెడితే వస్తామన్నారు . ట్రిబ్యునల్ ముందు మన వాదోపవాదాలు వుంటాయి . ట్రిబ్యునల్ అవార్డు పాసు చేయడానికి వన్ ఇయర్ కావచ్చు – మూడు సంవత్సరాలు కావచ్చు . సబ్సిక్వెంటుగా ఎప్పటికప్పుడు వచ్చే అంశాలు అన్ని రాజకీయ పార్టీలు కగ్నిజెన్సులోకి తీసుకుని చేయాల్సి వస్తుంది . తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు . మిమ్మల్ని వారి పార్టీని కూడా ఆహ్వానించి సలహాలు తీసుకుంటారని చెప్పారు . కాబట్టి, టెక్నికాలిటిస్‌లోకి వెళ్లకుండా వుండాలి . సీనియర్ శాసనసభ్యులు శ్రీ మైసూరారెడ్డిగారు స్టేటు ఇంటరెస్టును దృష్టిలో పెట్టుకోవాలని నేను కోరుతున్నాను .

డా . ఎం .వి. మైసూరారెడ్డి – ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి మా అభిప్రాయం వింటారన్నారు కదా? ఇన్ ది ఇంటరెస్టు ఆఫ్‌ది స్టేటు ఆ సమస్యలను ఇక్కడ ప్రస్తావించదలచుకోలేదు . అందుకని కూర్చుంటున్నాను . నా క్లారిఫికేషన్ కూడా అడుగను అని చెప్పాను . చర్చ జరుగుతుంది కాబట్టి....... నాకు ఎలాంటి అభ్యంతరం లేదు . అభ్యంతరం పెడితే మంత్రిగారు చెప్పవచ్చు . ఇండివిడ్యుయల్‌గా చెప్పాలంటె, ఇక్కడ చెప్తుతాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి – అధ్యక్షా, కృష్ణానదిపై ట్రిబ్యునల్ వేసే విషయంలో రెండు సార్లు మీటంగుకు పిలిచారు . కాంగ్రెసు నుంచి మైసూరారెడ్డిగారు, రఘువీరారెడ్డిగారు మిగతా పార్టీ వారు వచ్చారు . కొన్ని ఈరకమైన చర్చలు వచ్చాయి . మనం బయట ప్రెస్సుకు ఏమి చెప్పాలి అనే దాంట్లో ఎవరికి వారి రిజర్వేషన్సు వున్నాయి . జెంటిల్‌మన్ ఎగ్రిమెంటు ప్రకారం బయట చెప్పాము . ఈరోజు మళ్లి రెండవ సమావేశాన్ని, కాంగ్రెసు రాలేదని, ఆరోజు అంతా డిస్కస్ చేసిన తరువాత ఈరోజు వారిని పంపించండి? మీరు రండి, మాట్లాడదామనే దాంట్లో, ఈ రెండు పార్టీలకు సంబంధించిది కాదు . అన్ని పార్టీలకు సంబంధించిన విషయం కాబట్టి, అన్ని పార్టీల వారిని పిలువాలి . అన్ని పార్టీల వారు చర్చించాలి . కాని, ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు .అన్ని పార్టీలను కూర్చోబెట్టండి? కాపీస్ పింపించామంటున్నారు . అన్ని పార్టీలకు సప్లయి చేయండి. తప్పకుండా మా పార్టీ తరఫున మేము కూడా చెప్తుతాము .

మ. 3.40

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వారు ఆ మీటింగ్‌కు వారు రాలేదు. మైసూరా రెడ్డి గారి వద్ద ఇంపార్టెంట్ ఇన్ఫర్మేషన్ ఉంది, ఉపయోగిస్తుందని అన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అది కూడా విన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నాకు తెలీదు. బి.జె.పి వారు కానీ, సి.పి.ఎం వారు కానీ టి.ఆర్.ఎస్ వారు కానీ ఎం.ఐ.ఎం వారు కానీ చాలా క్లియర్‌గా వారి అభిప్రాయాలు చెప్పారు. అన్ని పార్టీలలోను క్లారిటీ ఉంది. కాంగ్రెస్‌లోనే కాస్తో, కూస్తో కన్‌ఫ్యూజ న్ ఉంది. మిగతా వారు మీటింగ్స్‌కు వచ్చారు. వారు రాలేదు. '' పిలవండి, మేము వస్తాము'' అని మైసూరా రెడ్డిగారు

అన్నారు. వారి పార్టీని పిలుస్తాము. వారి అభిప్రాయాలు తీసుకుని, రాష్ట్ర ప్రయోజనాలను ఎంత వరకూ కాపాడగలుగుతామో, దానికి కృషి చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇంతకు ముందు ఆల్‌పార్టీ మీటింగ్ పెడితే కాంగ్రెస్ పార్టీ రాలేదు. సమావేశాన్ని ముఖ్యమంత్రిగారు ఛైర్ చేస్తే బాగుంటుందని మేము అభిప్రాయపడి లెటర్ వ్రాశాము. మిగతా పార్టీల వారు వారి అభిప్రాయాలను చెప్పారని అంటున్నారు. ఇంద్రసేనా రెడ్డిగారు అడుగుతున్నారు. మేము అనేది, మేము చెప్పిన అభిప్రాయాల మీద మిగతా వారి అభిప్రాయాలు కూడా ఏ విధంగా ఉంటాయో చెప్పాలి కదా? అటువంటప్పుడు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టండి. ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన పెట్టండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారి అభిప్రాయాలు కూడా వినండి.అన్ని పార్టీల అభిప్రాయాలను విని, కాంప్రెహెన్సివ్‌గా ఆలోచన చెయ్యండి. బయట చెప్పలేనివి ఉంటాయి. మన రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇక్కడ మాట్లాడరాదు. అటువంటి రెస్ట్రిక్షన్స్ ఉన్నాయి. ఎటువంటి ఇబ్బందీ లేకుండా వారి వద్ద సమావేశం ఏర్పాటు చెయ్యండి. మరొక చిన్న విషయం. ముఖ్యమంత్రి గారు వారంతట వారే అన్నారు. '' శ్రీహరి గారికి పెద్ద అవగాహన లేదు'' అన్నారు. అటువంటి అవగాహన లేని మంత్రి వల్ల ఏ మేరకు మేలు జరుగుతుందనే అనుమానం ఉంది. ముఖ్యమంత్రిగారి సమక్షంలో అయితే కొంత మేలు ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రులం అందరం కలెక్టివ్‌గా టీమ్‌లో ఉన్నాము.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

ప్రతి రోజూ చూస్తున్నాము. కాంగ్రెస్ వారి టీమ్ ఎంత బాగుందో? ఒకరికొకరికి కాన్ఫ్లిక్ట్స్ ఉన్నాయి. వారన్నారు. ఆ రోజున జరిగింది. శ్రీహరి గారికి సంబంధించి విషయం అప్పుడే క్లియర్‌గా క్లారిఫై చేశాను. వారి మీద నమ్మకం ఉంది. వారి సమర్ధత మీద నమ్మకం ఉంది కనుకనే మేజర్ ఇరిగేషన్ శాఖను వారికి ఇచ్చాము. రాష్ట్రంలో మొదటిసారిగా ఒక దళితుడికి మేజర్ ఇరిగేషన్ శాఖను ఇచ్చి, వారి సామర్ధ్యాన్ని ఉపయోగించుకుని, ముందుకు పోతున్నాము. ఆయనకు అవగాహన లేదని మాట్లాడుతున్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ఆ రోజున ఒక పత్రికలో వచ్చింది. దానిని క్లారిఫై చేశాము. కాంగ్రెస్ వారికి ఎంత అవగాహన ఉందో హౌస్‌లోనే అర్ధం అవుతోంది. ప్రతిపక్షనాయకుడు ఎప్పుడూ దేనిమీదయినా గంటల తరబడి మాట్లాడే వ్యక్తి. దీని గురించి ఏ మాత్రం మాట్లాడకపోతేనే వారికెంత అవగాహన ఉందో దానిని బట్టే అర్ధం అవుతోంది. దానిని ఆసరాగా తీసుకుని అంటున్నారు. అటువంటి వాటికి మా పార్టీలో అవకాశం లేదు. ఎప్పుడూ ఆ పని చెయ్యలేరు. అందుకే చెప్పాను. అన్ని పార్టీలకూ అవగాహన ఉంది, ఒక్క కాంగ్రెస్ పార్టీకి తప్ప. ఇంత పెద్ద ఇష్యూలో కనీసం అవగాహన లేకుండా ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారు. గోవర్ధన రెడ్డిగారు, చిన్నారెడ్డిగారు కూడా మాట్లాడారు. పూర్తి అవగాహన లేని పార్టీ కాంగ్రెస్ పార్టీనే తప్ప మరొకటి కాదు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఒక్క విషయం. చిన్న పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్. వేరే ఏం కాదు. శ్రీహరి గారికి అవగాహన లేదు అని అన్నది మేము కాదు. ముఖ్యమంత్రిగారే. వారే అన్నారు. అన్నారా, లేదా? ఆయనకు మేజర్ ఇరిగేషన్ వంటి శాఖను ఇచ్చి అవమానం చేశారు. అటువంటి పనులు చెయ్యవద్దండీ.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీహరి గారికి మేజర్ ఇరిగేషన్ కాకుండా డెప్యూటీ సి.ఎం పదవి కూడా ఇవ్వండి. అది కూడా చెయ్యండి. ఆయనకు అవగాహన లేదు అని మేము అనలేదు. వారే అన్నారు. ఆ కాన్‌టెస్ట్ చెప్పమంటారా? ఏ కాన్‌టెస్ట్‌లో అన్నారో చెప్పమంటారా? వద్దా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను ఎన్నో సార్లు చెప్పాను. రాజశేఖర రెడ్డి గారి మాదిరిగా నేను మాట్లాడలేను. జనరల్‌గా వారు చాలా ఓపికతో ఉంటారు. కానీ కొన్ని సార్లు నిజమైన రాజశేఖర రెడ్డిగారు వస్తారు. నిజస్వరూపం వచ్చినప్పుడు మేము అందరం ఏమీ మా ట్లాడలేము. వారు మాట్లాడేది చూస్తున్నాము. ఆ రోజున పత్రికలో రాశారు. దానిపై చాలా స్పష్టంగా చెప్పాము. దానిని ఆసరాగా చేసుకుని శ్రీహరిగారికి అవగాహన లేదన్నారన అంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. హుందాతనంతో మాట్లాడాలి. హుందాతనుం లేకపోతే మంచిది కాదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.కావాలని వారు ఈ సబ్జెక్ట్‌ను డైల్యూట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని పిలిచి, వారి అభిప్రాయం తీసుకుంటాము. మిగతా పార్టీల వారికి డిఫరెంట్ ఒపినియన్ ఉంటే, వారితో కూడా మాట్లాడతాము. మనందరికీ క్లారిటీ ఉంది. కాంగ్రెస్ వారికే లేదు. అందుకే ప్రత్యేకంగా వారితో మాట్లాడతానని చెప్పాను.

(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

డా. ఆర్. రవీంద్ర నాథ రెడ్డిః అధ్యక్షా, శ్రీహరి గారు చర్చ ప్రారంభంలోనే ఒక హెచ్చరిక చేశారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, చక్కగా మాట్లాడండి, ప్రాంతీయ బేధాలు లేకుండా మాట్లాడమనీ అన్నారు. అధ్యక్షా, కృష్ణా జలాల వల్ల తెలంగాణాలో గల మహబూబ్‌నగర్ జిల్లా చాలా నష్టపోయింది. తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో ఒక భాగం. ఈ 46 సంవత్సరాల కాలంలో తెలంగాణా గురించి, ప్రత్యేకించి మహబూబ్‌నగర్ జిల్లా గురించి పట్టించుకుంటే, ఈ చర్చ ఈ నాడు ఉండేది కాదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని బీడు భూముల మీద సూచనలు ఇవ్వకుండా, రాష్ట్ర ప్రయోజనాలు చూడకుండా, భూమి పుత్రులు మహబూబ్‌నగర్ జిల్లా గురించి ఎక్కువగా మాట్లాడకండి అని చెప్పడంలో అర్ధం లేదు. 1902లో నీటి ఇరిగేషన్ కమిషన్ వచ్చింది. 1972లో ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ వచ్చింది. ప్లానింగ్ కమిషన్ ముందు ఒక రిపోర్ట్ వారు పెట్టారు. దేశం మొత్తంలో వెనుకబడిన క్షామ పీడిత జిల్లాగా మహబూబ్‌నగర్‌ను గుర్తించారు. దానిని ఆధారంగా హైదరాబాద్ రాష్ట్రం 1951 వరకూ భీమా ద్వారా 100 టి.ఎం.సి వాటర్,అప్పర్ కృష్ణా ద్వారా 54.4 టి.ఎం.సిలు, తుంగభద్ర లో లెవెల్ కెనాల్ ద్వారా 19.2 టి.ఎం.సిలు ఇచ్చారు. దాని వల్ల 174 టి.ఎం.సిల వరకూ షాద్‌నగర్ తప్ప, మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు అందేది. 10 లక్షల ఎకరాలు తరి భూమికి , 10 లక్షల కుస్కి భూమికి నీరు అందేది. 10 లక్షల ఎకరాల తరికి బదులుగా 10 లక్షల మంది ప్రజలు వలసపోతున్నారు.7 సంవత్సరాల క్రితం 3 లక్షల నుండి 5 లక్షల వరకూ వలస పోయే వారు. ఈ నాడు 10 లక్షల నుండి 12 లక్షల వరకూ ఆ వలస సంఖ్య పెరిగింది. ఎందుకు ఈ రకంగా జరిగింది? ఉపాధి కల్పన లేకనా? నీరు లేకనా? దీనిని గుర్తించాలి. కృష్ణా నది మహబూబ్‌నగర్ జిల్లా నడిబొడ్డున పారుతుంది. 270 కి.మి దూరం వరకూ ప్రయాణం చేస్తుంది. ఎక్కడయినా నేచురల్ జస్టిస్ ఉందంటే, ప్రిన్సిపుల్ ఏమంటే ఎవరు ముందు ఉంటే వారికి నీరు అందాలి. కానీ ఆ రకంగా లేదు. చివరి పొలానికి నీరు వస్తుంది. ఇదెంత వరకూ న్యాయమనేది గుర్తించాలి. 270 కి.మి వరకూ కృష్ణా నది మహబూబ్‌నగర్ జిల్లాలో పారుతుంటే , ఒక్క జూరాలలోని 6 టి.ఎం.సి తప్ప మరొక ప్రాజెక్టే లేదు. ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఏదో ఒక ఫార్ములా ప్రకారం పోవాలి.
మ.3.50

అధ్యక్షా, జాతీయ, అంతర్జాతీయ జల సంఘాలు నీటి పంపకం విషయంలో కొన్ని ఫార్ములాలను నిర్దేశించాయి. క్యాచ్‌మెంట్ ఏరియాను లెక్కలోకి తీసుకోమన్నారు. 68.5 శాతం క్యాచ్‌మెంట్ ఏరియా ఈనాడు తెలంగాణాలోనే ఉంది. అదే

విధంగా కల్టివబుల్ ఏరియా కూడ తీసుకోమన్నారు. ఈ రెండు జిల్లాల్లో ఉన్న కల్టివబుల్ ఏరియా క్రింది ప్రాంతంలో లేదు. డ్రాట్ ప్రోన్ ఏరియాను పరిగణనలోకి తీసుకోమన్నారు. అదే కాకుండా, ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు నీటిని పంపిణీ చేసే విషయంలో ముందుగా మొదటి బేసిన్‌లో ఉన్న అవసరాలు తీరిన తరువాతే, రెండవ బేసిన్‌లోకి నీటిని తరలించామన్నారు. కాని ఈ నాలుగు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఈనాడు నీళ్లు తీసుకోపోతుంటే, తెలంగాణ ప్రజలు గుడ్లు అప్పగించి చూస్తూ, ఆకలి చావులకు గురవుతుంటే, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు విషం త్రాగి చనిపోతుంటే, తమ పిల్లలను అమ్ముకొంటూ ఉంటే, ప్రభుత్వం 46 సంవత్సరాల నుండి ఏమి పట్టించుకోకుండా, ఇంకా మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇంకా ప్రాజెక్టులు చేపడతామని చెప్పి మమ్మల్ని ఎంత కాలం మోసం చేస్తారు?

ఈనాడు శ్రీహరిగారు ఒక మాట చెప్పారు. తెలంగాణ ఆంధ్రలో కలిసేటప్పుడు మన అడ్వకేట్ జనరల్ చాల బ్రహ్మాండంగా వాదించి, అప్పర్ కృష్ణా నీళ్లు అడిగారు, ఆల్మట్టి నీళ్లు అడిగారు, తుంగభద్ర నీళ్లు అడిగారు అని వారు బచావత్ అవార్డును కోట్ చేశారు. నేను కూడ అదే అవార్డులోని 98వ పేజీని కోట్ చేస్తున్నాను. ఒకసారి చూడండి. అందులో చెప్పిందేమిటంటే, "In his argument before us the Counsel for Andhra Pradesh claimed relief under Section 108(2) only. He did not argue that Andhra Pradesh was entitled to any relief under Sections 107 and 108(1) of the Act or under any other provision of the law." అంటే పని కట్టుకుని అవాయిడ్ చేశారు. ఆర్గ్యూ చేయలేకపోయాడు. ఎందుకంటే, నీళ్లు కావాలని చేయలేదు అతను. నీళ్లు రాకుండా అవాయిడ్ చేయడానికి, మహబూబ్‌నగర్ జిల్లాకు నీళ్లు అందకుండా చేయాలనే ఆలోచనతో ఆనాడు అలా చేశారు. ......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

తెలంగాణాకు అన్యాయం జరిగితే మీకు పట్టింపు ఉండదు. మీ ఆర్గ్యుమెంట్ మీరు చేశారు. కాని ఇదిగో ఈ బుక్ సాక్ష్యం . ఇంతకంటే వేరే సాక్ష్యం నేను ఇవ్వలేను. జంటిల్‌మెన్ అగ్రిమెంట్ అయింది. తెలంగాణ, ఆంధ్రలో విలీనమైనప్పుడు, అందులో ఒక పదం ఉంది. **"నీటిపారుదల "** అనే ఒక క్లాజ్ ఉంది. పార్లమెంట్‌కు వెళ్లేలోపల ఆ పదాన్ని తొలగించివేయడం జరిగింది. స్టేట్స్ రీఆర్గనైజేషన్ ఛైర్మన్ అయిన ఫజల్ అలీ చెప్పడం జరిగింది -- తెలంగాణాకు అన్యాయం జరగబోతున్నది, ఒకవేళ తెలంగాణాకు ఇష్టం లేకపోతే, తెలంగాణాను సెపరేట్‌గానే ఉండనీయండని.

ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తున్న వాటర్ అలొకేషన్‌ను ఒకసారి చూడండి. జిల్లాలో రెండు మేజర్ ప్రాజెక్టులున్నాయి. ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు అయిన ఆర్.డి.ఎస్. క్రింద 15.9 టి.ఎం .సి.లు రావాలి. దీనికి సంబంధించి ఆనకట్ట కర్ణాటకలో ఉంది. రైట్ సైడేమో ఆంధ్ర ఉంది. కాని ఏనాడు కుడ 15.9 టిఎంసిల నీటిని రిలీజ్ చేయలేదు. 1956 లో ప్రాజెక్టు పూర్తయితే, ఇంతవరకు 5 టిఎంసి ల కంటె ఎక్కువ మాకు రాలేదు. 87,500 ఎకరాలకు నీరు పారవలసి ఉండగా, ఏనాడు 20 వేల ఎకరాల కంటే దాటలేదు. దీని గురించి ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కాలువ వెడల్పు చేయవలసిన అవసరం ఉంది, ఆనకట్ట ఎత్తు పెంచవలసి ఉంది , 15.9 టిఎంసిల వాటర్‌ను రిలీజ్ చేయవలసి ఉందని చెప్పడం జరిగింది. కాని జరుగుతున్నది ఏమిటి? కర్ణాటక వాళ్లు ఇబ్బంది పెట్టడం లేదు. కాని మన సోదరులే ఆ ప్రాజెక్టును పగలగొట్టడానికి ప్రయత్నం చేశారు. స్లూయిస్‌ను ఓపెన్ చేయడం జరిగింది. ఈ పద్ధతిలో ఆనకట్టను డిస్ట్రాయ్ చేయడానికి ప్రయత్నం చేసినపుడు, ఏ విధంగా తెలంగాణాకు న్యాయం జరుగుతుందని మేము అనుకోవాలి ? పాలమూరు జిల్లాకు ప్రత్యేకంగా ఏ విధంగా న్యాయం జరుగుతుంది?

ఇక జూరాల ప్రాజెక్టు అధ్యక్షా . బచావత్ అవార్డు ప్రకారం దీని నుండి 17.84 టిఎంసిల నీరు రావాలి. కాని ఇప్పుడు దాని ఇంపౌండింగ్ కెపాసిటీని 11 టిఎంసిలకు కుదించారు. కనుక దాని కొరకు 315 మీటర్ల దగ్గర నీళ్లను ఆపుతున్నారు. వాస్తవానికి 318.5 మీటర్ల దగ్గర నీళ్లను ఆపాలి. ఆపితేగాని 11 టిఎంసిల నీరు అయినా అందులో ఆగవు. కాని అందుకు భిన్నంగా 315 మీటర్ల దగ్గర ఆపుతున్నారు. దాని వల్ల 6 టిఎంసిల నీరే ఈనాడు జూరాల ప్రాజెక్టులో ఉంది. కారణం ఏమి చెపుతున్నారంటే, కర్ణాటకలో ముంపుకు గురయ్యే భూములకు మనం నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల వారు ఆపుతున్నారని చెపుతున్నారు. 30 కోట్ల రూపాయలు ఇవ్వడానికి 30 సంవత్సరాలు పడితే, 11 టిఎంసిల నీటిని ఎప్పుడు ఇవ్వగల్గుతారు? ఈ విధంగా మైనర్ ఇరిగేషన్ పోగా, మహబూబ్‌నగర్ జిల్లాకు ఆర్.డి.ఎస్ నుండి 15.9 టిఎంసిలకు గాను 5 టిఎంసిలు, జూరాల నుండి 17.84 టిఎంసిలకు బదులు, 5 టిఎంసిలు మాత్రమే రిలీజ్ అవుతున్నది. కోయిల్‌సాగర్ క్రింద 3.9 టిఎంసిలకు గాను 1.5 టిఎంసి లు వచ్చేది. అయితే గత అయదు సంవత్సరాలుగా అది కూడ రావడం లేదు, జీరో టిఎంసి . ఊకచెట్టివాగు నుండి 1.9 టిఎంసిలు మాత్రమే వస్తున్నది. ఈ విధంగా మొత్తం చూస్తే, 174 టిఎంసిలకు గాను ఈనాడు 12 టిఎంసిలు నీరు మాత్రమే జిల్లాకు వస్తున్నది. ఈ పరిస్థితుల్లో తెలంగాణాను ఆదుకొంటాం, తెలంగాణా ప్రజల కన్నీళ్లు తుడుస్తామని చెపితే, ఏ విధంగా నమ్మాలో చెప్పండి.

ఆల్మట్టి ప్రాజెక్టు గురించి చెప్పవలసి వస్తే, దాని ఎత్తు పెంచడం వల్ల నష్టం ఏమి లేదని మరొక్కసారి చెపుతున్నాను........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మీరు చేసిన పనే. ఆర్.డి.ఎస్. విషయంలో చేసింది కర్ణాటక వాళ్లు కాదు, మన తెలుగు భాష మాట్లాడే సోదరులే అని చెపుతున్నాను. అధ్యక్షా, నైలు నది 11 దేశాల గుండా పోతుంది. అందులోని వాటర్‌ను 11 దేశాలు అమ్మికబుల్‌గా షేర్ చేసుకొంటున్నాయి. . ఈవేళ నర్మదా ప్రాజెక్టును మూడు రాష్ట్రాలు షేర్ చేసుకొంటున్నాయి. అదే విధంగా పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలు కూడ పంచుకొంటున్నాయి. మనం ఎందుకు చేసుకోలేము? కర్ణాటకతో ఎందుకు మాట్లాడలేకపోతున్నాం ? ఆల్మట్టిలో నీటిని నిలుపుదల చేసి, అక్కడి నుండి గ్రావిటేషన్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు నీళ్లు తీసుకొని రావడానికి ఎందుకు అవకాశం లేదు? మాట్లాడితే మేము ఏదో ప్రాంతీయతత్త్వం గురించి మాట్లాడుతున్నామంటారు . మేము ఏదో విద్రోహ చర్యలు చేసినట్లుగా, పాకిస్థాన్‌కు సహాయం చేసినట్లుగా మీరు మాట్లాడాతారేమిటి? పాకిస్థాన్ వాళ్లతో మేము కలిశామా? లేదా మేము ఇంకా ఎవరితోనైనా కలిసామా? ........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మన సోదరులు, ఫెడరల్ స్టేట్ అయిన కర్ణాటకతో మాట్లాడాలి అంటున్నాం . తప్పు లేదా కదా ! గంగా నదిని రెండు దేశాలు, సింధు నదిని రెండు దేశాలు నీళ్లను పంచుకొంటూ ఉండగా, మనం పంచుకోవడానికి ఇబ్బంది ఏమిటి? కనుక మీరు చర్యలు సాగించండి. డిబేట్ కానివ్వండి. కృష్ణా వాటర్ అథారిటీని ఒకటి పెట్టమనండి. ఒక్కొక్క రాష్ట్రం ఒక్కొక్క నది పైన ఈ విధగా నీళ్లు ఆపుతూ పోతుంటే రేపొద్దున శ్రీశైలానికి,నాగార్జునసాగర్‌కు కూడ నీళ్లు వచ్చే అవకాశం లేదు. ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి. ఒక్క 304 మీదే అయిదు గంటలా చర్చ ?

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి : ఈ రోజున మనం కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం అంటున్నాం . గంగా-కావేరి అనుసంధానం అంటున్నాం . అందుకు ముఖ్యమంత్రిగారిని నేను వెల్‌కమ్ చేస్తున్నాను. గంగా-కావేరి లింక్ గురించి 30

సంవత్సరాల క్రిందటే కేంద్రం కన్సిడర్ చేసింది. అదే విధంగా గోదావరి –కృష్ణా నదుల అనుసంధానం గురించి మాట్లాడుతున్నామన్నారు. కాని నల్గొండ జిల్లాలో కొన్ని లక్షల మంది ఫ్లోరీన్ కలిసిన నీటిని త్రాగడం వల్ల అనేక జబ్బులకు గురవుతుంటే ఆనాడు ఎందుకు మాట్లాడలేదు దాని గురించి ? మహబూబ్‌నగర్ జిల్లాలో లక్షలాది మంది వలసపోతుంటే ఎందుకు మాట్లాడలేదు ? ఈనాడు కృష్ణా డెల్టాలో నీళ్లు తగ్గిపోయేసరికి అనుసంధానం గురించి మాట్లాడుతున్నారు.

సా. 4.00

ఆల్‌మట్టి ప్రాజెక్టు నుంచి నీరు ఇస్తేనే కానీ మహబూబ్‌నగర్ జిల్లా బాగుపడదు. సస్యశ్యామలం కాదు. మహబూబ్‌నగర్ జిల్లా బాగుపడాలంటే తుంగభద్రా నుంచి ఆల్‌మట్టి ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, మంత్రిగారు వారి సమధానంలో చాలా స్పష్టంగా వారే చెప్పారు. వారు అంగీకరించారు. ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టుకు చట్ట బద్ధమైన వాటర్ ఎలకేషన్ లేదు కాబట్టి రాష్ట్రం యొక్క స్వంత నిధులతోనే దానిని చేపట్టి ముందుకు పోతున్నామని వారు చెప్పారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు కూడా ఇదే పరిస్థితిలో జరుగుతున్నది. తెలంగాణా ప్రాజెక్టులు సత్వరం పూర్తి కావాలంటే వాటికి చట్ట భద్ధమైన ఎలకేషన్ రావలసిన అవసరం వున్నదని చెప్పి రీ ఎలకేషన్ చేసి ట్రిబ్యునల్ ముందుకు ఆ ప్రతిపాదనతో వెళ్లి , వాటికి ఎలకేషన్ తీసుకురండి మహాప్రభో, తద్వారా వాటికి ఫండింగ్ వచ్చే అవకాశం వుంటుంది, మా బ్రతుకులు బాగుపడతాయని అక్కడి ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు ఏమి వ్యతిరేకమండి? ఏమైనా బాంబులు పడతాయా? ఇబ్బంది ఏమిటి? చెయ్యాలి గదా. గోవర్ధనరెడ్డిగారు చెప్పారు. కనీస న్యాయం, మానవ విలువలు పాటించాలంటే అన్ని జిల్లాలలోను ఒక పంట పండించుకునే అవకాశం కల్పించాలని మహామేధావి పుచ్చలపల్లి సుందరయ్యగారు చెప్పారు. దాని తరువాత ఎక్స్ట్రా నీరు వుంటే అన్ని జిల్లాలు సమాంగా పంచుకోవాలి. సమతూకమైన న్యాయం జరగాలి.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

దాని కోసం ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వుంటుంది. ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా కరువుతో వున్నదనే విషయం ఎవ్వరు కూడా కాదని అనలేము. కళ్ల ముందు సత్యం పెట్టుకుని దానిని డిలే చేయడం సబబు కాదు. వాదోపవాదాలు ఎలా వున్నా వాస్తవాలను ఎవ్వరు కూడా విస్మరింపజాలము. అందుకోసం ప్రభుత్వం కృష్ణా జలాల పునః పంపిణీని చేస్తారా, చెయ్యరా?

రెండవ విషయం మంత్రిగారు చాలా మంచి మాట, అందరు అంగీకరించవలసిన విషయం, అందరు ఫాలో కావలసిన మాట చెప్పారు. ఒక రాష్ట్రం తన ప్రయోజనాలను కాపాడుకునే క్రమంలో తప్పకుండా అన్ని పార్టీలు ఏకం కావాలి. ఒకే కంఠంతో మాట్లాడాలి. మేము దానికి సిద్ధంగా వున్నామని పదే, పదే చెబుతున్నాము. రాష్ట్ర ప్రయోజనాలకు మేము భిన్నంగా మాట్లాడవలసిన అవసరం లేదు. కర్నాటకలో, తమిళనాడులో అన్ని రాజకీయ పార్టీలు కలిసి వాళ్ల ప్రయోజనాల కోసం కొట్లాడుతున్నారు. కానీ మన రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఎర్రనారాయణస్వామిగారి అధ్యక్షతన తాడేపల్లిగూడెంలో అఖిలపక్ష కమిటీలు అవుతాయి. పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించి విజయవాడలో అఖిలపక్ష కమిటీలు అవుతాయి. మరి తెలంగాణా ప్రాజెక్టులకు ఎందుకు కావు? దీనిని ఏ విధంగా సమర్థిస్తారు? సీనియర్ తెలుగుదేశం శాసన సభ్యులు వారి ప్రాంతీయ ప్రాజెక్టుల కోసం అఖిలపక్ష సమావేశాలకు అధ్యక్షత వహిస్తూ, తీర్మానాలు పాస్ చేస్తూ వుంటే, తెలుగు దేశం పార్టీ మాదంతా ఒకే కంఠం, ఒకటే పాలసీ అని చెబుతున్నారే, ఇదేనా తెలుగుదేశం పాలసీ? దీనికి మీ జవాబు ఏమిటి? ఈ రోజు మీరు వాళ్ల మీద, వీళ్ల మీద నెపాలు పెడుతున్నారే? మీది సింగిల్ పాలసీ అని అన్నారే, ఇదేనా మీ పాలసీ? దయచేసి ఆత్మవంచన

చేసుకుని ఇతరులను వంచించడం కరెక్ట్ కాదు. మన విషయంలో ఒక రకంగా ప్రవర్తిస్తూ, వేరే వాళ్ల విషయంలో ఇంకొక రకంగా ప్రవర్తించడం కరెక్ట్ కాదు. లోకం చూస్తున్నది. ఎవరు కళ్లు మూసుకుని లేరు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఉన్నది వున్నట్లు మాట్లాడుతూ వుంటే మీ కేమిటి అభ్యంతరం? ఇంత ఇంటరప్షన్ మంచిది కాదు. నేను అన్ పార్లమెంటరీ మాట్లాడడం లేదు. ఐ యామ్ నాట్ ఈల్డింగ్. నన్ను పూర్తి చెయ్యనియ్యండి. రెండే పాయింట్స్ వున్నాయి. తమరి పర్మిషన్‌తో నేను మాట్లాడుతున్నాను. కర్నాటక ఈ రోజు నీరు వదలడం లేదు. నిజానికి మనం అసహాయ స్థితిలో వున్నాము. because K.P. is not under implementation.. వాస్తవంగా జరిగిందేమిటంటే బచావత్ అవార్డ్ దగ్గరకు వెళ్లినప్పుడు మొత్తం ఒకేసారి ఎవరి వ్యూ వాళ్లు ఆ యొక్క ట్రిబ్యునల్‌కు ఇచ్చినా జడ్జిమెంట్ అసలు రాలేదు. మూడు రాష్ట్రాలు ఆ రోజు ఔట్‌సైడ్ ద ట్రిబ్యునల్ కూర్చుని తీర్మానాలు చేసుకుని, ఒప్పందం చేసుకుని ముగ్గురి కాన్సెన్సస్ తీసుకుపోయి ఆ కమీషన్ ముందు పెట్టి తీర్మానం తెచ్చుకున్నారు. అయితే స్కీమ్-బి ను రెండు రాష్ట్రాలు అడిగాయి. మనం అపోజ్ చేసినాము. ఎందుకు అపోజ్ చేసినాము? మన ప్రయోజనాల విషయంలో ఇంటరెస్ట్ వున్నది కాబట్టి అపోజ్ చేశాము. కానీ సోషల్ డైనమిక్స్‌లో పరిణామ క్రమంలో అనేక పరివర్తనలు వుంటాయి. ఈ రోజు సీజన్స్ మారుతున్నాయి. వర్షపాతంలో తేడాలు వస్తున్నాయి. వాటన్నిటి దృష్ట్యా మనం కూడా We are expected to rise to the occasion. Wisdom must prevail. ఈ రోజు వున్న పరిస్థితులకు అనుగుణంగా స్ట్రేటజీ మారాలి. విజ్ఞత, విజిడం వుండాలి. మొండి వాదనలు, పిడి వాదనలు పెట్టుకుంటే కాదు. ఈ రోజు వున్న పరిస్థితులలో దేరీజ్ ది నీడ్. ఏ రాష్ట్రం మోనాపలైజ్ చేసినా తప్పకుండా దిగువ రాష్ట్రాలు మునిగిపోతాయి. ప్రజలలో విద్వేషాలు వస్తాయి. ఖచ్చితంగా ఈ రోజు రివర్ వ్యాలీ అథారిటీస్ రావాలని చెప్పారు. జాతీయ స్థాయిలో consensus వుంది. నేను వాస్తవం చెబుతున్నాను. ఇవాళ అసెంబ్లీ రికార్డులలో వుంటుంది. రేపు జరగబోయే చరిత్ర, ఖచ్చితంగా కృష్ణా రివర్ వ్యాలీ అటానమస్ అథారిటీ క్రింద మనం డిమాండ్ చేయకపోతే ఈ సంవత్సరం వచ్చిన పరిస్థితే మన రైతాంగానికి భవిష్యత్తులో వస్తుంది. అది ప్రమాదం కాబట్టి అటానమస్ అథారిటీ వుంటే స్కేర్సిటీ వున్నా, ఇంకొకటి వున్నా, ఖచ్చితంగా వాటర్ రిలీజెస్ వుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ దాదాగిరీలు, ఈ యొక్క యజమాయిషీలు తగ్గుతాయి. అప్పుడు అందరికి సమతూక న్యాయం జరుగుతుంది. మైసూరారెడ్డిగారు చెప్పిన పాయింట్స్ నా దగ్గర వున్నాయి. నేను కూడా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిపుణుల సలహాల మేరకు వాటిని ప్రస్తావించలేదు. ఈరోజు సర్‌ప్లస్ వాటర్ షేర్ ఇవన్నీ కూడా మాట్లాడవచ్చు. కానీ మేము దాని కోసమని మాట్లాడడం లేదు. తప్పకుండా స్టేట్‌కు అడ్వాన్‌టేజ్ రావాలి. విత్ ఇన్ ద స్టేట్‌కు కూడా న్యాయం జరగాలని కోరుతున్నాము.

మహబూబ్‌నగర్‌కు ఆల్‌మట్టి నుంచి నీరు ఇవ్వమని అంటే మేము ఏదో క్రైమ్ చేసినట్లుగా మాట్లాడుతున్నారు. మంత్రిగారే చెబుతున్నారు. లాస్ట్ టైమ్ ఎప్పుడైతే బచావత్ ట్రిబ్యునల ముందుకు మన ప్రభుత్వం పోయిందో ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వం చేసిన నాలుగు లేదా ఐదు డిమాండ్లలో ఎక్సెస్ ఆఫ్ అప్పర్ కృష్ణా అంటే ఏమిటి? మేము అడిగే ఆల్‌మట్టి నీరే, ఆ నాటి అప్పర్ కృష్ణా పేరే ఈ నాడు ఆల్‌మట్టి. మేము ఏదో క్రొత్తగా ఇవాళ సృష్టించ లేదు. అది న్యూ ప్రాజెక్టు కాదు. అప్పర్ కృష్ణానే ఆల్‌మట్టిగా పేరు మారింది. ఆ ఎక్స్‌టెన్షనే తీసుకుని రండి. కరువుతో అల్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు ఇవ్వండి. ఎత్తిపోతల అవసరం లేదు. 70, 80, లేదా 100 టి.ఎం.సి.ల నీరు గ్రావిటీ ద్వారా వచ్చే అవకాశం వున్నది. ఆ ప్రాంత ప్రజలను కాపాడండి. అందుకు మీరు సిద్ధంగా వున్నారా, లేదా? పునః పంపిణీ చేస్తారా, లేదా?

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఇప్పుడు మనం చేసే కంప్లెయింట్‌కు సంబంధించి మేము రిటన్‌గా అన్ని విషయాలు ఇచ్చాము.

(అంతరాయం)

నిండిన వాళ్లు నిండిన మాదిరిగా అరుస్తారు. మేము ఏమి చేయాలి? మేము ఎండి వున్నాము. అందుకోసమని మా ఎండిన అరుపులు కూడా వినాలి గదా? అందుకోసం మేము సి.పి.ఐ.ఎం. పార్టీగా రిటన్‌గా అన్ని విషయాలు ఫిర్యాదుగా ఇచ్చాము. ఆ విషయాలకు సంబంధించి పెద్దలు గోవర్ధనరెడ్డిగారు, చంద్రశేఖరరావుగారు వివరంగా చెప్పారు. మహానుభావుడు సుందరయ్యగారు కూడా ఆ రోజు చెప్పిన మాట ఎక్కడైనా సరే ఒక పంటకు ఒనీరు ఇవ్వవలసిన అవసరం వున్నదని అన్నారు. దాని వెలుగులోనే మేమ ఈ విషయాలు చెప్పాము. దానికి సంబంధించి మంత్రిగారి నుంచి క్లారిటీ రాలేదు.

కృష్ణా నది యొక్క నికర జలాలు వివిధ ప్రాజెక్టుల మీద పంపిణీ జరగడానికి వీలు వుందా, లేదా? అదనపు జలాలు వివిధ ప్రాజెక్టులకు నిష్పత్తి ప్రకారంగా పంచుతారా లేదా? ఇంకా మీకు ఏ రకమైన సహకారం కావాలంటారో ఈ రాష్ట్రానికి సంబంధించి ఏ త్యాగానికైనా సిద్ధపడతాము. ఈ మందు గనుక మీరు మింగితే ఇందులో ఎన్ని లుకలుకలు రావలయునో చూడండి. అటు కాదు లుకలుకలు వచ్చేది. ఇక్కడ వస్తాయి. ఎందుకని? నిండి వున్న వారు అరుస్తున్నారు. ఎండి వున్న ప్రాంతాల గురించి మేము చెబుతున్నాము. అది మాట్లాడకుండా మేము మాత్రం ట్రిబ్యునల్‌కు చెప్పండి. ట్రిబ్యునల్‌కు చెప్పాము. వీటి సంగతి తేల్చండి. తేలుస్తారా, లేదా? తేలిస్తే మీకు లుకలుకలు వస్తాయి నేను అంటున్నాను. ముందు. ఏ, ఏ జిల్లాలకు తగ్గించడానికి సిద్ధంగా వున్నారో ముందు తేల్చండి? 45 శాతం, 49 శాతం, 20 శాతం పైన వున్న జిల్లాలు వున్నాయి. అక్కడ కృష్ణాకు వున్న నికర జలాలను ఇప్పటి వరకు తయారు అయినాయి. అదనపు జలాలకు తీసుకున్న వాటికి కేటాయించండి. దానికి ఒక గ్యారెంటీ వస్తుంది. అవి పూర్తి చేయడానికి వీలు వుంటుంది. ఏ రకమైన ఫండింగ్ అయినా తీసుకోడానికి వీలు వుంటుంది. ఇది చెప్పమంటే చెప్పకుండా రాష్ట్రానికి ఏదో అప్రయోజనం వస్తుందట. రాష్ట్రానికి అప్రయోజనం వస్తే ఎవరు వదులుకోడానికి సిద్ధంగా లేరు. ఏ రకమైన పోరాటానికైనా మేము సిద్ధంగా వున్నాము. కానీ మీరు మాత్రం యు మస్ట్ కం విత్ క్లీన్ హ్యాండ్. మీరు ఏ రకంగా చేయదలచుకున్నారో చెప్పండి. ఏ రకంగా ఎలకేషన్ ఇస్తారో చెప్పండి. ఆ రోజు చెప్పాను. ఈ రోజు చెబుతున్నాను. మీరు ట్రిబ్యునల్‌కు సంబంధించి మాట్లాడడానికి మేము సిద్ధంగా వున్నాము. ఎలా చేస్తారో చెప్పమని అంటే నాది మాత్రం దాచి పెడతాను, మంది ముచ్చట ఏమో అలా మాట్లాడను అంటే, నీది దాచి పెడితే ఎన్ని రోజులు అణగబెడితే వుంటారు మీ వాళ్లు. ఎప్పుడైనా బైటకు రావలసిన వాళ్లే. ఏదో ఒక ప్రతిపాదనతో రండి. కలెక్టివ్‌గా పోరాడుదాం. అది గాకుండా మీరు వుండడం సరైనది కాదు.

సా.4.10

ఇప్పుడు కూడా చెప్పుతున్నాను – ఈ కృష్ణా జిలాల పంపిణీకి సంబంధించి టైమ్ బౌండుగా చేయడానికి సిద్ధంగా వుండాలి . క్వాలిటి లేకుండా అన్ని విషయాలు మాట్లాడాము . మంచి సలహాలు రాలేదు అంటె.....క్వాలిటి రానీయండి.

శ్రీ పి . గోవర్ధన్ రెడ్డి – ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు పదేపదే నేను ఏదో తప్పు మాట్లాడినట్లు, రాష్ట్ర ఇంటరెస్టుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నట్లు, మా పార్టీలో ఏదో ఆల్లకల్లోలం అయినట్లుగా మాట్లాడుతున్నారు . మా పార్టీలో మేము చర్చించుకుని ఒకే మాటపైన, ఒకే బాటపైన మేము నడుస్తున్నాము ........

మిస్టర్ డిప్యూటీ స్పీకరు – సబ్జెక్టు చెప్పండి.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి – చెప్పుతున్నానండి– బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం, వివిధ ప్రాజెక్టులకు ఎలాట్ అయిన వాటర్ సరిగా విడుదల అయ్యేటట్లు చూడండి. వాటిని రిఎలోకేట్ చేయండి? తక్కువ వుండె ప్రాంతంలో, మెట్ట ప్రాంతంలో ఎలాట్ అయ్యేవిధంగా చెప్పాము – అంతే తప్ప – శ్రీ పుచ్చల పల్లి సుందరయ్యగారు, ఆయన ఇచ్చిన రిపోర్టు – ఒక పేపరును వ్రాశాడు ఆయన – అసెంబ్లికి సబ్‌మిట్ చేశారు . చర్చ జరిగింది – ఆరోజు ఏమి చెప్పారంటె, కనీసం ఒక పంటకు అయినా

మొత్తం రాష్ట్రంలో నీరు రావడానికి ప్రయత్నం చేయండి. ఒకపంట కంటె ఎక్కువ వుంటె అప్పుడు రెండవ పంటకు ఇవ్వాలి . ఎక్కడ వాటర్ లేదో అక్కడ ఇవ్వండిని అన్నారు . దాని విషయంలో జవాబు రాలేదు అధ్యక్షా . మెట్ట ప్రాంతంలో, కరువు ప్రాంతంలో వాటర్ ఎలాట్ జరగాలనేది మా పార్టీ యొక్క ఉద్దేశ్యం . కాబట్టి, దానికి వేరే విధంగా లేదు . నేను ఒక విషయం చెప్పాలి అనుకుంటున్నాను . అధ్యక్షా, బచావత్ ట్రిబ్యునల్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ, వ్యవహారం చేసినటువంటి ఈ ప్రభుత్వం దానిని ఏ విధంగా రెక్టిఫై చేస్తారో చెప్పాలి . ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాలకు నిరసన తెలుపుతున్నాను . ట్రిబ్యునల్ మీద చేయవలసిన ఆలోచని, అభిప్రాయం ఏమిటి చెప్పలేదు . చర్చిస్తామని చెప్పాలేదు .

శ్రీ ఎం . పెదరత్తయ్య (ప్రత్తిపాడు)– నేని ఒక సూచన చేయదల్చుకున్నాను . ఎలొకెటెడ్ వాటర్ అంటె, స్టేటులో ఎంత ఎమౌంటు ఆఫ్ వాటర్ వుంది? అందులో డెఫినైట్ ప్రపోర్షన్ కిందికి వదిలేటటువంటి పరిస్థితి డామ్, రిజర్వాయరు కంప్లిట్‌గా ఫిలప్ అయిన తరువాతకూడా వదిలే పరిస్థితి లేదు మనకు . ఆ విధంగా అక్కడ ఎన్ని టిఎంసిలు వాటర్ మనకు ప్రపోర్షనేట్‌గా రావలసి వుంది . ఒక షరతు పెడితే బాగా వుంటుందని నేను ఇండికేట్ చేస్తున్నాను . మూడవ పంట – పులి చింతల అంటున్నారు . అదిసరిగా, అవగాహన చేసుకుని మాట్లాడాలి . వారికి ఎంత అవసరమో మాకూ అంతే అవసరం . ఎక్స్‌ట్రా ఆయకట్టు వస్తుంది ఏమో చెప్పమనండి. ఎస్యూర్డు వాటర్ పైకి వస్తుందా? ఎక్కడ కావాలంటె అక్కడ ఎడ్జస్టు చేసుకోవచ్చు . మాట్లాడితే పులిచింతల మూడవ పంట అంటారు . మాకు హక్కు లేదా? ఈ పద్ధతి ఏమిటండి? మాట్లాడితే మూడవ పంట, మూడవ పంట అంటున్నారు .

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు – కాంగ్రెసు పార్టి 5 సంవత్సరాలు అధికారంలో వుండగా ఒక్క నల్లగొండ జిల్లాలో రు . 25 కోట్లు ఖర్చు పెట్టారు . తెలుగు దేశం పార్టీ వచ్చిన తరువాత రు . 480 కోట్లు ఖర్చు చేసింది . మీరు కేవలం రు . 25 కోట్లు ఖర్చు చేసిపెద్ద పెద్ద ఉపన్యాసాలుఇస్తున్నారు . రెండో పంట, రెండోపంట అని – పాపం గోవర్ధన రెడ్డిగారు ఎంతో బాధపడుతున్నారు అంటె – అబ్బో ... ఆ జిల్లాపై ఎంత ప్రేమ ఒలకపోస్తున్నారు. అంటె, నాకు ఆశ్చర్యం వేస్తున్నది . మీరు చర్చ పెట్టండి. మీరు మంత్రిగా వున్నారు – రు . 25 కోట్లు ఖర్చు పెట్టారు . ప్రభుత్వంలో వున్నారు మీరు . లెక్కలే చెప్పుతాయి . 1991లో రు . 7.29 కోట్లు, 1992లో రు . 3.80, 1993లో రు . 3.91, 1994లో రు . 3 . 69చ 1995లో రు . 4.4 కోట్లు ఇవ్వడం జరిగింది . .....

( అంతరాయం )

కాంగ్రెసు పార్టీ అధికారంలో వుండగా ఈ విధంగా వచ్చింది . ఏదీ చేయకపోతే, ఈ నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతుందని, కాంగ్రెసు పార్టి చేయలేదని, ఆరోజు ఎన్‌టి .రామారావుగారు ఎస్ఎల్‌బిసి, ని ఈ పనులన్ని, 1996లో రు . 484 కోట్లు ఖర్చు చేసి నల్లగొండకు నీరు తెస్తే, జిల్లా ప్రజానీకం అంతా ఆనందంగా వున్నారు – పాపం వీరు మాత్రం చాలా బాధ పడుతున్నారు . కాబట్టి, ఆల్ పొలిటికల్ పార్టీస్‌కు విజప్తి చేస్తున్నాను . ఈరోజు తెలుగు దేశం ప్రభుత్వం చాలా స్పష్టంగా వుంది . వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం వుంది . వెనుక బడిన ప్రాంతాలకు నీరు ఇవ్వవలసిని అవసరం వుంది . అయితే, ఈరోజు మన లోని అభిప్రాయాలను, బలహీనతలను బయట పెట్టుకుని రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసే పరిస్థితి కరెక్టు కాదు . ఎంత నీరు రావలసి వుంది, ఏ విధంగా ఉపయోగించుకోవాలనే విషయంగా ముందుకు పోవాలి తప్ప, ఇప్పుడే ఎంత ఇస్తారు? ఎంత ఎలాటు జరుగుతుంది అనేది కరెక్టు కాదు . దీని వల్లా ఇంకా దెబ్బతినే పరిస్థితి వస్తుంది . వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందామంటె, మొట్టమొదటగా ఐక్యతగా వుండవలసిన అవసరం వుంది . మనకు రావలసిన నీరు వస్తే, తరువాత ఆ నీరు ఉపయోగించుకుందాము . కాని, దానికంటె ముందు అందరం మాట్లాడితే చాలా సమస్యలు వస్తాయి . మీ అభిప్రాయాలు మీరు చెప్పారు . అందరి అభిప్రాయాలను విన్నాం . రేపు

ట్రిబ్యునల్‌లో మనకు ఎక్కువ నీరు రావడానికి ఏ విధంగా ప్రయత్నం చేయాలి, దానికి సూచనలు ఇవ్వండి? అవన్ని తీసుకుంటాము . భీమాకు అయితే 35 టిఎంసిలు ఎస్యూర్డు వాటర్ వుంది . పనులు కంప్లీట్ చేయవలసిన అవసరం వుంది . ఒక ప్రక్క ట్రిబ్యునల్ వుంటె, ఇంకో ప్రక్క ప్రభుత్వం ఆలోచిస్తున్నది . కృష్ణా, గోదావరిలోగాని ఎంత వాటర్ వుంది– ఆ విధంగా ఉపయోగించుకోవాలి. ఏఏ ప్రాంతానికి ఏ విధంగా ఉపయోగించుకోవాలో, డబ్బులు ఏ విధంగా మొబిలైజ్ చేయాలని ఆలోచిస్తున్నాము . ఇంతకు ముందు చాలా మంది చెప్పారు . గంగా, కావేరిని కూడా కలుపాలి. కేంద్రానికి చెప్పడం జరిగింది . దేశంలో కరువు వుంది. తెలుగు దేశం పార్టీ మొట్టమొదటగా దీనిని చర్చకు తీసుకువచ్చింది . అందరు మాట్లాడుతున్నారు – చాలా సంతోషం . ఈ అనుసంధానం వస్తే చాలావరకు ఉపయోగపడుతుంది . మళ్లీ ఒకసారి అందరిని కోరుతున్నాను . దయచేసి, రాజకీయాలు తేవద్దు . అంటె, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసేవిధంగా మాట్లాడకూడదు . అనవసరంగా మనకు మనం కాంట్రొవర్సీ చేసుకుని, రాబోయే రోజులో, బలహీనతలను బయట పెట్టుకునే పరిస్థితి వస్తుంది . దయచేసి, వాటర్ రావడానికి – మన వాటా కోసం కలిసి పోరాడదాము . మన వాటా తీసుకుందాము . వెనుకబడిన ప్రాంతాలకు తప్పకుండా నీరును ఇవ్వడం జరుగుతుంది . ఇప్పటి నుంచే స్పష్టమైన వైఖరి పెట్టుకుని, బయట నుండి డబ్బు మొబిలైజ్ చేసి ఇరిగేషన్‌పై ఖర్చు చేస్తామని తెలియచేసుకుంటున్నాను . దయచేసి, అన్ని పార్టీలు ప్రభుత్వానికి సహకరించాలని మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

సా.4.20

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, నేను ఉపన్యాసం చెప్పను, ప్రొటెస్ట్ చెపుతాను. ముఖ్యమంత్రిగారు గంగా–కావేరి అనుసంధానం గురించి, రాష్ట్ర ప్రయోజనాల గురించి బాగా మాట్లాడుతారు. నేషనల్ వాటర్ పాలసీకి చెందిన కమిటీలు నదుల అనుసంధానం గురించి క్లియర్‌గా మన ఆంధ్రప్రదేశ్‌కు అడ్వయిజ్ ఇచ్చింది ఏమిటంటే, ఒకవేళ గంగా–కావేరి నదుల అనుసంధానం కనుక రియలైజ్ అయితే, Andhra Pradesh is going to be a big loser. It has to lose 700 plus tmc of water. Therefore, it is not a correct approach. ఇదే విషయాన్ని ఒక ప్రయివేట్ ఫంక్షన్‌లో దేవేందర్ గౌడ్ కలిస్తే ఫ్రెండ్లీగా మాట్లాడుతూ చెప్పాను ఇట్ ఈజ్ నాట్ ఏ కరెక్టు ప్రాజెక్టు, మీరు డిస్కస్ చేయడం లేదు అని. కావాలంటే మీరు అడగండి. నేను అబద్దాలు చెప్పడం లేదు. ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్‌లో పనిచేసి రిటైర్ వచ్చిన ఛీఫ్ ఇంజనీరు ఇచ్చిన సమాచారం ఇది. ఇది నా స్వంత కవ్వితం కాదు. నాకు అంత పరిధి లేదు. వారు చెప్పిన దానిని పరిశీలించమని కోరుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాలకు ఏ రకంగాను భంగకరం గాని కృష్ణా నదీ జలాలను తెలంగాణా ప్రాజెక్టులకు కేటాయించి చట్టబద్ధమైన ఆమోదం పొందమంటే ప్రభుత్వం అంగీకరించనందుకు మేము వాకౌట్ చేస్తున్నాం .

(శ్రీ కె. చంద్రశేఖర్‌రావు మరియు శ్రీ ఆర్.పాపారావులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులకు, తయారవుతున్న ప్రాజెక్టులకు, పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి కృష్ణా జలాలను ఖచ్చితంగా ఒక నిష్పత్తి ప్రకారం ఎలొకేషన్ చేయాలని, దాని తరువాతే ట్రిబ్యునల్ గురించి మాట్లాడుకోవాలని చెపితే, ప్రభుత్వం ఇది మాత్రం చేయను, దాని విషయం చెప్పమంటున్నది. దాని విషయం కూడ చెప్పాను. దీనికి మాత్రమే సిద్ధంగా లేదు. అది వస్తే, ఇంకా వెనుకబడిన ప్రాంతాలకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఈ విషయంలో స్పష్టత లేని ప్రభుత్వ వైఖరికి నిరశనగా సిపిఐ (ఎం ) తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ నోముల నరసింహయ్య సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, కృష్ణా జలాల ట్రిబ్యునల్ విషయంగా ముఖ్యమంత్రిగారు రేపు మా పార్టీని పిలుస్తామన్నారు. In the larger interest of the State మా అభిప్రాయాలను వారి దగ్గర చెప్పడం జరుగుతుంది. అయితే దీని తరువాత మనం అన్ అఫీషియల్ రిజల్యూషన్, ఆ తరువాత కాకినాడ పోర్టుకు సంబంధించన 304 ఉంది. దయచేసి దానిని టేకప్ చేయండి. అటు వైపు పరిస్థితులను చూసుంటే, ఇప్పుడే మీరు టెంట్ ఎత్తేసేటట్లుగా ఉంది. మీరు అట్లా చేస్తే మేము ఇక్కడే కూర్చొని ప్రొటెస్టు చేయవలసి వస్తుంది. దయచేసి దానిని మానుకోండి. దయచేసి ఎజెండాను పూర్తి చేయండి. పొద్దున స్పీకర్‌గారు కూడ అన్నారు. అక్కడ లెజిస్టేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు చాల తొందరపెడుతున్నారు టెంట్ ఎత్తేయడానికి . అజెండా పూర్తయ్యేవరకు ఇక్కడే ఉంటాం . మీరు ఎజెండాను కనుక పూర్తి చేయకుండా పోతే కనుక మేము ప్రొటెస్టు చేసి ఇక్కడే ఉంటాం .

MR. DEPUTY SPEAKER : Now, with the consent of the House, I adjourn the Houe Sine Die.

**(The House then adjourned Sine Die at 4-28 PM )**

విషయ సూచిక

**1. నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – సమాధానములు**

( గౌరవ సభాపతి ఆదేశము మేరకు సభా సమక్షంలో ఉంచబడినవి)